అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
బుధవారం 22-01-2025 సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 11 సంచిక : 22 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50

పెట్టుబడుల వేట

దావోస్‌లో రేవంత్, చంద్రబాబు పోటాపోటీ | ప్రకటనలకు, పరిశ్రమలకు పొంతనలేని వైనం

క్షేత్రస్థాయిలో కానరాని 2024 ఒప్పందాలు

బీఆర్ఎస్ హయాంలోనూ అదే పరిస్థితి

పరపతి కోసమే ఎంవోయూలు?

ఈ నెల 20 నుంచి 24 వరకు జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్స్ ఫోరం(డబ్ల్యూఈఎఫ్) సదస్సులో పాల్గొని పెట్టుబడులను ఆకర్షించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. 130 దేశాలకు చెందిన 3 వేల మందికి పైగా గ్లోబల్ ఇన్నోవేటర్లు, టెక్ పయనీర్లు, యూనికార్న్‌లతో పాటు పలువురు ప్రభుత్వాధినేతలు, పారిశ్రామిక దిగ్గజాలు పాల్గొంటున్న ఈ సదస్సుకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు కూడా హాజరయ్యారు. ఈ సమ్మిట్ ఈ సారీ ఇద్దరికీ ఓ చాలెంజే. అయితే అక్కడ కుదిరిన ఒప్పందాలు వాస్తవంలో అమలు జరుగుతున్నాయా? దావోస్ ఒప్పందాల సక్సెస్ రేట్ ఎంత? ఇవన్నీ శేష ప్రశ్నలే.


దావోస్‌లో పారిశ్రామిక వేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

ఊరగొండ మల్లేశం

ఈ నెల 20 నుంచి 24 వరకు జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్స్ ఫోరం(డబ్ల్యూఈఎఫ్) సదస్సులో పాల్గొని పెట్టుబడులను ఆకర్శించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. 130 దేశాలకు చెందిన 3 వేల మందికి పైగా గ్లోబల్ ఇన్నోవేటర్లు, టెక్ పయనీర్లు, యూనికార్న్‌లతో పాటు పలువురు ప్రభుత్వాధినేతలు, పారిశ్రామిక దిగ్గజాలు పాల్గొంటున్న ఈ సదస్సుకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు కూడా హాజరయ్యారు. ఈ సమ్మిట్ ఈ సారీ ఇద్దరికీ ఓ చాలెంజే. అయితే అక్కడ కుదిరిన ఒప్పందాలు వాస్తవంలో అమలు జరుగుతున్నాయా? దావోస్ ఒప్పందాల సక్సెస్ రేట్ ఎంత? ఇవన్నీ శేష ప్రశ్నలే.

వరల్డ్ ఎకనామిక్స్ ఫోరంను 1971 జనవరి 24న జర్మన్ ఆర్థికవేత్త క్లాస్ స్థాపించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చడం, అభివృద్ధి, సంస్కరణలు, అందరికీ సంపద, ఆహారభద్రత, పేదరిక నిర్మూలన లక్ష్యాలుగా ఏర్పాటు చేశారు. అయితే ఇది ప్రయివేటు వ్యక్తులు నిర్వహిస్తున్న సదస్సు మాత్రమే. ఆరంభంలో లక్ష్యాలు గొప్పగా ఉన్నప్పటికీ క్రమేణా ఇది దేశాల మధ్య పెట్టుబడుల సేకరణ, ఆర్థిక సహకారానికి వేదికగా మారింది. మారిన సదస్సు ట్రెండ్‌ను అభివృద్ధి చెందుతున్న వర్ధమాన దేశాలు తమకు అనుకూలంగా మలుచుకునేందుకు నానా తంటాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో 'ఇండస్ట్రీస్ ఇన్ ఇంటిలిజెంట్ ఏజ్' అనే థీమ్‌తో ఇప్పుడు 55వ సదస్సు జరుగుతోంది.

సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా తెలుగు రాష్ట్రాల సీఎంలు

ప్రపంచ ఆర్థిక సదస్సులో ఈ సారి రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఇండియా నుంచి కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నాయకత్వంలో ఐదుగురు కేంద్ర మంత్రులు సిఆర్‌పాటిల్, చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరి, కె రామ్ మోహన్ నాయుడుతో పాటు 100 మంది సభ్యుల బృందం దావోస్ వెళ్లింది. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ...13లో

పరపతి కోసమే ఎంవోయూలు?

దావోస్ సదస్సులో జరిగే ఎంవోయూల్లో సగానికి పైగా ఆచరణలో విఫలమవుతున్నాయనే విమర్శలున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలను పక్కన పెడితే చిన్నా చితక కంపెనీలు దావోస్‌ను తమ సంస్థ వృద్ధికి ఉపయోగించుకుంటున్నాయనే ఆరోపణలున్నాయి. దావోస్ సదస్సులో పాల్గొంటున్న ఆ కంపెనీ షేర్ మార్కెట్లో లిస్టింగ్ అయిందా? ఒక వేళ లిస్టింగ్ అయితే దాని షేర్ విలువెంత? ఆ కంపెనీ విలువెంత? పబ్లిక్ ఇష్యూకు వెళితే ఎంత వరకు మదుపర్లు ఆదరిస్తారు. అనుకున్న నిధులు సమకూరుతాయా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు చాలా కంపెనీల భౌతిక పరిస్థితిని చూస్తే కలగక ...13లో



రాష్ట్రంలో యూనిలివర్ యూనిట్లు

పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ ప్లాంట్ ఏర్పాటు

బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌కు సంసిద్ధత

రాకెట్ తయారీ కోసం స్కైరూట్ రూ.500 కోట్ల పెట్టుబడి

దావోస్ ఎకనామిక్ సదస్సులో రెండో రోజు ఒప్పందాలు

వివరాలు 6లో



14 మంది మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్- ఒడిశా సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్

మృతుల్లో టాప్ కమాండర్ జయరామ్ అలియాస్ చలపతి

చంద్రబాబుపై అలిపిరి దాడి ఘటనలో సూత్రధారి.. అతనిపై రూ. కోటి రివార్డు

ఇద్దరు జవాన్లకు గాయాలు

వివరాలు వెల్లడించిన గరియాబంద్ ఎస్పీ

నక్సలిజం అంతమవుతోందన్న అమిత్ షా

నవతెలంగాణ-చర్ల/రాయ్‌పూర్

ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో మావోయిస్టులకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఒడిశాలోని నౌపడా జిల్లా, ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబాద్ జిల్లా మైనాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధి పుల్హాడి ఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో భద్రతా దళాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. రాష్ట్రంలో ఇద్దరు మహిళా మావోయిస్టులను భద్రతా దళాలు కాల్చి చంపిన మరునాడే ఈ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పోలీసులు చేపట్టిన జాయింట్ ఆపరేషన్‌లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కాల్పులు కొనసాగు తున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో సీనియర్ నక్సల్స్ కమాండర్ జయరామ్ అలియాస్ చలపతి చనిపోయాడని, అతనిపై కోటి రూపాయల రివార్డు ఉన్నదని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు ...13లో

దలాల్ స్ట్రీట్‌కు ట్రంప్ భయం

సెన్సెక్స్ 1235 పాయింట్ల పతనం

రూ.7.1 లక్షల కోట్లు ఆవిరి

ముంబయి : దలాల్ స్ట్రీట్‌ను ట్రంప్ టారీఫ్ భయాలు గడగడలాడించాయి. మంగళవారం కుప్పకూలిన మార్కెట్ల వల్ల ఒక్క పూటలోనే లక్షల కోట్ల సొమ్ము హరిం చుకుపోయింది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్య తలు చేపట్టడంతో త్వరలోనే టారీఫ్‌లు పెంచొచ్చనే అంచనాలతో అమ్మకాల ఒత్తిడి చోటు చేసు కుంది. దీంతో బీఎస్ఈ సెన్సెక్స్ 1,235 ...13లో





డాలర్‌తో రూపాయి భారీగా క్షీణత

14 పైసలు పతనమై రూ.86.59కి

డాలర్‌తో రూపాయి మారకం విలువ మరింత పతనం వైపు దూసుకెళ్తోంది. అటు స్టాక్ మార్కెట్ల పైనే కాదు.. రూపాయి భారీగా క్షీణిస్తోంది. అమెరికా డాలర్‌తో మారకం విలువ 14 పతనమై 86.59కు పడిపోయింది. ట్రంప్ టారిఫ్‌ల భయాలు రూపాయిని ఒత్తిడికి గురి చేశాయి.

గ్రామ సభల్లో రసాభాస

- పథకాల అమలు జాబితాలపై నిలదీతలు, నిరసనలు
- అనర్హుల పేర్లు ఉన్నాయంటూ స్థానికుల ఆగ్రహం
- నాలుగు పథకాలపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు



నవతెలంగాణ- విలేకరులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు రసాభాసగా సాగాయి. నాలుగు సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం నిర్వహించిన సభల్లో కొన్ని చోట్ల కొద్దిపాటి నిరసన వ్యక్త మవ్వగా.. మరికొన్ని చోట్ల స్థానికుల ఆగ్రహం, నిలదీతలతో ముగి శాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా వంటి నాలుగు పథకాలపై అర్హుల పేర్లను ఎంపిక చేసేందుకు గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. అయితే, అనర్హుల పేర్లు ఉన్నాయని, తమకు అన్యాయం జరుగు తోందంటూ పలుచోట్ల గ్రామస్తులు అధికా రులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా పానగల్ మండలంలో 10 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభలకు జిల్లా డీఆర్డీఓ, పానగల్ ప్రత్యేక అధికారి ఉమాదేవి హాజరయ్యారు. అన్నారం, తెల్లరాళ్లపల్లి గ్రామంలో అనర్హులను ఎంపిక చేశారంటూ నిలదీశారు. ఇందిరమ్మ ...5లో


వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు

రేషన్ కార్డులు.. ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ

దరఖాస్తు చేసుకోనివారు ఇప్పటికైనా చేసుకోండి : వీడియో కాన్ఫరెన్సులో డిప్యూటీ సీఎం, మంత్రులు

వివరాలు 5లో

13 నెలలైనా పట్టించుకోరా?


ఇందిరాపార్కు వద్ద ధర్నాలో గిరిజన సంఘం నేతలు, భారీగా హాజరైన ఆదివాసీలు

నెల రోజుల్లో పరిష్కరిస్తామన్నారు

పోరాటాలు తీవ్రతరం చేయక తప్పదు: మాజీ ఎంపీ మిడియం బాబూరావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆదివాసీల సమస్యలను నెలరోజుల్లో పరిష్కరిస్తానంటూ అధికారంలోకి వచ్చి 13 నెలలైనా పట్టించుకోరా? అని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు ప్రశ్నించారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఆదివాసీల తొలంగిపునకు వ్యతిరేకంగా 5, 6 షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసీల హక్కులను కాపాడాలనీ, ఏజెన్సీ పోడు భూములకు హక్కు పత్రాలి వ్వాలని తదితర డిమాండ్లతో మంగళవారం హైదరాబాద్ లోని ధర్నాచౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి మిడియం బాబూరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఆదివాసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటాలను తీవ్రతరం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆదివాసీల ఉపాధికి మార్గం చూపించాల్సిన అవసరముందని తెలిపారు. అటవీ ప్రాంతంలో గుంతకాలు తవ్వుతూ ఆదివాసీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం అడవిపై ఆదివాసీల గ్రామసభలకే అధికారం ఉందని గుర్తు చేశారు. గతంలోనూ అనేక మార్లు పాలన సాగించిన అనుభవమున్న కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం, ...13లో



సమరశీల పోరాటాలకు సమాయత్తం

ప్రజలను ఐక్యం చేయడమే మా కర్తవ్యం

విచ్ఛిన్నకర శక్తులు బలపడకుండా చూస్తాం : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

పీఎన్ఎం పాటల సీడీ ఆవిష్కరణ

వివరాలు 3లో..

ఉద్యమాలే ఊపిరిగా..

ములాఖాత్

'సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల ఏర్పాట్లు విస్తృతంగా జరుగుతున్నాయి. ఈ నెల 25 నుంచి నాలుగు రోజుల పాటు జరుగనున్నాయి. ప్రారంభం రోజే సంగారెడ్డిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా ప్రదర్శన నిర్వహిస్తాం. తదనంతరం బహిరంగ సభ ఉంటుంది. పారిశ్రామిక ప్రాంతమైన సంగారెడ్డి జిల్లాలో మహాసభల జయప్రదం కోసం ఉద్యమాలే ఊపిరిగా భావించే కార్మిక వర్గం నుంచి పెద్ద ఎత్తున సహకారం లభిస్తున్నది' అని సీపీఐ(ఎం) తెలంగాణ నాలుగో మహాసభల ఆహ్వాన కమిటీ చైర్మెన్, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు చెప్పారు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల నేపథ్యంలో నవతెలంగాణ ప్రతినిధి అచ్చిన ప్రశాంత్‌కు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

సంగారెడ్డిలో 25 నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు

అదే రోజు ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ

26 నుంచి 28 వరకు ప్రతినిధుల సభ

హాజరు కానున్న 700 మంది ప్రతినిధులు, పరిశీలకులు

అంచనాలకు మించి సహకరిస్తున్న కార్మికవర్గం

తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకునేలా అమరజ్యోతి ర్యాలీలు : నవతెలంగాణతో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల ఆహ్వాన కమిటీ చైర్మెన్ చుక్క రాములు



ఈసారి అఖిల భారత మహాసభ ఏప్రిల్ మొదటి వారంలో తమిళనాడులోని మధురై నగరంలో జరుగబోతున్నది. ఈ మహాసభ కంటే ముందే జిల్లా, రాష్ట్ర మహాసభలు జరగాలి. ఇప్పటికే రాష్ట్రంలో అన్ని జిల్లాల మహాసభలన్నీ పూర్తయ్యాయి. రాష్ట్ర మహాసభల షెడ్యూల్ విడుదలైంది. నాలుగో మహాసభ సంగారెడ్డిలో జరుగబోతున్నది. సంగారెడ్డి జిల్లా పారిశ్రామిక కేంద్రం. హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉంది. ఆ జిల్లాలో ఈ కాలంలో కార్మికవర్గ ఉద్యమాలు బలంగా జరిగాయి. పరిశ్రమల్లో సీపీఐ(ఎం) నాయకులు గుర్తింపు సంఘాల నాయకులుగా గెలుపొంది కార్మికులకు మంచి వేతన ఒప్పందాలను చేయించడంలో సఫలీకృతులయ్యారు. నిమ్జ్ భూ నిర్వాసితుల పక్షాన పోరాటం చేశాం. మహాసభను నిర్వహించుకునే అవకాశం ఈసారి సంగారెడ్డికి దక్కింది. జిల్లా కమిటీ దాన్ని స్వీకరించింది. మహాసభల ఏర్పాట్లను చేస్తున్నది. మహాసభలు ఈ నెల 25 నుంచి 28 తేదీ వరకు జరుగనున్నాయి. సంగారెడ్డి పట్టణంలో 25న మధ్యాహ్నం రెండు గంటలకు ఇన్స్‌పెక్షన్ బంగ్లా నుంచి ...3లో

బైరాన్‌పల్లి, కేవల్ కిషన్ స్థూపం నుంచి అమరుల జ్యోతులు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో రెండు ప్రాంతాల నుంచి అమరవీరుల జ్యోతులను మహాసభల ప్రాంగణానికి తీసుకురాబోతున్నాం. రైతాంగ సాయుధ పోరాటంలో దొరలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రతిఘటన చేసి ప్రాణాలు అర్పించిన గడ్డ అయిన బైరాన్‌పల్లి నుంచి తెచ్చే అమరవీరుల జ్యోతిని బహిరంగ సభలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్‌కు అందజేస్తాం. అట్లాగే మెదక్ సమీపంలోని పొలంపల్లిలోని కేవల్ కిషన్ స్మారకస్థూపం నుంచి తీసుకొచ్చే అమర వీరుల జ్యోతిని మరో పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులుకు అందజేస్తాం.

దిల్‌రాజు, నవీన్ ఎర్నేని ఇండ్లపై ఐటీ దాడులు



- కార్యాలయాలు, బంధువుల ఇండ్లల్లోనూ సోదాలు
- 11 చోట్ల 55 మంది అధికారుల తనిఖీ
- బ్యాంకు లాకర్లు తెరిపించి సోదాలు


3లో..

71 శాతం నీటివాటా ఇవ్వాలి

- కేటీఆర్ఎంబీలో తెలంగాణ డిమాండ్
- ఏడాది సర్దుబాటును కొనసాగించొద్దు: రాహుల్‌బొజ్జా
- 50:50 నిష్పత్తిని అంగీకరించం: ఏపీ
- నీటివాటాలపై ఇరు రాష్ట్రాల పట్టు
- బోర్డు నిర్వహణపైనా చర్చ

6లో..

కాళేశ్వరం లక్ష్యమేంటి ?



- ప్రాజెక్టును తొందరగానే కట్టారు
- నిబంధనలు పాటించలేదు
- ఆదాయం ఎలా వస్తుంది ? :ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ రామకృష్ణారావుపై న్యాయ కమిషన్ ప్రశ్నల వర్షం
- అప్పులు, డిజైన్లు, బడ్జెట్ చుట్టే విచారణ

6లో..

ఓ వ్యక్తిపై ఎంపీ ఈటల దాడి

- భూకబ్జాకు పాల్పడుతున్నారంటూ కాపాలాదారుడిపై చేయి
- ఆయనతోపాటు తీవ్రంగా కొట్టిన ఎంపీ అనుచరులు
- మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఘటన

నవతెలంగాణ - పోచారం/ ఓయూ

బీజేపీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విచక్షణ కోల్పోయి ఓ వ్యక్తిపై చేయి చేసుకున్నారు. ఆ తర్వాత బీజేపీ కార్యకర్తలు కూడా అతనిపై దాడి చేశారు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం జరిగింది. వివరాల్లోకెళ్తే.. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఏకశిలా



కాలనీలో వివాదంలో ఉన్న ఓ భూమి అంశంపై కొందరు ఎంపీ ఈటల రాజేందర్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం స్థానిక నాయకులతో కలిసి వివాదంలో ఉన్న భూములను పరిశీలించేందుకు ఎంపీ వెళ్లారు. అక్కడ కొందరు వీడియోలు తీస్తూ ఎంపీని అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో ఆగ్రహానికి గురైన ఈటల అక్కడ కాపలాదారుడిగా పని చేస్తున్న ఎండీ రఫీని చెంపదెబ్బ కొట్టారు. ఆ తర్వాత బీజేపీ శ్రేణులు కూడా ఒక్కసారిగా ఆ కాపలాదారుడితో పాటు మరొకరిపై పిడిగుద్దులతో దాడి చేశాయి. దాంతో స్థానికంగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఏసీపీ ఎస్.చక్రపాణి, పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ రాజువర్మ అక్కడకు చేరుకుని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గాయపడిన వ్యక్తులు ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూమిలోకి అకారణంగా తన అనుచరులతో రావడమే కాకుండా.. తమపై భౌతిక దాడులకు పాల్పడ్డారని, ఎంపీతోపాటు ఆయన అనుచరులు, బీజేపీ నాయకులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ హయాంలో పేదలకు భద్రత కరువు : ఎంపీ ఈటల

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల బతుకులకు భద్రత లేకుండా పోయిందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అంతకు ముందు పంచాయతీ నుంచి గృహ నిర్మాణ అనుమతులు లభించాయని, పేదలు ఇండ్ల నిర్మాణాలు చేపట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గృహ నిర్మాణ అనుమతులు నిలిపివేయటం దారుణమన్నారు. పేదల పక్షాన నిలబడాల్సిన పోలీసులు మోసగాళ్లకు ఎలా సహకరిస్తారని ప్రశ్నించారు. పేదలు స్థలాలు కోల్పోయి ఇబ్బందులు పడుతుంటే.. వారికి మద్దతుగా నిలవాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మరిన్ని ఇబ్బందులు పెడుతున్నదని ఆరోపించారు. ప్లాట్ల యజమానులకు తాను అండగా ఉంటానని, ఎవరు వచ్చినా ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడుతున్న బిల్డర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని రాచకొండ సీపీ సుధీర్‌బాబును ఫోన్‌లో కోరారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, మండల అధ్యక్షులు బస్వరాజ్ గౌడ్, ప్లాట్ల యజమానులు తదితరులు ఉన్నారు.

ఎంపీ ఇలా చేయడమేంటి..? :ఏకాశిలా నగర్ వెంచర్ నిర్వాహకులు

ఈటల రాజేందర్ ఎంపీ అయ్యి ఉండి ఇలా దాడి చేయడమేంటని ఏకాశిలా నగర్ వెంచర్ నిర్వాహకులు ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం తార్నాకలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏకశిలా నగర్ భూములకు యజమానులం తామేనన్నారు. ఈ వెంచర్‌కు సంబంధించిన డాక్యుమెంట్లన్నీ తమ వద్ద ఉన్నాయని, అన్ని న్యాయస్థానాల్లో తమకు అనుకూలంగా తీర్పు వచ్చినట్టు చెప్పారు. భూ యజమానులమైన తమను రియల్ ఎస్టేట్ బ్రోకర్లుగా చిత్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలూరు వెంకటేష్, ఆలూరు విజయభాస్కర్ కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధించిన సర్వేనెంబర్ 739, 740, 741, 742, ఘట్కేసర్ మండలంలోని కొర్రెముల గ్రామంలో 47 ఎకరాల 25 గుంటల భూమిని 2007లోనే ప్రభుత్వం ద్వారా మ్యుటేషన్ పొందినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏడెకరాల పట్టా పాస్ పుస్తకం ప్రభుత్వం అందజేసిందని చెప్పారు. సర్వేనెంబర్ 743 నుంచి 747 వరకు రద్దు చేసిన అక్రమ లేఅవుట్లలోని ప్లాట్లను తక్కువ రేటుకు కొని ప్రజలను మోసగించి పెద్ద మొత్తంలో లాభాలు గడించిన వ్యక్తులు కుట్రలు పన్ని తమ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, తమ ఆస్తిని, తమను కాపాడాలని కోరారు. ఎంపీ ఈటల వాస్తవాలు తెలుసుకోకుండా దాడులకు దిగారని ఆరోపించారు. ఎంపీ అయి ఉండి వీధి రౌడీలా వ్యవహరించి, ఆయనతోపాటు అనుచరులు విచక్షణారహితంగా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి దాడిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని చెప్పారు. కబ్జాలకు పాల్పడుతున్న వారికి ఎంపీ సహకరిస్తున్నారని ఆరోపించారు. ఈటల రాజేందర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ
టూరిజం ప్లాజా, 6-3-869, బాలయోగి భవన్, గ్రీన్లాండ్స్, బేగంపేట్, హైదరాబాద్ - 500016

ఫైల్ నెం.321/2023/YTDA తేది: 20-01-2025

పబ్లిక్ నోటీస్

[illegible] సర్వే నం.314/P [illegible] 70460.49 [illegible] ... లేఅవుట్ నెం. 1321/2023/YTDA, తేది: 21-04-2023 ... సర్వే నం.314/P లోని 70293.48 ... 640, A.C. గార్డ్స్, హైదరాబాద్ ... [illegible]

సం/-
డైరెక్టర్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్
//t.c.f.b.o.//

hmda హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
అర్బన్ ఫారెస్ట్రీ
హెచ్‌జిసిఎల్ ఆఫీసు బిల్డింగ్, నానకరామ్‌గూడ, హైదరాబాద్-500032

Rc.No.1713/UF/HMDA/2024., తేదీ : 16.01.2025

టెండర్ నోటిఫికేషన్

హెచ్ఎండిఏ జురిస్‌డిక్షన్‌లో ... పునరుద్ధరణ కొరకు హెచ్ఎండిఏ టెండర్లను ఆహ్వానిస్తున్నది., ఏదైనా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్లు/ సంస్థలలోని రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుంచి., ఎవరికైతే ఇదే స్వభావం కలిగిన పనులు చేయడంలో పూర్వ అనుభవం ఉన్నదో, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ పైన. బిడ్‌ల ఫిల్లింగ్‌కు చివరి తేదీ : 31.01.2025. తదుపరి వివరాల కొరకు దయచేసి ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://tender.telangana.gov.in చూడగలరు.

సం/- డైరెక్టర్, అర్బన్ ఫారెస్ట్రీ, హెచ్ఎండిఏ.

DIPR R.O.No.9418-PP/CL/ADVT/1/2024-25, Dt: 21-01-2025

తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఖుతుబుల్లాపూర్ సర్కిల్-25

సవరణ

G.O. Rt.No.247 of MA & UD (Engg.) Department., తేది : 09-04-2018 ప్రకారం టెండర్‌ను ఆహ్వానించు కాలవ్యవధికి ఇక్కడ పేర్కొంటున్న మార్పులు చేయడమైనది

ఈవెంట్లు డౌన్‌లోడ్ ప్రారంభ తేది డౌన్‌లోడ్ ముగింపు తేది ప్రైస్ బిడ్ తెరిచేది ఇచ్చినది ఇలా 22.01.2025 @ సా.2.30 గం. 10.02.2025 @ సా.2.30 గం. 10.02.2025 @ సా.2.30 గం. చదవాల్సింది ఇలా 22.01.2025 @ సా.2.30 గం. 31.01.2025 @ సా.2.30 గం. 31.01.2025 @ సా.2.30 గం. మిగతా షరతుల్లో మార్పు లేదు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,

DIPR R.O.No.9430-PP/CL/ADVT/1/2024-25, Dt:21.01.2025 ఖుతుబుల్లాపూర్ సర్కిల్-25, జిహెచ్ఎంసి.

PUBLIC NOTICE

General public are hereby noticed/ informed that, M/S. SATCOM TECHNOLOGIES represented by Partners Sri, T. Dileep and Sri- Appana Srinivasa Vijaya Kumar having their principal place of business in Hyderabad, Telangana, India has decided to dissolve the firm having PAN: AAKFS1186K- Any person having any claims or objections may inform to the undersigned in writing a week from today failing which we will proceed with the dissolution process as if there are no objections or claims from anyone.

Sd/- M/S. SATCOM TECHNOLOGIES
Represented by Partners
Sri- T. Dileep and Sri, Appana Srinivasa Vijaya Kumar
Hyderabad, Teiangana. Mobile - +91 9849023206.

SOUTH INDIAN Bank

బ్రాంచ్ చిరునామా : ఎన్ఎస్ఆర్ ఆర్కేడ్, గౌరీశంకర్ నగర్, రోడ్ నెం.10, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034. బ్రాంచ్ మెయిల్ ఐడి : br0652@sib.co.in

బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన బంగారం వేలం కొరకు

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లియర్ చేయాలని కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఏదైతే ఉన్నదో ప్రాతిపదికన" & "అక్కడ ఏదైనా ప్రాతిపదికన" & "రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" తప్పితంగా బంగారు ఆభరణాల యొక్క ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. రుణగ్రహీత శ్రీ. అరవింద్ జైన్, ఖాతా నెంబర్ : 0652653000009379 కొరకు 28.01.2025న మ.12.00గం.ల నుండి సా.03.00గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును. మరింత సమాచారం కోసం ఆక్షన్ టైగర్‌ను 6352632523 వద్ద సంప్రదించగలరు.

సం/- మేనేజర్,
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
మూసాపేట్ సర్కిల్-23

ఎల్ఆర్ నెం. 28/జిహెచ్ఎంసి/ఎంపిటి-23/ఇఇ/2024-2025 తేది:21-01-2025

1) దిగువ పేర్కొన్న అవసరమైన జిహెచ్ఎంసి, మూసాపేట్ (సర్కిల్-23) యొక్క కొటేషన్లు వార్షిక మెయింటెనెన్స్ మరియు టిప్పింగ్ కొరకు కొటేషన్లు కోరబడుతున్నవి. 1) ఫొటోగ్రాఫర్‌ను ఏర్పాటు చేసుకోవడం, 2) భద్రతా జాకెట్‌ల యొక్క సరఫరా మరియు ఏర్పాటు చేయడం, 3) సేఫ్టీ కోన్‌ను సరఫరా చేయడం మరియు ఏర్పాటు చేయడం, 4) సేఫ్టీ హూస్ యొక్క సరఫరా చేయడం మరియు ఏర్పాటు చేయడం, 5) హెల్మెట్లను సరఫరా చేయడం ... [illegible]

గమనిక: 1) తయారీదారు/సరఫరాదారు/ఎంటర్‌ప్రైజెస్/ఏజెన్సీలు సీల్డ్ కొటేషన్లను 28-01-2025 తేదీన మ.గం.1-00 లేదా అంతకంటే ముందుగా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారి కార్యాలయం, మూసాపేట్ సర్కిల్-23, జిహెచ్ఎంసి వద్ద సంస్థ/ఏజెన్సీ వద్ద మొత్తం వివరాలతో పాటుగా ఐటెమ్ కోట్ చేస్తూ లెటర్ హెడ్‌పై ప్రదర్శించాలి.
2) కోట్ చేయబడిన ధర వద్ద 18శాతం అదనంగా జిఎస్‌టి విధించబడును.
3) లెటర్ ప్యాడ్‌పై జిఎస్‌టి నెంబర్ తప్పకుండా పొందుపర్చాలి.
4) పైన పేర్కొన్న షెడ్యూల్ ఐటమ్స్ యొక్క వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారి కార్యాలయం, జనతా నగర్, మూసాపేట్-500018 వద్ద 27-01-2025, సా.గం.4-00 లోపు పొందవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
మూసాపేట్ సర్కిల్-23, జిహెచ్ఎంసి

DIPR R.O.No. 9435-PP/CL/ADVT/1/2024-25, Dt: 21.01.2025

లగచర్ల రైతులకు బెయిల్



నవతెలంగాణ-హైదరాబాద్

గ్రీన్ ఫార్మా సిటీ ఏర్పాటు కోసం భూసేకరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిన అధికారులపై దాడికి పాల్పడ్డారనే కేసులో నలుగురు రైతులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గతంలో ఒక కేసులో బెయిల్ ఇచ్చింది. వాళ్లు విడుదలైన మరుసటి రోజునే పోలీసులు మరో కేసులో అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ కేసులో రైతుల నుంచి రూ.25 వేల పూచీకత్తు తీసుకుని విడుదల చేయాలని కందిలోని సంగారెడ్డి జైలు సూపరింటెండెంట్‌కు ఆదేశాలు జారీ చేసింది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలో అధికారులపై దాడికి సంబంధించిన కేసులో అరెస్టయిన ఎం. రమేష్, ఎం. గోపాల్ నాయక్, ఎం. మాదరయ్య, పి. మంగ్యానాయక్‌లను విడుదల చేయాలని మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటరు దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది.విచారణను ఫిబ్రవరి 12కు వేసింది.

కేంద్రానికి నోటీసులు

లైంగిక దాడి ఘటనల్లో మహిళల రక్షణకు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ పిల్ దాఖలు చేశారు. ఈ పిల్‌లో నాలుగు వారాలుగా కేంద్ర ప్రభుత్వం కౌంటర్ వేయకపోవడంతో హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఇదే చివరి అవకాశమనీ, కౌంటర్ వేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. విచారణను ఫిబ్రవరి 4కి వాయిదా వేస్తూ హైకోర్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. 'లైంగికదాడికి పాల్పడిన వ్యక్తికి శిక్ష పడిన మూడు నెలల్లోగా అతని ఆస్తిలో 50 శాతం బాధితురాలికి ఇవ్వాలి. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలి. ఆ తరువాత నెలలోగా కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. కోర్టు మూడు నెలల్లోగా తీర్పు చెప్పాలి' అని పిల్‌లో పాల్ పేర్కొన్నారు.

క్రీడలు స్నేహ పూర్వక వాతావరణానికి దోహదం

- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

నవతెలంగాణ-అంబర్‌పేట్



క్రీడలు స్నేహ పూర్వక వాతావరణానికి దోహదపడుతాయని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. అంబర్‌పేట్‌లోని జలమండలి క్రికెట్ గ్రౌండ్‌లో మంగళవారం రాజీవ్ గాంధీ 18వ స్మారక అండర్-19 డే అండ్ నైట్ టీ-20 లీగ్ క్రికెట్ చాంపియన్ షిప్-2025 పోటీలు ప్రారంభమయ్యాయి. క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మెన్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ పోటీలకు దీపాదాస్ మున్షీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్‌లు ప్రతిభ కలిగిన పేద క్రీడకారులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గత కొన్నేండ్లుగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర ఎమ్మెల్యే జేఏ హసన్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కమలాకర్ రావు, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శులు ఆర్.లక్ష్మణ్ యాదవ్, బోల్లు కిషన్, క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ శంభూల శ్రీకాంత్ గౌడ్, హైదరాబాద్ అధ్యక్షులు ఆది అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ స్పౌజ్ బదిలీలు చేపట్టాలి : పీఆర్టీయూ తెలంగాణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొందరికీ కాదనీ, ఉపాధ్యాయులందరికీ స్పౌజ్ బదిలీలకు అవకాశం కల్పించాలని పీఆర్టీయూ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్దుల్లా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 834 మంది టీచర్లకు స్పౌజ్ బదిలీలను చేపట్టి సొంత జిల్లాలకు పంపించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిపోయిన ఉపాధ్యాయుల దంపతుల బదిలీల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వారికీ న్యాయం చేయాలని కోరారు. కొన్ని జిల్లాల్లో ఖాళీలున్నా అందరినీ పరిగణనలోకి తీసుకోకపోవడం శోచనీయమని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయ దంపతులందరికీ బదిలీలను చేపట్టాలని సూచించారు.

నిరుద్యోగులకు నష్టం లేకుండా స్పౌజ్ బదిలీలుండాలి

- డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో నిరుద్యోగులకు నష్టం లేకుండా స్పౌజ్ టీచర్ల బదిలీలను చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యాశాఖ విడుదల చేసిన 834 మంది ఉపాధ్యాయ స్పౌజ్ బదిలీల జాబితాలో కొన్ని జిల్లాలకు ఎక్కువ మంది ఉపాధ్యాయులు వచ్చే అవకాశముందని తెలిపారు. దీంతో నిరుద్యోగులకు నష్టం కలుగుతుందని వివరించారు. వచ్చే డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. హన్మకొండ, కరీంనగర్, సిద్ధిపేట, వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఎక్కువ మంది ఉపాధ్యాయులు స్పౌజ్ బదిలీలపై రావడం వల్ల ఆయా జిల్లాల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై ప్రభావం పడుతుందని తెలిపారు.

GAYATRI BIOORGANICS LIMITED
6-3-1090, TSR Towers, B Block, Third Floor, Rajbhavan Road, Somajiguda, Hyderabad-500082, Telangana.
Website: www.gayatribioorganics.com, CIN: L24110TG1991PLC013512
31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం
(మొత్తం రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-09-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31-12-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31-03-2024 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	-	-	-	-	-	-
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల నికరలాభం/(నష్టం))	ms)(16.06)	(17.81)	(14.24)	(55.19)	(45.16)	(68.12)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకునికరలాభం/(నష్టం) (అసాధారణ తరువాత మరియు / లేదా అసాధారణ ఐటంలు)	(16.06)	(17.81)	(14.24)	(55.19)	(45.16)	(68.12)
	(16.06)	(17.81)	(14.24)	(55.19)	(45.16)	(68.12)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(16.06)	(17.81)	(14.24)	(55.19)	(45.16)	(68.12)
ఈక్విటీ వాటా మూలధనం	7,878.81	7,878.81	7,878.81	7,878.81	7,878.81	7,878.81
ఇతర ఈక్విటీ						(11,327.36)
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) -బేసిక్ మరియు డైల్యూటెడ్	(0.02)	(0.02)	(0.02)	(0.07)	(0.06)	(0.09)

గమనిక: 1) సెబీ (లిస్టింగ్ ఓబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌తో దాఖలు చేయబడిన 31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధసంవత్సరం కొరకు త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు సారాంశం పై విధంగా ఉన్నది. మరియు ఆడిట్‌చేయని ఫైనాన్షియల్ సిద్ధం చేయబడినవి. సదరు త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.gayatribioorganics.com పై అందుబాటులో ఉన్నవి.

బోర్డు యొక్క ఉత్తర్వుల మేరకు
గాయత్రి బయోఆర్గానిక్స్ లిమిటెడ్ కొరకు
సం/-
చైర్మన్

ప్రదేశం: హైదరాబాద్
తేది : 20-01-2025

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహాల్లి హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో చెప్పబడిన నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన చెప్పబడిన చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏదైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	పలనియప్పన్ పి & సుజాపితి ఎస్ / సెక్టార్ 6, ఎలంకానగర్, కుంభకోణం, టీఎస్ నెం.2041/1, ప్లాట్ 13 , బ్లాక్ 40, కుంభకోణం-612001/ 612001/ LBKUM00002480409	(లోన్ డాక్యుమెంట్‌లో వివరించిన విధంగా/ఆస్తి డాక్యుమెంట్ కవర్ చేసినది:- ప్లాట్ నెం. 13, వార్డు నెం.6, టిఎస్ నెం.2041/1,ఎలంకానగర్, ఉల్లూరు, కుంభకోణం-612001., భౌతిక స్వాధీనతా తేది : 20 జనవరి, 2025.	31/01/2019 Rs. 19,89,286/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం. ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : జనవరి 22, 2025,
ప్రదేశం : హైదరాబాద్.

నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

PUBLIC NOTICE

This is to inform you that the Partnership Firm M/S. BONZA ENTERPRISES, having Registered Office at H.No. 6-3-650/318/A, Maheshwari Chambers, Somajiguda, Hyderabad, Telangana-500082. And Plant at Plot No. 46A Sector-2, Kandla Special Economic Zone, Gandhidham, Kutch-Gujrat-370230.

Vide Registration No 1189 of 2024, is registered under section 63(1) of the Indian Partnership ACT, 1932 read with the rules 1961 is dissolved the firm.

Notice is hereby given that M/S. BONZA ENTERPRISES, is dissolved with effect from 18/01/2025.

Hyderabad | Date : 18/01/2025

ANIRUDH PRASAD AGARWAL
Managing Partner
M/S. BONZA ENTERPRISES
#6-3-650/318/A, Maheshwari Chambers, Somajiguda, Hyderabad-500082 (TG)
Plat & Plot No. 46A, Sector-2, Kandla Spl. Economic Zone, Gandhidham, Kutch-370230 (Gujarat)

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహాల్లి హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏదైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	పొలవలన వెంకట అనుపమ శరత్ /బలివాడ వెంకట శ్రావణ్‌కుమార్ / LBHYD00006050302/ LBHYD00006131152	(రుణపత్రంలో వివరించినవిధం/ఆస్తి పత్రంలో కవరైనది:- నెం.3-145/7 కలిగిన ఇల్లు మొత్తం మరియు భాగం, పిటిఐఎన్ నెం. 1177000589తో, ప్లాట్ నెం.10పైన, విస్తీర్ణం : 140 చ. గజాలు లేదా 117.05 చ. మీటర్లకు సమానం, 1016.75 చ. అడుగుల ప్లింత్ ఏరియా కలిగియున్నది, ఆర్.సి.సి. పైకప్పుతో, సర్వే నెంబర్ : 200/ఎ లో, సరస్వతి ఎన్‌క్లేవ్ వద్ద ఉన్నది, గుర్రంగూడ హెచ్/ఓ, నాదేర్‌గుల్ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, మరియు సరిహద్దులు :- ఉత్తరం: ప్లాట్ నెం.11, దక్షిణం : ప్లాట్ నెం.9, తూర్పు : ప్లాట్ నెం.25 వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.13 / లాంఛనప్రాయ స్వాధీనత: 18-01-2025.	23-09-2024 Rs. 46,01,062.16/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : జనవరి 22, 2025,
ప్రదేశం : హైదరాబాద్ & రంగారెడ్డి

నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు

వ. సంఖ్య	రుణగ్రహీత(ల) పేరు (ఎ)	తాకట్టు ఆస్తి వివరాలు (బి)	ఎన్‌పిఎ తేదీ (సి)	బకాయివున్న మొత్తం (రూ.) (డి)
1.	రుణ ఖాతా నం. HHLHYD00426079 1. సుధా సింగ్ 2. సింగ్ జయ భాదర్ అలియాస్ జయ్ బహదూర్ సింగ్	ఫ్లాట్ నం. 102, మొదటి అంతస్తు, మహాలక్ష్మీ ఎన్‌క్లేవ్, బహిరంగ భూమి, సర్వే నం. 309, నిజాంపేట గ్రామం మరియు గ్రామపంచాయతీ, బాచుపల్లి మండలం, మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్- 500090, తెలంగాణ.	04.12.2024	08.01.2025 నాటికి రూ. 24,49,482.48/- (ఇరవై నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల నాలుగు వందల ఎనభై రెండు రూపాయలు మరియు నలభై ఎనిమిది పైసలు మాత్రమే)

పైన పేర్లు ఇవ్వబడిన రుణ గ్రహీత(లు) రుణ ఖాతా(ల)లో ఆర్థిక క్రమశిక్షణను పాటించడంలో విఫలమయ్యారు మరియు కంపెనీ నిర్వహించే మామూలు వ్యాపార నిర్వహణలో తిలించేమిటంటే నిర్వహించబడే ఖాతాల పుస్తకాల ప్రకారం, బకాయివున్న మొత్తాన్ని కాలమ్ డి సూచిస్తోంది.

రుణ గ్రహీత(లు) అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో పదేపదే విఫలమవుతున్న కారణంగా, రెగ్యులేటరీ అథారిటీ జారీచేసిన ఆస్తుల వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాల లోపల సదరు రుణ ఖాతాను కంపెనీ నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది (కాలమ్ సిలో తేదీ నాటికి ఉన్నట్లుగా). అనంతరం, ప్రతి రుణగ్రహీతకు చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసులు కూడా జారీచేయడమైనది.

పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుంచి 60 రోజుల లోపల అప్పటి వరకు అయినవడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో సహా, పైన కాలమ్ డి లో సూచించబడిన చెల్లించవలసిన బకాయిలు మొత్తాన్ని చెల్లించడం ద్వారా కంపెనీ పట్ల ఉన్న అతని/ఆమె బాధ్యతలను పూర్తిగా నెరవేర్చవలసిందిగా పై రుణగ్రహీత(లు)ను కంపెనీ కోరుతోంది, అలా చెల్లించని పక్షంలో, పైన కాలమ్ బిలో తెలియజేసిన తనఖాఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు కంపెనీకి హక్కువుంది మరియు చట్టంలో కంపెనీకి లభించే ఎలాంటి ఇతర చర్యనైనా కూడా తీసుకుంటుంది.

సర్ఫేయిసి చట్టం సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం, "బహిరంగ వేలం ద్వారా, ప్రజల నుంచి కొటేషన్, టెండర్ పిలవడం ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటీ ద్వారా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విక్రయించేందుకు నోటీసు ప్రచురితమైన తేదీ వరకు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు అవుట్‌స్టాండింగ్ బకాయిల పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత సమర్పించవచ్చు. పైన తెలియజేసిన చట్టబద్ధంగా ప్రిస్క్రయిబ్ చేసిన కాల వ్యవధి లోపు సెక్యూర్డ్ ఆస్తిని రిడీమ్ చేసుకోవడంలో రుణగ్రహీత విఫలమైతే, ఆస్తిని రిడీమ్ చేసుకునేందుకు రుణగ్రహీతకు హక్కు లేదని కూడా గమనించాలి."

సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (13) నిబంధనల ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి లేకుండా, నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులు వేటినైనా విక్రయం, లీజు లేదా ఇతరత్రా (తన వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా ఇతరత్రా) బదిలీచేయకుండా మిమ్మల్ని ఇందుమూలంగా నిషేధించడమైనది.

స్థలం : హైదరాబాద్

సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్ కోసం
(గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలిచేవారు)
అధీకృత అధికారి

Chola చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: చోళా క్రెస్ట్", సి54 & 55, సూపర్ బి-4, తిరువికా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ చిరునామా: జి2 నెం.1-8-384/385, గౌరా గ్రాండ్, 3వ అంతస్తు, ఎస్.పి.రోడ్, రసూల్‌పురా, సికింద్రాబాద్-500003

రూల్ 8(1) క్రింద స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారులు మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువగలసెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసు పేర్కొనబడిన మొత్తాలు 03.08.2024 నాటికి రూ.64,32,181.00 (రూపాయలు అరవైనాలుగు లక్షల ముప్పైరెండువేల ఒకవంద ఎనభైఒకటి మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు: 1) పద్మావతి బొప్పన (దరఖాస్తుదారు) 2) కుటుంబరావు బొప్పన (సహ-దరఖాస్తుదారు) ఇరువురి నివాసం: 8-3-191/223, ఫ్లాట్ నెం.119/బి, వెంగల్ రావు నగర్, ఎస్ఆర్ నగర్, సంజీవ్ రెడ్డినగర్, హైదరాబాద్, తెలంగాణ-500038. 3) యుక్త వేద పూజా స్టోర్స్ (సహ-దరఖాస్తుదారు) 4) శ్రీ కలెక్షన్స్ (సహ-దరఖాస్తుదారు): ఇరువురి నివాసం: ఇ.నెం.8-3-224/8/69, ఫ్లాట్ నెం.జి-25, ఫ్లాట్ నెం.జి 1, సర్వే నెం.150 మరియు 19, జి-బ్లాక్, వార్డ్ నెం.8, శ్రీ సాయినాథ్ రెసిడెన్సీ, అన్నపూర్ణ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, మధురా నగర్, హైదరాబాద్, తెలంగాణ-500038 మరియు రుణ ఖాతా నెంబరు: HE01HYR00000051658 వారిని కోరుతూ మీ రుణ ఖాతాలకు సంబంధించి తేది.03.08.2024 నాటి డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ సంతకందారు ఎస్.ఆర్.నెం.4952 ఆఫ్ 2024 యొక్క సిఆర్ఎల్ ఎం.పి.నెం.2106 ఆధారంగా గౌరవ కోర్ట్ ఆఫ్ XIV అడిషనల్ చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్, హైదరాబాద్ వారి తేది.10.12.2024 నాటి ఉత్తర్వుల ప్రకారం సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఆస్తిని 20.01.2025న స్వాధీనంలోకి తీసుకున్నారు. సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులోనున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) క్రింద రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు. ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులతో ఎవరైనా ఏమేని లావాదేవీలు జరుపదలచిన వారు మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి బాకీ మొత్తాలు 03.08.2024 నాటికి రూ.64,32,181.00 (రూపాయలు అరవైనాలుగు లక్షల ముప్పైరెండువేల ఒకవంద ఎనభైఒకటి మాత్రమే)మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

స్థిరాస్తికి సంబంధించిన వివరణ

మధురానగర్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్‌లోని ఫ్లాట్ నెం.జి-25 వద్దగల సర్వే నెం.లు 150 మరియు 19లోని వార్డు నెం.8లో ఎంసిహెచ్ నెం.8-3-224/8/69 కలిగిన ఆవరణలోని 286 చ.గ.లు లేదా 239 చ.మీ.ల విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను 40 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహా (రమ్మిడి ఏరియాతోకలిపి) 900 చ.అ.ల విస్తీర్ణపు శ్రీ సాయినాథ్ రెసిడెన్సీ యొక్క గ్రౌండ్ ఫ్లోర్ (రోడ్ సైడ్)లోని ఫ్లాట్ నెం.జి-1 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: కారిడార్ & ఫ్లాట్ నెం.జి-2, దక్షిణం: ఓపెన్ టు స్కై & రోడ్, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై

తేది: 22-01-2025
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

CanFin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS
కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
ఎల్‌బి నగర్ బ్రాంచ్, 3-11-114, ప్లాట్ నెం.2, 1వ అంతస్తు, శ్రీ నిలయం, ఆర్టీసీ కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074.ఫోన్:040-49501072/7625079163
Email : lbnagar@canfinhomes.com (CIN No.: L85110KA1987PLC008699)

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

క్రింది సంతకందారుడు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు అధీకృత అధికారి. సదరు అధికారివారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీత /సహ-ఋణగ్రహీత / హామీదారులకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60రోజుల లోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీతలు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తిని సదరు నిబంధనలలోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఈ దిగువ తెలిపిన తేదీన క్రింది సంతకందారుడు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

క్ర సం	ఋణగ్రహీతలు మరియు హామీదారుల పేర్లు	స్థిరాస్తుల వివరములు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనత తేది
1)	ఋణగ్రహీత: శ్రీమతి జె.మాలతి, భర్త: జె.శేఖర్, ఇ.నెం.12-49/ఎ, తిలక్ నగర్, కల్వకుర్తి, మహబూబ్ నగర్, తెలంగాణ-509324. సహ-ఋణగ్రహీత: జె.శేఖర్, తండ్రి: జె.అల్లాజీ, ఇ.నెం.12-49/ఎ, తిలక్ నగర్, కల్వకుర్తి, మహబూబ్ నగర్, తెలంగాణ-509324.	వనస్థలిపురం, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెంట్ రెవెన్యూ మండలం, తుర్కయంజాల్ గ్రామం, సర్వే నెం.లు.4,5,6,6/డి, 6/ఈ, 7/సి మరియు 7/డి, శ్రీ సాయి హోమ్స్, అవిభాజ్యపు వాటా 35 చ॥గ॥ (మొత్తం 913.69 చ॥గ॥ల భూమి విస్తీర్ణంలోని)లతో 1025 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్)లలో ప్లాట్ నెం.లు.71 పడమర భాగం, 72 పడమర భాగం, 73 పడమర భాగం మరియు 74 ఉత్తరం-దక్షిణం భాగం లో నిర్మితమైన ఎస్ఎస్‌బి రెసిడెన్సీ-1, సెకండ్ ఫ్లోర్‌లోని ఇంటి నెం.7-90/బి1/206 (పిటిఐఎన్ నెం.1200903077)గా గల ఫ్లాట్ నెం.206. ఫ్లాట్‌నకు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.205, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై. భూమినకు హద్దులు: ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.74 దక్షిణం-ఉత్తరం భాగం, తూర్పు: ప్లాట్ నెం.71 తూర్పు భాగం, ప్లాట్ నెం.72 తూర్పు భాగం, ప్లాట్ నెం.73 తూర్పు భాగం మరియు ప్లాట్ నెం.74 ఉత్తరం తూర్పు భాగం, పడమర: పొరుగువారి భూమి.	06.11.2024	రూ. 31,21,387/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల ఇరవై ఒక్క వేల మూడు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే)	17.01.2025
2)	ఋణగ్రహీత: శ్రీ పటారు ప్రజాపతి, తండ్రి: శ్రీ పటారు రామచందర్, ఇ.నెం.1-3-176/డి, ఉన్నకోట, తాళ్ళబస్తీ, కవాడిగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్-500080. సహ-ఋణగ్రహీత: శ్రీమతి పటారు మణిమాల, భర్త: పటారు ప్రజాపతి, ఇ.నెం.1-3-176/డి, ఉన్నకోట, తాళ్ళబస్తీ, కవాడిగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్-500080.	తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జమీస్తాపూర్, బాపూజీ నగర్ వద్దనున్న మున్సిపల్ నెం.1-6-174/72/1/ఎ, (పిటిఐఎన్ నెం. 1090135977) గా గల 162 చ॥గ॥ లేదా 135.43 చ॥మీ॥లలో అవిభాజ్యపు వాటా 20.25 చ॥గ॥ లేదా 16.93 చ॥మీ॥లలోని అన్ని కామన్ ఏరియాలతో గల సెకండ్‌లోని ఫ్లోర్ ఎస్1. భూమి హద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు & 4'-6" వెడల్పు కామన్ ఓపెన్ స్పేస్, దక్షిణం: 20అ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి ఇంటి నెం.1-6-174/12/1 & 12/1ఎ & 6'-0" వెడల్పు కామన్, ఓపెన్ స్పేస్ & 1-6-174/12/1 & 12/1/ఎ, పడమర: పొరుగువారి ఇంటి నెం.1-6-174/బి/14 & 4'-6' వెడల్పు కామన్ ఓపెన్ స్పేస్. ఫ్లాట్ హద్దులు: ఉత్తరం: ఎస్2, దక్షిణం: కారిడార్, తూర్పు: స్టెయిర్‌కేస్, పడమర: కారిడార్.	06.11.2024	రూ. 36,74,441/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే)	17.01.2025
3)	ఋణగ్రహీత: శ్రీ యాదట్టి మురళీ కృష్ణ సాగర్, తండ్రి: యాదట్టి భాస్కర్ సాగర్, ఫ్లాట్ నెం.16 ఉపి, గణేష్ నగర్ కాలనీ, ఆర్ఎన్ రెడ్డి నగర్, మీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500097. సహ-ఋణగ్రహీత: శ్రీమతి వై.భారతి, భర్త: యాదట్టి భాస్కర్ సాగర్, ఫ్లాట్ నెం.16 ఉపి, గణేష్ నగర్ కాలనీ, ఆర్ఎన్ రెడ్డి నగర్, మీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500097.	రంగారెడ్డి జిల్లా, ఎల్‌బి నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రిజిస్ట్రేషన్, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, మీర్‌పేట్ గ్రామం, ప్రశాంతి హిల్స్, బ్లాక్ నెం.3 వద్దనున్న సర్వే నెం.43, ప్లాట్ నెం.337లోని శరణ్యాస్ ఆర్కేడ్ పేరు గల రెసిడెన్షియల్ కాంప్లెక్స్, 311 చ॥గ॥లలోని అవిభాజ్యపు వాటా భూమి 23.92 చ॥గ॥ లేదా సమానమైన 20 చ॥మీ॥లలోని 850 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల ఇంటి నెం.3-19/11గా గల డోర్ నెం.3-19/1/401/ఎ/1 (పిటిఐఎన్ నెం.1195400440)గా గల మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.401నకు హద్దులు: ఫ్లాట్‌నకు హద్దులు: ఉత్తరం: స్టెయిర్‌కేస్ & 6'6" కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, భూమినకు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.338, దక్షిణం: ఫ్లాట్ నెం.336, తూర్పు: ప్లాట్ నెం.380, పడమర: 30' వెడల్పు రోడ్డు.	06.11.2024	రూ. 25,94,151/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల తొంభై నాలుగు వేల నూట యాభై ఒక్క రూపాయలు మాత్రమే)	17.01.2025

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన బకాయి మరియు వడ్డీ కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

తేది: 22.01.2025, ప్రదేశం: ఎల్‌బి నగర్, హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్



సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల కోసం

రూ.50వేల విరాళం

మద్దూరి లాలమ్మ కుటుంబ సభ్యుల సాయం

నిధి కింద ఇచ్చే ప్రతి పైసా ప్రజా ఉద్యమాలకే..

పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సుధాభాస్కర్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని అస్తాబల్‌కు చెందిన మద్దూరి లాలమ్మ కుటుంబ సభ్యులు సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల జయప్రదానికి మేము సైతం అంటూ అండగా నిలిచారు. తమ వంతు సాయంగా రూ.50 వేల చెక్కును లాలమ్మ చేతుల మీదుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. సుధాభాస్కర్, జిల్లా కార్యదర్శి జి.జయరాజ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బి.మల్లేష్, ఏ.మాణిక్‌కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. సుధాభాస్కర్ మాట్లాడుతూ.. ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసేది సీపీఐ(ఎం) మాత్రమే అని అన్నారు. మీరు ఇచ్చే నిధి.. ప్రజా ఉద్యమాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. లాలమ్మ కుటుంబం పార్టీ నిధి కింద ఇచ్చిన రూ.50 వేలు.. రూ.50లక్షలతో సమానమని.. వారి కుటుంబాన్ని అభినందించారు. మీరిచ్చే ప్రతి పైసా ప్రజ ఉద్యమాలకు వినియోగించనున్నట్టు చెప్పారు. ఈనెల 25న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు అశోక్, లక్ష్మి, బాలరాజ్, శివకుమార్, దుర్గ ప్రసాద్, కుటుంబ సభ్యులు నాగమణి, ఉమారాణి, విజయలక్ష్మి నీలిమ, ప్రసన్న, హారిక తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలే ఊపిరిగా..

(మొదటిపేజీ తరువాయి)



సంగారెడ్డి చౌరస్తా వరకు ప్రజాప్రదర్శన ఉంటుంది. ఆ తర్వాత పీఎస్ఆర్ గార్డెన్‌లో బహిరంగ సభ ఉంటుంది. సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఇతర నాయకులు హాజరుకానున్నారు. సభకు సంబంధించి ఏర్పాట్లు పూర్తికావచ్చాయి. మహాసభకు ప్రతినిధులు, పరిశీలకులు 700 మంది దాకా హాజరు కాబోతున్నారు. వారే కాకుండా కళాకారులు, అతిథులు, వాలంటీర్లు ఇతరులు మరో 300 మంది వచ్చే అవకాశముంది. ఈ నేపథ్యంలోనే నాలుగు రోజుల పాటు వెయ్యి మందికి భోజన, వసతి ఏర్పాట్లు చేస్తున్నాం.

శక్తికి మించి సహకరిస్తున్న కార్మిక వర్గం

సీపీఐ(ఎం) కార్మికవర్గ పార్టీ. మహాసభ బాధ్యతను కార్మికవర్గమే తీసుకోవాలని కార్మికులను సన్నద్ధం చేశాం. మంచి ఆదరణ వచ్చింది. సీఐటీయూ యూనియన్ ఉన్న అన్ని పరిశ్రమల్లోనూ కార్మికులు తమ శక్తికి మించి ఆర్థికంగా విరాళాలను అందించారు. కొందరు నెల వేతనాన్ని, మరికొందరు 15 రోజుల, వారం రోజుల వేతనాన్ని, చాలా మంది కార్మికులు ఒక్క రోజు వేతనాన్ని విరాళంగా ఇచ్చారు. కార్మికులు ఈ విధంగా ముందుకు రావడాన్ని మేం మొదటిసారిగా చూస్తున్నాం. ఇదో రకమైన చైతన్యం. తమ ఇండ్లలో ఏదో పండగ జరగబోతుందన్న చైతన్యం వెల్లివిరుస్తోంది. దీంతో మాకు విశ్వాసం మరింత పెరిగింది. మహాసభ నిర్వహణ మొత్తం కూడా పారిశ్రామిక కార్మికుల సహకారంతోనే జరుగబో తున్నది. మహాసభ ప్రతినిధులకు పారిశ్రామిక కార్మికులే ఆత్మీయ ఆహ్వానాన్ని అందివ్వబోతున్నారు. కొత్తపద్ధతిలో మహాసభ నిర్వహించడంలో మేం జయప్రదం అవుతామనే విశ్వాసం ఉంది. ఇప్పటికే మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు నిర్వహించాం. సంగారెడ్డి, పటాన్‌చెరులో టూకే రన్ చేపట్టాం. అనేక అంశాల మీద 10కిపైగా సెమినార్లు నిర్వహించాం. ఇవన్నీ మహాసభల నిర్వహణ గురించి ప్రజల్లోకి తీసుకెళ్ల గలిగాం. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా రూపొంది ంచిన సైన్స్‌ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను సీనియర్ నాయ కులు ఆర్.సుధాభాస్కర్ మంగళవారం ప్రారంభించారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రచారజాతాలు

మహాసభకు ముందు నుంచే సాంస్కృతిక కార్యక్రమాలు మొదలయ్యాయి. కవులు, కళాకారులతో కవి సమ్మేళనం నిర్వహించాం. గురు, శుక్రవారాల్లో సంగారెడ్డిలో అంబేద్కర్ చౌరస్తాలో సాంస్కృతిక కళారూపాలను కళాకారులు ప్రదర్శించబోతున్నారు. శనివారం నాడు డప్పు, ఒగ్గు కళాకారులు, కోలాట కళాకారులు తమ ప్రదర్శనలను ఇవ్వబోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ఎండగట్టేలా విచిత్రవేషధారణలతో ప్రజా ప్రదర్శనలో కళాకారులు పాల్గొనబోతున్నారు. 19 నుంచి ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా సాగుతున్నది.

సిద్ధిపేటలోని తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ విగ్రహం నుంచి ఆ జాతాను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్ ప్రారంభించారు. అది మెదక్, నారాయణఖేడ్ మీదుగా జహీరాబాద్‌కు చేరుకుం టుంది. జహీరా బాద్‌లో ముగింపు సభ ఉంటుంది. 17న ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పార్టీ శాఖలున్న బస్తీలు, కాలనీల్లో, పారిశ్రామిక వాడల్లో సీపీఐ(ఎం) జెండాలను ఆవిష్కరించాం. ఆ ప్రాంతాల నుంచి మహాసభల ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాం.

ప్రజల అసంతృప్తిని పోరాట రూపంగా మలుస్తాం..

మూడేండ్ల కాలంలో పేదలకు ఇండ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాలు, రెగ్యులరైజేషన్, గిరిజనుల పోడు భూముల సమస్యలమీద, సామాజిక అంశాల మీద సీపీఐ(ఎం), ప్రజాసంఘాలు పెద్దఎత్తున పోరాడాయి. ఆ ప్రజా ఉద్యమాలను, సాధించిన విజయాలు, లోపాలపై కూలంకషంగా సమీక్షించుకుంటాం. తెలంగాణ సమగ్రాభివృద్ధికి కావాల్సిన ఒక ప్రత్యామ్నాయ కార్యక్రమాన్ని రూపొందిస్తాం.

దీంతోపాటు కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న సరళీకరణ, ఆర్థిక విధానాల వల్ల వస్తున్న సమస్యలు, ధరల పెరుగుదల, నిరుద్యోగం, గిట్టుబాటు ధర దక్కపోవడం వల్ల వివిధ తరగతుల వాళ్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆ సమస్యలను ఉద్యమ రూపంలోకి మల్చడానికి అవసరమైన కార్యాచరణ రూపొందిస్తాం.

మతోన్మాదాన్ని ఎండగడుతాం.. పార్టీని సంఘటిత పరుస్తాం..

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలను మతం ప్రాతిపదికన చీల్చి ఓటు బ్యాంకుగా మలుచుకునే రాజకీయాలకు పాల్పడుతున్నది. హిందూత్వను రాజకీయంగా వాడుకుంటూ మతసామరస్యాన్ని దెబ్బతీస్తున్నది. ఇది లౌకిక భారతదేశానికి చాలా హానికరమైన అంశంగా సీపీఐ(ఎం) భావిస్తున్నది. మతోన్మాదభావజాలానికీ, సరళీకృత ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తాం. రాష్ట్ర ప్రభుత్వ తీరును పరిశీలించి ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల్ని సమీకరించి పోరాటాలు చేస్తాం. మేం చేసే ఆందోళనల్లో లక్షలాది ప్రజలు పాల్గొంటున్నారు. కానీ, ఎన్నికలు వచ్చే సరికి మా వెంట ఉండట్లేదనేది వాస్తవం. ఇందులో మా వైఫల్యాలనూ సమీక్షించుకుంటాం. ఆర్థిక పోరాటాలకే పరిమితం కాకుండా కార్మికులు, కర్షకుల్లో రాజకీయ చైతన్యం కల్పిస్తాం. ప్రజాప్రతిఘటనను నిర్మిస్తాం. పార్టీని సంఘటితం చేస్తాం. ఆ విధంగా కార్మిక, కర్షక ఐక్యతను మరింత బలంగా నిర్మించి బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలపై తెలంగాణ గడ్డపై మరో పోరు కెరటాన్ని ఉప్పెనలా లేవదీస్తాం.



మోడీ పాలనలో వ్యవసాయ సంక్షోభం

గిట్టుబాటు ధరల్లేక రైతుల ఆత్మహత్యలు

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త రైతు ఉద్యమం :

తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధానమంత్రి మోడీ పాలనలో వ్యవసాయరంగం సంక్షోభంలో ఉందని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ సమావేశాలు కలకత్తా నగరంలో ఈనెల 20,21 తేదీల్లో ఆ సంఘం అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ అశోక్ ధావలే అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జూలకంటి పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ పరిస్థితులు, రైతాంగ పోరాటాల గురించి వివరించారు. మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చి వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభానికి గురిచేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ పెట్టుబడులు పెరుగుతున్నాయనీ, గిట్టుబాటు ధరల్లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంక్షోభంతో రోజు రోజుకు వ్యవసాయ రంగం, గ్రామీణ ప్రాంతాలను వదిలి రైతులు పట్టణాలకు వలసలు వెళ్లి కార్మికులుగా పనిచేస్తున్నారని వివరించారు. మోడీ ప్రభుత్వం ప్రజల సంపదను కొల్లగొట్టి బడా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నదని విమర్శించారు. రైతులకు, పేదలకు ఇచ్చే సబ్సిడీలకు కోత పెట్టి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తున్నదని చెప్పారు. పరోక్షంగా వ్యవసాయ నల్లచట్టాలను అమలు చేస్తున్నదని అన్నారు. మరోవైపు ప్రజల మధ్య ఐక్యత లేకుండా మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశాన్ని నాశనం చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నదనీ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని చెప్పారు. కనీస మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయకుండా మీనమేషాలను లెక్కిస్తున్నదని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక పోరాటాలను బలోపేతం చేస్తామని చెప్పారు. ఈ సమావేశాల్లో ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, మాజీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు అమ్రరామ్, మాజీ ప్రధాన కార్యదర్శి హన్నన్ మొల్లా, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, నాయకులు పి జంగారెడ్డి, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సమాయత్తం



సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాల్లో భాగస్వాములను చేయడమే తమ కర్తవ్యమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. పార్టీ మహాసభల్లో సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సమాయత్తమవుతామని చెప్పారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా ప్రజానాట్యమండలి రూపొందించిన ఎర్రజెండా పాటల సీడీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ మహాసభల సందేశాన్ని ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ప్రముఖులు, రచయితలు పాటలు రాశారని చెప్పారు. సీపీఐ(ఎం)కు ప్రజల పట్ల అంకితభావాన్ని, సోషలిజం పట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ఈ పాటలను రాశారని వివరించారు. దేశంలో, రాష్ట్రంలో ప్రమాదకరమైన రాజకీయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాద భావాలు ప్రజ్వరిల్లు తున్నాయని అన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, సంఘ్‌పరివార్ శక్తులు వాటిని వ్యాపింపజేస్తున్నాయని విమర్శించారు. వాటికి వ్యతిరేకంగా పోరాడటంలో గతంలో బీఆర్‌ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ శాయశక్తులా పనిచేయలేదన్నారు. ప్రజలను సమీకరించలేదని చెప్పారు. అందుకే దేశంలో, రాష్ట్రంలో ఈ పరిస్థితులు దాపురిం చడానికి మూలకారణమని అన్నారు. వామపక్షాలు ముఖ్యంగా సీపీఐ(ఎం) ఈ కర్తవ్యాన్ని తీసుకున్నదని చెప్పారు. తెలంగాణ ప్రజలు వీరోచిత పోరాటానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించిన గొప్ప సంప్రదాయం ఇక్కడ ఉన్నదని చెప్పారు. కుల, మతాలతో నిమిత్తం లేకుండా ప్రజలను ఐక్యం చేసి నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన ఘనచరిత్ర ఉందన్నారు. అలాంటి సంప్రదాయాన్ని తెలంగాణ ప్రజలు నిలబెట్టడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ అవసరాన్ని నొక్కి చెప్పడం కోసమే ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామనీ, పాటల సీడీని ఆవిష్కరించామని అన్నారు. అందుకు అవసరమైన తీర్మానాలను పార్టీ రాష్ట్ర మహాసభల్లో చేయబో తున్నామని చెప్పారు. ఉద్యమాలకు సమాయత్తం కాబోతు న్నామని వివరించారు. సమరశీల పోరాటాల ద్వారా ప్రజలను ఐక్యం చేస్తామన్నారు. విచ్ఛిన్నకర శక్తులను రాష్ట్రంలోకి రానివ్వ కుండా, అవి బలపడకుండా కర్తవ్యాన్ని తీసుకోబో తున్నామని అన్నారు. ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడం కోసం పాటల సీడీని రూపొందించిన ప్రజానాట్యమండలికి అభినందనలు చెప్పారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె నర్సింహ్మా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, చుక్క రాములు, టి జ్యోతి, డిజి నరసింహారావు, ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, హైదరాబాద్ కార్యదర్శి ఎస్ మారన్న తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తాం

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.సుధా భాస్కర్

ఆ పార్టీ రాష్ట్ర మహాసభల సందర్భంగా

ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభం

ఈనెల 21 నుంచి 28 వరకు కొనసాగింపు



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ సాయుధ పోరాట అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. సుధా భాస్కర్ అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని వీరనారి ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. సుధాభాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కలిగిన పార్టీ సీపీఐ(ఎం) అని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుంచి విముక్తి కోసం ప్రజలను పోరాటంలోకి దించి నైజాం నవాబును తరిమి కొట్టిందని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాత్ర లేని బీజేపీకి దాని గురించి మాట్లాడే హక్కు ఎక్కడిదన్నారు. పాలక పార్టీలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆలోచించడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్నాయని తెలిపారు. పోరాడి సాధించుకున్న చట్టాలను మార్చి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాలతో దేశంలో పేదరికం పెరిగిపోతున్నదన్నారు. పెట్టుబడిదారీ విధానాలు అమలు చేస్తున్న దేశాలన్నీ సంక్షోభాలకు నిలయాలుగా మారుతున్నాయని, సోషలిస్టు దేశాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ప్రపంచంలో సోషలిజం అజేయమని, కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేస్తున్నాయని, దేశానికి కేరళ వామపక్ష ప్రభుత్వం ఆదర్శమన్నారు. సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28వరకు జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాల రూపకల్పన చేస్తామని చెప్పారు. కాగా జనవరి 21నుంచి 28వ తేదీ వరకు ఫొటో ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యం.అడివయ్య, జిల్లా కార్యదర్శి జి.జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేష్, ఏ.మాణిక్, జి.సాయిలు జిల్లా కమిటీ సభ్యులు యం.యాదగిరి, నాయకులు సురేష్, బాలరాజు, సాయిలు,అలీ బాయి, వైకుంఠం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫొటో ఎగ్జిబిషన్

మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. తెలంగాణ సాయుధ పోరాట చిత్రాలు.. అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవిత చరిత్ర ఫోటోలు, తెలంగాణ సాయుధ పోరాట యోధుల ఫోటోలు, స్వాతంత్రోద్యమ వీరుల ఫోటోలు, కామ్రేడ్ సీతారాం ఏచూరి, ఫోటోలు ఫొటో ఎగ్జిబిషన్లో ప్రదర్శించారు. ఈ ఫొటో ఎగ్జిబిషన్ ప్రజా పోరాటాలకు దిక్సూచిగా నిలుస్తుందని పలువురు చర్చించుకోవడం గమనార్హం.

ఉపాధి భరోసా కరువు

తగ్గుతున్న పనిదినాలు..వేతనాలూ అంతంతే

ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

ఆహారభద్రతా చట్టాన్ని తుంగలో తొక్కుతున్న మోడీ సర్కారు

కేరళ తరహాలో వ్యవసాయ కూలీలకు మేలు చేయాలని పోరాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాపంపిణీలో 14 సరుకులిస్తున్న సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష ప్రభుత్వం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వామపక్షాల పోరాటం, ఒత్తిడితో వచ్చిందే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. అది వచ్చాక కనీసం వంద రోజుల పని గ్యారెంటీతో పేదోళ్ల ఆకలి బాధలు తగ్గాయి. కొంతలో కొంత ఆర్థిక వెసులుబాటూ కలిగింది. వేతనాల కోసం డిమాండ్ చేసే పరిస్థితీ వచ్చింది. కూలోడు అణిగిమనిగి ఉండాలిగానీ బేరసారాలాడటమేంటి? తలెత్తుకుని మాట్లాడమేంటి? అని అనుకున్నారో ఏమోగానీ కేంద్ర పాలకులు ఉపాధి హామీ చట్టాన్ని క్రమంగా నిర్వీర్యం చేస్తూ పోతున్నారు. మోడీ పాలనలో వంద రోజుల పని గ్యారెంటీ ఏమోగానీ కుటుంబానికి సగం రోజుల పని కూడా దక్కని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ కార్మికులు, కూలీల హక్కుల కోసం తెలంగాణలో వ్యవసాయ కార్మిక సంఘం నికరంగా పోరాటం చేస్తున్నది. మరోవైపు కేరళ ప్రభుత్వం మాత్రం కేంద్రానికి భిన్నంగా ఆలోచిస్తూ కూలోళ్ల పక్షపాతిగా నిలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఆహారభద్రతా చట్టాన్ని, ప్రజాపంపిణీ వ్యవస్థను తుంగలో తొక్కుతుంటే.. ప్రజాపంపిణీ ద్వారా పేదోళ్లకు అండగా ఉంటున్నది. రోజుకు రూ.700 కూలి అందేలా చూస్తూ ఆదర్శంగా నిలుస్తున్నది.

ఉపాధిపై కేంద్రం దెబ్బ

కేంద్రంలోని మోడీ సర్కారు ఏటేటా బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి నిధులను తగ్గిస్తూ పోతున్నది. తెలంగాణ విషయంలోనూ అదే జరుగుతున్నది. మన రాష్ట్రానికి రూ.5 వేల కోట్లు అవసరముండగా..రూ.3 వేల కోట్ల వరకే కేటాయిస్తున్నది. మూడేండ్లుగా కొత్త జాబు కార్డుల్లేక లక్షలమంది కార్మికులు పనులకు దూరమయ్యారు. రాష్ట్రంలో 7 కోట్లకుపైగా పనిదినాలు తగ్గాయి. నిధులు, పనిదినాల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్నా ప్రయోజనం దక్కట్లేదు. రూ.600 రోజువారీ వేతనం, 200 పనిదినాల కల్పన డిమాండ్‌ను కనీసం పట్టించుకోవడం లేదు. ఏ కంపెనీలోనైనా కనీస వేతనాల చట్టం ప్రకారం జీతాలివ్వాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టంలోనే కనీస వేతనాల చట్టం ఉల్లంఘనకు గురవుతున్నది. కనీస వేతనం రూ.600 కోసం వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలు చేస్తున్నది. ఈ పోరాటాలకు తెలంగాణ వేదికగా మారింది. కేంద్ర బీజేపీ విధానాలను ఎండగట్టడానికి హైదరాబాద్‌లో కేరళ మంత్రి ఎంబీ.రాజేశ్, అప్పటి తెలంగాణ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌తో కలిసి భారీ సదస్సు నిర్వహించారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంత్రి సీతక్క, కేరళ ఎంపీ శివదాస్‌తో కలిపి మరో సదస్సు నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అనాజీపురం గ్రామాన్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ స్వయంగా సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఉపాధి హామీ పనుల తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. జాతీయ స్థాయిలో ఉపాధి హామీ చట్టం అమలు ఆవశ్యకతను చర్చనీయాంశం చేశారు. రాష్ట్రంలో 150 రోజుల పనిదినాలు కల్పించడంతో పాటు పట్టణ ప్రాంతాలకు విస్తరిస్తామనీ, రోజువారీ వేతనం రూ.400 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీనిచ్చింది. కానీ, ఇప్పటివరకూ అమల్లోకి తేలేదు. ఉపాధి హామీ చట్టం మెరుగ్గా అమలు చేయడం కోసం అటు కేంద్రంపైనా, ఇటు రాష్ట్ర ప్రభుత్వంపైనా వ్యవసాయ కార్మిక సంఘం పోరాటం చేస్తున్నది.

పోడు..అసైన్డ్ భూముల కోసం వ్యకాస పోరాటం

రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 14 జిల్లాల్లో 400 కేంద్రాల్లో పోడు భూముల పోరాటం సాగుతున్నది. నిర్మల్ జిల్లా కోయపోచమ్మగూడలో ఆదివాసీ గిరిజనులు పోడు భూముల కోసం వీరోచిత పోరాటం చేసి 250 ఎకరాలను కాపాడుకున్నారు. ఏజెన్సీలో పోడు సాగుదారులకు హక్కుపత్రాలు దక్కేలా పోరాటం చేయడంలో వ్యకాస ముందువరుసలో ఉంది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడెకరాల భూ పంపిణీని అటకెక్కించింది. పైగా, అభివృద్ధి పేరుతో పరిశ్రమలు, పార్కులు, డంపింగ్‌యార్డులు, శ్మశాన వాటికల కోసం అసైన్డ్ భూములను టార్గెట్ చేసి లాక్కున్నది. పరిశ్రమల పేరుతో లాక్కున్న భూములు కార్పొరేట్లు, రియల్టర్ల వద్ద నయా భూస్వామ్య పద్ధతిలో కేంద్రీకృతమవుతున్నాయి. వికారాబాద్ జిల్లాలో భూస్వాముల భూములను పేదలకు పంచాలని పోరాటం చేస్తే భూస్వాములకే పాలకులు వత్తాసు పలుకుతున్న పరిస్థితి. పేదల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న వ్యకాస నేతలు నిర్బంధాలను ఎదుర్కోవాల్సి వస్తున్నది. స్థానిక రైతులు, ప్రజాసంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘం పోరాటంతో లగచర్లలో ఫార్మాసిటీ ఏర్పాటు నుంచి వెనక్కి తగ్గుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది పోరాట విజయమే. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వ్యకాస ఆధ్వర్యంలో 50కిపైగా కేంద్రాల్లో పోరాటాలు జరిగాయి. సమగ్ర భూసర్వే చేయాలనే డిమాండ్‌ను పాలకవర్గాలు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా పేదలకు భూములు పంచాలి. భూములు లేని పేద కూలీలకు రూ.12 వేలు ఇవ్వడాన్ని ఆహ్వానించాల్సిందే. అరెకరం, ఎకరం లోపు భూములున్న కూలీలకు కూడా దీన్ని వర్తింపజేస్తే బాగుంటుందనే డిమాండ్ వ్యవసాయ కూలీల నుంచి వినిపిస్తున్నది. రాష్ట్రంలో 15 లక్షల నుంచి 20 లక్షల దాకా కౌలు రైతులున్నారు. రైతులకు బ్యాంకుల్లో వచ్చే రుణ సౌకర్యాలేవీ వారికి వర్తించడం లేదు. వారంతా వ్యవసాయ కూలీలే. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలు వినేవాళ్లం. ఇప్పుడు వ్యవసాయ కార్మికుల ఆత్మహత్యలు వింటున్నాం. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ తర్వాత కూలీలకు పనిదినాలు బాగా తగ్గుతున్నాయి. వ్యవసాయేతర పనులకు వలసెళు తున్నారు. అక్కడా పనిదినాలు సరిగ్గా దొరకడం లేదు. వ్యవసాయ కార్మికులు పస్తులుండి అర్ధాకలితో జీవిస్తున్న పరిస్థితి కూలీల్లో ఉంది. తెలంగాణలో సగటు కూలి రూ.250 నుంచి రూ.300 దాటడం లేదు. కేరళలో అది రూ.700గా ఉంది. రేషన్ షాపు ద్వారా అక్కడ పేదలకు అవసరమయ్యే 14 రకాల నిత్యావసరాలను కేరళ ప్రభుత్వం ఇస్తున్నది.

కార్మికులకు మేలు చేయాలి

ఆర్.వెంకట్రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



తెలంగాణలో 80 లక్షల మంది వ్యవసాయ కార్మికులున్నారు. ఇత పెద్ద జనాభాగా ఉన్న వారి సామాజిక భద్రత పాలకులకు పట్టడం లేదు. కేరళలో మాదిరిగా వారికి పింఛన్లు ఇవ్వాలి. వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టం చేయాలి. వారికి ఇన్సూరెన్స్ చేయాలి. విద్యా, వైద్య సేవలను జాతీయం చేయాలి. రేషన్‌షాపులను మినీ సూపర్‌మార్కెట్లుగా అభివృద్ధి చేయాలి. ఉపాధి హామీ, ఆహార భద్రతా చట్టాలను పకడ్బంధీగా అమలు చేయాలి.


దిల్‌రాజు, నవీన్ ఎర్నేని ఇండ్లపై ఐటీ దాడులు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

హైదరాబాద్‌లో ఇద్దరు సినీ ప్రముఖుల ఇండ్లు, కార్యాలయాలపై మంగళవారం తెల్లవారు జామున నుంచి కొనసాగుతున్న ఆదాయ పన్ను శాఖ దాడులు టాలీవుడ్‌లో కలకలం రేపాయి. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, పుష్ప-2 నిర్మాత నవీన్ ఎర్నేని ఇండ్లలో, బంధువులు, సన్నిహితుల ఇండ్లలోనూ, కార్యాలయాల్లోనూ ఉదయం 5:30 గంటల నుంచి 55 మంది కూడిన ఐటీ అధికారులు బృందాలుగా విడిపోయి తనిఖీలు చేస్తున్నారు. బంజారాహిల్స్‌లోని దిల్ రాజు నివాసంతో పాటు ఆయన కుమారుడు, కుమార్తె, సోదరుడు నర్సింహారెడ్డి నివాసాల్లోనూ, కార్యాల యాల్లోనూ ఏకకాలంలో దాడులు మొదలు పెట్టారు. మంగళవారం అర్ధరాత్రి వరకు సోదాలు జరుగుతూనే ఉన్నాయి. మధ్యాహ్నం సమయంలో దిల్‌రాజు భార్యను అధికారులు బ్యాంకుకు తీసుకెళ్లి లాకర్లను తెరిపించి పరిశీలించారు. దిల్‌రాజు నిర్మించిన సంక్రాంతికి వస్తున్నాం, గేమ్‌చేంజర్ సినిమాలకు భారీ ఎత్తున కోట్లాది రూపాయల్లో కలెక్షన్లు రావడం, వచ్చిన ఆదాయంపై పన్ను చెల్లింపులో నెల కొన్న వ్యత్యాసాలను ఆధారంగా చేసుకుని ఐటీ అధికారులు ఆయన కార్యాలయాలు, నివాసాలపై దాడులు నిర్వహిస్తున్నట్టు తెలిసింది. మైత్రీ మూవీస్ సంస్థ చైర్మెన్ నవీన్ నివా సంతో పాటు అతని కార్యాల యాలపైనా ఐటీ సోదాలను నిర్వహిస్తున్నది.

సంపాదకీయం

ఆత్మస్తుతి, పరనింద!



సోమవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించిన అమెరికా 47వ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగం, వెంటనే తీసుకున్న నిర్ణయాలు ఊహించిన విధంగానే ఉన్నాయి. ఇంకా అనేక అంశాల మీద వైఖరులు, ఆచరణను ప్రకటించాల్సి ఉంది. ప్రమాణస్వీకార సభకు వచ్చిన వారంతా వంది మాగధులు, లాభాలను ఆశించే కార్పొరేట్ శక్తులు, వారికి మద్దతునిచ్చే రాజకీయ నేతలే గనుక హర్షధ్వానాలు, ఆహా ఓహోలకు కొదవ లేకుండా సాగింది. అలాంటి వారిని అలరించేందుకు, మద్దతుదార్లను సంతుష్టీకరించేందుకు పలికిన పలుకుల సారం చూస్తే ఆత్మస్తుతి, పరనింద, ఎదురుదాడితో సాగిందన్నది స్పష్టం.' నేటి నుంచి ప్రపంచంలో మరోసారి అమెరికాను గౌరవిస్తారు.ప్రతి క్షణం, ప్రతి రోజు అమెరికాను అగ్రస్థానంలో నిలుపుతా. స్వారభౌమత్వాన్ని, భద్రతను పునరుద్ధరిస్తా.గతం కంటే బలంగా, గొప్పగా దేశం మారుతుంది. మరమ్మతు చేయటానికి వీల్లేని విధంగా సమాజ మూలస్తంభాలను గత పాలకులు దెబ్బతీశారు.విదేశాల సరిహద్దులను కాపాడేందుకు గత ప్రభుత్వం అపరిమిత నిధులు ఇచ్చింది తప్ప అమెరికా సరిహద్దులు, స్వంత జనాన్ని రక్షించేందుకు నిరాకరించింది. అమెరికాను మరోసారి గొప్పగా నిలబెట్టేందుకు హత్యాయత్నం నుంచి దేవుడు నన్ను రక్షించాడు. ఈ రోజు అమెరికన్లకు విముక్తి దినం.' ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఇలాంటివే ఎన్నో ఉన్నాయి.

ట్రంప్ రెండోసారి అధికారానికి వస్తే భారత్‌కు మేలు జరుగుతుందా, కీడు జరుగుతుందా ? నరేంద్రమోడీతో ఉన్న స్నేహం దేనికి దారితీస్తుంది? అనే రీతిలో మనదేశంలో చర్చలు సాగుతున్నాయి. ట్రంప్ విధానాలు పూర్తిగా వెల్లడిగాకుండా వ్యాఖ్యానించాల్సిన అవసరం లేదు. ఒక్క రోజులో ఉక్రెయిన్ పోరును ఆపుతానని చెప్పిన పెద్దమనిషి ఒక్క రోజులోనే మడమతిప్పి అంతా పుతినే చేస్తున్నాడంటూ ధ్వజమెత్తాడు. అందుకే అతడు ఎప్పుడేం మాట్లాడుతాడు, ఏం చేస్తాడని ప్రపంచమంతా ఎదురు చూస్తున్నట్లుగానే మనపట్ల వైఖరి గురించి మనకూ ఆసక్తికరమే!

గత ప్రభుత్వం తీసుకున్న వాటిలో 78 నిర్ణయాలను రద్దు చేస్తూ సంతకాలు చేశాడు. వాతావరణ మార్పులపై 2016లో కుదిరిన పారిస్ ఒప్పందం నుంచి వైదొలగటం వాటిలో ఒకటి. తొలిసారి 2017లో ఆ నిర్ణయం తీసుకున్నాడు. తరువాత అధికారానికి వచ్చిన జో బైడెన్ తిరిగి ఒప్పందంలో అమెరికాను చేర్చాడు. దాన్ని ట్రంప్ రెండోసారి తిరగదోడాడు. కాలుష్యం, భూతలం వేడెక్కకుండా చూసే బాధ్యత నుంచి వైదొలగటం అత్యంత బాధ్యతారహితం.కాలుష్యానికి కారణమైన దేశాల్లో అమెరికా ఒకటి. దానివలన సంభవిస్తున్న వ్యాధులు, ఆరోగ్య సమస్యల నివారణ నుంచి కూడా అది తప్పించుకోలేదు. అనారోగ్యం నుంచి కూడా లాభాలు పిండుకుంటున్న కార్పొరేట్ ఔషధ సంస్థలకూ అది నిలయమే. అలాంటి దేశం ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి తప్పుకోవాలని ట్రంప్ సంతకం చేశాడు.

కరోనా సమయంలో ప్రపంచమంతటా 70లక్షల మంది మరణిస్తే అత్యంత బాధ్యతా రహితంగా వ్యవహరించిన ఆ 'పిచ్చివాడి' కారణంగా అమెరికాలో పన్నెండు లక్షల ప్రాణాలు పోయాయి.తన వైఫల్యాన్ని మూసిపెట్టేందుకు కరోనా కారకురాలు చైనా అని నిర్ధారించాలన్న ట్రంప్ ఒత్తిడిని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిరాకరించిన కారణంగా తొలిసారి తన ఏలుబడిలో వైదొలిగాడు. పారిస్ ఒప్పందం మాదిరే బైడెన్ తిరిగి ప్రవేశించి అంతకుముందు మాదిరే నిధులు ఇచ్చాడు. ఇప్పుడు ట్రంప్ మళ్లీ మొదటికి వచ్చాడు.అమెరికా అంతర్గత అంశాలకు వస్తే ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌ను స్తంభింప చేశాడు.

స్వర్ణయుగం ఇప్పటి నుంచే ప్రారంభమైందని ట్రంప్ వర్ణిస్తే, రారాజు తిరిగి వచ్చాడంటూ ఎలన్ మస్క్, సుందర్ పిచ్చయ్, టిమ్ కుక్ వంటి వారు పొంగిపోయారంటే కార్పొరేట్ శక్తులు రెచ్చిపోతాయన్నది స్పష్టమే. దాన్ని మరోవిధంగా చెప్పాలంటే కార్మికవర్గం మీద దాడి పెరుగుతుంది. జో బైడెన్ ఎన్నికను అంగీకరించేది లేదంటూ 2021లో అమెరికా అధికార కేంద్రంపై దాడికి పాల్పడిన తన అనుచరులు 1500 మందిపై కేసులను ఉపసంహరించాడు, 14 మంది పచ్చి మితవాదులకు శిక్షలు తగ్గించాడు. మెక్సికో సరిహద్దులో అత్యవసర పరిస్థితి ప్రకటించి అక్రమంగా వచ్చేవారిని ఉగ్రవాదులుగా పరిగణించాలని ఆదేశించాడు. ఆర్కిటిక్ ప్రాంతంలో కోటీ 60లక్షల ఎకరాల్లో చమురు తవ్వకాలపై నిషేధాన్ని ఎత్తివేశాడు.ప్రపంచమంతా కాలుష్యం లేని హరిత ఇంధనం కోసం చూస్తుంటే చమురు కార్పొరేట్లకు అనుకూలంగా ట్రంప్ ముందుకు పోతున్నాడు. గతంలో ప్రత్యేకంగా జరిగిన మేలేమీ లేదు, అయినప్పటికీ ట్రంప్ రెండోసారి అధికారానికి వస్తే భారత్‌కు మేలు జరుగుతుందా, కీడు జరుగుతుందా?

నరేంద్రమోడీతో ఉన్న స్నేహం దేనికి దారితీస్తుంది? అనే రీతిలో మనదేశంలో చర్చలు సాగుతున్నాయి. ట్రంప్ విధానాలు పూర్తిగా వెల్లడిగాకుండా వ్యాఖ్యానించాల్సిన అవసరం లేదు. ఒక్క రోజులో ఉక్రెయిన్ పోరును ఆపుతానని చెప్పిన పెద్దమనిషి ఒక్క రోజులోనే మడమతిప్పి అంతా పుతినే చేస్తున్నాడంటూ ధ్వజమెత్తాడు. అందుకే అతడు ఎప్పుడేం మాట్లాడుతాడు, ఏం చేస్తాడని ప్రపంచమంతా ఎదురు చూస్తున్నట్లుగానే మనపట్ల వైఖరి గురించి మనకూ ఆసక్తికరమే!

గాజాలో కాల్పుల విరమణ, పశ్చిమగట్టులో దాడులు!



ఎం.కోటేశ్వరరావు

గాజాపై ఇజ్రాయిల్ జరిపిన పదిహేను నెలల మారణకాండ తర్వాత జరిగిన ఒప్పందంతో ప్రస్తుతానికి అది ఆగిపోయింది. దీంతో అటు పాలస్తీనియన్లు, ఇటు ఇజ్రాయిలీలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఉపశమనం ఎంతకాలం ఉంటుందో ఎవరూ చెప్పలేరు. కాపురం చేసే కళ కాళ్ల గోళ్ల దగ్గరే తెలుస్తుందంటారు.ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత గాజాలో రాఫా ప్రాంతంలో ఒక బాలుడితో సహా ముగ్గుర్ని ఇజ్రాయిలీ దళాలు కాల్చిచంపాయి. పాలస్తీనాలోని మరో ప్రాంతమైన పశ్చిమ గట్టు జెరూసలెం నగర పరిసరాల్లోని గ్రామాల్లో దురాక్రమణదారులుగా ఉన్న ఇజ్రాయిలీలు తమ మిలిటరీ కనుసన్నల్లో పాలస్తీనియన్ల మీద దాడులకు తెగబడ్డారు. మారణకాండతో పోలిస్తే చూసేవారికి ఇవి చిన్న ఉదంతాలుగానే కనిపించవచ్చు గానీ చిత్తశుద్ధి లేదనేందుకు నిదర్శనం. అందుకే కాల్పుల విరమణ ఒప్పందంతో ఎవరూ పండుగ చేసుకోవటం లేదు. పాలస్తీనియన్లకు రెండు అవకాశాలు మాత్రమే ఉన్నాయి. ఒకటి యూదు మూకల దాడుల్లో ప్రాణాలు అర్పించటం లేదా మాతృభూమి కోసం తెగబడి ప్రతిఘటించటం. ఏడు దశాబ్దాలుగా జరుగుతున్నదిదే. అదే ఇజ్రాయిలీలను చూస్తే వారికి ప్రాణభయం లేకున్నా, ఎటువైపు ఎవరు దాడి చేస్తారో అన్నభయంతో బతుకులీడుస్తున్నారు. సైరన్ల మోతలు వినిపిస్తే చాలు సొరంగాల్లోకి వెళ్లాల్సి వస్తోంది. గాజాలో 47వేల మందిని చంపివేశారు. వీరిలో 80శాతం మంది మహిళలు, పిల్లలే ఉన్నారు. ఒప్పందం మూడు దశల్లో అమలు జరుగుతుంది.హమాస్ వద్ద ఉన్న బందీలు, ఇజ్రాయిల్ వద్ద ఉన్న నిర్బంధితుల విడుదల తరువాత గాజా పరిస్థితి అజెండాలోకి రానుంది.రెండవ దశలో ఇజ్రాయిల్ సైన్యం పూర్తిగా గాజా నుంచి వైదొలగటం, నిరాశ్రయులైన వారిని స్వస్థలాలకు రప్పించటం, బందీలు-ఖైదీలను పూర్తిగా విడుదల చేయటం, మూడవ దశలో హమాస్ చేతుల్లో బందీలుగా ఉండి మరణించిన వారి మృతదేహాల అప్పగింత ఇతర అంశాలు ఉంటాయి. ఈ ఒప్పందం గురించి ఎవరికి ఉండే అనుమానాలు వారికి ఉన్నప్పటికీ అంగీకారం మేరకు ఆదివారం నుంచి అమలు ప్రారంభమైంది.

నిర్ణీత గడువులోగా హమాస్ విడుదల చేసే ముగ్గురు బందీల పేర్లు చెప్పలేదంటూ కాల్పుల విరమణ ప్రారంభమైనప్పటికీ రెండు గంటల వ్యవధిలో ఇజ్రాయిల్ మిలిటరీ దాడులు జరిపి 19 మంది ప్రాణాలు తీసి 36 మందిని గాయపరిచిందంటే ఏ చిన్నసాకు దొరికినా మాట తప్పేందుకు పూనుకుంటుందన్న అనుమానం తలెత్తింది. ఆదివారం నాడు బందీలలోని ముగ్గురు మహిళలను హమాస్ రెడ్‌క్రాస్ ప్రతినిధులకు అప్పగించింది. దానికి ప్రతిగా ఇజ్రాయిల్ తొంభైమంది పాలస్తీనియన్లను వదిలిపెట్టింది. తదుపరి 25వ తేదీ(శుక్రవారం నాడు) మరో నలుగురు మహిళలను అప్పగించనుంది. ఒక్కో బందీకి 30 లేదా 50 మంది పాలస్తీనియన్లను విడుదల చేయవచ్చని వార్తలు వచ్చాయి. మొత్తం 33 మంది బందీలు, వెయ్యికిపైగా నిర్బంధితుల విడుదల ఆరువారాల ప్రక్రియ సాఫీగా ముగిసిన తరువాత రెండవ దశ అమల్లోకి వస్తుంది. ఎవరెన్ని భాష్యాలు చెప్పినప్పటికీ కొన్ని వాస్తవాలను ఎవరూ మూసిపెట్టలేరు. ఇజ్రాయిల్ డేగకన్ను కప్పి హమాస్ సాయుధులు గాజా సరిహద్దులో ఉన్న ఇజ్రాయిల్ భూభాగంలో ప్రవేశించి 2023 అక్టోబరు ఏడు రాత్రి జరిపిన దాడుల్లో 1,139 మరణించారు, 200 మందిని బందీలుగా పట్టుకున్నారు. దానికి ప్రతీకారం పేరుతో ఇజ్రాయిల్ మిలిటరీ మరుక్షణం నుంచి 2025 జనవరి 19వ తేదీ వరకు మారణకాండ జరుపుతూనే ఉంది. హమాస్ దాడులను ఎవరూ సమర్థించలేదు, కానీ ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని మానవహక్కులు, మానవత్వం గురించి నిత్యం పారాయణం చేసే పశ్చిమ దేశాలు నిస్సిగ్గుగా సమర్థించాయి, అమెరికా అయితే గాజాను ధ్వంసం చేసేందుకు సామూహికంగా జనాన్ని చంపేందుకు రెండువేల పౌండ్ల బరువుండే భారీ బాంబులను కూడా సరఫరా చేస్తామని చెప్పింది.

ప్రపంచంలో అత్యంత ఆధునిక నిఘా, ప్రత్యర్థులను మట్టుబెట్టే పరిజ్ఞానం ఇజ్రాయిల్ సొంతమని ఎంతోమంది చెబుతారు. అయితే గాజా, హమాస్ విషయంలో అది వాస్తవం కాదని పదిహేను నెలల పరిణామాలు రుజువు చేశాయి. హమాస్ వద్ద ఆధునిక ఆయుధాలు లేవన్నది బహిరంగ రహస్యం. వారికి ఉన్నది జనబలం, ఆదరణ మాత్రమే.ఎక్కడ ఉంటారో,ఎవరు సాయుధుడో, ఎవరు సాధారణ పౌరుడో గుర్తించలేనంతగా మమేకమయ్యారు. ప్రతి ఒక్కరూ పౌరుడే, అవసరమైపుడు సాయధుడే. వ్యూహం ఎప్పటికప్పుడు మార్చుకోగలిగిన నేర్పరితనాన్ని బతుకుపోరు నేర్పింది. అందుకే ఇజ్రాయిల్ మిలిటరీ సామూహిక మారణకాండ, విధ్వంసకాండకు పాల్పడింది. ఆసుపత్రులు, స్కూళ్ల భవనాలను నేలమట్టం గావించింది. సొరంగాల్లో ఉన్నారంటూ వాటిని ఉప్పునీటితో నింపింది. అమెరికా,బ్రిటన్, జర్మనీ వంటి దేశాలిచ్చిన ఆధునిక ఆయుధాలు హమాస్ ముందు పనికిరాకుండా పోయాయి. అణుబాంబు వేస్తే పీడాపోతుందని ఇజ్రాయిల్ మంత్రి ఎలియాహు అనేవాడు పదే పదే డిమాండ్ చేశాడంటే ప్రతిఘటన వారిని ఎంతగా కలవరపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. అదిగో హమాస్‌ను మట్టుపెడతాం ఇదిగో అంటూ కబుర్లు చెప్పారు. బేషరతుగా లొంగిపోతేనే దాడులను విరమిస్తామన్నారు, ఏదీ జరగలేదు. 'బలవంతుడైన సర్పము చలి చీమల చేత చిక్కి చచ్చిన' పరిస్థితి వచ్చింది. వివరాలు రాకుండా మూసిపెట్టారు గానీ ఇజ్రాయిల్ ఉనికిలోకి వచ్చిన 1948 తరువాత అరబ్బులతో జరిపిన యుద్ధాల్లో దేనిలోనూ చవిచూడని నష్టాలను పదిహేను నెలల గాజా ఊచకోతలో సంభవించినట్లు చెబుతున్నారు. ఒక వైపు హమాస్, దానికి మద్దతుగా లెబనాన్‌లో హిజబుల్లా, ఎమెన్‌లో అన్సర్ అల్లా సాయుధులు జరిపిన దాడులు ఇజ్రాయిల్ మిలిటరీని ఉక్కిరిబిక్కిరి చేశాయి, ఆర్థికంగా ఎంతో నష్టపరిచాయి. అందుకే చివరకు కతార్ మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించక తప్పలేదు. అనేక ఎదురు దెబ్బలు తగిలినప్పటికీ హమాస్ రానున్నరోజుల్లో మరింతగా బలపడుతుందని విశ్లేషిస్తున్నారు. నిజానికి ఇప్పుడు కుదిరిన ఒప్పందంలోని అంశాలను గతేడాది మే నెలలోనే ప్రతి పాదించినపుడు హమాస్ అంగీకరించినా ఇజ్రాయిల్ ముందుకు రాలేదు. అమెరికా కూడా ఒత్తిడి చేసినట్లు నాటకమాడింది తప్ప చేసిందేమీ లేదు. మొత్తంగా చూసినపుడు ఇజ్రాయిల్ లొంగుబాటునే ప్రపంచం ఎక్కువగా చూస్తున్నది. తమ మిలిటరీ నాయకత్వం గురించి ఎన్నో భ్రమలు పెట్టుకున్న సాధారణ ఇజ్రాయిలీ పౌరుల్లో తాజా పరిణామాలను చూసిన తరువాత కలచెదిరిందని వేరే చెప్పనవసరం లేదు.

ఒప్పందం గురించి జోబైడెన్ మాట్లాడుతూ తాను గతేడాది ప్రతిపాదించిన అంశాలను ఆనాడు భద్రతా మండలి కూడా ఆమోదించిందని, తాజా ఒప్పందం కూడా అదే మాదిరి ఉందని పేర్కొన్నాడు. కానీ ఇదే పెద్ద మనిషి ఐదుసార్లు అదే భద్రతా మండలిలో కాల్పుల విరణమణ ప్రతిపాదనలపై ఒకటి కాదు ఐదుసార్లు వీటో ప్రయోగించిన అంశం దాస్తే దాగేది కాదు. తన కారణంగానే ఒప్పందం జరిగిందని చెప్పుకుంటున్నాడు. అయితే డోనాల్డ్ ట్రంప్ ఆ ఖ్యాతి పూర్తిగా తనదే అన్నాడు. తాను విజయం సాధించిన తరువాతే ఈ పరిణామాలు జరిగినందున తన ప్రభావమే పని చేసిందని చెప్పుకుంటున్నాడు. ఏడాది పాటు బైడెన్ చేయలేని దాన్ని ఒక్క భేటీతో తమ ప్రతినిధి సాధించినట్లు అతగాడి శిబిరం వర్ణించింది. దీన్లో ఎవరి వాటా ఎంత అన్నది పక్కన పెడితే గుణపాఠాలు ఏం తీసుకుంటారన్నది ప్రశ్న.



ప్రపంచంలో అత్యంత ఆధునిక నిఘా, ప్రత్యర్థులను మట్టుబెట్టే పరిజ్ఞానం ఇజ్రాయిల్ సొంతమని ఎంతోమంది చెబుతారు. అయితే గాజా, హమాస్ విషయంలో అది వాస్తవం కాదని పదిహేను నెలల పరిణామాలు రుజువు చేశాయి. హమాస్ వద్ద ఆధునిక ఆయుధాలు లేవన్నది బహిరంగ రహస్యం. వారికి ఉన్నది జనబలం, ఆదరణ మాత్రమే.ఎక్కడ ఉంటారో,ఎవరు సాయుధుడో, ఎవరు సాధారణ పౌరుడో గుర్తించలేనంతగా మమేకమయ్యారు. ప్రతి ఒక్కరూ పౌరుడే, అవసరమైపుడు సాయధుడే. వ్యూహం ఎప్పటికప్పుడు మార్చుకోగలిగిన నేర్పరితనాన్ని బతుకుపోరు నేర్పింది. అందుకే ఇజ్రాయిల్ మిలిటరీ సామూహిక మారణకాండ, విధ్వంసకాండకు పాల్పడింది. ఆసుపత్రులు, స్కూళ్ల భవనాలను నేలమట్టం గావించింది. సొరంగాల్లో ఉన్నారంటూ వాటిని ఉప్పునీటితో నింపింది. అమెరికా,బ్రిటన్, జర్మనీ వంటి దేశాలిచ్చిన ఆధునిక ఆయుధాలు హమాస్ ముందు పనికిరాకుండా పోయాయి.

గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కుదరటాన్ని ఇజ్రాయిల్ కమ్యూనిస్టుపార్టీ స్వాగతించింది. ప్రారంభం నుంచి ఖైదీలు, అపహరణకు గురైనవారు, నిర్బంధితులు, బందీలు ప్రతి ఒక్కరినీ వదలిపెట్టే విధంగా ఒప్పందం కుదరాలని తాము కోరుకున్నట్లు తెలిపింది. అలాంటి ఒప్పందంతో వేలాది మంది పాలస్తీనియన్ల, వందలాది మంది ఇజ్రాయిలీల ప్రాణాలు నిలుస్తాయని పేర్కొన్నది.ఈ ఒప్పందంతోనే తాము సంతృప్తి చెందటం లేదని, ఆక్రమణ, దిగ్బంధనాలకు స్వస్తి పలుకుతూ పాలస్తీనియన్ల స్వయం పాలిత హక్కు, ఇజ్రాయిల్‌తో పాటు స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు దిశగా సంప్రదింపులు కొనసాగాలని కోరింది. తక్షణ లక్ష్యంగా గాజా ప్రాంత పునర్‌నిర్మాణం ఉండాలని, యావత్ ప్రపంచం ఆ బాధ్యత తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది.ఒప్పందంలో మిగిలిన వ్యవధిలో లేదా ఖైదీల మార్పిడి ముగిసిన తరువాత మారణకాండను ప్రారంభించ కుండా ఇజ్రాయిల్‌లోని మితవాద ప్రభుత్వాన్ని నిరోధించాలని కోరింది. కాల్పుల విరమణ ఒప్పందంతో ఇజ్రాయిల్‌లోని పాలస్తీనియన్ల మీద దాడులను తీవ్రం గావించేందుకు, పశ్చిమగట్టు ప్రాంతాన్ని ఆక్రమించే అవకాశం ఉందని కమ్యూనిస్టులు హెచ్చరించారు. శాంతి తప్ప మిలిటరీతో సమస్య పరిష్కారం కాదని భయంకరమైన, దీర్ఘకాలం సాగిన పోరు మరోసారి రుజువు చేసిందని కమ్యూనిస్టు పార్టీ పేర్కొన్నది.

హమాస్‌తో ఒప్పందానికి అంగీకరించినందుకు పలుకుబడి కలిగిన మద్దతుదార్లను నెతన్యాహు కోల్పోయినప్పటికీ తక్షణమే పదవికి ఎలాంటి ముప్పు ఉండదని చెబుతున్నారు. ఏడాదిపాటు ఒప్పందాన్ని తిరస్కరించి ఇప్పుడు సాధించిందేమిటని ప్రత్యర్థులు నిలదీస్తున్నారు.హమాస్‌కు నెతన్యాహు ప్రభుత్వం పూర్తిగా దాసోహమన్నదని ఇజ్రాయిల్ జాతీయ భద్రతా మంత్రి ఇత్మార్ బెన్ జివిర్ ధ్వజమెత్తాడు. అది లొంగుబాటు ఒప్పందమన్నాడు. ఏడాది పాటు ఈ ప్రతిపాదనలను తాను అడ్డుకున్నట్లు చెప్పాడు, దాన్ని అమలు చేస్తే తమ పార్టీ ప్రభుత్వం నుంచి వైదొలుగుతుందన్నాడు.

మొదటిదశ అమలు తరువాత గాజాపై యుద్ధాన్ని కొనసాగించకపోతే తాము కూడా ప్రభుత్వం నుంచి బయటకు వస్తామని మరో పార్టీకి చెందిన ఆర్థిక మంత్రి స్మోట్ రిచ్ చెప్పాడు. వీరు వైదొలిగినప్పటికీ నెతన్యాహు ప్రభుత్వానికి మద్దతు కొనసాగిస్తారు గనుక ఎలాంటి ఇబ్బంది ఉండదు. డోనాల్డ్ ట్రంప్ పాలస్తీనియన్ల వ్యతిరేకి, ఇజ్రాయిల్ అనుకూల వాదులను తన యంత్రాంగంలోకి తీసుకున్నాడు. అయినప్పటికీ తన పదవీ స్వీకారానికి ఒకరోజు ముందే కాల్పుల విరమణ అమల్లోకి రావాలని ఆదేశించినట్లు వార్తలు. ఇజ్రాయిల్ పాలకులు అమెరికా కనుసన్నల్లో పనిచేస్తారని వేరే చెప్పనవసరం లేదు. హమాస్‌ను లొంగదీసుకోవటం సాధ్యం కాదని నెతన్యాహుకంటే అమెరికన్లకే బాగా తెలుసు గనుక ట్రంప్‌కు ఇష్టం లేకున్నా అలాంటి నిర్ణయం తీసుకున్నాడు. దీన్నిచూపి ప్రపంచానికి పెద్ద శాంతిదూతగా కనిపించవచ్చు. గాజాలో ఏమైనప్పటికీ పశ్చిమగట్టు ప్రాంతంలో ఆక్రమించుకున్న పాలస్తీనా ప్రాంతాలను స్వాధీనం చేసుకొనేందుకు ట్రంప్ మద్దతు పొందాలన్నది ఇజ్రాయిల్ ఎత్తుగడ. జెరూసలెంలో తమ రాయబార కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు గతంలో ట్రంప్ నిర్ణయించినపుడే అది తేటతెల్లమైంది. ఆమేరకు గతేడాది ఏర్పాటైంది. ఇప్పుడు ట్రంప్ ఏం చేస్తాడో తెలిసినప్పటికీ ఎలా చేస్తాడో చూడాల్సి ఉంది.


గ్రాంసీ ఆలోచనలకు పునాది మార్క్సిజమే. ప్రపంచమంతా గ్రాంసీ రచనల మీద చర్చోపచర్చలు జరుగుతున్నా, మన దేశంలో గ్రాంసీ పేరు పెద్దగా ప్రచారంలో లేదు. ఉన్నా అది మేధోపరమైన చర్చకే పరిమితమవుతున్నది. గ్రాంసీ రచనలు మార్క్సిజానికి కొనసాగింపే. మార్క్సిస్టు భావజాల పరిధిని గ్రాంసీ విస్తరింపజేశాడు. మార్క్స్-ఎంగెల్స్ రచనలను పునాది చేసుకుని గ్రాంసీ మార్క్సిజాన్ని అనేక కొత్త కోణాలు ఆవిష్కరించి "ప్రిజన్ నోట్స్" ద్వారా కొత్త చూపునిచ్చాడు.

గ్రాంసీని అధ్యయనం చేద్దాం



జి. రాములు
9490098006

మార్క్సిస్టు మహోపాధ్యాయుల్లో మార్క్స్, లెనిన్, మావోల సరసన చేర్చదగిన సిద్ధాంతవేత్త, ఆచరణవాది ఇటలీ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత గ్రాంసీ. మార్క్స్, ఎంగెల్స్, రచనల తర్వాత ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా గ్రాంసీ రచనల మీద విస్తారమైన చర్చ జరుగుతుంది. మేధావుల అనేకులు పరిశోధనలు చేసి ఆసక్తికర మైన పలు అంశాలు వెల్లడిస్తున్నారు. గ్రాంసీ రచనలన్నీ మార్క్సిజాన్ని సుసంపన్నం చేసేవే. మార్క్స్-ఎంగెల్స్ రచనలను పునాది చేసుకున్న గ్రాంసీ ఆలోచనలు సమకాలీన ప్రపంచంలో విప్లవాలనెలా ముందుకు తీసుకపోవాలో దారి చూపుతాయి. గ్రాంసీని అధ్యయనం చేయకుండా మార్క్సిజాన్ని అన్ని కోణాల్లో అర్థం చేసుకోలేమంటే అతిశయోక్తి కాదేమో.



పెట్టుబడిదారీ వ్యవస్థ ఇరవయ్యవ శతాబ్దంలోకి ప్రవేశించేనాటికి మార్క్స్‌కాలం కంటే ఎన్నో వైవిధ్యాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలు పెంపొందించుకుంది. సమాజంలోని కొత్తగా ఆవిర్భవించిన వర్గాలు, తరగతులతో ఎలా వ్యవహరించాలో, ఎవరిని ఎలా గుప్పెట్లో పెట్టుకోవాలనే అంశాల్లో పలురకాల అనుభవాలు నేర్చుకుని ప్రావీణ్యం సంపాదించుకుంది. పాలకవర్గాలు తమ దోపిడీని, ఆధిపత్యాన్ని కొనసాగించడానికి రాజ్యాంగ యంత్రాన్ని క్రూర అణచివేత సాధనంగా ఉపయోగించుకునేది. మారిన పరిస్థితుల్లో రాజ్యాంగ యంత్రం క్రూర అణచివేత సాధనం పైననే ఆధారపడకుండా నాజూకుతనంతో కూడిన లాలన, పాలన జత చేసుకుంది. సంక్షేమ పథకాలు, పౌరహక్కులు అత్యధిక ప్రజలంతా భాగస్తులయ్యే కులం, మతం, దేవుడు, దెయ్యం, మూఢనమ్మకాలు, సనాతనం తదితరాలను వాడుకుంటుంది. 21వ శతాబ్దపు పెట్టుబడిదారీ వ్యవస్థ, రాజ్యాంగ యంత్రం, పౌరసమాజాలు, సంస్కృతి భావజాల రంగంలో వస్తున్న మార్పులు, వ్యవస్థలో సంభవిస్తున్న అనేక వైవిధ్యాలు బహురూపత్వాన్ని అర్థం చేసుకోవాలంటే గ్రాంసీని అధ్యయనం చేయాలి, అర్థం చేసుకోవాలి.

గ్రాంసీ పూర్తి పేరు ఆంటోనియో గ్రాంసీ. ఆయన 1891 జనవరి 22న దక్షిణ ఇటలీలోని సార్డిని యాలోని "ఆలెస్"లో జన్మించారు. వారిది చాలా పేద కుటుంబం. పేద పిల్లలకిచ్చే స్కాలర్‌షిప్ పొంది యూనివర్సిటీ చదువులు పూర్తిచేశాడు. 1931లో ఇటలీ సోషలిస్టు పార్టీలో చేరాడు. 1922లో సోషలిస్టు పార్టీ నుండి బయటికి వచ్చి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. ఆ పార్టీ నాయకత్వ బృందంలో ప్రముఖుడిగా గుర్తింపు పొందాడు.1922 ఇటలీ కమ్యూనిస్టు పార్టీ తరపున ప్రతినిధిగా మాస్కోలో జరిగిన కమ్యూనిస్టు ఇంటర్‌నేషనల్‌కు హాజరయ్యాడు. 1923లో కొమింటర్న్ ఆదేశాల మేరకు ఆస్ట్రియా రాజధాని వియన్నా వెళ్లాడు. అక్కడి నుండి ఇటలీ యూరప్ దేశాల కమ్యూనిస్టు పార్టీల సమన్వయం బాధ్యతలు నిర్వహించాడు.1924లో ఇటలీ పార్లమెంటుకు ఎన్నికయ్యాడు.ఇటలీ కమ్యూనిస్టు పార్టీకి కార్యదర్శి అయ్యాడు. 1926 నవంబర్‌లో పాసిస్టు పార్టీ తరపున ప్రధానిగా ఉన్న ముస్సోలిని గ్రాంసీని అరెస్టు చేయించారు. జైలులో గ్రాంసీని అనేక విధాలుగా వేధించారు. గ్రాంసీ పూర్తిగా అనారోగ్యానికి గురయ్యాడు. అయినా పట్టుదల వీడక జైలులో వుండే ఓపికతో అనేక రచనలు చేశాడు. ప్రిజన్‌లో వుండి రాసిన నోట్స్ కాబట్టి ఆ రచనలకు ప్రిజన్ నోట్స్ అని చరిత్రలో చోటుదక్కింది. ఆ ప్రిజన్ నోట్స్ చారిత్రత్మకమైనవి కావడానికి కారణం సమకాలిన సమాజంలో ఎదురవుతున్న అనేక సమస్యలకి పరిష్కారం చూపేలా వుండటమే.

గ్రాంసీపై ముస్సోలినికి అంత కోపమెందుకు?

గ్రాంసీ ఇటలీలో కార్మిక ఉద్యమాలు నిర్మించాడు. ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలేస్తున్నాడు. ఫాసిస్టు ముస్సోలినికి ప్రధాన ప్రత్యర్థిగా ఎదుగుతున్నాడని అక్రమ కేసులు, హత్యాయత్నం లాంటి కేసులు సైతం బనాయించి జైల్లో పెట్టారు. ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని ముస్సోలిని పార్టీ అత్యధిక సీట్లు సంపాదించి పాలన చేయడం ఏమిటి? తాను, తన కమ్యూనిస్టు పార్టీ నిత్యం శ్రామిక వర్గాలు అభ్యున్నతికై కృషిచేస్తుంటే ప్రజలు తమ పార్టీని ఓడించడానికి కారణాలు ఏమిటని గ్రాంసీ శోధించడం ప్రారంభించాడు. వాటి లోతుల్లోకి వెళ్లాడు. దేశభక్తి అని, జాతీయత అని, సంస్కృతి అని, ఆర్థికేతర అంశాల ద్వారా కూడా ప్రజలు ముస్సోలిని వెంట వెళ్లడానికి కారణాలు వెతికాడు. వేతనాలని ఉపాధి అని, ఆవాసమని, విద్యని, వైద్యమని, ప్రజల దైనందిన అవసరాల గురించి నిరం తరం పోరాడే కమ్యూనిస్టులకు ప్రజలు మద్దతు ఎందుకు లేదని తర్కించుకోసాగాడు. తర్జన భర్జన తర్వాత కొన్ని అభిప్రాయాలకొచ్చాడు. ఎప్పటికప్పుడు తనకందుబాటులో ఉన్న నోట్‌బుక్స్‌లోకి తన దృష్టికి వచ్చిన అంశాలన్ని ఎక్కించాడు. అవన్ని వరుస క్రమంలో లేకున్నా, ఒక పుస్తక రూపంలో రాకున్నా వాటి సారాంశం ప్రపంచానికి తెలియవచ్చింది. అవే ప్రిజన్ నోట్స్‌గా ప్రసిద్ధికెక్కాయి. ఆయన ఆ రచనలు 1926-37 మధ్యకాలంలో ఇటలీ భాషలో చేసినా, వెలుగు చూసింది మాత్రం 1945, ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాతనే, ఆంగ్లంలో తర్జుమా అయింది మాత్రం 1970 దశకంలోనే. వాటిని అధ్యయనం చేసి, అర్థం చేసుకున్నవారు చాలా పరిమితం. గ్రాంసీ ఆలోచనలకు పునాది మార్క్సిజమే. ప్రపంచమంతా గ్రాంసీ రచనల మీద చర్చోపచర్చలు జరుగుతున్నా, మన దేశంలో గ్రాంసీ పేరు పెద్దగా ప్రచారంలో లేదు. ఉన్నా అది మేధోపరమైన చర్చకే పరిమితమవుతున్నది. గ్రాంసీ రచనలు మార్క్సిజానికి కొనసాగింపే. మార్క్సిస్టు భావజాల పరిధిని గ్రాంసీ విస్తరింపజేశాడు. మార్క్స్-ఎంగెల్స్ రచనలను పునాది చేసుకుని గ్రాంసీ మార్క్సిజాన్ని అనేక కొత్త కోణాలు ఆవిష్కరించి "ప్రిజన్ నోట్స్" ద్వారా కొత్త చూపునిచ్చాడు.

ఆర్థిక వాదాన్ని ఖండించిన గ్రాంసీ

మార్క్స్, ఎంగెల్స్ కాలంలోనే, వారి రచనల్లోని పునాది, ఉపరితలం విశ్లేషణల మీద అనేక వక్రీకరణలు జరిగాయి. ఆర్థికం పునాది కాబట్టి ఆర్థికరంగంలో వర్గపోరాటం చేస్తే ఉపరితల అంశాలన్ని ఆటోమెటిక్‌గా పరిష్కారమవుతాయని మార్క్స్ చెప్పినట్లు కొందరు ప్రచారం చేసేవారు. మార్క్సిజాన్ని కేవలం ఆర్థిక నియతి వాదంగా కుదించి ఇదే మార్క్సిజం అని ప్రచారం చేసే వారిని స్వయంగా మార్క్స్ ఖండించాడు. ఆ కుహనా మార్క్సిస్టులను ఎద్దేవా చేస్తూ, "మీరే నిజమైన మార్క్సిస్టులైతే నేను మార్క్సిస్టును కాను" అని ప్రకటించుకోవాల్సి వచ్చింది. మార్క్స్ చనిపోయిన తర్వాత 1890లో ఎంగెల్స్ జె.బ్లోహ్‌కి ఒకలేఖ రాశాడు. అందులో ఆర్థిక వాదానికి పరిమితం చేసి తమ సిద్ధాంతాలను కుదించడాన్ని తీవ్రంగా ఖండించాడు. "యువకులు ఒక్కొక్కసారి ఆర్థిక పార్శ్వానికే యోగ్యమైన దానికన్నా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారంటే, ఈదోషంలో స్వయంగా మార్క్స్‌కు, మార్క్స్‌తోపాటు నాకు కూడా పాక్షికంగా కొంత బాధ్యత ఉంది. ఆర్థిక అంశాన్ని అసలే తిరస్కరించిన మా ప్రత్యర్థులకు వ్యతిరేకంగా, ఆ ప్రధాన సూత్రాన్ని మేము నొక్కి చెప్పాల్సి వచ్చింది. ఇతర అంశాలకు సముచితమైన స్థానాన్ని ఇచ్చే వ్యవధి కాని, స్థలంగాని, అవకాశం గాని మాకు అప్పుడు లభ్యం కాలేదు" అని రాశాడు. ఎంగెల్స్ రాసిన దాన్ని దృష్టిలో పెట్టుకొని, తన స్వానుభావాన్ని జోడించి మార్క్సిజాన్ని 21వ శతాబ్దపు పరిస్థితులకు వర్తింప చేస్తూ రచనలు చేశాడు. 20వ శతాబ్దపు పరిస్థితులకు 21వ శతాబ్దపు పరిస్థితుల్లో వచ్చిన మార్పులు గ్రాంసీ పరిగణలోకి తీసుకున్నాడు.రాజ్యసాధనకు హింసాయుత సాయుధ పోరాటం స్థానే, ప్రజల సమ్మతితో పార్లమెంటును ఉపయోగించే అవకాశాన్ని పరిగణలోకి తీసుకున్నాడు. వర్గ పోరాటమంటే కేవలం ఆర్థిక రంగంలో జరిగే పోరాటమే కాదు. ఆర్థికంతోపాటు రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, భావజాల రంగాల్లో జరగాల్సిన వర్గ పోరాటాల ప్రాధాన్యతను గుర్తింప చేశాడు. ఆర్థిక రంగంలో జరిగే పోరాటాలు దండలో దారం లాంటివి. ఆర్థికం సాధారణమైనా, అది ఒక్కటే విప్లవాన్ని ముందుకు తీసుకు పోలేదంటాడు. ఏ విప్లవానికైనా సంస్కరణలకైనా, ఉద్యమానికైనా సాంస్కృతిక రంగం పైలెట్ లాంటిదన్నాడు. పాలకవర్గాల సంస్కృతే ప్రజాసంస్కృతిగా, ధర్మంగా చలామణి కావడం సహజం. పెట్టుబడిదారి సమాజంలోని దోపిడీ సంస్కృతికి "ప్రజల సమ్మతి" లేదా "పౌరసమ్మతి" ఉంది. బూర్జువా వర్గం తనకు జాతీయ ప్రజాసమ్మతి సృష్టించి పెట్టగల సైద్ధాంతిక పునాది శతాబ్దాల నాడే పురుడు పోసుకుంది. నిజానికి అదే దాని ప్రధాన బలంగా వుంది. పాలకులు తమ పాలన కొనసాగించడంలో, ఎన్నికల్లో సహితం గెలవడంలో ఈ పౌరసమ్మతి ఉంటుందని భావించాలి. ప్రజలు తమ బాధలకు కష్టాలకు కర్మ ఫలితమేనని, దేవుడి అనుజ్ఞలేదని, సరిపెట్టుకోవడమే "ప్రజల సమ్మతి"/ "పౌరసమ్మతి". ఈ అవగాహన శతాబ్దాల తరబడి కొనసాగుతుంది. నరనరాన ఈ సంస్కృతి జీర్ణించుకొని పౌరసమ్మతిగా మారింది. దోపిడీ పాలకులు కేవలం బల ప్రయోగంతోనే తమ దోపిడీ కొనసాగిస్తున్నారనుకోవడం ఎంత పొరపాటో గ్రాంసీ తన రచనల ద్వారా విశదపర్చాడు. గ్రాంసీ దృష్టిలో ఫాసిజం రూపంలో కొనసాగే పెట్టుబడిదారి రాజ్యాన్ని కేవలం సాయుధ తిరుగుబాటుతో కూల్చడం అసాధ్యమైన పని అంటాడు. ఎందుకంటే దోపిడీ పాలకులు పౌర సమాజాన్ని వివిధ సంస్థల ద్వారా మభ్యపెట్టి, మాయచేసి మెజార్టీ ప్రజలను తమ ఆధీనంలో ఉంచుకోగలుగుతున్నారన్నాడు. దాని మూలంగా ఒకసారి తిరుగుబాటుతో శ్రామిక రాజ్యం స్థాపించడం సాధ్యమయ్యే పని కాదంటాడు. గ్రాంసీ ముందు దోపిడీ రాజ్యంపై పౌర సమాజానికున్న భ్రమలు తొలగించాలంటాడు. అది జరగాలంటే విద్య, సాంస్కృతిక రంగాల్లో ఇంతకాలమున్న అధిపత్య భావజాలాన్ని ఎదుర్కొనే ప్రత్యామ్నాయ ప్రతి వ్యూహాలను నిర్మించాలంటాడు. ఆర్థిక రంగంలో వర్గ పోరాటం, సాంస్కృతిక రంగంలో వర్గ పోరాటం జమిలిగా జరగాలంటాడు. ఆర్థిక సాంస్కృతిక రంగంలో జరిగే వర్గ పోరాటాలు ఏకకాలంలో ఒకదానికొకటి సహకరించుకుంటూ ముందుకు సాగాలంటాడు.

నాటి ఇటలీ పాలకులు "జాతీయవాదం", "అభివృద్ధి" అనే పేరిట ప్రజల సమస్యలను పూర్వపక్షం చేశారు. అల్లరి మూకలను సృష్టించి అభ్యుదయవాదులను, ప్రజాస్వామ్యవాదులను అణిచివేశారు. సనాతన దోపిడీ సంస్కృతిని ఆసరా చేసుకొని పౌరసమాజాన్ని సైతం తమ వెంట తిప్పుకోగలిగారు. ఎన్నికల్లోనూ విజయాలు సాధించారు.నేటి భారతదేశంలో అటువంటి పరిస్థితులను అభివృద్ధి చేస్తున్నారు. జాతీయత అభివృద్ధి నినాదాలతో పాటు మతం, దేవుడు, గుడులు, సనాతన ఆచారాలను తమ ఎజెండాలో చేర్చుకొని పాలక బీజేపీ, సంఘ్ పరివార్ శక్తులు, అనేక సంఘ వ్యతిరేక శక్తులను, అరాచకవాదులను రెచ్చగొట్టి భావజాల రంగంతోపాటు బలప్రయోగం తోడు చేసుకుంటున్నది. తమ లక్ష్యమైన మనువాద రాజ్యస్థాపనలో తాము శత్రువులుగా ప్రకటించుకున్న అన్ని రాజకీయ, సామాజిక సమూహాల మీద దాడి చేస్తున్నది. ఆ దాడుల్ని సమర్థించుకోవడానికి చరిత్రను సైతం వక్రీకరిస్తున్నది. ఇవన్నీ సజావుగా జరగాలని ప్రశ్నించే మేధావులపై సంఘ్‌పరివార్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతున్నది. భయోత్పాతాన్ని సృష్టిస్తున్నది.

భావజాల రంగంలో సంస్కృతి, జీవన విధానం పేరిట ప్రజల మెదళ్లను ఆక్రమించిన మనువాద, అగ్రకుల సంపన్న వర్గాల భావజాలాన్ని ఉద్దేశపూర్వకంగా కూల్చాల్సిన అవసరం వుంది. ప్రస్తుత పాలక ఫాసిస్టు పార్టీ అయిన బీజేపీకి ఎన్నికల్లో సీట్లు తగ్గవచ్చు. కానీ సంస్కృతి ముసుగులో అనేక సంస్థలు, వ్యక్తులు తిరిగి ఆ ఫాసిస్టు శక్తుల పునరావిర్భావానికి కృషిచేస్తూనే ఉంటాయి. వీరికి రెండు వేల ఏండ్లకు పైగా పోగుబడ్డ విషసంస్కృతి గుట్టలుగుట్టలుగా పడివుంది. అది తిరిగి ఎప్పుడైనా విజృంభించవచ్చు. ఫాసిజం ప్రమాదాన్ని ఓడించడానికి దీనికోసం దీర్ఘకాలిక మహత్తర సాంస్కృతిక పోరాటం జరగాల్సి ఉంది.

(నేడు గ్రాంసీ 134వ జయంతి)

కార్మికుల, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- ఈపీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా



నవతెలంగాణ-అంబర్‌పేట

దీర్ఘకాలికంగా, అపరిష్కృతంగా ఉన్న కార్మికుల, పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ బర్కత్‌పురాలోని ఈపీఎఫ్ కార్యాలయం వద్ద సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అధ్యక్షతన కార్మికులు, ఉద్యోగులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. పీఎఫ్, అనుబంధ స్కీంల అమలులో వస్తున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల కెవైసీ సత్వరమే పూర్తి చేసి సహకరించాలని, అనవసర కారణాలతో తిరస్కరించొద్దని అన్నారు. పెన్షన్‌బుల్ సాలరీ సీలింగ్‌ను రూ.26వేలకు పెంచాలని, హయ్యర్ పెన్షన్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కోరారు. కోర్టు తీర్పు ప్రకారం.. జాయింట్ డిక్లరేషన్ ఇచ్చిన వారికి తక్షణమే డిమాండ్ నోటీసులు జారీ చేయాలన్నారు. డిమాండ్ నోటీసులకు డబ్బులు చెల్లించిన వారికి తక్షణమే సవరించిన పెన్షన్‌ను చెల్లించాలన్నారు. సవరించిన పెన్షన్ చెల్లిస్తున్న వారికి రావాల్సిన ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని, హయ్యర్ పెన్షన్ చెల్లింపులో దామాషా పద్ధతి కాకుండా చట్టప్రకారం పూర్తి పెన్షన్ చెల్లించాలని కోరారు. కనీస పెన్షన్ రూ.9వేలకు పెంచాలని కోరారు. ఈపీఎఫ్ పెన్షన్‌కు కరువు భత్యం, వేతన ఒప్పందాలను లింక్ చేయాలన్నారు. ధర్నా అనంతరం సీఐటీయూ ప్రతినిధి బృందం రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ (పెన్షన్)ను కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీఎస్‌రావు, కార్యదర్శి జె.వెంకటేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి, పెన్షనర్స్ నాయకులు మాదాని బ్రహ్మచారి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- సిరిసిల్ల నేతన్నలకు ఇందిరా మహిళా శక్తి చీరల కోసం 4.24కోట్ల మీటర్ల ఆర్డర్
- ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న రూ.500కోట్ల బకాయిలు విడుదల : మంత్రి పొన్నం ప్రభాకర్


(ఫైల్)

నవతెలంగాణ - సిరిసిల్ల

సిరిసిల్ల చేనేత కార్మికులకు ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి.. స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫాం చీరల ఆర్డర్ ఇచ్చి పెద్దఎత్తున పని కల్పించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలకు అందించే ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అందరికీ ఒకే రంగు గల ఒక్కొకరికి ఒక్కో చీరను అందజేసేందుకు 4.24 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్స్ నేతలన్నకు ఇచ్చినట్టు తెలిపారు. ఏప్రిల్ 30వ తేదీ లోపు ఈ చీరలు సిద్ధం కానున్నాయని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్లకి 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. స్కూల్ యూనిఫాం కోసం మరమగ్గాల సంఘాలకు 65.67 లక్షల మీటర్స్ ఆర్డర్ ఇచ్చామన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న వివిధ శాఖలకు సంబంధించి రూ.500కోట్ల బకాయిలు విడుదల చేశామని, తమ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వెల్లడించారు. గత ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను విస్మరించిందని, బకాయిలు కూడా చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేసిందని పేర్కొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సీఈవో సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి.సుదర్శన్ రెడ్డి సమావేశమయ్యారు. తెలంగాణలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ఈ సందర్భంగా వారితో చర్చించారు, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 యొక్క తుది ప్రచురణ ఈనెల ఆరున జరిగిన విషయాన్ని వారికి వివరించారు. ఓటరు నమోదు యొక్క తాజా స్థితిని హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ, ఎంఐఎం, ఆమ్‌ఆద్మీ, సీపీఐ(ఎం) పార్టీలు హాజరయ్యాయి.

ఓటర్ల దినోత్సవానికి గవర్నర్‌కు ఆహ్వానం

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంగళవారం రాజ్‌భవన్‌లో ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి కలిశారు. శనివారం జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు.

రేషన్ కార్డులు.. ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ

దరఖాస్తు చేసుకోనివారు ఇప్పటికైనా చేసుకోండి : వీడియో కాన్ఫరెన్సులో డిప్యూటీ సీఎం, మంత్రులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు అనేవి నిరంతర ప్రక్రియలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు స్పష్టం చేశారు. వాటి కోసం దరఖాస్తు చేసుకోనివారు ఇప్పటికైనా అప్లికేషన్లు సమర్పించాలని సూచించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించిన సంగతి విదితమే. శుక్రవారం వరకూ కొనసాగనున్న ఈ కార్యక్రమంపై హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈ కార్యక్రమంలో పాల్గొని, జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు దాదాపు రూ.40 వేల కోట్లు అవసరమవుతాయని వివరించారు. రాష్ట్రంలో దాదాపు పదేండ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్న క్రమంలో ఈ రెండు పథకాలకు అత్యధికంగా దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే దరఖాస్తు సమర్పించిన వారిలో... ఇల్లు లేని వారు, ఇళ్ల స్థలం ఉండి ఇల్లు లేని వారు తమ తమ పేర్లను గ్రామ సభల్లో తెలపాలని సూచించారు. దరఖాస్తు చేసుకోని వారికి ఈనెల 24 వరకు అవకాశం కల్పిస్తున్నట్టు ప్రకటించారు.

రేషన్ కార్డుల జారీకి సంబంధించి అర్హులైన వారి జాబితాను ఇప్పటివరకు ప్రకటించలేదని స్పష్టం చేశారు. దరఖాస్తులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత అర్హులైన వారిని ప్రకటిస్తామని వెల్లడించారు. మంగళవారం నాటి గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించిన కలెక్టర్లను వారు ఈ సందర్భంగా అభినందించారు. ఆ నాలుగు పథకాలకు సంబంధించి స్వీకరించే దరఖాస్తుల్లో తప్పనిసరిగా దరఖాస్తుదారుల పేరు, ఆధార్ కార్డు నెంబర్, చిరునామా, ఇంటి అడ్రస్ తదితర వివరాలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాగా, మంగళవారం రాష్ట్రంలోని 4,098 గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించినట్టు సీఎస్ వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓయూలో బీఏ ఆనర్స్ (తెలుగు) కోర్సు

- వచ్చే విద్యాసంవత్సరంలో ప్రారంభం
- సివిల్ సర్వీసెస్ సాధనే లక్ష్యంగా సిలబస్ రూపకల్పన
- ఉన్నత విద్యామండలి సమాలోచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో బీఏ ఆనర్స్ (తెలుగు) నాలుగేండ్ల కోర్సును వచ్చే విద్యాసంవత్సరం (2025-26)లో ప్రారంభించాలని ఉన్నత విద్యామండలి సమాలోచన చేస్తున్నది. సివిల్ సర్వీసెస్ సాధనే లక్ష్యంగా సిలబస్‌ను రూపకల్పన చేస్తున్నది. ఓయూ ప్రాంగణంలో డిగ్రీ కోర్సులు అందుబాటులో లేవు. అయితే ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సులున్నాయి. కానీ ఓయూ ప్రాంగణంలో బీఏ ఆనర్స్ (తెలుగు) కోర్సును ప్రవేశపెట్టాలని అధికారులు భావిస్తున్నారు. తెలుగుభాషలో ప్రఖ్యాతిగాంచిన నిపుణులు, ప్రముఖులతో బోధన సాగించాలని ఆలోచిస్తున్నారు. ఇందుకోసం కసరత్తు జరుగుతున్నది. రాష్ట్రంలో 2021-22 విద్యాసంవత్సరంలో బీఏ ఆనర్స్ (ఎకనామిక్స్), బీఏ ఆనర్స్ (పొలిటికల్ సైన్స్) కోర్సులను ఓయూ పరిధిలోని నిజాం, కోఠి మహిళ, బేగంపేట మహిళ, సిటీ కాలేజీల్లో ఉన్నత విద్యామండలి, ఓయూ ప్రారంభించాయి. రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీఏ ఆనర్స్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం కోర్సుల్లో ప్రవేశాలను డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ద్వారా భర్తీ చేస్తున్న విషయం తెలిసిందే. దోస్త్ పరిధిలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులకు 97 కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ఇప్పటి వరకు బీఏ ఆనర్స్ (ఎకనామిక్స్), బీఏ ఆనర్స్ (పొలిటికల్ సైన్స్), బీఏ ఆనర్స్ (సోషియాలజీ), బీఏ ఆనర్స్ (హిస్టరీ), బీబీఏ ఆనర్స్ (బిజినెస్ ఇంటెలిజెన్స్ అండ్ అనలిటిక్స్), బీకాం (ఆనర్స్), బీఎస్సీ లైఫ్ సైన్స్ ఆనర్స్ (బయోమెడికల్ సైన్స్), బీఎస్సీ లైఫ్ సైన్స్ ఆనర్స్ (బయోటెక్నాలజీ), బీఎస్సీ ఫిజికల్ సైన్స్ ఆనర్స్ (డాటాసైన్స్), బీఎస్సీ ఫిజికల్ సైన్స్ ఆనర్స్ (కంప్యూటర్ సైన్స్) కోర్సులను చదివేందుకు అవకాశమున్నది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి బీఏ ఆనర్స్ (తెలుగు) కోర్సు కూడా అందుబాటులోకి రానుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ముఖ్యంగా తెలంగాణ నుంచి సివిల్ సర్వీసెస్ కోసం సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఇది ఎంతగానో దోహదపడుతుందని ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ఇటిక్యాల పురుషోత్తం చెప్పారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే ఉద్దేశంతోనే ఈ కోర్సును ప్రారంభించాలని భావిస్తున్నామని వివరించారు. ఈ కోర్సును ప్రారంభించేందుకు ఓయూతోపాటు సిటీ కాలేజీ కూడా ముందుకొచ్చిందని అన్నారు.

గ్రామసభల్లో రసాభాస



(మొదటిపేజీ తరువాయి)

ఆత్మీయ భరోసాను భూమిలేని వారికి కాకుండా.. భూమి ఉన్నవారికి, ఉపాధి పని చేయని వారికి మంజూరు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నారం తండాలో జరిగిన గ్రామ సభలో ఎలాంటి వసతులు, నీడకు టెంట్లు, తాగునీరు ఏర్పాటు చేయకపోవడంతో ఎండలోనే నిలబడి నిరసన తెలిపారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదరిగూడ సభలో గందరగోళం నెలకొంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అనర్హులను ఎంపిక చేశారని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఉపాధి హామీ పనిచేయని వారిని, ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురిని ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రమేష్ స్పందిస్తూ.. ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, గ్రామసభ కంటే ముందే వారి పేర్లను తిరస్కరించినట్టు తెలిపారు. మహేశ్వరం మండలం అమీర్‌పేట సభలో ఆరు గ్యారంటీలపై ప్రజలు అధికారులను నిలదీశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, లష్కర్‌గూడ గ్రామసభ రసాభాసగా సాగింది. అనర్హుల పేర్లు రేషన్ కార్డు లిస్ట్‌లో వచ్చాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపల్ పరిధి, మండల పరిధిలో ప్రజాపాలన కార్యక్రమంలో అధికారులను ప్రజలు నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల లిస్టుల విషయంలో అధికారుల తీరును తప్పుపట్టారు. రేషన్ కార్డుల్లో పేర్ల మార్పులు, చేర్పులు చేయలేదని, దరఖాస్తు చేసుకున్న కొత్తవారికి ఇవ్వలేదని ఆరోపించారు. అలాగే, ఇందిరమ్మ ఇండ్లను ఎంత మందికి ఇస్తారని ప్రశ్నించారు. ప్రజలతో పాటు కాంగ్రెస్ నాయకులు కూడా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజురాబాద్ పట్టణంలో 13వ వార్డులో కమిషనర్ సమ్మయ్యను ప్రజలు నిలదీయగా, సింగపూర్, చెల్పూర్లలో ఆర్డీఓ రమేష్‌బాబు, తహసీల్దార్ కనుకయ్యను నిలదీశారు. పట్టణంలోని పలు వార్డుల్లో రేషన్ కార్డుల విషయంలో ప్రజలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేయగా, గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి ఎదురైంది. దీనిపై అధికారులు స్పందిస్తూ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, ఇవే ఫైనల్ కాదని, మళ్లీ ఇస్తామని చెప్పారు. నల్లగొండ మండలంలోని ముశంపల్లి, పానగల్‌లో జరిగిన గ్రామసభల్లో స్థానికులు పలు సమస్యలను కలెక్టర్ ఇలా త్రిపాఠి దృష్టికి తీసుకొచ్చారు. మర్రిగూడలో జరిగిన గ్రామసభలో లబ్దిదారుల జాబితా ప్రతులను గ్రామస్తులు చింపేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గుర్రాలదండి గ్రామంలో దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయంలో రూ.5కు అమ్మడాన్ని నిలదీశారు. కాంగ్రెస్ లబ్దిదారుల పేర్లు మాత్రమే జాబితాలో ఉన్నాయని, మరోసారి గ్రామసభ నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేశారు. మోటకొండూరు మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో దరఖాస్తుదారుల జాబితాలో అనర్హుల పేర్లు రావడమేంటని ప్రశ్నించారు.

సీఈఓల్లో మహిళలు ఆరుశాతమే

- 200 కంపెనీల్లో కేవలం 12 మందే
- భారత సంతతిలో సత్యా నాదేళ్ల టాప్
- హెచ్‌ఎస్‌బీసీ హురున్ లిస్ట్ వెల్లడి



న్యూఢిల్లీ : భారత సంతతికి చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)ల్లో కేవలం ఆరు శాతం మంది మాత్రమే మహిళలు ఉన్నారు. హెచ్‌ఎస్‌బీసీ హురున్ గ్లోబల్ ఇండియన్ లిస్ట్ 2024ను మంగళవారం విడుదల చేసింది. ఆ వివరాలు.. ప్రపంచవ్యాప్తంగా భారత సంతతికి చెందిన సీఈఓల్లో మహిళల ప్రాతినిధ్యం అత్యంత తక్కువగా ఉంది. ఈ లిస్టులో 200 కంపెనీలను ఎంపిక చేయగా.. 226 మంది సీఈఓలు ఉన్నారు. ఇందులో కేవలం 12 మంది మాత్రమే అంటే ఆరు శాతానికి సమానంగా మాత్రమే మహిళలకు అవకాశాలు దక్కాయి. 400 మందిని సర్వే చేసి ఈ రిపోర్ట్‌ను రూపొందించింది. ఇందులో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన భారతీయ సంతతికి చెందిన వ్యక్తులను గుర్తించింది. కంపెనీ విలువను బట్టి ర్యాంకింగ్‌లను ఇచ్చింది. ఇందులో ఎక్కువ మంది అమెరికన్ కంపెనీల్లోనే పని చేయడం విశేషం. అమెరికాలో 80 శాతం, బ్రిటన్‌లో 5 శాతం, యుఎఇలో 4 శాతం చొప్పున మంది స్థిరపడ్డారు. ఆయా కంపెనీల మొత్తం విలువ 10 లక్షల కోట్ల డాలర్లు ఉంటుందని నివేదిక అంచనా. జాబితాలో సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, ఎఐ సహా వివిధ పరిశ్రమలకు చెందిన వ్యక్తులు ఉన్నారు. 87 మంది సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీలకు చెందినవారు ఉండగా.. ఆ తర్వాత ఫైనాన్స్, హెల్త్‌కేర్ రంగాల వారు ఉన్నారు.టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సత్య నాదెళ్ల అగ్రస్థానంలో నిలువగా.. ఆ తర్వాత స్థానాల్లో ఆల్ఫాబెట్ సుందర్ పిచాయ్, యూట్యూబ్ సీఈఓ నీల్ మోహన్‌లు ఉన్నారు. ఫ్రెంచ్ లగ్జరీ ఫ్యాషన్ ఉత్పత్తుల కంపెనీ ఛానల్ సీఈఓ లీనా నాయర్ భారత సంతతికి చెందిన అత్యంత ప్రభావవంతమైన మహిళగా గుర్తింపు పొందారు. బ్రిటిష్ ఇండియన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ లీనా నాయర్ జనవరి 2022 నుంచి ఛానల్‌కు నేతృత్వం వహిస్తున్నారు. నాయర్ హయంలో ఫ్రెంచ్ లగ్జరీ హౌస్ ఆదాయం సంవత్సరానికి 16 శాతం పెరిగి 2023లో 19.7 బిలియన్లకు చేరుకుంది. ఇంతక్రితం ఆమె యూనిలీవర్‌లో 30 ఏండ్లు పని చేసింది. ఈ జాబితాలో అతి పిన్న వయస్కురాలుగా కమ్యూన్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ అయినా తనయ్ టాండన్ నిలిచారు. ఆమె కేవలం 27 సంవత్సరాల వయసులోనే ఈ జాబితాలో చోటు సంపాదించుకుంది. కమ్యూన్ యూఎస్ కస్టమర్లకు హెల్త్‌కేర్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను అందిస్తుంది. జాబితాలోని టాప్ 10 వ్యక్తులు మొత్తం జాబితాలోని వారి విలువలో 73 శాతం వాటాను కలిగి ఉండటం గమనార్హం.

ఫిబ్రవరిలో డీట్ మెగా జాబ్‌మేళా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీఈఈటీ), శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ డాక్టర్ జి.మల్సూర్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ ప్రాంతంలోని శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో లెక్చరర్లు, ట్యూటర్లు, అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి 33 కేటగిరీల్లో 500కు పైగా ఉద్యోగ ఖాళీలను ఈ మెగా జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నట్టు తెలిపారు. బోధన, అడ్మినిస్ట్రేషన్, మేనేజ్‌మెంట్ రంగంలో కనీస డిగ్రీ విద్యార్హత కలిగిన అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు డీఈఈటీలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

4 WHEELER VEHICLE FOR SALE

M/s Indusind Bank is selling its repossessed vehicle Hyundai Aura Vtvt Sx Petrol BS VI (TS30J5668) 2022 Model for sale. Parked at Suresh Reddy Yard, Bowenpally, Secunderabad-500009 Ph:9293111246,Indusind Bank Ltd. #203/204, Minerva Complex, S.D.Road, Secunderabad-500003

LOTUS CHOCOLATE COMPANY LIMITED

Website: www.lotuschocolate.com

Corporate Identity Number

కంపెనీ యొక్క సభ్యులు దృష్టి వహించుటకు కోసం ప్రకటన

www.lotuschocolate.com

https://evoting.kfintech.com

21.01.2025

పాలకుల్లో కదలిక తెస్తున్న పోరాటాలు

శ్రమదోపిడీకి వ్యతిరేకంగా అవిశ్రాంత ఉద్యమాలు

వైద్యారోగ్యశాఖలో ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిలబడ్డా : తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాలకులు మారినా ప్రభుత్వ విధానాలు మారటం లేదు. ఫలితంగా వైద్యారోగ్య రంగం ప్రయివేటీకరణ, కాంట్రాక్టీకరణ విధానాల మూలంగా మొత్తం అనారోగ్య రంగంగా మారుతున్నది. గత 29 సంవత్సరాలుగా పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులర్ కాకపోవడం, కనీసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టబద్ధంగా కల్పించిన కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, ఇతర హక్కులు కూడా అమలు కాకుండా దశాబ్దాల తరబడి ఉద్యోగులు, వారి కుటుంబాలు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు.గత 3 సంవత్సరాలుగా వైద్యారోగ్య రంగాన్ని బలోపేతం చేయాలనీ, ప్రజలందరికి నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలనీ, ఈ రంగంలో పని చేస్తున్న మొత్తం రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన పోరాటాలు, నిరవధిక సమ్మెలు చేసి ప్రభుత్వాల్లో కదలిక తెప్పించి కొన్ని విజయాలు సాధించడం జరిగింది. ప్రధానంగా కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి అన్ని క్యాడర్ల ఉద్యోగులను సమీకరించి కనీస వేతనాలు, రెగ్యులరైజేషన్ కోసం 2023 ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు నిరవధిక సమ్మె చేయడంతో ప్రభుత్వంలో కదలిక వచ్చింది. సర్వీసు వెయిటేజీని 20 మార్కుల నుంచి 30 మార్కులకు పెంచింది. ఇందులో యూనియన్ విజయాన్ని సాధించింది. దీని ఫలితంగా కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు చాలా లాభం జరిగిందనే అభిప్రాయంతో వారు యూనియన్‌తో మమేకమై పని చేస్తున్నారు.

రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలైన సాధారణ బదిలీల్లో ఎవరికి అన్యాయం జరగకూడదని 2024లో ఉద్యోగుల తరపున యూనియన్ చేసిన కృషి మరువలేనిది. వైద్యారోగ్య రంగంలోని ఎన్‌ఆర్‌ఎంహెచ్, 104, 108, ఆరోగ్యశ్రీ, అర్బన్ హెల్త్ సెంటర్లు, ఆయుష్, ఆర్‌ఎన్‌టీపీసీ, వైద్య విధాన పరిషత్, మెడికల్ ఎడ్యుకేషన్, పబ్లిక్ హెల్త్, ప్రివెంటివ్ మెడిసిన్, ఇతర అన్ని విభాగాల్లోని మొత్తం విభాగాల్లోని ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించింది.ఒకరకంగా చెప్పాలంటే రెగ్యులర్‌గా పోరాటాలు చేస్తూ విజయాలు సాధిస్తూ యూనియన్ ముందుకెళ్తున్నది.



భవిష్యత్తులోనూ పోరాటాలు : కె.యాదానాయక్

కాంట్రాక్టు, రెగ్యులర్ ఉద్యోగుల చట్టబద్ధ హక్కుల సాధన కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ తెలిపారు. వైద్యారోగ్య రంగంలో కాంట్రాక్టు విధానానికి స్వస్తి పలకాలనీ, ప్రస్తుతం పని చేస్తున్న వారందరిని యథావిధిగా రెగ్యులర్ పర్మినెంట్ చేయాలనీ, 2023 జులై 1 నుంచి రావాల్సిన రెండో పీఆర్సీని 50 శాతం వెంటనే విడుదల చేయాలనీ, ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు వెంటనే విడుదల చేయాలనీ, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలనీ, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలనీ, జనాభా ప్రాతిపదికన సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలను ఏర్పాటు చేయాలనీ, పని భారం తగ్గించాలని మహిళా ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలనీ, పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని ఇతర అన్ని సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు అందరిని ఐక్యం చేసి దశలవారి ఆందోళన పోరాటాలు, సమ్మెలు చేసి ప్రభుత్వాల మెడలు వంచి హక్కులు సాధించుకోవలసిన అవసరం ఉందనీ, దీనికి ఉద్యోగులందరు సహకరించాలని యాద నాయక్ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో యూనిలివర్ యూనిట్లు

- పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ ప్లాంట్ ఏర్పాటు
- బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌కు సంసిద్ధత
- రాకెట్ తయారీ కోసం స్కైరూట్ రూ.500 కోట్ల పెట్టుబడి
- దావోస్ ఎకనామిక్ సదస్సులో రెండో రోజు ఒప్పందాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



తెలంగాణలో రెండు తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు యూనిలివర్ కంపెనీ ముందుకొచ్చింది. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్న తెలంగాణ ప్రతినిధి బృందం రెండో రోజైన మంగళవారం పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, యూనిలివర్ సీఈఓ హీన్ షూ మేకర్, ఆ కంపెనీ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో చర్చలు జరిపారు. తెలంగాణలో ఉన్న వ్యాపార అవకాశాలను ఈ సందర్భంగా సీఎం వారికి వివరించారు. దక్షిణ భారత దేశంలో అన్ని రాష్ట్రాలకు తెలంగాణ వారధిగా ఉంటుందనీ, అనుకూల వాతావరణంతో పాటు తూర్పు పడమరన ఉన్న మిగతా రాష్ట్రాలకు ముఖద్వారంగా ఉంటుందని వివరించారు. పెట్టుబడులకు, పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో ఉన్న అనుకూలతలను వారితో పంచుకున్నారు. తెలంగాణలో వినియోగ వస్తువులకు భారీ మార్కెట్ ఉందనీ, సులభతర వ్యాపార విధానాలు అదనపు బలంగా ఉంటాయని చెప్పారు. సీఎం విజ్ఞప్తికి స్పందించిన కంపెనీ తెలంగాణలో పామాయిల్ ఫ్యాక్టరీ, రీ ఫైనింగ్ యూనిట్‌తో పాటు బాటిల్ క్యాప్‌ల ఉత్పత్తి ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అలాగే హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ కంపెనీ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టు కోసం ఆ కంపెనీ రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎంఓ ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఇన్వెస్ట్ మెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

రెండో రోజు సీఎం బిజీబిజీ

దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో రెండో రోజు వివిధ సదస్సులు, సమావేశాలతో సీఎం రేవంత్ రెడ్డి బృందం బిజీబిజీగా గడిపింది. ఇంధన ఉత్పత్తితో పాటు హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ అభివృద్ధి, ఏఐ ఆధారిత ఐటీ సేవల విస్తరణ, అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టేందుకు వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపింది. యూనిలివర్, స్కైరూట్ కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయి. తెలంగాణ పెవిలియన్‌లో ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీ ఎజిలిటీ చైర్మెన్ తారెక్ సుల్తాన్‌తో మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల ఆదాయం పెంచేందుకు ఇస్తున్న ప్రాధాన్యతలపై చర్చించారు. కాలిఫోర్నియాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ సాంబ నోవా సంస్థ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ సూలేతోనూ మంత్రి చర్చలు జరిపారు.

రాష్ట్రంలో సెమీ కండక్టర్ల పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. సౌదీ అరేబియాలోని జుబైల్ రాయల్ కమిషన్ ప్రెసిడెంట్ ఖలీద్ మహమ్మద్ అల్-సలేంతో సమావేశమయ్యారు. వివిధ అంశాల్లో కలిసి పనిచేయడానికి గల అవకాశాలపై ఈ సందర్భంగా చర్చించారు.

రైల్వే పట్టాలపై ప్రయాణికుల నిరసన

- టైం ప్రకారం ట్రైన్ నడపాలని ప్రయాణికుల ఆగ్రహం
- రంగారెడ్డి జిల్లా లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో ఘటన

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రయాణికుల సౌకర్యార్థం టైం ప్రకారం నడిచే ట్రైన్ కొంత కాలంగా టైంకు రాకుండా రెండు, మూడు గంటల ఆలస్యంగా వస్తుండటంతో ఆగ్రహించిన ప్రయాణికులు మంగళవారం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్‌లో ట్రైన్ పట్టాలపై ఆందోళనకు దిగారు. టైం ప్రకారం ట్రైన్ నడపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్తాపూర్ నుంచి సికింద్రాబాద్ మధ్యలో తిరిగే ట్రైన్ ప్రతి రోజూ ఉదయం 7.30 గంటలకు లింగంపల్లి స్టేషన్‌కు వస్తుంది. ఈ ట్రైన్‌లో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, రోజు కూలీలు తమ తమ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. ఇదిలా ఉండగా.. కొంత కాలంగా ట్రైన్ ఆలస్యంగా రావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులకు ఆలస్యం అవుతుందని, టైం ప్రకారం ట్రైన్ వచ్చేలా చూడాలని పలుమార్లు అధికారులను కోరినా వాళ్ళు పట్టించుకోలేదు. దాంతో మంగళవారం విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు ఆందోళనకు దిగి ట్రైన్ పట్టాలపై నిరసన వ్యక్తం చేశారు. సమయానికి ట్రైన్ వచ్చేలా చూడాలని స్టేషన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి ఆందోళనకారులకు నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు.

భూకబ్జాలు చేసినందుకే ఈటల సస్పెండ్

- మెట్టు సాయికుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భూకబ్జాలు చేసినందుకే ఈటల రాజేందర్ సస్పెండ్ అయ్యారని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్థిక మంత్రిగా పని చేసిన ఈటల అబద్ధాలు ఆడుతున్నారనీ, కమిషన్ పదం పుట్టించిందే ఆయన అని ఎద్దేవా చేశారు. ఆర్థికశాఖ మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావు కమిషన్లకు కేరాఫ్ అడ్రస్‌గా మారారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీలు స్కాంల పార్టీలైతే, కాంగ్రెస్ స్కీంల పార్టీ అని తెలిపారు.

రైలు కిందపడి కేటీపీఎస్ ఆర్టిజన్ దుర్మరణం

- చెల్లా చెదురైన శరీర భాగాలు
- మిస్టరీగా మృతి
- కేసు దర్యాప్తు చేస్తున్న రైల్వే పోలీసులు



నవతెలంగాణ-పాల్వంచ

కేటీపీఎస్ కర్మాగారంలో ఆర్టిజన్‌గా పనిచేస్తున్న ఓ కార్మికుడు రైలు పట్టాలపై శవమై కనిపించాడు. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కరకవాగు సమీప రైల్వే ట్రాక్‌పై మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు, సహ ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినపల్లికి గ్రామానికి చెందిన పులికంటి మనోహర్ (38) 15 సంవత్సరాల కిందట పాల్వంచలోని కేటీపీఎస్ కర్మాగారంలో దినసరి కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాడు. 2016లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో ఆర్టిజన్‌గా నియామకం పొందాడు. పాల్వంచ మండల పరిధి పునుకులలో నివాసం ఉంటున్నాడు. రోజువారి లాగానే మంగళవారం ఉదయం డ్యూటీ కని ఇంటి నుంచి బయటకు వచ్చిన మనోహర్ కరకవాగు రైల్వే ట్రాక్‌పై శవమై కనిపించాడు. శరీర భాగాలు ఛిద్రమయ్యాయి. సంఘటన ప్రాంతం భయానకంగా మారింది. కర్మాగారంలో మనోహర్‌కు మంచి పేరు ఉంది. ఆయన మృతికి గల కారణాలు తెలియ రాలేదు. మృతునికి భార్య సులోచన, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. రైల్వే పోలీసులు ఛిద్రమైన శరీరభాగాలను కొత్తగూడెం తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజావాణికి 5736 దరఖాస్తులు

- ఇందిరమ్మ ఇండ్ల కోసమే 5332

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 5736 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 132, విద్యుత్ శాఖకు 131, రెవెన్యూ శాఖకు 43, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 01, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 5332 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

రైలు కిందపడి విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-అంబర్‌పేట

తన ప్రేమ విషయం తల్లిదండ్రులకు తెలుస్తుందేమోననే భయంతో ఇంటర్ విద్యార్థిని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్‌లోని కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా పెద్దకుడూరుకు చెందిన చంద్రం కుమార్తె దర్శనం భార్గవి(17) విద్యానగర్‌లోని ఆంధ్ర మహిళ సభలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదివేది. ఆమె ఓ అబ్బాయిని ప్రేమించింది. ఈ విషయం తల్లిదండ్రులకు తెలుస్తుందేమోనన్న భయపడిన భార్గవి మంగళవారం జామై ఉస్మానియా రైల్వేస్టేషన్ సమీపంలో తుంగభద్ర రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే సీఐ తెలిపారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ల పేరుతో యుద్ధం ఆపాలి : సీపీఐ(ఎంఎల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్‌కౌంటర్ల పేరుతో ఛత్తీస్‌ఘడ్‌లో ఆదివాసీలు, ఉద్యమకారులను నిర్మూలించాలనే యుద్ధాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయనీ, వాటిని వెంటనే ఆపాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వందల మందిని వేటాడి పట్టుకుని చంపుతున్నారని తెలిపారు. ప్రజలపై ప్రభుత్వాలు చేస్తున్న యుద్ధమని పేర్కొన్నారు. ఆదివాసీలు, విప్లవ ఉద్యమకారులు విదేశీయులు, దురాక్రమణదారులు కాదని తెలిపారు. ఈ దేశ మూలవాసులని పేర్కొన్నారు. ప్రజల కోసం పోరాడే వారని తెలిపారు. కార్పొరేట్ వర్గాలు వనరుల దోపిడీకి మోడీ, అమిత్‌షా ఫాసిస్టు రాజ్యం ప్రజలను నిర్మూలించడానికి చేస్తున్న యుద్ధం అని పేర్కొన్నారు. విప్లవ ఉద్యమకారుల సమస్య ఆర్థిక, రాజకీయ, సామాజిక సమస్య అనీ, దాన్ని చర్చల ద్వారానే పరిష్కరించాలని సూచించారు. ఎన్‌కౌంటర్లను, హత్యాకాండను, మనుషులను వేటాడి చంపడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు కార్పొరేట్ వర్గాల కోసం పనిచేయొద్దని కోరారు. ప్రజలకు శాంతి, కూడు, గూడు, గుడ్డ, జీవిత భద్రతను కల్పించాలని తెలిపారు. ఇటీవల బీజాపూర్, కాంకర్ అలానే మంగళవారం జరిగిన గంగులూర్ ఎన్‌కౌంటర్ నరమేధాన్ని ఖండించారు.

స్టాఫ్ నర్స్ కాదు...నర్సింగ్ ఆఫీసర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్టాఫ్ నర్స్ హెూదాను నర్సింగ్ ఆఫీసర్‌గా మారుస్తూ గతంలో రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. అదే విధంగా రెగ్యులర్ కార్యక్రమాల్లో నర్సింగ్ ఆఫీసర్ హెూదానే పేర్కొంటున్నది. అయినా ఇప్పటికీ కొంత మంది అధికారులు అధికారిక కార్యకలాపాల్లో స్టాఫ్ నర్సులుగా పేర్కొంటుండటం పట్ల నర్సింగ్ ఆఫీసర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 16న ఆర్థికశాఖ జీవో నెంబర్ 3ను విడుదల చేసింది. వివిధ క్యాటగిరీలకు సంబంధించి 363 పోస్టులను క్రియేట్ చేస్తూ జారీ అయిన ఈ ఉత్తర్వులో నర్సింగ్ ఆఫీసర్ కు బదులుగా స్టాఫ్ నర్సుగా పేర్కొనడం గమనార్హం.

71 శాతం నీటివాటా ఇవ్వాలి

- కేటీఆర్ఎంబీలో తెలంగాణ డిమాండ్
- ఏడాది సర్దుబాటును కొనసాగించొద్దు :రాహుల్‌బొజ్జా
- 50:50 నిష్పత్తిని అంగీకరించం : ఏపీ
- నీటివాటాలపై ఇరు రాష్ట్రాల పట్టు
- బోర్డు నిర్వహణపైనా చర్చ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



కృష్ణా జలాల్లో తెలంగాణకు 71 శాతం వాటాను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేసింది. ఇప్పటిదాకా ఇస్తున్న 66:34 శాతం నిష్పత్తిని వ్యతిరేకించింది. రాష్ట్రంలో కృష్ణా పరివాహక ప్రాంతం 71 శాతం ఉంది. ఇది ఖరారు చేసేవరకు చెరిసగం వాటా ఇవ్వాలని కోరింది. కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) సమావేశం చైర్మెన్ అతుల్‌జైన్ అధ్యక్షతన మంగళవారం హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగింది. తెలంగాణ నుంచి నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్‌కుమార్, ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వర్‌రావు, ఇంజినీర్లు, ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. రెండు రాష్ట్రాలకు కృష్ణా జలాల విడుదల , ఇప్పటివరకు వినియోగం, జలాశయాల్లో నిల్వలు, కృష్ణా పరివాహకంలో టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు, శ్రీశైలం జలాశయాల ఆనకట్టల మరమ్మతులు, బోర్డుకు నిధుల కేటాయింపు, రెండు రాష్ట్రాలు నిర్మిస్తున్న ప్రాజెక్టులపై పరస్పర ఫిర్యాదులు తదితరాలపై చర్చ జరిగింది. భేటీ అనంతరం తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా జలసౌధలో మీడియాతో మాట్లాడుతూ కృష్ణాజలాల్లో 66:34 నిష్పత్తిపై నిరసన తెలిపారు. జలాల మళ్లింపు విషయమై కూడా సమావేశంలో ప్రస్తావించినట్టు రాహుల్ బొజ్జా తెలిపారు. 11 ప్రాంతాల్లో గతంలో బోర్డు సూచించిన మేరకు టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరాం.ఒక సంవత్సరం కోసం ఏర్పాటు చేసుకున్న సర్దుబాటును ఇంకా కొనసాగించడం న్యాయం కాదని చెప్పినట్టు వివరించారు. ఈ విషయమై త్వరలో స్పందిస్తామని ఏపీ ఈఎన్సీ చెప్పినట్టు చెప్పారు. ఇందుకు కేఆర్ఎంబీ చైర్మెన్ అతుల్‌జైన్ స్పందిస్తూ ప్రస్తుతం 66:34 నిష్పత్తి ప్రకారం కొనసాగిస్తామని చెప్పారు. పరిస్థితులను బట్టి వాటా పెంచే ప్రయత్నం చేస్తామని వివరించారు. తెలంగాణ ఈఎన్సీ అనిల్‌కుమార్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ నుంచి సీఆర్పీఎఫ్ బలగాలను ఉపసంహరించుకోవాలని కోరామని చెప్పారు. ఇందుకు కేఆర్ఎంబీ రెండు నెలల సమయం కోరిందని వివరించారు. తెలంగాణ నదీ జలాల వాటా పెంచేందుకు చైర్మెన్ ఒప్పుకున్నట్టు తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతుల అంశాన్ని సైతం ప్రస్తావించామన్నారు. డ్యామ్ స్లూయిజ్‌కు మరమ్మతులు చేయిస్తామని బోర్డు చైర్మెన్ చెప్పినట్టు తెలిపారు.

అంగీకరించం:ఏపీ ఈఎన్సీ

తెలంగాణ ప్రతిపాదన 50:50 నిష్పత్తిని అంగీకరించబోమని ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సమావేశంలో బోర్డుకు చెప్పారు. 66:34 నిష్పత్తి ప్రకారమే కొనసాగించాలని కోరారు. అదే నిష్పత్తిని కొనసాగిస్తూ రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని బోర్డు చైర్మెన్ చెప్పినట్టు మీడియాకు చెప్పారు. కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ఏపీకి తరలించాలని కోరినట్టు వివరించారు. శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థతో మోడల్ స్టడీస్ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. ఆ ఫలితాలు వచ్చేవరకు వచ్చే సీజన్‌కు అవసరమయ్యే అత్యవసర మరమ్మతులు చేపడతామని ఈఎన్సీ వివరించారు. అనంతరం బోర్డు నిర్వహణపై కూడా చర్చించారు. ఏపీ, తెలంగాణ గతంలో అనుకున్నట్టుగా వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.

విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం ప్రస్తావన ప్రత్యేకం

- సదస్సు నిర్వహణ విప్లవాత్మక నిర్ణయం : ప్రొ.హరగోపాల్
- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - బంజారాహిల్స్

యాభై ఏండ్ల విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానంపై సదస్సు నిర్వహించడం విప్లవాత్మక నిర్ణయమని, చారిత్రాత్మక అవసరమని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఫిబ్రవరి 20, 21 తేదీల్లో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న "50 ఏండ్ల విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం" పోస్టర్‌ను మంగళవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పలువురు నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలకు సంబంధించిన ప్రత్యేకత ఏమైనా ఉందంటే.. అది విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్తావమేనన్నారు. నాటి విద్యార్థి సంఘటిత పోరాటాలతో పోలిస్తే నేటి విద్యార్థి సంఘటిత పోరాటాలు చాలా బలహీనంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ ప్రజా పోరాటాల్లో విద్యార్థులు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. కానీ వారి పోరాట లక్ష్యాలను ప్రత్యేక రాష్ట్రంలో పదేండ్ల కాలంలో ప్రభుత్వాలు నెరవేర్చలేకపోయాయని అన్నారు. కనీసం విద్యార్థుల పరీక్షలను సైతం సజావుగా నిర్వహించలేదని విమర్శించారు. పదేండ్లలో కొలువులు ఒకే కుటుంబానికి పరిమితమయ్యాయని, ఇది విషాదకరమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి విద్యార్థుల ఉద్యమాలు జ్ఞాపకాలు అని, నేటి విద్యార్థులకు వాటి గురించి అవి తెలియపరిచేందుకు చక్కటి వేదికగా ఈ సదస్సు ఉంటుందని తెలిపారు. నాటి విద్యార్థులు చేసిన పోరాటాల సందర్భం, సంఘటనలు తెలుసుకోవడానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం చక్కని వేదిక అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, పద్మ అరుణ డాక్టర్ గోపీనాథ్ సాంబమూర్తి శివారెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం లక్ష్యమేంటి ?

- ప్రాజెక్టును తొందరగానే కట్టారు.. నిబంధనలు పాటించలేదు
- ఆదాయం ఎలా వస్తుంది ?
- ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ రామకృష్ణారావుపై న్యాయ కమిషన్ ప్రశ్నల వర్షం
- అప్పులు, డిజైన్లు, బడ్జెట్ చుట్టే విచారణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



కాళేశ్వరం లక్ష్యం ఏంటి? ఆదాయం ఎలా సమకూర్చుకుంటారు? ప్రాజెక్టును తొందరగానే కట్టినా మార్గదర్శకాలను పాటించలేదు.. ఎందుకని ? నిధుల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం ఉందా ? అప్పులు ఎలా తెచ్చారు ? వడ్డీ కడుతున్నారా ? అంటూ కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ రామకృష్ణారావుపై ప్రశ్నల వర్షం కురిపించింది. మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో కాళేశ్వరం న్యాయ విచారణ కొనసాగింది. చైర్మెన్ పీసీ ఘోష్ కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వైఫల్యం, ప్రాజెక్టుకు సంబంధించి అనేక అంశాలపై ప్రశ్నాస్త్రాలను సంధించారు. ఈ సందర్భంగా కమిషన్ కాళేశ్వరం ప్యాకేజీలకు సంబంధించిన డిజైన్లు, కమిషన్ పేరిట తీసుకున్న అప్పులు, బడ్జెట్ తదితర అంశాలపై కూడా ప్రశ్నించింది. కార్పొరేషన్‌కు నిధులు ఎలా సమకూర్చారని అడిగింది. డిజైన్లకు బాధ్యత ఎవరిదని ప్రశ్నించ గా అంతా ప్రభుత్వానిదేనంటూ రామకృష్ణారావు సమాధానమిచ్చారు. పరిశ్రమలకు నీళ్ల అమ్మడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. నిర్మాణంలో కోర్ కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు చెప్పారు. ప్రాజెక్టుకు సంబంధించి ఫైళ్లు క్యాబినెట్‌లో ఆమోదం పొందలేదంటూ రామకృష్ణారావుకు కమిషన్ ఫైళ్లను చూపింది. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు భౌతికపరమైన విధానాల నివేదికను పెట్టలేదని కమిషన్ గుర్తు చేసింది. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదనీ, ఆర్థికపరమైన అంశా ల్లోనూ రికార్డులు నిర్వహించలేదని తెలిపింది. ప్రాజెక్టు కోసం ప్రభుత్వం గ్యారెంటీతోనే కార్పొరేషన్ రుణాలు తీసుకుందనీ, తొమ్మిది నుంచి 10.5 శాతం వడ్డీతో రుణాలు చెల్లిస్తున్నామని రామకృష్ణారావు వివరణ ఇచ్చారు. మొత్తం 24 ప్రశ్నలకు సంబంధించి రామకృష్ణారావు నుంచి కమిషన్ సమాధానాలు రాబట్టినట్టు సమాచారం. బుధవారం నవయుగ కంపెనీకి చెందిన ముగ్గురిని, గురువారం మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించి ఎల్‌అండ్‌టీ కంపెనీ ప్రతినిధులను విచారించనుంది. అలాగే శుక్రవారం సుందిళ్ల బ్యారేజీ పనులు చేసిన ఆఫ్కాన్ కంపెనీ ప్రతినిధులను విచారణకు పిలవాలని కమిషన్ భావిస్తున్నది.

హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

- సరూర్‌నగర్ అలకనంద ఆస్పత్రి సీజ్, ఎండీ అరెస్ట్
- వైద్యాధికారులు, పోలీసుల తనిఖీల్లో విషయం వెలుగులోకి..



నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

హైదరాబాద్ సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నీ రాకెట్ వెలుగుచూసింది. పోలీసులు, వైద్యాధికారులు కలిసి సంయుక్తంగా దాడి చేసి కిడ్నీ రాకెట్‌ను గుట్టురట్టు చేశారు. ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. సరూర్‌నగర్ డాక్టర్స్ కాలనీలోని అలకనంద హాస్పిటల్‌లో కిడ్నీ రాకెట్ నడుస్తుందన్న సమాచారం మేరకు రంగారెడ్డి జిల్లా వైద్యాధికారులు పోలీసుల సహకారంతో ఆస్పత్రిలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వైద్యులతో ఆస్పత్రి యాజమాన్యం కుమ్మక్కై, ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి అమాయకులను తీసుకొచ్చి కిడ్నీ రాకెట్ నిర్వహిస్తున్నట్టు తేలింది. పేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వారిని ఇక్కడకు తీసుకొచ్చి కిడ్నీలు తీసి.. అవసరమైన వారికి మార్పిడి చేస్తున్నారు. అక్కడ చికిత్స పొందుతున్న నలుగురిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిని సీజ్ చేసి, ఎండీని అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతా, సరూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ అర్చన, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

రాజేంద్రుడికే పట్టం!

సామాజిక సమీకరణాలతో ఈటల వైపు జాతీయ నాయకత్వం మొగ్గు

- ఇప్పటికే మందకృష్ణను చేరదీసిన బీజేపీ
- బీసీ ఉద్యమనేత ఆర్.కృష్ణయ్యకు ఎంపీ పదవి
- ఓటుబ్యాంకు పెంచుకోవడమే లక్ష్యంగా ఎత్తుగడలు
- కీలక నేతలను సంతృప్తి పరిచేందుకు తెరపైకి వర్కింగ్ ప్రెసిడెంట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



బీజేపీ రాష్ట్ర అధ్యక్షపదవి ఎంపీ ఈటల రాజేందర్‌కు దక్కబోతున్నదా? ఓటు బ్యాంకును పెంచుకోవడమే లక్ష్యంగా సామాజిక సమీకరణాలతో జాతీయ నాయకత్వం ముందుకెళ్తుందా? దళితుల ఓట్ల కోసం మందకృష్ణకు, బీసీ ఓటు బ్యాంకు కోసం ఆర్.కృష్ణయ్యకు, సినీ అభిమానుల కోసం చిరంజీవికి గాలం వేసినట్టుగానే మరికొందరు ప్రముఖులను బీజేపీకి సపోర్టు చేసేలా ప్రయత్నాలు మొదలుపెట్టిందా? ఇక్కడ హిందూత్వ కంటే సామాజిక సమీకరణాలతో విభజించు..ఓట్లు కొల్లగొట్టు అన్న చందంగా ముందుకెళ్తున్నదా? వీటన్నింటికీ బీజేపీ శ్రేణుల నుంచి అవుననే సమాధానం వినిపిస్తున్నది. రాష్ట్రంలో బీసీ వాదంపై రాజకీయంగా బలంగా చర్చ నడుస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ ఈటల వైపు మొగ్గుచూపుతున్నట్టు తెలుస్తున్నది. తెలంగాణలో ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న ఓసీ నేతల్లో చాలా మంది బీజేపీకి అండగా ఉంటూ వస్తున్నారు. ఆర్థిక అంశాలకు సామాజిక కోణం కూడా తోడైతే భవిష్యత్తులో తెలంగాణలో పాగా వేయొచ్చనేది బీజేపీ వ్యూహాత్మక ఎత్తుగడ. మొదటి నుంచీ దళితులు ఆ పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. తమను అణిచివేసే భావజాలం బీజేపీదనే భావన దక్షిణాది రాష్ట్రాల్లోని దళితుల్లో బలంగా ఉంది. తెలంగాణలోనూ అదే పరిస్థితి. కానీ, ఎస్సీ వర్గీకరణను అడ్డం పెట్టుకుని మందకృష్ణను కమలం దగ్గరకు తీసుకున్నది. మొన్నటి ఎంపీ ఎన్నికల్లో మాదిగలు బీజేపీకి ఓటేయాలని మందకృష్ణ బహిరంగంగా చెప్పారు కూడా. బీసీ సంఘం నేతగా, సంఘభావజాలం బలంగా ఉన్న ఆర్.కృష్ణయ్యపైనా ఫోకస్ పెట్టింది. అందుకే ఆయనకు రాజ్యసభ పదవిని కట్టబెట్టిందనే చర్చ బలంగా వినిపిస్తున్నది. దీని ద్వారా కొంత లబ్ధి పొందవచ్చుననేది బీజేపీ ఎత్తుగడ. బీసీ సామాజిక తరగతుల్లో ముదిరాజ్ కులం బలంగా ఉంది. ఈటల రాజేందర్ అదే సామాజిక తరగతికి చెందిన వారు. అదే సమయంలో తెలంగాణ ఉద్యమకారుడు అనే భావన కూడా ఆయనపై ఉంది. ముదిరాజ్ కమ్యూనిటీతో పాటు తెలంగాణ ఉద్యమకారులనూ తమ వైపు తిప్పుకునేందుకు కమలం పార్టీ వేసిన ఎత్తుగడలో భాగంగానే ఈటలకు అధ్యక్ష పదవి దక్కబోతుందనే ప్రచారం జోరుగా నడుస్తున్నది. ఢిల్లీ ఎన్నికల పోలింగ్ పూర్తికాగానే దీనిపై మరింత క్లారిటీ వచ్చే అవకాశముంది. ఆయనకు రాష్ట్ర అధ్యక్ష పీఠం దక్కకుండా సీనియర్ బీజేపీ నేతలు అడుగడుగునా ఇంకా అడ్డు పడుతూనే ఉన్నారు. అయితే, బీజేపీ జాతీయ నాయకత్వం మాత్రం ఆయన వైపే మొగ్గుచూపుతున్నది. చాలా మంది నేతలు ఆయన వామపక్ష భావజాలం ఉన్న వ్యక్తి అని అడ్డుతగిలే యత్నం తీవ్రంగా చేశారు. సిద్ధాంతాలు పక్కకుపోయి అధికారమే పరమావధిగా రాజకీయాలు నడుస్తున్న కాలంలో భావజాలాలను పట్టుకుని వేలాడితే పార్టీకే నష్టం అనే భావనలో జాతీయ నాయకత్వం ఉంది. 'వీరికివ్వొద్దు ..వారికివ్వాలి..మేం సూచించిన వాళ్లకే ఇవ్వాలి ..వాళ్లు పనికిరారనే ముచ్చట్లు చెప్పొద్దు. ఎవ్వరికివ్వాలో మాకంతా తెలుసు' అంటూ జాతీయ అధిష్టానం రాష్ట్ర నేతలకు తలంటినట్టు తెలిసింది. రాష్ట్ర నేతల అసంతృప్తిని చల్లబరిచేందుకు పలు రాష్ట్రాల్లో మాదిరిగానే వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కొత్తగా సృష్టించినట్టు తెలిసింది. ఈసారి అధ్యక్షుడితో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఉండబోతుందని రాష్ట్ర కార్యాలయంలో చర్చ నడుస్తున్నది. ఆ కార్యనిర్వాహక అధ్యక్ష పదవి ఓసీ సామాజిక తరగతికి చెందిన నేతకు ఇస్తారనే ప్రచారం జరుగుతున్నది.

బీపీ ఆచార్య 'అబ్బూస్ యాంగిల్'

- పుస్తకాన్ని ఆవిష్కరించిన గవర్నర్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బీపీ ఆచార్య రచించిన కార్టూన్ల పుస్తకం 'అబ్బూస్ యాంగిల్'ను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఆవిష్కరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ బీపీ ఆచార్య నాలుగు దశాబ్దాలపాటు సాగిన అద్భుతమైన సృజనాత్మక ప్రయాణాన్ని ఆయన ప్రశంసించారు. ఆచార్య నైపుణ్యాలు పుస్తకంలో కనిపించాయని గుర్తు చేశారు. కార్టూన్లల్లో సూక్ష్మమైన హాస్యం మిళితమై ఉందన్నారు. రోజువారీ జీవితంలోని సారాంశాన్ని కార్టూన్లు ప్రతిబింబిస్తున్నాయని గుర్తు చేశారు. అబ్బూస్ యాంగిల్ పుస్తకం కార్టూన్ల అవసరాన్ని నొక్కి చెప్పాయన్నారు. ప్రజాసేవలో అంతర్లీనంగా ఉన్న సంక్లిష్టతలు, సవాళ్లు, వినోదభరితమైన క్షణాలపై తాజా దృక్పథాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు ఎంజీ గోపాల్, డా.ఎస్.రమేష్‌కుమార్, ఆస్కీ డైరెక్టర్ జనరల్ రవికాంత్, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రామచందర్‌రావు, ఎస్‌బిటీ ప్రొఫెసర్ పాండు రంగారావు, శ్రీధర్‌రావు, సంగీతవర్మ, అలీబేగ్, బీపీ సింఘాల్ పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఎల్బీనగర్

నూతన సంవత్సరం-2025 క్యాలెండరును చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మంగళవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ గౌడ్, సత్యంచారి, రవి ముదిరాజ్, మధుసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతాయి

చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతాయని, ప్రజలు అధైర్య పడవద్దని చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి అన్నారు. మంగళవారం పుర పరిధిలోని తొర్రూర్ ఫంక్షన్ హాల్లో వార్డు సభకు ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ హాజరై మాట్లాడారు. ఎవరైనా జాబితాలో లేనివారు ఉంటే నూతన రేషన్ కార్డులకు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. నేడు ఇంజాపూర్, కమ్మగూడ, తుర్కయంజాల్ మరియు ఉమర్ఖాన్ దాయరలో వార్డు సభలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అమరేందర్ రెడ్డి, కార్యాలయ అధికారులు, కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రజలందరికీ
ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు



కో ఆప్షన్ సభ్యులు జటావత్ రవి నాయక్

నవతెలంగాణ - మీర్ పేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలకు గతంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు జటావత్ రవి నాయక్ అన్నారు. మంగళవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్‌లో వార్డు సభను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డులు, ఒక్క ఇల్లు ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు ఇస్తుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న ప్రజలను ఎంపిక చేశామని, ఇంకా ఎవరైనా లబ్ధిదారులుగా ఎంపిక కానీ వారుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టంత్మకంగా చేపట్టిన కార్యక్రమం ప్రజాపాలన కార్యక్రమం అని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇతర జాబితాలో పేర్లు రాలేదని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా మరోసారి దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామని చెప్పారు. ఇది నిరంతర ప్రక్రియ అని ఎప్పుడు దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వం మంజూరు చేస్తుందని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ నీలా రవి నాయక్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు వంశీ, స్వామి నాయక్, సాలయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు వరికుప్పల శివ, కే శంకర్ నాయక్, మున్సిపల్ అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆందోళన వద్దు.. మళ్లీ దరఖాస్తు చేసుకోండి



మున్సిపల్ కమిషనర్ ఆర్. జ్ఞానేశ్వర్

నవతెలంగాణ - మీర్‌పేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలకు గతంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశామని, ఇంకా ఎవరైనా లబ్ధిదారులుగా ఎంపిక కానీ వారుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని.. ఆందోళన అవసరం లేదని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ అన్నారు. మంగళవారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 45 వార్డులకు గాను 16 వార్డులల్లో వార్డు సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇతర జాబితాలో పేర్లు రాలేదని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా మరోసారి దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామని చెప్పారు. ఈ సభలు 23వ తేదీ వరకు జరుగుతాయని మిగిలిన వార్డుల్లో రేపటి నుండి నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను అప్రమత్తతో నడిపినప్పుడే ప్రమాదాలు దరి చేరవు

ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మి



నవతెలంగాణ -నాగోల్

ప్రతీ డ్రైవర్ తమ వాహనాలను రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తూ అప్రమత్తతో నడిపినప్పుడే ప్రమాదాలు దరి చేరవని ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మి అన్నారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా మంగళవారం బండ్లగూడ డిపోలో జరిగిన రోడ్డు భద్రత అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండ్లగూడ టిజిఎస్‌ఆర్‌టిసి డిపో డ్రైవర్లకు రోడ్డు భద్రతలు, రోడ్డు ప్రమాదాలపై తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ వాహనం నడిపే సమయంలో నిబంధనలను పాటిస్తూ అప్రమత్తతో మెలిగితే ప్రమాదాలు జరగవని అన్నారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం భద్రత భావంతో ప్రయాణికులు ఆసక్తిని చూపుతూ తమ తమ గమ్యాలకు చేరుకునేందుకు ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తారని, అందుకోసం ప్రతి ఆర్టీసీ డ్రైవర్ అప్రమత్తతో తమ విధులను నిర్వహిస్తూ ప్రయాణికులను సురక్షితంగా తమ తమ గమ్యాలకు చేర్చి.. ఓవైపు సంస్థకు, మరోవైపు మీకు మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. అంతేకాదు ఆరోగ్యాన్ని కూడా చూసుకొని మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ డిపో మేనేజర్ టి.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్‌మేనేజర్ శబా షాలిని, అసిస్టెంట్ ఇంజనీరింగ్ బాలయోగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఉప్పల



నవతెలంగాణ- నాగోల్

కడ్తాల్ మండలం మైసిగండి శ్రీ మైసమ్మ అమ్మవారిని మంగళవారం టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త తమ కుటుంబ సభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లోని 9వ డివిజన్ గ్రీన్ హెూమ్స్ కాలనీలో సీసీ రోడ్డు, బాలాపూర్‌లోని 16, 17వ డివిజన్లలో పాత గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బండారి మనోహర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నేనవత్ బాలునాయక్, నాయకులు ఎర్ర జైహింద్, నాదర్ గుల్ గ్రామ మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగని జంగయ్య, బంగారి అశోక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు పరిష్కరించండి



ఎమ్మెల్యే బలాల

నవతెలంగాణ-మలక్‌పేట్

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే బలాల అన్నారు. మంగళవారం జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులతో మలక్‌పేట్‌లోని చౌని డివిజన్, అక్బర్ బాగ్, ఓల్డ్ మలక్‌పేట్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసంపూర్తిగా మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. నియోజకవర్గంలోని సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు దెబ్బతిన్న వాటిని వెంటనే మరమ్మత్తులు చేయాలని తెలిపారు. చేపట్టాల్సిన పనులు ఉంటే వెంటనే అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. రహదారుల పక్కన పేర్కొన్న చెత్తాచెదారాన్ని నిల్వ ఉండకుండా తీసేయాలని అన్నారు. వారి వెంట అధికారులు, ఆ ప్రాంత వాసులు తదితరులు పాల్గొన్నారు.

నాలెడ్జ్ ఎసెస్మెంట్ టెస్ట్‌లో
ప్రతిభ చాటిన చైతన్య విద్యార్థులు



నవతెలంగాణ-చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్‌ఘాట్ పరిధిలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ స్థాయిలో నిర్వహించిన 'నాలెడ్జ్ ఎసెస్మెంట్ టెస్ట్'లో (కేఏటీ) కర్మన్‌ఘాట్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగిన ఈ టెస్టులో ఓ విద్యార్థి రూ.2000, 15 మంది విద్యార్థులు రూ.1000 బహుమతిని అందుకున్నట్టు తెలిపారు. 60 మంది విద్యార్థులు మెడల్, సర్టిఫికెట్స్, 85 మంది సర్టిఫికెట్స్ మొత్తం.. 167 మంది విద్యార్థులు ఈ పరీక్ష యందు అర్హత సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సతీష్ ఆర్.ఐ.రవీందర్ రెడ్డి, ఆకాడమిక్ కో ఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపాల్ ఫణి మాధవి, వైస్ ప్రిన్సిపాల్ సుందర్ సింగ్, డీన్ వెంకట రమణ, ఐకాన్ ఇన్‌చార్జ్ సలాష్, ఉపాధ్యాయుల బృందం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి
పైప్‌లైన్ ఏర్పాటుకు నిధులివ్వండి

కార్పొరేటర్ కళ్లెం



నవతెలంగాణ-హయత్‌నగర్

నూతన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్, తాగు నీటి పైప్‌లైన్లను నిర్మించేందుకు సరిపడా నిధులు కేటాయించాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కోరారు. ఈ మేరకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నగర శివారులో ఉండడం వలన కాలక్రమేణా రోజు రోజుకూ అనేకమైన నూతన కాలనీలు ఏర్పడుతుండడంతో మౌలిక పరిస్థితుల కొరత చాలా ఉందన్నారు. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు.

'ఇంటర్ ప్రవేశాల కోసం
దరఖాస్తు చేసుకోవాలి'



నవతెలంగాణ-హస్తినాపురం

తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్టు బీఎన్‌రెడ్డి నగర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్. హబీబ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలో హెచ్.ఈ. సి మరియు సి.ఈ.సి కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఫిబ్రవరి 28లోపు https://cet.cgg.gov.in/tmreis/ అనే తెలంగాణ మైనారిటీ గురుకుల అధికారిక వెబ్ సైట్‌ను సందర్శించి ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యతో పాటు, ఆహ్లాదకర హాస్టల్ వసతిని, రుచికర భోజనాన్ని అందిస్తారని పేర్కొన్నారు. లైఫ్ స్కిల్స్ తో పాటు, కంప్యూటర్ ఎడ్యుకేషన్ ను అందిస్తారని వెల్లడించారు. విలువలతో కూడిన ఒత్తిడి లేని విద్యను అందిచడమే తమ లక్ష్యమని, ఈ విధానాన్ని పాటిస్తూ కళాశాల ప్రారంభించినప్పటి నుండి 100 శాతం రిజల్ట్సను సాధిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యతో పాటు ఆటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా కళాశాల నుండి చాలా మంది విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు స్వయంగా కళాశాలను సందర్శించవచ్చునని, మరిన్ని వివరాలకు 9182628275, 7702858048, 7729859323 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పాక్సో కేసులో
నిందితుడికి ఏడాది జైలు శిక్ష

నవతెలంగాణ-హయత్‌నగర్

పోక్సో కేసులో నిందితుడికి ఏడాది జైల్ శిక్ష విధించింది రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్ట్. రాచకొండ పరిధిలోని బాలాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2024లో శ్రీ చైతన్య కాలనీలో నివాసం ఉంటున్న గల్లా పవన్... ఇతను ఆటో డ్రైవర్. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడిపై పోక్సో కేసులో పూర్తి ఆధారాలతో మంగళవారం ఏడాది జైల్ శిక్ష తో పాటు 3వేల రూపాయల జరిమానా విధించినట్టు పోలీసులు తెలిపారు.

ప్రజా పోరాటాలు చేయడమే లక్ష్యం



సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మహమ్మద్ అబ్బాస్

నవతెలంగాణ - చంపాపేట్

ప్రజా సమస్యలపై ఉధృత పోరాటాలు చేయడమే సీపీఐ(ఎం) పార్టీ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మహమ్మద్ అబ్బాస్ అన్నారు. హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభల పోస్టర్‌ను సంతోష్ నగర్‌లోని జిల్లా కార్యాలయం (ఆలం కొండరి భవన్)లో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుండి 28 వరకు జరుగుతాయన్నారు. 25న బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు కార్మికులు, కర్షకులు, మైనార్టీలు, అణగారిన వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాలకవర్గాలు రకరకాలుగా ప్రజలను మభ్యపెట్టుతూ అధికారానికి వస్తున్నారే తప్ప.. ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శించారు. నిరుద్యోగం, అధిక ధరల సమస్యలు ప్రజలను అతలాకుతలం చేస్తుంటే.. సనాతన ధర్మం అంటూ, జమిలి ఎన్నికలు అంటూ అసలైన సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని గుత్త పెట్టుబడిదారులకు అప్పనంగా ముట్ట చెప్తారు కానీ.. దేశాభివృద్ధికి, ప్రజాభివృద్ధికి నిధుల కొరత అని సాకులు చెప్పుంటారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల సమస్యలపై పోరాటాలు, ఉద్యమాలు ఉధృతం చేసి ప్రజలను చైతన్యం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ పోరాటాల రూపకల్పన కోసమే మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలకు జాతీయ నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తదితరులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.విఠల్, పి. నాగేశ్వరరావు, ఎం. మీనా, ఎల్. కోటయ్య, ఎం. శ్రావణ్ కుమార్, ఎం లక్ష్మమ్మ, పి. శశికళ, అబ్దుల్ సత్తార్, అబ్దుల్ లతీఫ్, ఎం. బాలు, ఎస్. కిషన్, జంగయ్య, ఏ. కృష్ణ పాల్గొన్నారు.

లష్కర్ గూడ గ్రామసభలో రసాభాస

- ఇందిరమ్మ కమిటీలపై గ్రామస్తుల అసహనం
- అధికారుల తీరుపై గ్రామస్తుల ఆందోళన, నిలదీత





నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనున్న ప్రభుత్వ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అబ్దుల్లాపూర్ మెట్ మండలం, లష్కర్ గూడ గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ గ్రామ సభ రసాభాసగా మారి అధికారులకు, గ్రామస్తుల మధ్య గొడవకు దారితీసింది. దీంతో గ్రామంలో కొంత సేపు ఉద్రిక్తలకు దారితీసింది. ఈ సందర్భంగా పలువురు బాధిత మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన వారికి కాకుండా అనర్హులకు రేషన్ కార్డు లిస్ట్‌లో పేర్లు రావడంతో ఓ మహిళ గ్రామ సభలో అధికారులను నిలదీసింది. మరో మహిళ తమ గోడును విలపిస్తూ తహసీల్దార్ (గ్రామ ప్రత్యేక అధికారి) ఎదుట తమ ఆవేదనను వ్యక్తం చేసింది. అనంతరం గ్రామ సభలోని కొంతమంది యువకులు, బాధితులు మాట్లాడుతూ ఇది ప్రజాపాలన కాదని, ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలనని ఎద్దేవాచేశారు. గ్రామాల్లో ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభలు ప్రజల్లో ఆందోళన రేకెత్తి స్తుందన్నారు.

ఏడాది పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఊరూరా జనం తిరగబడుతూ ఎక్కడిక్కడ నిలదీస్తున్నారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమన్నారు. పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక కోసం ఒకవైపు ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుంటే.. మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికే ఈ నాటకానికి తెరలేపిందన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అర్హులైన వారికి ఇస్తామని చెప్పి జనాన్ని మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పాలకుల కళ్ళబొల్లి మాటలు నమ్మొద్దన్నారు.

బాలాపూర్ కురుమ సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కురుమ సంఘం నూతన అధ్యక్షుడిగా ఇక్కే. సత్యనారాయణ కురుమ ఎన్నికయ్యారు. గ్రామంలో రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు కిష్టగొని సదానందం కురుమ, రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సిద్దాల దశరథ కురుమ సమక్షంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి.. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఇక్కే సత్యనారాయణ కురుమ, ఉపాధ్యక్షులుగా ఆర్ల శంకర్, రావుల మల్లేష్, సత్యనారాయణ, గుండ్ల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా దొడ్డి మల్లికార్జున కురుమ, కార్యదర్శులుగా చిన్నింగి రమేష్ కుర్మ, ఇమిడి బాబురావు, శ్రీనివాస్, దండు యాదగిరి, ప్రభాకర్, దేవుని పూర్ణచందర్, కోశాధికారిగా సిద్దర్ల జగదీశ్వర్, సలహాదారులుగా ఎల్.ఐలయ్య, కడారి పెద్దయ్య, చిత్తపురం సత్తయ్య, మేకల బాబు, గుండ్ల బీరప్ప, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా గొరిగే శ్రీశైలం, చిత్తపురం బాబు, ఆర్ల లక్ష్మయ్య, కడారి బిక్షపతి, దడిగ మహేందర్, జట్ట జైపాల్, మురళీ కురుమలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ కురుమ సంఘం కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రామ సభను పర్యవేక్షించిన సీపీ సుధీర్ బాబు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీలోని 16వ వార్డులోని మరాఠ భవనంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ మేరకు ఈ గ్రామ సభలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు గాను రాచకొండ సీపీ సుధీర్ బాబు పర్యవేక్షించారు. ఈ గ్రామ సభలో కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ సునీత, బాలాపూర్ మండల తహశీల్దార్ ఇందిరాదేవి, పహడి షరీఫ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి, జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ బి.వెంకట్రామ్,16వ వార్డు కౌన్సిలర్ బుడుమాల యాదగిరి, జల్‌పల్లి కో ఆర్డినేటర్ షేక్ జాంగిరుద్దీన్, ప్రజా పాలన ఇంచార్జి స్రవంతి, ఎన్విరాన్మెంట్ అధికారి శ్రీనివాస్, శానిటేషన్ సూపర్వైజర్ కుమార్, వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం జనవరి 22, 2025 www.navatelangana.com

మెట్రో రైలు ఎండీని కలిసిన మేడ్చల్ నాయకులు



నవతెలంగాణ- మేడ్చల్

మెట్రో రైలు విస్తరణను మేడ్చల్, శామీర్ పేటల వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుని సంక్రాంతి కానుకగా సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం మేడ్చల్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, లాస్య ఇన్ఫోటెక్ ఎండీ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వారు మేడ్చల్ ఆర్టీసీ బస్ డిపో నుండి డబిల్ పూర్ వరకు మెట్రో రైలును పొడిగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. బస్ డిపో సమీపంలో మెట్రో స్టేషన్, మెట్రో స్టేషన్ వర్క్ షాప్ నిర్మాణం చేయాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అవినాష్ చారి, నరేందర్, దొంతారబోయిన సాయికుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

నేతాజీ నగర్‌లో ఉచిత వైద్యశిబిరం



నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్ డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్, రాజేంద్రనగర్‌లో ముత్తూట్ ఫైనాన్స్ వారి సహకారంతో బస్తీల్లో గృహ కార్మికుల యూనియన్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో 100 మందికి ఉచిత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా గృహ కార్మికుల సంఘం మేడ్చల్ కోఆర్డినేటర్ శోభ మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం, గృహ కార్మికుల కోసం గృహ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ముత్తూట్ ఫైనాన్స్ వారి సహకారంతో వైద్య శిబిరంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గృహ కార్మికులు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిత, వినిత, పూలమ్మ, రమ, శ్రీదేవి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- జాబితాలో అభ్యంతరాలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి
- ప్రజపాలనలో దరఖాస్తు చేసుకోనివారు ఆందోళన చెందొద్దు గ్రామ, వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవచ్చు
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ -శామీర్ పేట

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. రాష్ట ప్రభుత్వం అందించే రైతు భరోసా, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న గ్రామ సభలలో, వార్డు సభలలో ప్రదర్శనలో ఉంచిన జాబితాల్లో అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు, గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మంగళవారం తూంకుంట మున్సిపాలిటి పరిధిలోని ఉప్పర్‌పల్లి 2వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ.. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు ఆందోళన పడవద్దని, ఇప్పుడు నిర్వహిస్తున్న గ్రామసభలలో, వార్డు సభలలో కూడా దరఖాసు చేసుకోవచ్చని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. అనంతరం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాశి పేటలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టరు పాల్గొన్నారు. సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతీ రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.15 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందన్నారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో రూ.12 వేలు అందిస్తామన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామ న్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభ, వార్డు సభలలో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాల లోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట తహశీల్దారు యాదగిరి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, ఎంపీడీవో మమతా బాయి, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇస్తాం



- బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్వహించిన వార్డు సభలలో కమిషనర్ జీ.రామలింగం, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం విజయవం తంగా ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా ముందుకు సాగుతుందని చెప్పారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతిల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ వార్డు సభలను నిర్వహిస్తున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో దర్యాప్తు జరిపి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : కార్పొరేటర్ సుభాష్ నాయక్



రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పీర్జాదిగూడ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ కె.సుభాష్ నాయక్ అన్నారు. మంగళవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్ అధ్యక్షతన ప్రజా పాలన వార్డు సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో అర్హులైన వారి నుండి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కార్పొరేటర్ మాటాడుతూ ..అర్హులైన వారు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు కోసం మున్సిపల్ కార్యాలయంలో గాని, మీసేవ కేంద్రంలో గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మణిరమ్, శ్రీలత, అంజమ్మ, ధరణి కాలనీ అధ్యక్షులు ప్రకాష్, ఎస్వీ కాలనీ అధ్యక్షులు రాధాకిషన్ రావు, పంచ వటి కాలనీ అధ్యక్షులు, శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు.

నిర్మాణంలో ఉన్న స్లాబ్ కూలి కార్మికుడు మృతి

- నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) డిమాండ్



నవతెలంగాణ-బోడుప్పల్

నిర్మాణంలో స్లాబ్ కూలడంతో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. తోటి కార్మికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని బండి గార్డెన్ 20వ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న షెటర్స్ (వాణిజ్య సముదాయం)లో సెంట్రింగ్ తీస్తుండగా పై కప్పు కూలి కార్మికులపై పడడంతో ఒక కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో కార్మికుడికి తీవ్ర గాయాలు కావడంతో ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. కాగా మృతుడు వరంగల్ జిల్లాకు చెందిన రాజు (47)గా నిర్ధారించారు. మృతుడికి భార్య కుమారుడు ఉన్నారు. రామంతపూర్‌లో నివాసం ఉంటూ తోటి సెంట్రింగ్ కార్మికులతో పీర్జాదిగూడలో పనికి వచ్చినట్లు తోటి కార్మికులు తెలిపారు.

నష్ట పరిహారం ఇవ్వాలి : సీపీఐ(ఎం) కార్యదర్శి ఎన్.సృజన

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని బండి గార్డెన్ సమీపంలో నిర్మిస్తున్న వాణిజ్య సముదాయాలలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోక పోవడంతోనే ఈ ఘటన జరిగింది. దీనికి సదరు నిర్మాణదారులే పూర్తి బాధ్యత వహించాలి. చనిపోయిన కార్మికు డి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి. గాయపడిన కార్మికుడికి మెరుగైన చికిత్స అందించి అతన్ని ఆదుకోవాలి. ఎలాంటి అనుమతులు లేని నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ఘటనా స్థలాన్ని సందర్శించిన కమిషనర్

నిర్మాణంలో ఉన్న స్లాబ్ కూలి కార్మికుడు మృతి చెందిన సంఘటన తెలియగానే స్థానిక కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు ఘటనస్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. దీనిపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సీపీఐ(ఎం) కార్యాలయంలో లెనిన్ శత వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయం కమలానగర్‌లో మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ వీఐ లెనిన్ శత వర్ధంతి ముగింపు సందర్భంగా నివాళి కార్యక్రమాన్ని పార్టీ సీనియర్ నాయకులు గొడుగు యాదగిరి రావు అధ్యక్షత నిర్వహించారు. ముందస్తుగా లెనిన్ చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. శ్రీనివాసులు, వినోద, జయ ప్రకాష్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ సాంస్కృతిక రంగం కార్యదర్శి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. కామ్రేడ్ లెనిన్ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో మొట్టమొదటి సృశిస్తూ రాజ్యాన్ని నిర్మించిన మహనీయులని చెప్పారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు, ఒక దేశంలో సోషలిజం నిర్మించవచ్చునని రుజువు చేశారని చెప్పారు. కష్టజీవులకు అధికారాన్ని ఇచ్చి అందరికీ సమాన అవకాశాలు కల్పించిన గొప్ప యోధులని చెప్పారు. జి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. లెనిన్ ఆచరణాత్మక మార్గదర్శకంలో మనందరం పనిచేయాలని కోరారు. వినోద్ మాట్లాడుతూ.. జార్ చక్రవర్తికి వ్యతిరేకంగా పోరాటం చేసి విజయం సాధించారన్నారు. అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ..ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో మార్క్సిజంతోపాటు లెనినిజం కూడా రూపొందించబడి మార్క్సిజాన్ని పరిపుష్టం చేసిందన్నారు. భారతదేశంలో సంక్షోభాలు తలెత్తినపుడు మార్క్సిజం లెనినిజం బాటలో ముందుకు సాగాలని చెప్పారు. అనంతరం సభ్యులు అందరూ లెనిన్ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్. శ్రీనివాస్, ఉన్నికృష్ణన్, జయప్రకాష్, వెంకటరమణయ్య, శోభ, గౌస్య, శ్రీనివాసులు, మంగ, ఆదాం, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్



- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 37 కంప్యూటర్ల అందజేత
- కంప్యూటర్ల యాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మెన్ రాగిడి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..తాను 26 ఏండ్లుగా మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయం అందజేస్తున్నానని తెలిపారు. ఉన్నత చదువులు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. పేదల విద్యార్థులకు సహకరిస్తున్న ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో చిల్కానగర్ డివిజన్ ముందంజ

- అభివృద్ధి అంటే చిల్కానగర్, చిల్కానగర్ అంటేనే అభివృద్ధి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- రూ.49లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఉప్పల్

గ్రేటర్‌లోనే చిల్కానగర్ డివిజన్ అభివృద్ధిలో దూసుకుపోతున్నదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం చిల్కానగర్ డివిజన్‌లో రూ.49లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానిక కార్పొరేటర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి అంటేనే చిల్కానగర్, చిల్కానగర్ డివిజన్ అంటేనే అభివృద్ధి అంటూ గ్రేటర్‌లోనే ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. సేవ చేయాలనే తపన ఉంటే అభివృద్ధి తప్పకుండా జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని చెప్పారు. బ్యాంక్ కాలనీలోని సంక్షేమ సంఘం మొదటి అంతస్తు భవనాన్ని నిర్మిస్తామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి అంతస్తు ప్రారంభోత్సవం చేసుకున్నామని తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రతి కాలనీలో బస్తీలో, సంక్షేమ సంఘాల బలోపేతం ఎంతో అవసరమన్నారు. ఈ సంక్షేమ సంఘాల ద్వారానే అభివృద్ధికి దోహదపడతాయన్నారు. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో ఉంటుందని కొనియాడారు. చిల్కానగర్ డివిజన్‌లో రూ.80 కోట్లతో అభివృద్ధి జరగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, మహిళా నాయకురాలు, తదితరులున్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



నవతెలంగాణ-శామీర్ పేట

శామీర్ పేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం వితరణ చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

బీసీ సంక్షేమ సంఘం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యదర్శిగా దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-కాప్రా

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యదర్శిగా హెచ్‌బీ కాలనీకి చెందిన దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ బీసీసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీ కులాల అభ్యున్నతికి పోరాడుతానన్నారు. తన నియామకానికి సహకరించిన బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, గొర్రెల, మేకల పెంపకందారుల రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మధు యాదవ్, సత్యనారాయణ యాదవ్, రాజేష్ పాల్గొన్నారు.

పల్లె దవాఖానాలను సందర్శించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోనీ ఇందిరానగర్, రాజీవ్ నగర్, హెచ్ బీ కాలనీ బస్తీ, పల్లె దవాఖానాలను స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ మంగళ వారం సందర్శించారు. వృద్ధులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న బీపీ, షుగర్ గోళీలు సరిగా అందడం లేదని స్థానికుల ఫిర్యాదు చేయడంతో దవాఖానాలను సందర్శించి వైద్య సేవలు వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ నగర్, ఇంద్రానగర్ బస్తీ దావఖానాల్లో సపోర్టింగ్ స్టాఫ్ నర్స్ లేకపోవడంతో వైద్య సేవలకు, రక్త నమూనాల సేకరణకు అంతరాయం ఏర్పడుతుందని, వెంటనే స్టాఫ్ నర్స్‌లను నియమించాలని కోరారు. బస్తీ దవాఖానాలు పేదప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు సందీప్, పల్లవి మాట్లాడుతూ ప్రతి రోజు 70 నుండి 80 ఓపీ సేవలు అందిస్తున్నామని తెలిపారు. షుగర్, బీపీ, ఫీవర్, కోల్డ్, కాఫ్‌లకు వైద్యం అందిస్తున్నామని చెప్పారు. బుధవారం, శనివారం చిన్న పిల్లలకి టీకాలు, ప్రెగ్నెన్సీ రెగ్యులర్ చెకప్ చేస్తూ ప్రసవాలకు వారు కోరిన దవాఖానాకు సమన్వయం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం నాగుభాయి, స్టాఫ్ నర్సు మధుబాల, సిబ్బంది, స్థానిక నాయకులు నిసార్ అహ్మద్ గోరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎల్ఐజీ కాలనీ, రాజీవ్ గృహకల్ప, యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్ గూడలో రూ.1కోటి 86లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. మున్సిపల్ సాధారణ నిధులు రూ.1కోటి 66 లక్షల 93 వేలతో మూడో వార్డులో ఎల్ఐజీలో డ్రయినేజీ పనుల ప్రారంభించారు. ఆరో వార్డు రాజీవ్ గృహకల్పలో సీసీ రోడ్డు, తొమ్మిదో వార్డు రాజీవ్ గృహకల్పలో వార్డు కార్యాలయం, సీసీ రోడ్డు ప్రారంభించారు. యంనంపేట్ సీసీ రోడ్డు, భూగర్భ డ్రయినేజీ, ఇస్మాయిల్‌ఖాన్ గూడలో బీటీ రోడ్డు, సీసీ రోడ్లను ప్రారంభించారు. ఎంపీ లాడ్స్ నిధులు రూ.20 లక్షలతో ఇస్మాయిల్ ఖాన్ గూడలో సీసీ రోడ్డు, భూగర్భ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్‌తో పాటు వైస్ చైర్మెన్ రెడ్డియా నాయక్, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ల మహేష్, నర్రి దానలక్ష్మీ కాషయ్య, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, అకిటి శైలజ బల్ రెడ్డి, మెట్టు బల్ రెడ్డి, బెజ్జంకీ హరిప్రసాద్ రావు, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, అబ్బవతి నీ సరిత, మోటు పల్లి పోచమ్మ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి, అబ్బ వతినీ నర్సింహా, మున్సిపల్ సిబ్బంది, తదితరులున్నారు.

పీఎఫ్ స్కీం అమల్లో వస్తున్న సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు పి.గణేష్
- బర్కత్ పుర పీఎఫ్ కార్యాలయం ధర్నాకు తరలిన నాచారం కార్మికులు

నవతెలంగాణ - చర్లపల్లి

పీఎఫ్ స్కీం అమల్లో వస్తున్న కార్మిక సమస్యలు పరిష్కరించాలని, అయ్యర్ పెన్షన్ చెల్లింపులు సత్వరమే పూర్తి చేయాలని నాచారం ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.గణేష్ డిమాండ్ చేశారు. మంగళవారం బర్కత్‌పురలోని పీఎఫ్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు నాచారం పారిశ్రామిక వాడ నుండి సీఐటీయూ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్ఐఈయు ప్రధాన కార్యదర్శి పి.గణేష్ ఆధ్వర్యంలో కార్మికులు వెళ్లారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. పీఎఫ్ యాక్ట్ 1952 ప్రకారం ఉద్యోగం చేసే ప్రతి కార్మికుడు, సభ్యులైన కార్మికుల నుండి 12శాతం యజమాని,12 శాతం కార్మికుని ఖాతాలో జమ చేసిన, కొన్ని యజమాన్యాలు కార్మికుల వద్ద కట్ చేసిన పీఎఫ్ సక్రమంగా కార్మికుడి పీఫ్ ఖాతాలో జమ చేయడం లేదన్నారు. కార్మికుడు పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేవైసీ లేదనీ, ఆధార్‌తో ఫోన్ నెంబర్ లింక్ కాలేదని, పేరుతో బ్యాంకుతో లింకు కాలేదని తిరస్కరిస్తున్నారని చెప్పారు. కార్మికుడు మృతి చెందితే పీఎఫ్ విత్ డ్రా చేయాలనుకుంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఎంప్లాయిస్ పెన్షన్ స్కీం క్రింద కనీస పెన్షన్ కేవలం వెయ్యిరూపాయలు మాత్రమే చెల్లిస్తూ, కార్మికుల డబ్బులతో వ్యాపారం చేస్తూ, కార్మికులకు అన్యాయం చేస్తున్నదన్నారు. హయ్యర్ పెన్షన్ రద్దు పై న, కార్మికులు, కార్మిక సంఘాలు సుప్రీంకోర్టులో కేసు వేసి గెలిచినా, 1996 నుండి పీఎఫ్ పూర్తి జీతంపై లెక్కించి డిఫరెన్స్ ఎంత ఉందో అంత లెక్కించి కార్మికులకు డిమాండ్ నోట్స్ జారీ చేయాలన్నారు. గత రెండేండ్లుగా కాలయాపన చేస్తుందని, డిమాండ్ నోటీసు పంపిన కార్మికులు డబ్బులు కట్టినా కూడా ఇప్పటికి వరకు హయ్యర్ పెన్షన్ ప్రారంభం కాలేదన్నారు. పీఎఫ్ సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ బర్కత్ పూర్ పీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నాకు నాచారం నుండి కార్మికులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సునీల్, అబ్దుల్లా, వెంకట నారాయణరెడ్డి, రాజకుమార్, రాము, రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో రూ.20 లక్షలతో నిర్మిచబోతున్న సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటించాలని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, నాని, చారి, మౌనిష్, రాజేష్, రవి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | జనవరి 22, 2025 | www.navatelangana.com

జాతీయ ఐస్ కర్లింగ్ పోటీల్లో తెలంగాణకు రజత పతకాలు'

కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి వి.వసంత మాధురి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఈ నెల 17 నుంచి 21 వరకు గుల్మార్గ్, కశ్మీర్‌లో జరిగిన 4వ నేషనల్ ఐస్ కర్లింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ నుంచి సీనియర్ ఉమెన్స్ టీంలో పాల్గొన్న లయన్ వి.వసంత మాధురి, ఎం.నాగ అక్షయ, కునదొడ్డి స్టెల్లా దీపిక, కునాదొడ్డి రచ్చేల్‌లు రజత పతకాలు కైవసం చేసుకున్నారని కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి వి.వసంత మాధురి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నుంచి బుర్ర మల్లికార్జున, పవన్ కుమార్, జి.కష్ణ మూర్తి, నీలా సాయి, సోహాన్ లతో పాటు ఆంధ్రప్రదేశ్, జమ్ముకాశ్మీర్, కర్ణాటక, తమిళనాడు, లఢక్, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ మొత్తం 18 రాష్ట్రల నుండి 300లకు పైగా పోటీదారులు పాల్గొన్నట్టు తెలిపారు.కర్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ డ్యానిష్, మొహమ్మద్ అర్షద్ పాల్గొన్నారు.



రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ ఈస్ట్ క్లబ్ అధికారులతో కలిసి వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయతో కలిసి స్కెక్లిస్ట్ మంగళవారం యూనివర్సిటీ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం స్కెక్లిస్ట్‌ని సత్కరించారు. -నవతెలంగాణ -సుల్తాన్ బజార్

విద్యతో పేదరికం అధిగమించడం సులభం



- కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ - ధూల్ పేట్

విద్య తో పేదరికం ను అధిగమించడం సులభమని నాంపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం గౌలిపురా లలిత బాగ్ రోడ్డు లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల శాలిబండ లో ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివితే ఎంతటి కష్టమైనా, ఏ విషయమైనా ఇష్టంగా మారుతుందని తెలిపారు. చదువును దొంగలు దొంగలించలేరని, అన్నదమ్ములు పంచుకోలేరని, ప్రపంచంలో ఎక్కడైనా జీవించడానికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ లో ప్రసంగించి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మల్లయ్య ప్రసంగిస్తూ.. ఉపాధ్యాయ వత్తి కేవలం వేతనం తీసుకోవడమే కాదు విద్యార్థుల జీవితాలు బాగు పరిచేదన్నారు. గురువు స్థానం ఎప్పుడు పూజనీ యమైనదని అన్నారు. అయోధ్యనగర్‌లో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయనిర్ణేతగా వ్యవహరించినందుకు ఎస్.అనిరుద్ధ రావును సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి నారాయణ, ఉపాధ్యాయులు మధుసూదనరావు, డాక్టర్.ఎస్.విజయ భాస్కర్, అంజలి, మంజుల, శ్రీదేవి, ప్రమీల , నవనీత, అయోధ్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్ల మరమ్మతులపై ప్రభుత్వం స్పందించాలి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

రంగారెడ్డి పరిధిలోని జిహెచ్ఎంసి ప్రాంతాలలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వీధి లైట్లును ఈ ఈ ఎస్ ఎల్ అనే ఏజెన్సీ మెయింటినెన్స్ చేస్తున్నది కానీ గత మూడు నెలల నుండి ఈ ఏజెన్సీ ఎక్కడ కూడా వీధిలైట్లు కాలిపోయిన వెలగకపోయినా కనీసం అక్కడ ఏదైనా మెయింటెనెన్స్ ఉన్న ఆ ఏజెన్సీ సిబ్బంది పనిచేయడం ఆపివేసింది ప్రజలు అక్కడి సిబ్బందిని అడిగినప్పుడు మాకు ప్రభుత్వం డబ్బులు చెల్లించడం లేదు కాబట్టి మేము పనిచేయడం ఆపివేశామని చెబుతున్నారని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ పట్టణంలో అనేక కాలనీలలో బస్తీలలో లైట్లు వెలగక చీకటమయమైపోయాయి అన్నారు. మూడు నెలల నుండి జిహెచ్ఎంసి కమిషనర్ గాని సంబంధిత మంత్రి గానీ ఈ హైదరాబాదు పట్టణంలో వీధిలైట్లు మెయింటెనెన్స్ మాకు సంబంధం లేనట్లుగా పట్టించుకోవడం లేదు అని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రపంచంలోనే హైదరాబాదును ఉన్నత స్థానంలో నిలబెడుతానాని ప్రగల్భాలు పలుకుతున్నాడు అని అన్నారు. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు అయిన వీధిలైట్లను కూడా మెయింటెనెన్స్ చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం పై మండిపడ్డారు.హైదరాబాద్ పట్టణ ప్రజలకు జిహెచ్ఎంసి కమిషనర్, మంత్రి ఎందుకు వీధిలైట్ల పనులు కాంట్రాక్ట్ ఏజెన్సీ చెల్లించాల్సిన డబ్బులు ఎందుకు ఆగిపోయాయో తెలుపవలసిన అవసరం ఉందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే హైదరాబాద్ పట్టణంలో అనేక కాలనీలలో వీధిలైట్లు వెలగక అనేక చోట్ల మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్పందించకుండా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

వికలాంగులకు పరికరాల పంపిణీ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వికలాంగులకు వారికి అవసరమైన పరికరాలను అందించడం అభినందనీయమని గోషామహల్ సర్కిల్ -14 జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఎస్ విద్యాధర్ అన్నారు. మంగళవారం గౌలిగూడ లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆలిమ్ కో సంస్థ, యూసీడీ ఆధ్వర్యంలో వికలాంగుల కు మూడు చక్రాల సైకిళ్లు, చేతి కర్రలు, చెవి మిషిన్ లు వివిధ రకాల పరికరాల పంపిణీ కార్యక్రమాని కి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ పరికరాల వల్ల వికలాంగులకు ఆత్మస్థైర్యం ఓ భరోసా కలుగుతుందన్నారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి యు సి డి డి పి ఓ టి. లక్ష్మి బాయి,సీ ఓ లు సమ్మయ్య, అలివేలు, ఎస్ డి ఓ రాజు, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు రాధిక ,ప్రధాన కార్యదర్శి శీలం సరస్వతి,ఆర్ పి లు స్వాతి, రాజేశ్వరి, అనూష ,మమతా, సంతోషి ,సరస్వతి, రాణి. నాగశ్రీ అనురాధ ,సంతోషి ,సుమలత, అనిత, పెద్ద ఎత్తున వికలాంగులు పాల్గొన్నారు.

ఎన్ హెచ్ ఎం -2025 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఏంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర క్యాలెండర్ ను హైదరాబాద్ డీఎంహెచ్ఓ డాక్టర్ జి వెంకటి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రహ్మణ్యం, శ్రీమణి, శ్రీలక్ష్మి,భార్గవి, రవి కుమార్, వసిం, ప్రకాష్, ఖలీల్, ఖాఫీల్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత వారోత్సవాల్లో కార్యక్రమం అనంతరం బండ్లగూడ సౌత్ జోన్ ఆర్టీఓ కిష్టయ్యను కలిసి సన్మానిస్తున్న ఫలక్ నుమా ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్-నవతెలంగాణ - ధూల్‌పేట్



బుద్ధ భవన్ పక్కనే హైడ్రా పోలీస్ స్టేషన్

- కార్యాలయ ఏర్పాట్లను పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

బుద్ధభవన్ పక్కనే వున్న భవనంలో హైడ్రా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా హైడ్రా పోలీసు స్టేషన్ భవనాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మంగళవారం పరిశీలించారు. హైడ్రా పోలీసు స్టేషన్లో కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. పోలీసు స్టేషన్ తరహాలోనే లోపల గదులు, కేబిన్ల నిర్మాణాలు వుండాలని సూచించారు. స్టేషన్ అధికారుల క్యాబిన్లతో పాటు ఫిర్యాదు దారులకు కల్పించాల్సిన వసతులపై సమీక్షించారు. హైడ్రా పోలీసు స్టేషన్ సైన్ బోర్డులు ప్రముఖంగా కనిపించేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల వాహనాల పార్కింగ్ సౌకర్యం వుండేలా ఏర్పాటు చేయాలన్నారు.

రవాణా కమిషనర్‌కు టీజీవో జిల్లా డైరీ అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా నూతన డైరీ-2025ని తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ ఐఏఎస్‌ను మంగళవారం ఆయన ఛాంబర్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబీ కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎం.ఏ ఖాదర్, వైస్ ప్రెసిడెంట్ ఎంజుల రెడ్డి, ట్రెజరర్ రమణ, ఆర్గ్. సెక్రటరీ గౌస్, ఆఫీస్ సెక్రటరీ గోపాలకృష్ణ కలిసి అందజేశారు.

విజేతలకు సన్మానం, అభినందనలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 20వ తేదీన కులి కుతుబ్‌షాహ స్టేడియంలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్ 70 కేజీల విభాగంలో కట్ట గని శంకర్, 97 కేజీల విభాగం లో కట్ట సాయి శంకర్ ఇద్దరూ. వీర్ అభిమన్యు, వయంశాల కట్టా శంకరయ్య మనవడు, టోర్నమెంట్‌లో పతకాలు సాధించారు. వారిద్దరినీ గంగపుత్ర సంఘం సుబ్జిమండి అధ్యక్షులు దోర్నల శ్రీనివాస్, వారి కార్య బందం, మచ్చ సహకార సంఘం అధ్యక్షులు కట్ట లింగం, వారి కార్య బందం సత్కరించి అభినందించారు.

ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయానికి హీరో నాగచైతన్య

- స్వాగతం పలికిన జేటీసీ రమేష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టాలీవుడ్ స్టార్‌హీరో అక్కినేని నాగచైతన్య మంగళవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్(జేటీసీ) సి.రమేష్ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం హీరో నాగచైతన్య డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ ప్రక్రియను జేటీసీ ఆదేశాల మేరకు ఆర్టీవో పురుషోత్తం రెడ్డి నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేసి.. ఆయనకు డ్రైవింగ్ లైసెన్స్‌ను అందజేశారు.

స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేస్తాం



- సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ పార్టీ వ్యవస్థాపకులు జాతీయ కార్యదర్శి బి పురుషోత్తం

నవతెలంగాణ - ముషీరాబాద్

రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలంగా ఉన్న అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ పార్టీ వ్యవస్థాపకులు జాతీయ కార్యదర్శి బి పురుషోత్తం తెలిపారు. మంగళవారం చిక్కడపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహిం చారు. ఆయన హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఏ పార్టీతో సంబంధాలు లేకుండా మన పార్టీకే బలం ఉన్న అన్ని స్థానాలలో ఒంటరిగానే పోటీ చేస్తామని తెలిపారు. జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా పార్టీ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలన్నారు. పార్టీ సభ్యత్వం కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. కాటేదాన్ గగన్ పార్క్ షాద్ నగర్‌లో మనకు సంబంధాలు ఉన్న ఏరియాలో ఏఐడబ్ల్యూటీయు ట్రేడ్ యూనియన్ జెండా దిమ్మల ఏర్పాటు చేయాలని, 2020 సంవత్సరంలో రంగారెడ్డి కలెక్టర్, మండల ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి పార్టీ సభ్యులకు చూపించిన స్థలంలో బాలాపూర్ మండల్ కురుమలగూడ గ్రామంలో ఇండ్లునిర్మించుకొనుటకు అనుమతులివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చి ఉచిత బస్సు తప్ప ప్రజలకు ఏ హామీని అమలు చేయలేదన్నారు. అన్ని పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట గాలికి వదిలేయకూడదన్నారు. కార్మికులకు 12 గంటల డ్యూటీ బదులుగా 8 గంటల డ్యూటీ అమలు చేయాలని, రోజుకు రూ.800 చొప్పున ప్రతి పరిశ్రమ వాడల్లో యజమాన్యం అమలు చేయాలని, వందల నలభై రోజుల్లో ఒకే కంపెనీలో పనిచేస్తున్న కార్మికునికి పర్మినెంట్ ఉద్యోగం కేటాయించాలని పరిశ్రమల యాజమాన్యాన్ని కోరారు. ఏఐడబ్ల్యూటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఝాన్సీ , రాష్ట్ర అధ్యక్షులు బి సుజాత, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి సంధ్యారాణి, సహాయ కార్యదర్శి పి ప్రశాంత్, తెలంగాణ రాష్ట్ర సహ కార్యదర్శి వి నాగేంద్రమ్మ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజు, బాలా పూర్ మండల కార్యదర్శి కష్ణ, రంగారెడ్డి జిల్లా విద్యార్థి విభాగ సంఘం అధ్యక్షులు నాగలక్ష్మి, లావణ్య సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలం గాణ స్టేట్ పార్టీ రాష్ట్ర సెంటర్ పి జ్యోతి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి పి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎల్లంపేటలో జాబ్‌మేళా

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని యువతీ, యువకులకు ఈ నెల 23వ తేదీన మేడ్చల్ మండలంలో ఎల్లంపేట ఎక్స్ రోడ్డులోని కర్టేవా అగ్రిసైన్స్ సీడ్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలో జాబ్ మేళా నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక తెలిపారు. ఈ కంపెనీలో మిషన్ ఆపరేటర్లు, ప్రాసెసింగ్ ఆపరేటర్, డ్రాయింగ్ ఆపరేటర్, డేటా ఎంట్రీ సిస్టం ఆపరేటర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ, పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, డిగ్రీ చదివిన వారు అర్హులు అని తెలిపారు. నెల జీతం రూ.16 నుంచి రూ.20వేల వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు www.nic.gov.in portal లో రిజిస్టర్ చేసుకుని హాజరు కావాలని తెలిపారు. కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులతో ఇంటర్వ్యూ ఉంటుందనీ, మరిన్ని వివరాలకు 9866465024, 9000323417, 7386809422, 9177843463 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

నిందితుడికి ఉరిశిక్ష విధిస్తే బాగుండేది



- నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ తెలంగాణ జనరల్ సెక్రటరీ డాక్టర్ సురేంద్ర బాబు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కోల్ కతా మహిళా పీజీ ట్రెనీ డాక్టర్ పై లైంగికదాడి చేసి హత్య నిందితుడికి యావజ్జీవ శిక్ష కాకుండా, ఉరిశిక్ష విధిస్తే బాగుండేదని నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ తెలంగాణ జనరల్ సెక్రటరీ డాక్టర్ జి సురేంద్ర బాబు అన్నారు. మంగళవారం కోఠిలోని ఉస్మానియా మెడికల్ కళాశాల ఆవరణలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నిందితుడికి న్యాయస్థానం యావ జీవ శిక్ష విధించడానికి స్వాగతిస్తున్నామన్నారు.కోర్టు తీర్పు ప్రకారం, ఈ కేసు 'రేర్‌స్టాఫ్ రేర్' కేటగిరీకి చెందదని పేర్కొంది, అందువల్ల మరణదండన కాకుండా జీవిత ఖైదు శిక్ష విధించిందన్నారు. నేషనల్ మెడికోస్ ఆర్గనైజెషన్ కోల్‌కతా పోలీసులపై సాక్ష్యాలను 'తారుమారు' చేశారని ఆరోపిస్తున్నారని.. పోలీసులు ఎందుకు పోస్టుమర్టర్ రిపోర్ట్‌లో ఒక్కరే నిందితుడా ..? ఇంకా ఉన్నారా..? అనే విషయాన్ని ఎందుకు బహిర్గతం చేయలేదని ప్రశ్నించారు. ఇది ఒక్కరు చేసినట్టుగా లేదు కొంతమంది కలిసి చేసినట్టు ఉంది కాబట్టి పెద్ద ఎత్తున విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నిందితుడికి ఉరిశిక్ష పడేలా తీర్పు వెలువరించాలని లేని పక్షంలో దేశ వ్యాప్తంగా నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం అన్నారు. అతి త్వరలో తమ భవిష్యత్ కార్యాచరణ తెలియజేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం వైద్యుల రక్షణ కోసం చట్టాన్ని తీసుకురావాలని కోరారు. హాస్పిటల్స్, మెడికల్ కళాశాలలో మహిళా డాక్టర్లకు ప్రత్యేక గదులు ఉండాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులపై నిందితులను శిక్షించేందుకు కఠినమైన చట్టాలు అమలు చేయాలన్నారు. వైద్యుల రక్షణ కోసం సెంట్రల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఉండాలని డిమాండ్ చేశారు. తెలంగాణ శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండు శ్రీనివాస్, సభ్యులు డాక్టర్ విజయేందర్, డాక్టర్ సుశీల్ శ్రీకాంత్, మెడికోస్ వర్ష, తన్వి, క్రాంతి.,యశ్వంత్ సచిన్,సాత్విక్,స్టాఫ్ రవి ,నారాయణ, పరశురామ్ గౌడ్ పాల్గొన్నారు.

ట్రంప్ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

- రష్యా సోషలిస్టు నిర్మాత లెనిన్ వారసత్వాన్ని కొనసాగిద్దాం
- కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ లో వక్తలు



నవతెలంగాణ - ముషీరాబాద్

ట్రంప్ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని, రష్యా సోషలిస్టు నిర్మాత లెనిన్ వారసత్వాన్ని కొనసాగిద్దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను జరిగింది. మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రమ అధ్యక్షత జరిగిన ఈ సభకు మాస్ లైన్ సీనియర్ నాయకులు కెచ్చెల రంగయ్య, మాస్ లైన్ ఆలిండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాకూర్, సెక్రటేరియట్ సభ్యులు కె.జి, రాంచందర్, వి. కష్ణ, ఓపీడీఆర్ నాయకులు భాస్కరావు, ఇల్లందు మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెచ్చెల రంగయ్య మాట్లాడుతూ. వంద సంవత్సరాలు పూర్తయినా నేటికీ లెనిన్ రచనలు అనుసరణీయమైనవన్నారు. కారల్ మార్క్స్ సష్టించిన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో నిరూపించి సోషలిస్టు సమాజాన్ని నిర్మించిన మహాయోధుడు లెనిన్ అన్నారు. అభివద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశంలో, అది కూడా యూరప్ విప్లవం సాధ్యమన్న మార్క్స్ భావనలకు భిన్నంగా వెనుకబడిన రష్యా దేశంలో విప్లవం సాధించిన కార్మిక వర్గ పుత్రుడు లెనిన్ అని కొనియాడారు. మాస్ లైన్ ఆలిండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ. అనుసరణీయ, ఆచరణాత్మక, సైద్ధాంతిక కర్త లెనిన్ అన్నారు. అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఫాసిస్టును సూచిస్తున్నాయన్నారు. చుట్టూ ఉన్న కెనడా, మెక్సికోలతో పాటు ఇతర దేశాలను అమెరికాలో కలుపుకుంటానని అనడం ఫాసిజమే అన్నారు. ప్రపంచ దేశాలన్నిటిపై పన్నులు పెంచుతాననీ, అమెరికాను పునర్వైభవాన్ని సష్టిస్తానని అనడం సామ్రాజ్యవాదాన్ని, దోపిడీని పెంచడమే అని తెలిపారు. సెక్రటేరియట్ సభ్యులు వి కష్ణ, కే .జీ రామచందర్‌లు రష్యాలో పెట్టుబడిదారీ విధానాభివద్ధి అనే గ్రంథంపై మాట్లాడుతూ లెనిన్ 25 సంవత్సరాలలోపే రష్యా ఆర్థిక, రాజకీయ, సామాజిక విశ్లేషణ చేసి ఈ పుస్తకాన్ని 1897లోనే రాశారని అన్నారు. ఈ పుస్తకం నేటికీ భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం ఉందనేది గుర్తింపచేస్తుందన్నారు. వీక్షణం ఎడిటర్ ఎన్ వేణుగోపాల్ పెట్టుబడిదారీ విధానం, అత్యున్నత దశ పుస్తకం పై మాట్లాడారు. పెట్టుబడిదారీ దేశాలు గుత్త సంస్థలుగా ఎదిగి సామ్రాజ్యవాదిగా మార్ దోపిడీని తీవ్రం చేశాయన్నారు. ఆ దేశాలు "పరరక్తాపజీవులు"గా మారాయన్నారు. అంతిమంగా కార్మికులదే విజయం అని తెలిపారు. సోషలిస్ట్ ఇనీషియేటివ్ కేంద్ర నాయకులు అతివాద కమ్యూనిజం ఒక బాలారిష్టం పుస్తకంపై మాట్లాడుతూ లెనిన్ రష్యాలో అతివాదం వల్ల, రివిజనిజం వల్ల ఎంత నష్టమో స్పష్టం చేశారన్నారు. నేడు భారతదేశంలో అలాంటి అతి, మితవాదం వల్ల కమ్యూనిస్టు పార్టీలు నష్టాల్లో ఉన్నాయన్నారు. నేటికైనా సమీక్షించుకోవాలన్నారు.సంపాదకులు సతీష్ చందర్ రష్యన్ మాట్లాడుతూ సాహిత్యం, కళలూ విప్లవోద్యమంలో ఎంతటి ప్రాధాన్యం కలిగి ఉన్నాయో తెలియజేశారు.ఈ సెమినార్ లో ఎం. హన్మేశ్, వి. ప్రభాకర్, సదానం, బి. రాము, రామకష్ణ, ఆవుల అశోక్, జి. రామయ్య, సి.వై. పుల్లయ్య, సిహెచ్. రాంచందర్, కె. రవి, బిక్షం, నాయిని రాజు, తదితర మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ



నవతెలంగాణ-బంజారహిల్స్

కార్పొరేటర్ విజయ రెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు కొండంత అండగా నిలిచిందని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయ రెడ్డి తెలిపారు. సోమవారం ఖైరతాబాద్ నియోజకవర్గం లోని వెంకటేశ్వర కాలనీ డివిజన్ బంజా రాహిల్స్ గౌరీ శంకర్ కాలనీ చెందిన రంగ నాథ్‌కి ప్రమాదంలో కాలు విరగడంతో నిమ్స్ హాస్పిటల్‌లో శాస్త్ర చికిత్స పొందుతున్నాడు. శస్త్ర చికిత్స కు అయ్యే ఖర్చుని తెలంగాణ ప్రభుత్వం తరపున రూ.1.50 లక్షల ఎల్‌ఓసీ చెక్కుని వారి కుటుంబ సభ్యులకు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి అందజేశారు.

జేటీసీ రమేష్‌కు టీజీవో జిల్లా డైరీ అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా నూతన డైరీ-2025 ని హైదరాబాద్ జేటీసీ రమేష్‌కి మంగళ వారం ఆయన ఛాంబర్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంటీ కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎం.ఏ ఖాదర్, వైస్ ప్రెసిడెంట్ ఎంజుల రెడ్డి, ట్రెజరర్ రమణ, ఆర్గ్. సెక్రటరీ గౌస్, ఆఫీస్ సెక్రటరీ గోపాలకృష్ణ కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పర్వేజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల



నవతెలంగాణ-ఓయూ

సీపీఐ(ఎం) సికింద్రాబాద్ జోన్ పార్టీ ఆఫీస్ అడ్డగుట్టలో మంగళవారం పార్టీ రాష్ట్ర నాల్గోవ మహాసభల పోస్టర్స్‌ను సీపీఐ(ఎం) నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ.. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో జరగబోయే సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సీపీఐ(ఎం) ఇంటింటికి గడపగడపకు వస్తూ మీ సహకారం కోరుతుందని, స్థానికులు మీకు తోచిన సాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు ప్రజల సంక్షేమం కోసం ప్రజల అభివృద్ధి కోసం కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతుందని, ఈ పోరాటాలని పెద్ద ఎత్తున చేయాలని ప్రజలకు పిలుపునిస్తుంది. ప్రజాపాలకులు చెబుతున్న హామీలు అమలు చేయాలని వాటి కోసం పోరాటం చేయడానికి మీరు మీ వంతు సహాయంగా పార్టీకి సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేట్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి వెంకటేష్, సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి అజయ్ బాబు, జోన్ నాయకులు ఆర్.మల్లేష్, ఎం.గోపాల్, బి.మధు, జి.ఎల్లయ్య, ఆర్.అంజమ్మ పాల్గొన్నారు

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు



నవతెలంగాణ-కంటోన్మెంట్

రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగ ంగా తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధు బాబు వారి సిబ్బందితో కలిసి మంగళవారం గౌతమ్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యా ర్థులకు రోడ్డు దాటే సమయంలో వాహనం నడిపేటప్పుడు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ట్రాఫిక్ గుర్తుల గురించి వివరించారు.

అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

నియోజకవర్గంలోని సుబ్రహ్మణ్య స్వామి దేవాల యంలో మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ప్రారంభించారు. అంతకుముందు ఆయన ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు.

ప్రభుత్వ రంగ సంస్థల్లో కోడిగుడ్లను సరఫరా చేయాలి



- **ప్రభుత్వానికి ఎన్ఈసీపీసీ విజ్ఞప్తి**

నవతెలంగాణ-బంజారాహిల్స్

కోడిగుడ్డులోని పౌష్టిక విలువలను దృష్టిలో ఉంచుకొని రేషన్ షాపుల ద్వారా గుడ్లను పంపిణీ చేయాలని నేషనల్ ఎగ్ చికెన్ ప్రమోషన్ కౌన్సిల్ (ఎన్ఈసీపీసీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కౌన్సిల్ క్యాలెండర్‌ను డాక్టర్ బాలస్వామి, ప్రెసిడెంట్ (ఎన్ఈసీపీసీ) అడ్వైజర్ నెక్, ఉదయ్ సింగ్ బయాస్, ప్రెసిడెంట్, పౌల్ట్రీ ఇండియా, చక్రధర్ రావు, ఫౌండర్, పౌల్ట్రీ ఇండియా, శేఖర్ రెడ్డి, జోనల్ చైర్మెన్, నెక్, మోహన్ రెడ్డి, ప్రెసిడెంట్ తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్, భాస్కర్ రావు, సెక్రటరీ తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్, నరసింహ రెడ్డి, అభిషేక్ రెడ్డి నెక్ ప్రతినిదులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జీవనశైలి ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టడంలో కోడిగుడ్డు కీలకంగా వ్యవహరిస్తుందని అన్నారు. చిన్నారుల పౌష్టికాహారం లోపానికి సరి చేయడంలో కోడిగుడ్డు కీలకమని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం రేవంత్ రెడ్డి పాఠశాల మీల్స్‌లో వారానికి ఆరు, గర్భిణీ స్త్రీలకు రోజుకు రెండు, ఆహార పథకంలో పనిచేస్తున్న పేదలకు నెలకు 30 అందించాలని కోరారు.

స్కూల్‌లో సర్వమత ప్రార్థనా మందిరం



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్‌లోని సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో సర్వమత ప్రార్థనా మందిరం ప్రారంభమైంది. విద్యార్థులు, సిబ్బంది నిశ్శబ్దంగా ప్రార్థన చేయడానికి ఆధ్యాత్మిక స్థలాన్ని అందించడానికి ఈ ప్రార్థనా మందిరం రూపొం దించారు. నాలుగు ప్రధాన మతాలకు చెందిన పూజారులు ప్రార్థనా మందిరా న్ని ఆశీర్వదించడానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ఆలయానికి చెందిన శ్రీ హరి కృష్ణ మాట్లాడుతూ.. ఒక చెట్టులాగే మన మూలాలన్నీ దేవుని లో ఉండాలని అన్నారు. దేవుడు మనకు గాలి, నీరు వంటి అనేక విలువైన వస్తువులను ఉచితంగా ఇస్తాడని, కాబట్టి మనం ఎల్లప్పుడూ దేవునికి కృతజ్ఞత తో ఉండాలని ఆయన తెలిపారు. మహేంద్రా హిల్స్‌కు చెందిన భిక్కు బుద్ధపాల మాట్లాడుతూ.. బుద్ధుడు చెట్టు కింద జన్మించి, జ్ఞానోదయం పొంది, బోధించి, మరణించినప్పటి నుండి బౌద్ధమతంలో చెట్టు ఒక ముఖ్యమైన చిహ్నం అని అన్నారు. విద్యార్థులకు ఉమ్మడి ఆధ్యాత్మిక స్థలాన్ని సృష్టించినందుకు ఆయన సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన జగదేవ్ సింగ్, హఫీజ్ కరస్పాండెంట్ ఫాదర్ రవిశేఖర్, ప్రిన్సిపాల్, ఫాదర్ ఎలాంగో, వైస్ ప్రిన్సిపాల్స్, ఫాదర్ ఆంద్రూ, జనార్ధన్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫైళ్లను బాధ్యతాయుతంగా

సకాలంలో పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా సమస్యలకు సంబంధించిన ఫైళ్ల కార్యాలయంలో పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహశీల్దార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో

ఆర్డీఓలు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దా ర్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లతో నిర్వహిం చిన రెవిన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని ల్యాండ్ బ్యాంక్, పీఓబి, ప్రభుత్వ భూముల కేటాయింపులు, మూసి నది ఆక్రమణలు, ప్రభుత్వ భూములు ఆక్రమణలు, ఎన్‌ఓసీ బిల్డింగ్ అనుమతు లు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, వాల్టా చట్టం, మీసేవ ధ్రువపత్రా లు, ఆసరా పెన్షన్లు, సీఎంఓ ప్రజావాణి, కలెక్టర్ ప్రజావాణి నివేదికలు తదితర అంశాలపై మండలా ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పెండింగ్ లేకుం డా ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని ఆదేశించా రు. సీఎంఓ, ప్రజావాణి, మీసేవ దరఖాస్తులన్నీ వెను వెంటనే పరిష్కారం చేయాలని, మీ సేవా డాష్ బోర్డ్‌లో పెండెన్సీ లేకుండా చూడాలని అన్నా రు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భవనాలు, భూము లను గుర్తించాలన్నారు. ప్రభుత్వ భూము లు, ఖాళీగా ఉన్న భవనాలను గుర్తించి 100 శాతం రిజిస్టర్ రికార్డు చేసి నివేదిక సమర్పించాలని అన్నా రు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులను పరిష్కారం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆం ఓ ఈ. వెంకట చారి, ఆర్డీవోలు రామకష్ణ, సాయి రాం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీరాం, ఈ-డిఎం రజిత,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఉపాధి జోలికొస్తే తెగించి కొట్లాడతాం

- **సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



నవతెలంగాణ-బేగంపేట్

పేదల ఉపాధి జోలికొస్తే తెగించి కొట్లాడతామని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయం వద్దకు రాంగోపాల్ పేట, బేగంపేట, మోండా మార్కెట్ డివిజన్‌ల పరిధిలోని ఫుట్‌పాత్ వ్యాపారులు, హాకర్స్ పెద్ద సంఖ్యలో వచ్చి ఎమ్మెల్యేను కలిసి తమగోడు విన్నవించుకున్నారు. ఎన్నో ఏండ్లు నుంచి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుం టున్నామని, ఇప్పుడు వాటిని ట్రాఫిక్ పోలీసులు తొలగిస్తున్నారని తాము ఎలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఎమ్మెల్యే ఎదుట పేర్కొన్నారు. పదేండ్ల తెలంగాణ ప్రభుత్వంలో ఏ రోజు కూడా తమను ఇబ్బందులకు గురి చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తుందని బాధితులు ఆవేదనను వెలిబుచ్చారు. కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చిన తర్వాతనే తమకు ఈ కష్టాలు మొదలయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రకటించారు. తమ ప్రభుత్వం ఎప్పుడైనా పేదలకు అండగా ఉంటుందని, ఏ రోజు కూడా ఫుట్‌పాత్ వ్యాపారులు, హాకర్స్ ను ఇబ్బందులకు గురిచేయలేదన్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ నెల 23 వ తేదీన జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ తదితర శాఖలకు చెంది న అధికారులతో కలిసి మినిస్టర్ రోడ్, జవహర్ జనతా, మోండా మార్కెట్ డివిజ న్‌లలో పర్యటించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని వివరిం చారు. జీవనాధారంపై దెబ్బ కొడతామంటే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లి ఖార్జున్ గౌడ్, రాంగోపాల్ పేట, మోండా డివిజన్‌ల బీఆర్ఎస్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, శ్రీహరి, నాగు లు, రాములు, ఆరీఫ్, పలువురు ఫుట్‌పాత్ వ్యాపారులు, హాకర్స్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ మంగళవారం రెహ్మత్‌నగర్ డివిజన్‌కి చెందిన 14మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.5,97,500 విలువ గల చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్, అరుణ్, చౌటు, అహ్మద్ పటేల్, వాజీద్, లియకత్, బషీర్, రాకేష్ క్రిస్టోఫర్, కెఎన్ రెడ్డి, వినోద్, రమేష్, రాజ్ కుమార్, రాకేష్, తరుణ్, రఘు, విజయ్, జగన్, స్రవంతి, రామ దేవి, సుజత దేవి, దుర్గ దేవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి రేషన్ కార్డు అర్హుల పరిశీలన

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ రెహమత్‌నగర్ డివిజన్ ఎస్‌పీఆర్ హిల్స్ గ్రౌండ్స్‌లో కొత్త రేషన్ కార్డ్స్ పరిశీలన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఏఎస్ఓ జ్యోతి, సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ విక్రమ్, బీఆర్ఎస్ నాయకులు నాగరాజ్, అరుణ్, చౌటు, అహ్మద్ పటేల్, వాజీద్, లియకత్, బషీర్, రాకేష్ క్రిస్టోఫర్, కెఎన్ రెడ్డి, వినోద్, రమేష్, రాజ్ కుమార్, రాకేష్, తరుణ్, రఘు, విజయ్, జగన్, స్రవంతి, రామ దేవి, సుజత దేవి, దుర్గ దేవి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

'అక్రమ పదోన్నతులు పొందిన వారిని తొలగించాలి'



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో అక్రమాల పుట్టను ఇటీవల యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ బయటపెట్టింది. సీనియర్ ప్రొఫెసర్‌లుగా పదోన్నతులు పొందినా వారి ఆర్టికల్‌లను పరిశీలించి అవి యూజీసీ కేర్ లిస్టు, స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్‌లో లేవని నిర్ధారించింది. కావున అర్హత లేకుండా సీనియర్ ప్రొఫెసర్‌గా పదోన్నతులు పొందిన వారిని తక్షణమే తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు లెనిన్ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ.. ఓయూలో సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతులు పొందిన వారిలో కొంతమందికి మూడు, నాలుగు, ఐదు ఆర్టికల్ ఉన్న సీనియర్ ప్రొఫెసర్‌గా పదోన్నతులు కల్పించారు. అందులో ఓయూ మాజీ వైస్ ఛాన్సలర్, మాజీ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ చైర్మెన్ అక్రమాలకు పాల్పడిన వారిలో ఉన్నారు. గౌరవప్రదమైన స్థానాల్లో ఉండి అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన వాళ్లు అధికార దుర్వినియోగానికి పాల్పడటం దుర్మార్గమని పేర్కొన్నారు. వీరే కాకుండా అక్రమంగా సీనియర్ ప్రొఫెసర్లగా పదోన్నతులు పొందిన వారిలో వివిధ కళాశాలల మాజీ, ప్రస్తుత ప్రిన్సిపల్స్, విభాగ అధిపతులు, పీఠాధిపతులు కూడా ఉన్నారు. వారందరి పైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. అక్రమంగా సీనియర్ ప్రొఫెసర్‌లుగా పదోన్నతులు పొంది ఇప్పటివరకు అర్జించిన జీతాన్ని తిరిగి యూనివర్సిటీ రికవరీ చేయాలి. ఇప్పటికైనా స్వచ్ఛందంగా సీనియర్ ప్రొఫైల్ షిప్‌కి వదులుకోవాలి. లేనియెడల భవిష్యత్తులో ఓయూ వైస్ ఛాన్సలర్ ఛాంబర్ ముట్టడించి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ సహాయ కార్యదర్శి భగత్, హైదరాబాద్ సహాయ కార్యదర్శి కళ్యాణ్, నాయకులు వంశీ, అరుణ్ పాల్గొన్నారు.

సర్వేను పరిశీలించిన డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్‌లో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల సర్వేకు సంబంధించి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి మంగళవారం పలు ప్రాంతాలను సందర్శించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. సర్వేలో పేరు నమోదు కాని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలనీ, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందనీ తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనకు ప్రాధాన్యత ఇస్తూ, దరఖాస్తుల ఆధారంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించడం ద్వారా లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల సర్వేలో భాగంగా తార్నాక డివిజన్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సర్వేను విజయవంతంగా నిర్వహించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా అవసరమైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ మేయర్ స్పష్టం చేశారు.

తార్నాక డివిజన్ ఆర్యనగర్‌లో డిప్యూటీ మేయర్ పర్యటన



తార్నాక డివిజన్ ఆర్యనగర్‌లో మంగళవారం నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో బస్తీ ప్రజల సమస్యలను డిప్యూటీ మేయర్ స్వయంగా తెలుసుకున్నారు. ఆర్య నగర్‌లో రోడ్లు, కమిటీ హాల్ నిర్మాణం, స్ట్రీట్ లైట్లు, డ్రయినేజీ వంటి ప్రధాన సమస్యలను గుర్తించి, వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా చొరవ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. తార్నాక డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని, ప్రతి ఒక్క బస్తీలో అభివృద్ధి పనులు పూర్తి చేసి, ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడంలో ముందంజలో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుభాష్ అసిస్టెంట్ మున్సిపల్ అధికారి చరిత, జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ సరిత, జీహెచ్ఎంసీ అధికారులు, ఆర్యనగర్ బస్తీ నాయకులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలలలో ప్రవేశాలకు ఆహ్వానం

- **జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి ఇలియాస్**



నవతెలంగాణ-సిటీబ్యూరో

మైనార్టీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో ప్రవేశాల కోసం అర్హులైన మరి ఆసక్తిగల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి మొహమ్మద్ ఇలియాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025- 26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ జిల్లా నందు గల టిఎంఆర్ 40 పాఠశాలలు,40 జూనియర్ కళాశాలలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (జనరల్ మరియు ఒకేషనల్), సి ఓ ఈ జూనియర్ కళాశాల 5తరగతిలో మైనార్టీలకు (ముస్లింలు, క్రైస్తవులు, పార్సీలు, జైనులు, సిక్కులు మరియు బౌద్ధులు), నాన్ మైనారిటీలు ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి విద్యార్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్యాక్ లాగ్ ఖాళీలు 6,7, 8 తరగతులలో ముస్లిమ్స్,క్రైస్తవులు, పార్సీలు, జైనులు, సిక్కులు మరియు బౌద్ధులు నుండి స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ ఎతీవఱర్వ-శ్రీఖఅస్త్రుఖఖ. ఎస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా దరఖాస్తులను ఫిబ్రవరి 28,2025 లోగా సమర్పించాలని తెలిపారు.ఇతర వివరముల కోసం మీ దగ్గరలోని మైనారిటీ గురుకుల పాఠశాలల నందు సంప్రదించాలని ఆయన తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-చర్లపల్లి

గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్ఓ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి డివిజన్‌లోని పెద్ద చర్లపల్లి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గుర్తుతెలియని ఒక మగ వ్యక్తి మృతిచెంది ఉన్నాడు. అతని వయసు 60 నుంచి 65 సంవత్సరాలు ఉంటాయని తెలిపారు. అతను రోజూ బిక్షాటన చేస్తూ, పెద్ద చర్లపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో ఉండే వాడని స్థానికులను తెలిపారు. చర్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓయూలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

- **ఓయూ వీసీ ప్రొ.కుమార్‌ను సత్కరించిన పూర్వ విద్యార్థులు**





నవతెలంగాణఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ అధికారిక విద్యార్థి సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు మంగళవారం ఓయూ వీసీ ప్రొ.కుమార్‌ను ఘనంగా సత్కరించారు. 1977 నుంచి 1988 వరకు విద్యార్థి సంఘ ఎన్నికల్లో గెలిచి ఓయూ విద్యార్థి సంఘానికి ప్రాతినిధ్యం వహించిన పలువురు పరిపాలనా భవన్‌లో వీసీని, రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ. జితెందర్ నాయక్‌తో భేటీ అయ్యారు. పూర్వ విద్యార్థులుగా, విద్యార్థి సంఘ ప్రతినిధులుగా ఓయూ అభ్యున్నతికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా ప్రతిపాదించారు. ఓయూకు పునర్వైభవం తీసుకురావటంతో పాటు ఓయూ ఖ్యాతిని ప్రపంచస్థాయి గుర్తింపును కాపాడుకోవాలని ఆకాంక్షించారు. అకడమిక్ ఎక్సలెన్స్, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, మెరుగైన మౌళిక వసతుల కల్పన, విద్యార్థులకు సహకారం, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం, ఓయూతో పరిశ్రమల భాగస్వామ్యం, సుపరిపాలన, ప్రమోషన్ అండ్ బ్రాండింగ్, నైతిక విలువలు, ఆర్థిక సహకారం తదితర అంశాల్లో మెరుగుదల కోసం తగిన చర్యలు చేపట్టాలని పూర్వ విద్యార్థి సంఘ నాయకులు కోరారు. ఓయూలో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తనను సత్కరించిన ఓయూ పూర్వ విద్యార్థి నాయకులకు వీసీ ప్రొ. కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఓయూ సమగ్రాభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కోరారు. అధ్యాపక నియామకాలు సహా అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందని వివరించారు. పూర్వ విద్యార్థులు సైతం ముందుకు వచ్చి ఆయా విభాగాలు, మౌళిక వసతుల కల్పనలో సహకారం అందించాలన్నారు. విద్యా, పరిశోధన, రాజకీయాల్లో ఓయూ క్రియాశీలకంగా ఉండేదని ఆనాటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా ఓయూ అధికారులతో పూర్వ విద్యార్థి నాయకులు పంచుకున్నారు. విద్యాభ్యాసం కోసం ఓయూకు వచ్చిన తాము ఆయా రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నామని ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. తిరిగి ఓయూకు చెల్లించేందుకు తమ శాయాశక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని మెదక్ మాజీ ఎమ్మెల్యే ఓయూ ఆర్ట్స్ కళాశాల మాజీ అధ్యక్షుడు పట్లోళ్ల శశిధర్ రెడ్డి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థి సంఘ ఎన్నికల్లో గెలుపొంది ఓయూలోని ఆయా కళాశాలలకు విద్యార్థి సంఘానికి ప్రాతినిధ్యం వహించిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. నాటి ఆర్ట్స్ కళాశాల మాజీ ఉపాధ్యక్షుడు, నాసిక్ విశ్వవిద్యాలయ మాజీ వీసీ ప్రొ. వాయునందన్, రాజేందర్, శ్రీధర్, ఖలీల్, ప్రదీప్ రెడ్డి, స్టాన్లీ విద్యా సంస్థల అధినేత కె. కృష్ణారావు, దయాకర్ రెడ్డి, డా.డి.విజయ్ కుమార్ తో పాటుగా పూర్వ విద్యార్థి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతక ముందు ఓయూ పురోభివృద్ధి వెంటనే టీచింగ్, నాన్ టీచింగ్ ఫ్యాకల్టీని నియమించాలని, వసతిగృహలు నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వసతి గృహాలు సౌకర్యాలు కల్పించాలని ఇంకా పలు అంశాలపై వీసీకి వారు వినతిపత్రం అందజేశారు. ఓయూ గెస్ట్ హౌస్‌లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని అనంతరం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద సందడి చేశారు. ప్రిన్సిపాల్ ప్రొ.కాశింతో భేటీ ఐయ్యారు.

జలమండలి ఎండీకి టీజీవో, టీఎన్జీవో డైరీల అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీజీవో, టీఎన్జీవో జలమండలి శాఖల ప్రతినిధులు జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు వారి సంఘాల డైరీలను అందజేశారు. ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను చేపట్టి, సమర్థంగా బోర్డును నడిపిస్తున్న ఎండీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా సంఘం అధ్యక్షుడు ఎంబీ కృష్ణా యాదవ్, సెక్రటరీ, జలమండలి శాఖ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సెక్రటరీ చంద్రజ్యోతి, టీఎన్జీవో అధ్యక్షుడు మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ శారద ఎడ్యుకేషనల్ సొసైటీ వారు బిర్లా ప్లానిటోరియంలో నిర్వహించిన సౌత్ ఇండియన్ ఉమెన్ ఇన్స్పిరేషనల్ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో ఆదర్శ మహిళగా సౌత్ ఇండియామహిళా స్పూర్తి అవార్డును సిని నటి కవిత చేతుల మీదుగా చినిమిలి విజయలక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన శ్రమను గుర్తించి ఈ అవారుకు ఎంపిక చేసినందుకు చైర్మెన్ డా. పట్నం కమల మనో హర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వారి తలిపేరుతో సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని చెప్పారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు : జేటీసీ రమేష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్న మైనర్ల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుందని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, నిబంధనలు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు పట్టించుకోకవడంతో ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు కోల్పోవడమే కాకుండా తీవ్ర గాయాల పాలై నెలలపాటు మంచానికే పరిమితమైన సంఘటనలు ఇటీవల అనేకం చోటుచేసుకుంటున్నాయని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్(జేటీసీ) సి.రమేష్ తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేటీసీ వారికి రోడ్డు భద్రతా నియమాలను వివరించారు. ముఖ్యంగా మైనర్ పిల్లలు వాహనాలు నడపరాదని, ఈ విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కారు డ్రైవింగ్ చేసే వ్యక్తితో పాటు సహ ప్రయాణికుడు సైతం సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు అందరికీ వర్తిస్తాయనీ, ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జేటీసీ కోరారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, ఎంవీఐలు సురేష్ రెడ్డి, రామేశ్వర రెడ్డి, నవీన్ రెడ్డి, వైష్ణవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



- బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆశన్న

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని(12) బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా నిరుద్యోగ యువతకు ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్స్‌కు సంబంధించి వంద రోజుల పాటు ఉచిత శిక్షణ అందించనున్నామనీ, అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.ఆశన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వంద రోజుల పాటు అందించే ఉచిత శిక్షణకు జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తులను వచ్చేనెల 9వ తేదీలోగా డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ.టీజీబీసీస్టడీసర్కిల్.సీజీజీ.గౌ.ఇన్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసే అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షల లోపు ఉండాలన్నారు. అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇంటర్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుంచి 14వ తేదీ వరకు ఉంటుందని ఆశన్న వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకుని విద్యావంతులై విజేతలుగా నిలవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్: 040-24071178కు సంప్రదించాలన్నారు.

జి . పుల్లారెడ్డి హైస్కూల్‌లో సెమినార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మెహిదీపట్నం లోని జి . పుల్లారెడ్డి హైస్కూల్‌లో "10వ తరగతికి తర్వాత ఎం చదవాలి" అనే శీర్షికతో ఒక ఉపయోగకరమైన సెమినార్‌ను వింగ్స్ మీడియా, జీ5 మీడియా గ్రూప్ వారు 21వ సెంచరీ ఎడ్యుకేషనల్ అకాడమీ సహకారంతో నిర్వహించారు. ఈ సెమినార్ ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, 10వ తరగతి తర్వాత ఉన్న వివిధ విద్యా అవకాశాలను గురించి తెలియ చేశారు. 21వ సెంచరీ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మెన్ పి. కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ విద్యార్థులకు వారి బలాలు, బలహీనతలను గుర్తించి, సమర్థమైన విద్యా, ఉద్యోగ ఎంపికలు చేసుకోవాలని సూచించారు. వారు సినిమా, సెల్ ఫోన్‌లను దూరంగా ఉంచి, "4 C's" అయినటువంటి సందర్భం, సంకల్పం, పరిణామాలు, సమకాలీనత ను కలిగి ఉండాలని సూచించారు. డైరెక్టర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ ఐఐటీ, నీట్ కాకుండా విద్యార్థులకు ఉన్న ప్రత్యామ్నాయ కెరీర్ మార్గాల గురించి వివరించారు. సీఎల్‌ఏటీ (కామన్ లా అడ్మిషన్ టెస్ట్), సీయూఈటీ (కామన్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్), ఐపీఎంఏటీ (ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్) వంటి కోర్స్ చేసిన వాళ్ళకి మంచి ఉద్యోగ అవకాశాలను ఉంటాయని చెప్పారు . విద్యార్థులు గణితం, రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ మీద శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సంగీతా , వింగ్స్ మీడియా డైరెక్టర్ గిరి ప్రకాష్ , ఎడిటర్ గణేష్ , మేనేజర్స్ మహేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

మల్లంపేట్ ఫీడర్ పరిధిలో బుధవారం ఉ. 10:00గం ల నుండి 1:00 గంటల వరకు మల్లంపేట్ గ్రామం, హై-రైజ్ విల్లాస్, ఏ పి ఆర్ విల్లాస్, జిబిసి విల్లాస్, డ్రీమ్ వ్యాలీ కాలనీ, గ్రీన్ పార్క్ కాలనీ, ఆకాష్ లేఅవుట్, మారుతీ నగర్, వెంకట ప్రణీత్ లీఫ్ మొదలైన ప్రాంతాలలో అలాగే కేవీఆర్ కాలనీ ఫీడర్ పరిధిలో మ 1:30 గం నుండి 4:30 గం ల వరకు కేవీఆర్ కాలనీ, స్ప్రింగ్ వుడ్, జేఎస్ ఎస్ విల్లాస్‌మొదలైన ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని బౌరంపేట విద్యుత్ శాఖ ఏఈ బి.సాయికిరణ్ తెలిపారు.



ఆధునిక చిత్ర కళకు మార్గదర్శి దామెర్ల రామారావు

- విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్

నవతెలంగాణ-కల్చరల్

తెలుగు ప్రాంతాలలో ఆధునిక చిత్ర కళకు నేటి తరాలకు మార్గ దర్శి దామెర్ల రామారావు అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా దామెర్ల రామారావు యాదిలో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రాజమండ్రిలో జన్మించిన దామెర్ల చిత్ర కళ పై పలు ప్రయోగాలు చేసి ప్రాశ్చత్య చిత్ర కళను ప్రాంతీయత తో మిళితం చేశారని చెప్పారు. ఆయన సృజించిన చిత్ర కళ దామెర్ల శైలి గా గుర్తింపు పొందినదని తెలిపారు. తక్కువ వయస్సులోనే మరణించిన దామెర్ల ప్రాంతీయతను ప్రతిబింబించే కార్తీక పౌర్ణమి, తూర్పు కనుమల గోదావరి వంటి చిత్రాలు ప్రసిద్ధమైనవి అని తెలి పారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లా డుతూ రాజమండ్రి లో దామెర్ల చిత్ర కళా ప్రదర్శన శాల ను నాడు మహాత్మా గాంధీజీ ప్రారంభించటం విశేషం అన్నారు. సభలో సంఘ సేవకుడు నైషధం సత్యనారాయణ మూర్తి, గాయకుడు కె శివ కుమార్, గాయని మల్లాది ఉష పాల్గొన్నారు

ఫిబ్రవరి 15 నుంచి ఉచిత కోచింగ్

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్.ఇందిర

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ అండ్ బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సుకు ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని (12) టీజీ స్టడీ సర్కిళ్లలో నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్.ఇందిర సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు ఆన్‌లైన్ www.tgbcstudycircle.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షా 50వేల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుంచి 14వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 040-24071178 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

PASSPORT LOST

I, **Sonali Manish Shah**, W/o Manish Navin Shah, aged 50 yrs, R/o 3-4-797, Flat 513, B-Block, Gokuldham Society, Barkatpura, Hyd-27 (TG) have misplaced my **Passport bearing No. E4512228 (date of issue: 24-04-2003)** while travelling & unable to find the same. If anyone finds the above said document, please contact: **9248471905**

PUBLIC NOTICE

The public in general is hereby notified that our client Guru Nanak Mission Trust while shifting their office have lost of the original link document i.e. sale deed No.2476/1959 dated 01.12.1959, registered at SRO Secunderabad. They have availed loan on the same property.

If any person/s found original sale deed shall hand over to under signed. any person/s having any right, claim or objection of whatsoever nature in the above property shall approach the undersigned with all original supporting documents within 7 days from the date of this publication, failing which no claims and objection of any kind thereafter shall be entertained.

Sd/-
K. SHANTAN RAO
Advocate
Office at: #3-6-69/B/13, Plot NO.92, 2nd Floor, Sri Giri Nilayam, Avanthinagr, Basheerbagh, Hyd-29
Mobile No: 7888988807

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No. 1685 OF 2019

BETWEEN:
IDBI Bank Ltd
Kachiguda Branch,
Hyderabad
Rep by its Branch Head
...Plaintiff
AND
Mr. Kambhampati Krishnaiah and Another
...Defendants
To
1. Mr.Kambhampati Krishnaiah S/o.K.Lingaiah, aged 43 yrs, 16-1-28/51/A, Saiabad Colony, St. Andrews High School, Saidabad, Hyderabad 500 059
...(Defendant No.1)
2. Mr.M.Bala Lingamaiah s/o Sri.M. Balaiah, aged 49 yrs,H.No.12-2-831/H, Mehdipatnam, Hyderabad - 500 067
...(Defendant No.2)

Please take notice that the above suit filed against you for recovery of money **Rs. 2,83,620/-** is posted to 17-02-2025 for your appearance at 10.30 A.M.

You can appear either in person or through an advocate before the said court on the said date, failing which, the matter will be decided exparte.

(By Court Order)
(SRINIVAS CHITTURU)
ADVOCATE.
3-4-533, BARKAT PURA
HYDERABAD 500 027
COUNSEL FOR PLAINTIFF.
Date: 18-01-2025

నీ విజయాన్ని అడ్డుకునేది నీలోని ప్రతికూల ఆలోచనలే. కింద పడ్డామని ప్రయత్నం ఆపేస్తే ఎన్నటికీ విజయం సాధించలేం.

పేరు మార్పు

నేను, విల్లాపురం భూపతి గౌడ్, తండ్రి : సాయన్నగౌడ్, వయసు : 36 ఏళ్ళు, వృత్తి : ప్రైవేట్ ఉద్యోగం, నివాసం:- ఇ. నెం.8-3-228/597/5, రహ్మత్‌నగర్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్, పిన్‌కోడ్ : 500045, హైదరాబాద్, తెలంగాణ., ఇక్కడ ప్రకటిస్తున్నది ఏమనగా..నా పాస్‌పోర్టులో పేరు తప్పుగా పేర్కొనబడినది.," **విఠలాపురం భూపతి గౌడ్**"గా., నా పేరును నా పాస్‌పోర్టులో "**విల్లాపురం భూపతి గౌడ్**" గా సరి చేయాలని అభ్యర్థిస్తున్నాను.,భవిష్యత్ అన్ని ప్రయోజనాల కొరకు.

IN THE COURT OF THE HON'BLE XXV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
O.S.No.590 OF 2023

Between:
Azam Khan S/o.Karim Dad Khan, Aged about 45 years, Occ: Business, Resident of H.No: 9-8-429/2A, Khaji Galli, Golconda Fort, Hyderabad, Telangana ....Plaintiff
AND
Mohammed Aamer Hashmi ...Defendant
To
Mohammed Aamer Hashmi S/o. Mohammed Basheer Fahad, Aged about 42 years, Occ: Businees, R/o.H.No.16-1-27/C/46/102, S.N Parkview Apartment, Jaya Nagar, Saidabad, Hyderabad -59

NOTICE

Please take notice that the above named plaintiff has filed the above said Suit and you were arrayed as Defendant in the above said Suit is posted on 13-02-2025. Hence, you are hereby directed to appear before the above said Hon'ble Court on 13-02-2025 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

// BY ORDER OF THE HON'BLE COURT //
M/s.Suresh Shiv Sagar, Advocate,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh 'X' Roads, Hyderabad.)

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI AT: BHONGIR
AS.NO.83 OF 2022

BETWEEN:
M/s.Regenesis Industries Private Limited, Rep by its MD Aileni Indrasena Reddy ...Appellant
AND
Jangiti Santhosh Kumar and others ...Respondents

NOTICE

To
2.M/s.Ragenesis Agro Farms Private Limited, Rep.by its M.D.Kolamala Prasad, S/o.Subba Ramaiah, Aged about 67 years, Occ: Business, R/o.Plot No.239, Defence Colony, Sainikpuri, Secunderabad.
3.Pallu Harikrishna, S/o.Poshaiah, Aged about 39 years, Occ: Business, R/o.Bommalaramaram Village &. Mandal, Yadadri Bhongir District.

That the above case is posted on 21-02-2025 for your appearance and in case, if you the above addressees herein fall to attend before the above said court in the above said case on 21-02-2025 at 10.30AM, the matter will be decided exparte.

//BY THE ORDER OF THE HON'BLE COURT//
G.SREENIVAS REDDY
ADVOCATE, BHONGIR

CITATION
IN THE COURT OF DEPUTY COMMISSIONER AT: KALABURAGI
File No. REV/RP/27/2024-25

Muneer Patel S/o Late Khaja Patel, Age: 43 years, Occ: Agriculture, R/o Village Banhatti, Tq. Chittapur, Dist. Kalaburagi ...Revision Petitioner
V/s
Guljarbee W/o Late Khaja Patel Age: 70 years, Occ: Household, R/o Village Banhatti, Tq Chittapur, Dist. Kalaburagi Now residing at Osmanpura, Hyderabad, Mobile No.9642815625 ...Respondent.
To

Whereas the revision petitioner has filed the revision petition before the Dc Kalaburagi, you/respondent evading service of the suit summons therefore, you are directed to appear in person or through any authorised person on date: 05/22/2025 at 04.00 pm capable to answer all the material questions involved in the case failing which the above case will be heard and determined exparte.

Given under my hand and seal of the court, this 20th day of January 2025 at Kalaburagi.

//By order of the court//
S.B.Alba Advocate for petitioner | **Deputy Commissioner Kalaburagi Dist. Kalaburagi**

గౌరవ నీయులైనా సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ రంగా రెడ్డి జిల్లా
I.A.NO.673 OF 2023
IN
O.S.NO.72 OF 2023

స్పందన మరియు ఇతరులు ...వాదులు
మరియు
మున్నూరు ఆదివయ్య మరియు ఇతరులు ...ప్రతివాదులు

శ్రీయుత
1.మల్లమ్మ భర్త బుచ్చయ్య, వృత్తి: గృహిణి, నివాసం: బంజారాహిల్స్, హైదరాబాద్.
2.సుజిత దుండిగల భర్త భూపతి దుండిగల, వయస్సు 38 సం॥లు, వృత్తి : గృహిణి, H.No.8-2-613/75/F/157, రోడ్ నెం 11 ఉదయ నగర్ ఖైరతాబాద్

పైన తెలిపిన వాదులు గౌరవ నీయ సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ కోర్టులో ప్రతివాదుల పైన Suit For Partition And separate Possession దావా సర్వే నేబర్ 66/A, విస్తీర్ణం ఏకరములు 0-13గుంటలు, మరియు సర్వే నేబర్ 66/E1, విస్తీర్ణం ఏకరములు 0-10 గుంటలు, సర్వే నేబర్ 81, విస్తీర్ణం ఏకరములు 0-08 గుంటలు, సర్వే నేటర్ 83/AA, విస్తీర్ణం ఏకరములు 0-02 గుంటలు, సర్వే నేబర్ 146/A6, విస్తీర్ణం ఏకరములు 1-18 గుంటలు, సర్వే నేటర్ 264/AA1, విస్తీర్ణం ఏకరములు 0-22 గుంటలు, సర్వే నేటర్ 308, విస్తీర్ణం ఏకరములు0-14 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఏకరములు 4-05 గుంటలు, సింగపురం గ్రామం. శంకర్పల్లి మండలము రంగా రెడ్డి గల భూమి పై దావా వేసియున్నారు. గౌరవ నీయ కోర్టు ఆర్డర్ ప్రకారం IA.NO.673 OF 2023 తమరి హాజరుకై దావాను 27-01-2025 నాటికి మాచి ఉన్నారు కావున తమరు 27-01-2025 నాడు నాడు ఉదయం 10:30 గంటలకు గౌరవనీయ కోర్టుయందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు లేనిచో కోర్టువారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.

"కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది".

శ్రీ.పి.సంపూర్ణ అనంద్
అడ్వకేట్,
H.No.4-2-879/10/1,
నియర్ గౌతమీ జూనియర్ కాలేజీ, వికారాబాద్ మున్సిపాలిటీ & టౌన్, వికారాబాద్ జిల్లా

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S.NO. 1579 OF 2022

Between:
PentyaNaryana Murthy. .... Plaintiff.
AND
M/S. MILE STONE DEVELPERS and others. ... Defendants
To,
D11. B.Nagaraju S/o Mallaiah, Aged 32 years, Occ: Business,R/o H.No.3-2-156, Huderguda, Attapur,Rajendranagar, Rangareddy District.
D12. Kalva Lalitha Devi W/o Kalva Pratap Reddy, Aged 87 years, Occ: House wife,R/o H.No.12-13-779, Kimtee Colony,Tarnaka, Secunderabad.

NOTICE

Take notice that our client filed the above Suit against you and others for declaration of title and consequential injunction before the Hon'blePrincipal Junior Civil Judge, At: Sangareddy. The above case is posted on 11-02-2025 for your appearance. On that day you may appear before Hon'blePrincipal Junior Civil Judge, At: Sangareddy by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
G. HANMANTH REDDY
ADVOCATE
SANGAREDDY

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SANGAREDDY
I.A.NO. 1416 OF 2022
IN
O.S. NO. 345 OF 2022

Between:
Smt. KysaramAnjamma and another. ...Petitioners/Plaintiffs
AND
KalalBuchamma and others. ...Respondents/Defendants
To
R.9 BairiKumara Swamy S/o. Bairi Krishnamurthy, Aged 57 years, Occ: Business, R/o H.No. 1-8-702/33/8, Padma Colony, Nallakunta, Hyderabad-44, T.S.

NOTICE

Take notice that our clients Smt. KysaramAnjamma and anotherfiled petition against you and others to grant injunction Vide I.A. NO. 1416 of 2022 in O.S. NO. 345 of 2022before the Hon'blePrincipal Senior Civil Judge, At: Sangareddy. The above case is posted on 10-02-2025 for your appearance. On that day you may appear before Hon'blePrincipal Senior Civil Judge, At: Sangareddy by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
J. RAM REDDY ,
M.VINOD KUMAR,
ADVOCATES
SANGAREDDY

IN THE COURT OF THE HON'BLE PRL., JUNIOR CIVIL JUDGE IBRAHIMPATNAM: AT: IBRAHIMPATNAM
O.S.No.113 of 2021

Between: -
Kasoju Chandrakala & others ...Plaintiffs
And
Poloju Narsimha Chary & others ...Defendants
To,
8.Kanugula Sathyanarayana S/o Late Kanugula Narsimha Aged 50 years, Occ. Agril., R/o.Plot No.5-2-340, Gayathri Nagar, Vanasthalipuram, Hyderabad. ...Defendant No.8

Please take notice that the Plaintiffs herein have filed above civil suit for Suit for partition and Separate possession and correction of revenue records against the Defendants vide O.S.No.113 of 2021, against you the Defendant No.8 as cited above and the said case is posted on 10.02.2025 at 10-30 A.M for your appearance either in person or through your Advocate to file your written statement in the matter if any, failing which the matter will be decided as per the record available with the court.

// By order of the Hon`ble court //
Sd/-
P.Guru Prasad
Advocate
H.No.7-749 Ibrahimpatan
Ibrahimpatan Mandal,
R.R.District.
Cell: 93999 09785

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE, SANGA REDDY DISTRICT, AT: SANGA REDDY
I.A.No.750 of 2024
IN
O.S.No.164 of 2023

Between:
JERRIPOTHULA PHANI BHUSHAN RAO ...Petitioner/Plaintiff
AND
M.VENKATESHWARA RAO ...Respondent/Defendant

NOTICE

To
M.VENKATESHWARA RAO, S/o.M.Laxman Rao, age 53 yrs, Occ: Business, R/o.23, C-1 Block, Shikara Apartments, Panjagutta, Hyderabad -500 082, T.G.,

Please take notice that the Petitioner/Plaintiff has filed the above I.A. No. 750/2024 in main suit against the Respondent/Defendant for the relief of TO PASS FINAL DECREE in terms of preliminary decree passed in O.S. No. 164/2023 dated 28-10-2024, before the Hon'ble Court and the case is posted on 05-02-2025 for your appearance if any, hence you are hereby directed to appear before the Hon'ble court on 05-02-2025, at 10.30 a.m. either in person or through Advocate, failing which the matter will be decided in your absence as per law. Hence this Notice

// BY THE ORDER OF THE HON'BLE COURT//
M/s.K.RAJ SHEKAR,
P. SHIVA KUMAR DAS,
HARI PRASAD
Advocate's
Off: 3-3-1017/A, beside Ranga Stores, Qutbiguda, Hyderabad-27,
Cell: 9848453789

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S.NO. 1006OF 2024
BETWEEN:

T.Malleshwari& Ors. ...PLAINTIFFS
AND
The M.R.O, Quthbullapur Mandal & Ors. ...DEFENDANTS
To
ALL CONCERED

The public in general are hereby informed that the Plaintiffs herein i.e., 1)T.Malleshwari 2)T.Veda sudha 3)T.Teja Shilpa have filed the above suit to declare them as legal heirs of Late Sri. Thumalapati Ramalinga Chari The above suit stands posted on 10-02-2025in the court of the Hon'ble Prl. Junior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal. If any body has any objections or any manner of right, they are directed to appear in this court in person or by a pleader duly instructed on the 10th day of February, 2025 at 10.30 O' clock before the above court i.e., Hon'ble Prl. Junior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal and submit your grievances.

// by order of the court //
M/s. G. SHANTI
&ADVOCATES ASSOCIATES
#12-8-83/972/44, Near Kukatpally New Court Complex,
Ambedkar Nagar, Kaithalapur,
Kukatpally, Hyderabad-500 085., Telangana.
DIAL: +91 98496 19000

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE, SANGA REDDY DISTRICT, AT: SANGA REDDY
I.A.No.749 of 2024
in
O.S.No.164 of 2023

Between:
JERRIPOTHULA PHANI BHUSHAN RAO ...Petitioner/Plaintiff
AND
M.VENKATESHWARA RAO ...Respondent/Defendant

NOTICE

To,
M.VENKATESHWARA RAO, S/o. M.Laxman Rao, age 53 yrs, Occ: Business, R/o.23, C-1 Block, Shikara Apartments, Panjagutta, Hyderabad -500 082, T.G.,

Please take notice that the Petitioner/Plaintiff has filed the above I.A.No.749/2024 in main suit against the Respondent/Defendant for the relief of TO APPOINT AN ADVOCATE COMMISSIONER for survey and demarcation of the Suit Schedule Property into two equal parts with metes and bounds with the assistance of official surveyor as per the preliminary decree passed in O.S. No. 164/2023 dated 28-10-2024, before the Hon'ble Court and the case is posted on 05-02-2025 for your appearance if any, hence you are hereby directed to appear before the Hon'ble court on 05-02-2025, at 10.30 a.m. either in person or through Advocate, failing which the matter will be decided in your absence as per law. Hence this Notice

// BY THE ORDER OF THE HON'BLE COURT//
M/s.K.RAJ SHEKAR,
P. SHIVA KUMAR DAS,
HARI PRASAD
Advocate's
Off: 3-3-1017/A, beside Ranga Stores, Qutbiguda, Hyderabad-27,
Cell: 9848453789

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
IA. NO. 953 OF 2022
IN
O.S.NO. 1579 OF 2022

Between:
PentyaNaryana Murthy. .... Petitioner/Plaintiff.
AND
M/S. MILE STONE DEVELPERS & others. ... Respondents/Defendants
To,
R11. B.Nagaraju S/o Mallaiah,Aged 32 years, Occ: Business,R/o H.No.3-2-156, Huderguda, Attapur,Rajendranagar,R.R District.
R12. Kalva Lalitha Devi W/o Kalva Pratap Reddy,Aged 87 years, Occ: House wife,R/o H.No.12-13-779, Kimtee Colony,Tarnaka, Secunderabad.

NOTICE

Take notice that our client filed petition against you and others to grant Ad-interim injunction Vide I.A. NO. 953 of 2022 in O.S. NO. 1579 of 2022before the Hon'blePrincipal Junior Civil Judge, At: Sangareddy. The above case is posted on 11-02-2025 for your appearance. On that day you may appear before Hon'blePrincipal Junior Civil Judge, At: Sangareddy by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
G. HANMANTH REDDY
ADVOCATE
SANGAREDDY

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE : HYDERABAD :: AT CITY CIVIL COURTS HYDERABAD
O.S.No.5463 OF 2024

Between:
Kappalagari Sujatha & others ...Plaintiffs
AND
1.The Tahsildar, Golconda, Golconda Tahsil, Hyderabad.
2.To whom so ever it may concern.Another. ...Defendents

NOTICE

To,
1.The Tahsildar, Golconda, Golconda Tahsil, Hyderabad.
2.To whom so ever it may concern another. ....Defendants

Please take notice that, the above said plaintiff filed the above suit against you for declare the plaintiffs as Legal heirs before the Hon'ble VII Junior civil judge the case O.S.No.5463/2024. The said suit is coming for your appearance on 29-1-2025. The Hon'ble court was pleased to directed the Petitioner for serve the notice by way of publication to Defendants. As per the order of the Hon'ble court Defendants is herby directed to appear in person before. Hence you are hereby informed to appear before the above said court on 29-1-2025 at 10.30 A.M., in person or through your counsel, failing which the matter will be decided in your absence according to law.

SUIT SCHEDULE PROPERTY

All that part and parcel of the Eastern Portion of the House No. 9-1-1/34, admeasuring to an extent of 75.00 Sq.Yards, equivalent to 62.70 Square Meters, which is situated at Hasham Nagar, Langer House, Hyderabad, Telangana and bounded by:-
North : House of Neighbor;
South : Road 20' wide;
East : House of Neighbor;
West : Portion of H.No. 9-1-1/34.

(By order of the Court)
M/s.RAPOLU BHASKAR
Advocate/Hyderabad.
H.No.16-2-740/7,Road No.1,Kalyananagar,
Gadiannaram, Dilsukhnagar
Ph: 8985610363

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT: RAJENDRANAGAR
O.S.NO.10 OF 2025

Between:
1.Telagamalla Kamal Kishore S/o. Telagamalla Shankar, Aged about 25 years Occ: Student, R/o H.No. 8-1-164/339/1, Pragathi Colony, Manjeera Water Tank, Mailardev pally, Rajendranagar Mandal, Ranga Reddy Dist-500005.
2.T Kalpana D/o Telagamalla Shankar, Aged about 24 years Occ: Student, R/o H.No. 8-5-61/2, Mailardevpally, Rajendra Nagar, Ranga Reddy Dist-500005.
3.Telagamalla Arvind Kishore S/o. Telagamalla Shanker, Aged about 22 years Occ: Student, R/o H.No. 8-1-164/339/1, Pragathi Colony, Manjeera Water Tank, Mailardev pally, Rajendranagar Mandal, Ranga Reddy Dist-500005. ...PLAINTIFFS
AND
The Tahsildar, Rajendranagar ...DEFENDANTS
All concerned

NOTICE

The plaintiff herein had filed the above suit for declaration to declare them as legal heirs of late Telagamalla Shanker S/o T. Ramaiah against all concerned (D2). The Hon'ble Court was pleased to order for substitute service for any objections from any body and posted the matter to 06-02-2025. Hence, if any one got any objections are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law. Hence, this notice.

(BY ORDER OF THE COURT)
(B.GAJANAND)
ADVOCATE
Upparpally, Hyderabad
9346666636.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S. NO. 345 OF 2022

Between:
Smt. KysaramAnjamma and another ...Plaintiffs
AND
KalalBuchamma and others ...Defendants
To,
D.9 BairiKumara Swamy S/o. Bairi Krishnamurthy, Aged about 57 years, Occ: Business, R/o H.No. 1-8-702/33/8, Padma Colony, Nallakunta, Hyderabad-44, T.S.

NOTICE

Take notice that our clients Smt. KysaramAnjamma and anotherfiled the above suit for partition and separate possession against you and others before the Hon'blePrincipal Senior Civil Judge, At: Sangareddy. The above case is posted on 10-02-2025 for your appearance. On that day you may appear before Hon'blePrincipal Senior Civil Judge, At: Sangareddy by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
J. RAM REDDY ,
M.VINOD KUMAR,
ADVOCATES
SANGAREDDY

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE :: RANGA REDDY DISTRICT: AT : KUKATPALLY
O.S.NO. 240 OF 2018

Between:
K.Balamma & others ...Plaintiffs
AND
Gadda Krishna & others ...Defendants
To,
1.Veeramachineni Chandrika, W/o.V.Ramji, R/o.48-MIG, Plot No.4, Shaquls Nest, Vijayanagar Colony, Hyd. ...Defendant No.10
2.Bobba Lalitha, W/o.B.Babu Rao R/o. Plot No.101 & 109, Pragathai Nagar,Gajularamaram, Kukatpally R.R.District. ...Defendant No.13
3.P.Raman Rao, S/o. P.B.Kameshwar Rao, R/o.BHEL Colony, Malleshwaram,Bangalore. ...Defendant No.17
4.Naveen Babu Chalasani, S/o. Ch.Ravindra Babu , R/o.Plot No.240, Road No.36, Jubilee Hills, Hyd. ...Defendant No.22
5.V.L.Narsimham, S/o.Late V.L. Narayana, R/o.H.No.1-9-314/3, Flat No.13, Krishna Apartments, Vidhyanagar, Hyd.
6.K.Ganesh Goud, S/o.K.Shankar Goud, R/o.1-64, Khajaguda Village, Serilingampally Mandal, Ranga Reddy District.
7.A.Rameshwar Rao, S/o.Yadaiah R/o.1-7-574/25/7B, Gemini Colony, Musheerabad, Hyd
8.Dr.P.Renuka, W/o.Shivarama Krishna, R/o.Plot No.23, Lakshmi Enclave, Indiranagar, Gachibowli, Serilingampally Mandal, Ranga Reddy District.
9.A.Shivarama Krishna, S/o. Yadaiah, R/o. H.No.2501, Type-V, BHEL Township, R.C.Puram, Sangareddy District.
10.Kommareddy Kishore Kumar Reddy, S/o. K.Inna Reddy, R/o. 3-36, Santhi Nagar,Kothulnaduma Vallabpur, Elkaturthi, Karimnagar District. ...Defendant Nos.25 to 30

Take notice that the Plaintiffs filed the above case for seeking partition and separate possession of their share in respect of land admeasuring Ac.1-00Gts, in Survey.No.86, situated at Gachibowli Village,Serilingampally Mandal, Ranga Reddy District, before the Hon'ble court against you and other defendants. The said case stands posted to 30-01-2025 atb 10.30 am for your appearance either in person or through duly instructed agent before the Hon'ble Court, as otherwise, the Hon'ble Court will proceed with the matter in your absence.

// BY ORDER OF THE COURT //
(S.SRINIVASA RAO)
ADVOCATE.
Plot No.238, Doyens Township, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad - 500019.
Mob : 9848080646

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT: RAJENDRANAGAR
O.S.NO.11 OF 2025

Between:
1.Telagamalla Kamal Kishore S/o. Telagamalla Shankar, Aged about 25 years Occ: Student, R/o H.No. 8-1-164/339/1, Pragathi Colony, Manjeera Water Tank, Mailardevpally, Rajendranagar Mandal, Ranga Reddy Dist-500005.
2.T Kalpana D/o Telagamalla Shankar, Aged about 24 years Occ: Student, R/o H.No. 8-5-61/2, Mailardevpally, Rajendra Nagar, Ranga Reddy Dist-500005.
3.Telagamalla Arvind Kishore S/o. Telagamalla Shanker, Aged about 22 years Occ: Student, R/o H.No. 8-1-164/339/1, Pragathi Colony, Manjeera Water Tank, Mailardevpally, Rajendranagar Mandal, Ranga Reddy Dist-500005. ...PLAINTIFFS
AND
The Tahsildar, Rajendranagar ...DEFENDANTS
All concerned

NOTICE

The plaintiff herein had filed the above suit for declaration to declare them as legal heirs of late Telagamalla Padma W/o Telaga malla Shanker against all concerned (D2). The Hon'ble Court was pleased to order for substitute service for any objections from anybody and posted the matter to 06-02-2025.

Hence, if any one got any objections are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law. Hence, this notice.

(BY ORDER OF THE COURT)
(P.RAJU BABU)
ADVOCATE
Upparpally, Hyderabad
9392466070.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
బుధవారం | జనవరి 22, 2025 | www.navatelangana.com

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆస్పత్రిలో చేరిన మహంకాళి కష్ణకు రూ.57,500, తడకల మంజులకు రూ.60,000, కళ్లెం రవీందర్ గౌడ్‌కు రూ .30,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి నివాసం వద్ద మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా చాలా మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో కష్ణ యాదవ్, నగేష్, మధుసూదన్ , వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలలో యువత రాణించాలి

- కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

క్రీడలలో యువత రాణించాలని కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ అన్నారు. కేపీహెచ్‌బీ కల్చరల్ వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. క్రీడల పట్ల యువకులు, యువతులను ప్రోత్సహిస్తున్న శేరి సతీష్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకష్ణారెడ్డి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు



ఆశాలకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనమివ్వాలి



- తెలంగాణ ఆశావర్కర్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి
- కలెక్టరేట్ ఎదుట ధర్నా, ఏఓకు వినతిపత్రం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశా వర్కర్లకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని తెలంగాణ ఆశావర్కర్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టరేట్ ఏఓ రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేవతి కల్యాణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ భద్రత కల్పిస్తామనీ, ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇస్తామని అనేక సందర్భాల్లో మాట్లాడారనీ, తీరా ధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా తమ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆశా వర్కర్లకు ప్రమోషన్ కల్పిస్తూ ఏఎన్ఎం పోస్టు ఇవ్వాలనీ, ప్రమాదవశాత్తు మరణించిన ఆశాల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలనీ, మట్టి ఖర్చులు రూ.50వేలు ఇవ్వాలనీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇవ్వాలనీ, ఇప్పుడిస్తున్న పారితోషకంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా నాయకులు కె.ఉన్నికష్ణ, ఆశాల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు వాసంతి, కోమలత, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రాజలక్ష్మి, హేమలత, శోభ, రాధ, రేణుక, పల్లవి, మంజుల, విజయ, పుష్ప, పద్మ, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తిచేయాలి

- వాటర్‌వర్క్స్ అధికారులతో ఎమ్మెల్యే కృష్ణారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పైప్ లైన్ పనులకు సంబంధించి జీహెచ్ఎంసీ అధికారులతో సమన్వయ పరుచుకుంటూ పనులు పూర్తి చేయాలని వాటర్ వర్క్స్ అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయంలో వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్ష నిర్వహించారు, ప్రధానంగా గతంలో ప్రారంభించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని. అలాగే నూతన పనులకు సంబంధించి ఇటీవలే జలమండలి ఎండీని కలిసి తెలియజేయడం జరిగిందని, దీనికి సంబంధించి ఏమైనా ఇబ్బందులుంటే, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎక్కడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే అందుబాటులోకి తీసుకొచ్చేటట్టు చూడాలని కోరారు ,ఈ కార్యక్రమంలో జీఎం ప్రభాకర్ ,మెగా ఇంజనీరింగ్ నుంచి అజయ్, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి: కార్పొరేటర్‌లతో సమీక్షలో ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు

ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని కార్పొరేటర్‌లకు ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే నివాస క్యాంప్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో, కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజలకు ఎన్నో ఉపయోగపడే పనులు చేశామని తెలిపారు. అలాగే ప్రస్తుతం ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించే విధంగా కార్పొరేటర్లు, నాయకులు చర్యలు తీసుకోవాలని కోరారు, బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే అండగా నిలుస్తున్నారని, ఆ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇందుకు కార్యకర్తకు ఏ సమస్య ఉన్నా తనకు తెలియపరచాలని సూచించారు. ఇదే సమయంలో నాడు కేసీఆర్ హయాంలో, కూకట్‌పల్లి నియోజకవర్గంలో జరిగిన అభివద్ధిని, నేడు కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న పరిణామాలను, ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. తిరిగి మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ,ఇందుకు నాయకులు, కార్యకర్తలు కూడా కషి చేయాలని కోరారు. కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి,పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దిన్ ,పగుడాల శిరీష బాబూరావు, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు, మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, భిక్షపతి, శాకయ్య., సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



- సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేసి , కనీస వేతనం రూ. 26000 లు అమలు చేయాలని బుధవారం నిర్వహించే జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం జీహెచ్ఎంసీ కార్మికులతో కలిసి సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ వార్డ్ ఆఫీస్ దగ్గర కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలో 100 కార్పొరేషన్ డివిజన్‌లలో 20వేల మంది మున్సిపల్ సిబ్బంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ , ఎస్ఎమ్ఆర్ ఫిక్స్ పై తదితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నా పర్మినెంట్ లేదు, కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వడం లేదని, అనేక మున్సిపల్ కార్పొరేషన్లలో కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించకపోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేకమంది మరణిస్తున్నారని చెప్పారు. అటువంటి వారికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పారిశుధ్య కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, శాశ్వతమైన పనులకు శాశ్వతమైన కార్మికులను నియమించాలని రాజ్యాంగం, సుప్రీంకోర్టు, హైకోర్టు చెబుతున్నప్పటికీ ఏ ఒక్కటి అమలుకు నోచుకోవడం లేదన్నారు. జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికుల పర్మనెంట్, కనీస వేతనం రూ.26 వేలు అమలుకు, ఇల్లు లేని పారిశుధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, దహన సంస్కారాలకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జీహెచ్ఎంసీ సూపర్వైజర్లకు ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలను రూ .35 వేలకు పెంచాలని, పెట్రోల్ అలవెన్సు ఇవ్వాలని, జీహెచ్ఎంసీ పరిధిలో గత మూడు సంవత్సరాల నుంచి వయసు పైబడిన వారు ప్రమాదం జరిగి మరణించిన వారు లాంగ్ ఆ ఫ్సెంట్స్ పెట్టుకున్న వారు సుమారు 3000 మంది కుటుంబ సభ్యులకు పని కల్పించి, సమస్యను తక్షణమే పరిష్కరించాలన్నారు. మహాధర్నాను మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఈ దేవదానం ,సీఐటీయూ మండల నాయకులు పసుల అంజయ్య , మున్సిపల్ కార్మికులు కౌసల్య , రాములమ్మ , పెంటమ్మ , ధనమ్మ , లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు .

ఈసారైనా అందేనా..?

- ఉగాది నుంచి 'రేషన్' సన్నబియ్యం
- మూడు నెలలకోసారి మాట మార్చుతున్న వైనం
- ఇప్పటికే రెండు సార్లు ప్రకటన
- నేటికీ విడుదల కాని మార్గదర్శకాలు



ఫైల్‌ఫోటో

నవతెలంగాణ-సిటీబ్యూరో

రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలకోసారి కొత్త కొత్త ప్రకటనలు చూస్తుండటంతో లబ్దిదారుల్లో ఆమోమయం ఏర్పడుతోంది. అసలు సన్నబియ్యం ఇస్తారా..? ఇవ్వరా..? అనే సందిగ్ధంలో ఉండిపోయారు ప్రజలు. ఇలాంటి ప్రకటనలు ఇప్పటికే రెండు సార్లు ఇచ్చిన ప్రభుత్వం తాజాగా మరోసారి ఉగాది నుంచి రేషన్ సన్నబియ్యం ఇస్తామని సంబంధిత శాఖ మంత్రి చెప్పడం గమనార్హం. ఈ విషయంపై సర్కార్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మార్గదర్శకాలు వెలువడనట్టు సమాచారం.

రెండుసార్లు ప్రకటన

తాము అధికారంలోకి వస్తే పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీనిచ్చింది. ఈ మేరకు డిసెంబర్‌లో అధికారం చేపట్టిన తర్వాత దసరా నుంచి పంపిణీ చేస్తామని ప్రకటన చేశారు కానీ, ఆచరణలో సాధ్యం కాలేదు. ఆ తర్వాత సంక్రాంతి నుంచి పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు సైతం ప్రకటించారు. రెండోసారి కూడా అమలు కాలేదు. ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్టు సంబంధిత శాఖ మంత్రి ప్రకటించడంతో లబ్దిదారులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికి రెండు సార్లు ప్రకటించి అమలు చేయకపోవడంతో మూడోసారి ప్రకటనపై సర్వత్రా ఆందోళన నెలకొంది. ముచ్చటగా మూడోసారైనా పేదలకు సన్న బియ్యానికి నోచుకుంటారో..? లేదో..? వేచి చూడాలి.

మరికొద్ది రోజులు ఆగాల్సిందే

రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పొందేందుకు మరికొద్ది రోజులు ఆగాల్సిందే. జనవరిలో సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించినా ఆచరణ సాధ్యం కాలేదు. ప్రస్తుతం వస్తున్న సన్న ధాన్యం బియ్యంగా చేసినా వాటిని వెంటనే వండితే అన్నం ముద్దగా అవుతుందనీ, అందుకే ఉగాది నాటికి సన్న బియ్యం పంపిణీ పూర్తి స్థాయిలో చేపడతామని గతంలో పౌర సరఫరాలశాఖ కమిషనర్ ప్రకటించారు. దీంతో జనవరిలో సన్న బియ్యం వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది. పైగా ఈ విషయంలో ఇప్పటి వరకు జిల్లాల అధికారులకు ఎలాంటి ఉత్తర్వులు కూడా రాకపోవడంతో ఉగాది వరకు వేచి ఉండాల్సి రావచ్చని అధికారులు కూడా పేర్కొంటున్నారు.

భగ్గుమంటున్న సన్న బియ్యం ధరలు

ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం ధరలు భగ్గుమంటున్నాయి. కిలోకు రూ.50కి పైగా వెచ్చించాల్సి వస్తోంది. వాటి సరఫరా తక్కువగా, వినియోగం ఎక్కువగా ఉండటంతో ధరలు పెరిగిపోయాయి. మరోవైపు ప్రభుత్వం పంపిణీ చేసే దొడ్డు బియ్యాన్ని చాలా కుటుంబాలు తినకుండా అమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కింద సన్న బియ్యం ఇస్తామని ప్రకటించింది. అయితే ఇప్పుడు వచ్చిన ధాన్యం మరాడించి పంపిణీ చేస్తే ఆ బియ్యం వండితే ముద్ద ఆవుతుందనీ, ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందనీ, మూడు నాలుగు నెలలు మాగితే బాగుంటాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అందుకే ఉగాది నుంచి పంపిణీ చేసేలా కసరత్తు చేస్తున్నట్టు సమాచారం.

లబ్దిదారులకు తప్పని నిరాశ

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఆహార భద్రతా కార్డులున్న 5,23,895 మందికి నిరాశ తప్పడం లేదు. ఇన్నాళ్లు దొడ్డు బియ్యం (సాధారణ రకం) తీసుకున్న ప్రజలకు ఇక సన్న బియ్యం వస్తాయనీ, వాటిని ఎంచక్కా తినొచ్చని భావించినా ఇప్పట్లో ఆ ఆశ నెరవేరేలా లేదు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 619 రేషన్ షాపులు ఉండగా, వాటి కింద 17,17,758 యూనిట్లు (కార్డులో పేరు నమోదైన ఒక్కో వ్యక్తిని ఒక్కో యూనిట్) ఉన్నాయి. వీరందరూ సన్నబియ్యం కోసం ఎదురు చూస్తున్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

నవతెలంగాణ - బాలానగర్

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్‌లు డిమాండ్ చేశారు. శ్రీశ్రీ నగర్ సీఐటీయు కార్యాలయం వద్ద వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి పోరాటాల సారథి కష్టజీవుల గొంతుగా సీపీఐ(ఎం) రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నా ప్రజల పక్షాన నికరంగా నిలబడే పోరు కెరటం, కష్టజీవులు పార్టీ సీపీఐ(ఎం) అని చెప్పారు. పార్టీ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదని, కొలువలు రాక నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తున్నదని కూలీలు, అసంఘటిత రంగ కార్మికుల బతుకులు దయనీయంగా ఉన్నాయని, కౌలు రైతులను గుర్తించడానికి ప్రభుత్వం సిద్ధపడటం లేదని తెలిపారు. ఆరు గ్యారెంటీల అనేక వాగ్దానాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది తప్ప, ప్రజల సమస్యలు పరిష్కారం మాత్రం కావడం లేదన్నారు. పేదలు తలదాచుకోవడానికి అల్లాడిపోతుంటే ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసింది సీపీఐ (ఎం) అని, నేటికీ అనేక జిల్లాల్లో పోరాడుతున్నదని చెప్పారు. లగచర్లలో ప్రజల పక్షాన నిలిచి విజయం సాధించిందని గుర్తు చేశారు. గిరిజనులకు వెన్నుదన్నుగా నిలిచిందని, పోడు సాగుకోసం, హక్కుపత్రాల సాధన పోరాటంలో అగ్రభాగాన నిలిచిందని అన్నారు. ఆదివాసుల అటవీ హక్కులకై పోరాటం చేసిందని, కార్మిక హక్కుల రక్షణ కోసం, రైతన్న హామీల అమలు కోసం, ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు, వ్యవసాయ కూలీల, కార్మికుల కనీస వేతన చట్టాల అమలు కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేసి సారథిగా నిలిచిందని సీపీఐ(ఎం) అని అన్నారు. మతోన్మాదంపై నికరంగా పోరు చేస్తూ, లౌకిక ప్రజస్వామ్య భారతం కోసం పాటుపడుతున్నదని కొనియాడారు. మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి. శ్రీను, పి.ధర్మారావు, ఎలీషా, నరసింహ, రాములు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

33 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.17 లక్షల 93 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కషి చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే, ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కషి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డిని త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని, మరింత ఆర్థిక సహాయం పెంచితే పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.నాయకులు సాంబశివరావు, చంద్రిక ప్రసాద్ గౌడ్,కావూరి అనిల్,ఎల్లం నాయుడు, చిరుమూర్తి రాజు, సల్లావుద్దీన్ ,రాము, సాయి తదితరులు పాల్గొన్నారు.

హైదర్ నగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు
- పనుల పరిశీలన

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అబివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు హెూలిస్టిక్ హాస్పిటల్ వద్ద చేపడుతున్న వరద కాలువ పనులు నిమిత్తం జరుగుతున్న పనులను మంగళవారం జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్, జలమండలి , ట్రాఫిక్ అధికారులతో కలసి పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని డిపార్ట్మెంట్లు, ప్రజల సహకారంతో పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పలు కాలనీల లో ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు తమ దష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్య లతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామన్నారు. శాశ్వత పరిష్కారం దిశగా పనులు జరుగుతున్నందున ట్రాఫిక్ మళ్లింపుల దగ్గర క్రమశిక్షణతో అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరిత గతిన చేపట్టాలన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు, పార్క్ వాకర్లు తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్‌లో దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-దుండిగల్

ప్రజా పాలన వార్డు సభ మంగళవారం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని వార్డ్ -1, నుంచి వార్డు -7 వరకు నిర్వహించారు. ఈ వార్డుల నందు ఇందిరమ్మ ఇండ్ల సర్వే లిస్ట్ లను, రేషన్ కార్డు లిస్టులను, రైతు భరోసా లిస్టులను చదివి వినిపించారు. అదేవిధంగా ఇంకా ఎవరైతే అర్హులైన వారి వద్ద నుంచి కూడా కొత్తగా ఇందరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్ దరఖాస్తులు, రైతు భరోసా, మొదలగు దరఖాస్తులను 906 తీసుకున్నారు. ఇదేవిధంగా ఈనెల 24 వరకు మిగిలిన వార్డులలో కూడా సభలు నిర్వహిస్తామని,లబ్ది పొందని వారు ఎవరైనా ఉంటే, కొత్తగా అప్లికేషన్ పెట్టుకోవచ్చు అనిమున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మెన్ బి శ్రీనివాస రెడ్డి వార్డ్ కౌన్సిలర్లు, మేనేజర్ బి లక్ష్మయ్య, రెవిన్యూ ఆఫీసర్ బి ప్రభాకర్, మున్సిపల్ ఇంజినీర్ బి సురేందర్ నాయక్, టీపీఓ బి. సంజన, వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



శిరీష సత్తూర్‌కు సౌత్ ఇండియన్ ఉమెన్ ఇన్స్పిరేషనల్ అవార్డ్

నవతెలంగాణ - కూకట్ పల్లి

ఇష్టంతో చేసే ప్రతి పని కష్టం అనిపించదు, మనతో పాటు మన చుట్టూ ఉన్న నలుగురు కూడా సంతోషంగా ఉండాలి, ఉన్నత చదువులు చదువుకోవాలని అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ అన్నారు. శ్రీ శారద ఎడ్యుకేషనల్ సొసైటీ వారు బిర్లా ప్లానిటోరియంలో నిర్వహించిన సౌత్ ఇండియన్ ఉమెన్ ఇన్స్పిరేషనల్ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అవని స్వచ్ఛంద సంస్థకు గాను వారు అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన చుట్టూ ఉండే నలుగురు కూడా ఎంతో ఎత్తుకు ఎదగాలని, ఎల్లప్పుడూ కోరుకునే మనస్తత్వం తనదని అన్నారు. అందుకోసం అవని స్వచ్ఛంద సంస్థని స్థాపించి, అనుక్షణం సేవలు అందిస్తూ ముందుకు వెళ్తున్నానని, ఈ ప్రయాణంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా బలంగా నిలబడే శక్తిని నాకు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని ఆమె తెలిపారు.



ఎంఎల్ఓ ఆయిల్ బాల్స్‌తో దోమల వ్యాప్తి నివారణ

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌ల

నవతెలంగాణ - కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మచెరువు పరిసర ప్రాంతాల ప్రజలు, జయనగర్ కాలనీ వాసులు, దోమల బెడద సమస్య ఎక్కువగా ఉండటంతో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దష్టికి తీసుకురాగా, కార్పొరేటర్ ఎంటమాలజీ సిబ్బందితో కలిసి, దోమల నివారణకు ఎమ్ఎల్ఓ ఆయిల్ బాల్స్ ను చెరువులో వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఎల్లమ్మచెరువులో గుర్రపు డెక్క పెరిగి, దోమలు విపరీతంగా వ్యాప్తి చెందడంతో డివిజన్‌లో దోమల సమస్య ఎక్కువైందని అన్నారు. దీనికి శాశ్వత పరిష్కారంగా చెరువులోని గుర్రపు డెక్క మొత్తాన్ని తొలగించి చెరువుని శుభ్రం చేసే విషయమై ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ అరేకపూడి గాంధీ, సంబంధిత అధికారుల దష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, ఉమామహేశ్వరరావు, కృష్ణారావు, రాజేష్, పోశెట్టిగౌడ్, శ్రీనివాసరావు, ప్రసాదరావు, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మల్లు స్వరాజ్యం... ఈ పేరు వింటేనే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. తెలుగు రాష్ట్రాలలో పరిచయం అక్కరలేని యోధురాలు. పుట్టింది భూస్వామ్య కుటుంబంలో. వెట్టి బతుకుల వెతలు తీర్చడం కోసం అడవుల్లో, గిరిజన గూడాల్లో బతికింది. అన్న నర్సింహారెడ్డితో కలిసి దొరలను సవాల్ చేసింది. 14 ఏండ్లకే తుపాకీ పట్టి దోపిడీ దారులపై పులిలా తిరగబడింది. మరికొద్ది రోజుల్లో తెలంగాణ సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలు జరగబోతున్న సందర్భంగా ఆ వీరనారి స్ఫూర్తిదాయక జీవిత పరిచయం నేటి మానవిలో...

ఆమె ఓ ధైర్యం.. ఓ పోరాటం

మల్లు స్వరాజ్యం 1930-31 కాలంలో తుంగతుర్తి తాలూకా కరవీరాల కొత్తగూడెంలోని భీమిరెడ్డి రామిరెడ్డి, చొక్కమ్మ దంపతులకు జన్మించారు. అప్పటికే ఆమె బంధువులంతా స్వాతంత్ర పోరాటంలో పాల్గొంటున్నారు. వారి ప్రభావంతో ముఖ్యంగా అన్న నర్సింహారెడ్డి ప్రోత్సాహంతో అత్యంత చిన్న వయసులోనే దోపిడి, పీడనపై పిడికిలి బిగించారు. ఆనాడు ఆడపిల్లలకు చదువుకునే అవకాశం తక్కువ. భూస్వామ్య కుటుంబాల్లోని అమ్మాయిలకు గుర్రపుస్వారీ, ఈత వంటివి నేర్పించేవారు. అలా స్వరాజ్యం కూడా అన్నతో కలిసి నేర్చుకుంది. చదువుకోవాలనే కోరిక ఉన్నా ఆనాటి దొరల, భూస్వాముల ఆగడాలతో సామాన్యులు పడుతున్న ఇబ్బందులు చూసి చలించిపోయింది. వారి బతుకులు బాగు చేయడం కోసం తన జీవితాన్ని అంకితం చేయాలనుకుంది. అన్నతో కలిసి ఆయుధం పట్టి అడవి బాట పట్టింది.

ఆమె జీవితం పేదలకే అంకితం

ఎనిమిదేండ్ల వయసులోనే స్వరాజ్యం తండ్రిని కోల్పోయారు. అప్పటి నుండి చిన్నాన వీరి కుటుంబానికి పెద్దదిక్కు అయ్యారు. తల్లికి తన పిల్లలను బాగా చదివించాలని కోరిక. కానీ స్వరాజ్యం మాత్రం తన జీవితాన్ని పేదలకే అంకితం చేయాలని నిర్ణయించుకున్నారు. ఆనాడు భూస్వామ్య కుటుంబాల్లో సంప్రదాయాలు, సనాతన భావాలు, ఆడపిల్లలపై ఆంక్షలు విపరీతంగా ఉండేవి. బయట అడుగుపెట్టనిచ్చేవారు కాదు. ఒకవేళ వస్తే పరదా ధరించాల్సిందే. అటువంటి పరిస్థితుల్లోనే స్వరాజ్యం అబ్బాయిలతో కలిసి కబడ్డీ ఆడేవారు. బంధువులు ఎవరైనా కోపగిస్తే తప్పేంటని ప్రశ్నించేవారు. అప్పట్లో ఆడపిల్లలకు చిన్నతనంలోనే ముసలివారికి ఇచ్చి పెండ్లి చేసేవారు. అలాంటి ఆడపిల్లల బాధలు చూసి భరించలేక బాల్యవివాహాలకు వ్యతిరేకంగా సంఘం పెట్టి వాటిని అడ్డుకునే ప్రయత్నం చేశారు.

ఆంధ్రమహాసభ పిలుపుతో...



హైదరాబాద్‌లో ఆంధ్రమహాసభ జరుగుతుంటే అన్నతో కలిసి వెళ్లారు. అక్కడ జరిగిన చర్చలు, ఉపన్యాసాలు, దేశ స్వాతంత్రం, చదువు, మహిళలకు ప్రత్యేక హక్కులు, వెట్టి చాకిరి, భూస్వాముల దోపిడి, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడే కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం ఇలా ఎన్నో స్వరాజ్యంను ఉత్సాహపరిచాయి. స్త్రీల పట్ల మమకారం, గౌరవం ఉండాలి. స్త్రీలకు హక్కులు ఉండాలి అనే ఆంధ్రమహాసభ పిలుపు స్వరాజ్యంపై తీవ్రంగా పడింది. అలాగే దేవులపల్లి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, అన్న భీంరెడ్డి ప్రభావం కూడా ఈమెపై ఉంది. ఇంకా మాక్సిమ్ గోర్కి రాసిన అమ్మ నవల ప్రభావం, రష్యా విప్లవ ప్రభావం నాటి పోరాట యోధులపై పడినట్టే ఆమెను కూడా ప్రభావితం చేశాయి.

గొప్ప వ్యూహకర్తగా...

బడి చదువు పెద్దగా లేని ఆమె సోవియెట్ సాహిత్యాన్ని బాగా అధ్యయనం చేసేవారు. ప్రజల బాణీల్లో స్వయంగా పాటలు అల్లేవారు. ఫలితంగా మార్క్సిస్ట్ అవగాహనను స్థానిక పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించగల వ్యూహకర్తగా మారారు. ఏ సమస్యమీదైనా అనర్గళంగా ఉపన్యసించేవారు. 'ఏనాడు కూలివాడల్లో బతకడం మొదలుపెట్టానో అవే నా ఉద్యమ జన్మస్థానాలుగా మారాయి. నా ఉపన్యాసాలకు విషయాన్ని అందించింది, నా పాటలకు బాణీలనిచ్చింది బడుగు జీవితాలే. నా జీవితానికి ఓ చరిత్రను ఇచ్చిందీ వాళ్లే' అనేవారు ఆమె. ఇదే ఆమెను అచ్చమైన ప్రజల మనిషిగా నిలిపింది.

ప్రజాప్రతినిధిగా...

1978లో తుంగతుర్తి నుండి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆమె ప్రజా జీవితం మొత్తం అత్యంత సాదాసీదాగా ఉండేది. ఎవరికి కష్టం వచ్చినా వెంటనే స్పందించేవారు. ఎమ్మెల్యేగా ఉండి కాలినడకన, మోటర్ సైకిల్, బస్సుల్లో నియోజకవర్గమంతా తిరిగేవారు. సమస్యలను బట్టి వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరించేవారు. అవసరమైతే ప్రజలను వెంటబెట్టుకెళ్లి వాటిని పరిష్కరించుకొని వచ్చేవారు. అరవై ఏండ్ల తన ప్రజా జీవితంలో అలుపెరుగక ఉద్యమించారు. ఆమె జీవితం, పోరాటాల చరిత్ర భావితరాలకు ఆదర్శం. తన చివరి దశలోనూ దేశంలో జరుగుతున్న కుల, మత విద్వేషాలను నిరసించారు. ఈ విచ్ఛిన్నకర రాజకీయాలను ప్రజలు ఐక్యతతో తిప్పికొట్టాలని నినదించారు.



నిండైన జీవితం ఆమెది

నిజంగా ఆమె ఒక చైతనం. ఒక ధైర్యం.. ఒక పోరాటం.. ఒక విప్లవం.. ఒక ఉద్యమం. ఆమె జీవితమే ఆదర్శం. తన తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన నిండైన జీవితం. తెలంగాణ సాయుధ పోరాటంలో తన కంటూ ఓ ప్రత్యేక పేజీ లిఖించుకున్నారు. ప్రజాప్రతినిధిగానూ ప్రత్యేకతను చాటుకున్నారు. అలాంటి ధీరవనిత అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ 93 ఏండ్ల వయసులో 2022 మార్చి 19న కన్నుమూశారు. ఆమె ఆశయ బాటలో నడుస్తూ ఆమె చిన్న కొడుకు నాగార్జున రెడ్డి సూర్యాపేట సీపీఎం జిల్లా కార్యదర్శిగా, కోడలు లక్ష్మి ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చూస్తూ పూర్తికాలం కార్యకర్తలుగా పని చేస్తున్నారు. ఆర్థోపెడిక్‌గా ఉన్న మనుమడు డాక్టర్ మల్లు అరుణ్ ఎంవీఎస్‌ఆర్ క్లినిక్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉచిత సేవలు అందిస్తున్నారు.

శ్రమను గౌరవించడం అలవడింది



అమ్మ నుండి కష్టపడేతత్వం, మానవత్వం అలవడ్డాయి. ఈ రెండు విషయాలు అమ్మ నుండి బాగా వంటబట్టాయని చెప్పాలి. తను భూస్వామ్య కుటుంబంలో పుట్టినా కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం పోరాడే మార్గాన్ని ఎంచుకుంది. అదే తత్వాన్ని మాక్కూడా నేర్పించింది. ఎప్పుడూ శ్రమను గౌరవించాలి అని చెప్తుండేది. అందుకే ఇప్పటికీ నేను కష్టంలో ఉన్న వారిని ఏదో ఒక రూపంలో ఆదుకుంటున్నాను. ముఖ్యంగా వైద్యం విషయంలో పేదలకు నాకు చేతనైనంత సాయం చేస్తుంటాను. ఆ తల్లి కడుపున పుట్టడం నాకు గర్వకారణంగా అనిపిస్తుంది. అసూయ, ఈర్ష్య లేకుండా ఇప్పటి వరకు నేను ఈ సమాజంలో నిలబడగలిగానంటే అది అమ్మానాన్న నుండి నేర్చుకున్నవే.

- కరుణ, స్వరాజ్యం కుమార్తె

అన్ని కోణాలలో ఆలోచించేది



నాకు ఊహ తెలిసినప్పటి నుండి అమ్మమ్మ ప్రభావం నాపై చాలా ఉంది. చదువుకునేటప్పుడు సెలవులు వస్తే చాలు అమ్మమ్మ, తాతయ్య దగ్గరకు వెళ్ళిపోయేదాన్ని. వాళ్ళ జీవితాన్ని దగ్గరగా చూసే అవకాశం వచ్చింది. వచ్చిపోయే జనాలు, వాళ్ళ కష్టాలు, అమ్మమ్మ వాళ్లు చెప్పే పరిష్కారాలు వింటూ పెరిగాను. మా ఇంటికి వచ్చినప్పుడు కూడా నన్ను పడుకోబెట్టడానికి బతుకమ్మ పాటలు పాడేది. పోరాట సమయంలో వారి అనుభవాలను మాకు కథలుగా చెప్పేది. నేను టీనేజ్‌కు వచ్చే సమయానికి అమ్మమ్మ ఐద్వాలో యాక్టివ్‌గా పని చేస్తుండేది. చాలా మంది మహిళలు అమ్మమ్మ దగ్గరకు వచ్చేవారు. అప్పుడు అమ్మమ్మలో మరో కోణాన్ని చూశాను. అప్పటి వరకు అమ్మమ్మ అంటే కేవలం మహిళల వైపే ఆలోచిస్తుంది, వాళ్ల కూలీ, వాళ్ల హక్కులు, మద్యపానం కోసం పోరాటం ఇవే చూశాను. అయితే మహిళల కష్టాలు తెలుసుకోవడమే కాకుండా వాళ్ల తప్పేమైనా ఉంటే సరిదిద్దే ప్రయత్నం చేసేది. అంటే ఏదో బ్లయిండ్‌గా అమ్మమ్మ మహిళల పక్షం నిలబడలేదు. అన్ని విధాలుగా ఆలోచించి మాట్లాడేది. మహిళలు చాలా ధైర్యవంతులు, దేన్నైనా పరిష్కరించుకోగలరు అని నమ్మేది. ఆడవాళ్లకు కుటుంబం నుండి వచ్చే సమస్యలు పరిష్కరిస్తే మరింత ధైర్యంగా బతకగలరు అనేది. ఇవన్నీ నాపై ప్రభావం చూపాయి. ఏదైనా సమస్య వస్తే అన్ని కోణాల నుండి ఆలోచించడం, పరిష్కారం వెదకడం అలవాటుగా మారింది. పేదలు బాగుపడాలి, వారి జీవితాల్లో మార్పు రావాలి అని మాతో చెబుతుండేది. అమ్మమ్మ కుటుంబంలో ఒకలా, ప్రజా జీవితంలో ఒకలా లేదు. ప్రజలను ఎలా ప్రభావితం చేసిందో, మమ్మల్ని కూడా అలాగే ప్రభావితం చేసింది. నా పిల్లలపై కూడా అమ్మమ్మ ప్రభావం చాలా ఉంది.

- స్రవంతి, స్వరాజ్యం మనుమరాలు

పోరాటాల స్ఫూర్తిప్రదాత



పెండ్లి చేసుకొని ఆ కుటుంబంలోకి వచ్చే నాటికి నాకు పెద్దగా చదువులేదు. తర్వాతనే చదివించారు. నన్ను వ్యక్తిగతంగా అభివృద్ధి చేయడంలో అత్తమ్మ కృషి చాలా ఉంది. అమ్మ నవల ఇచ్చి చదవమన్నారు. రోజూ ప్రజాశక్తి పత్రిక కచ్చితంగా చదివేలా చూసేవారు. తనే స్వయంగా నా కాలేజీ ఫీజు కట్టేవారు. ప్రతి మహిళా ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడాలని అనేవారు. సాదాసీదాగా బతికేవారు. ఎప్పుడూ జనంలోనే ఉండేవారు. ఏ సమస్య తీసుకున్నా దాన్ని పరిష్కరించే వరకు వదిలేవారు కాదు. ముఖ్యంగా పేదల కోసం అహర్నిశలూ పని చేసేవారు. అది చూసి ఎంతో స్ఫూర్తిపొందాను. అన్ని విషయాల్లో నాకు సహకరించేవారు. నేను రాజకీయాల్లోకి రావాలనుకున్నపుడు అందరూ సపోర్ట్ చేశారు. పిల్లలు చిన్నగా ఉన్నారని పని చేయలేనేమో అంటే అత్తమ్మతో పాటు అప్పటి ఐద్వా నాయకులు ఎంతో ప్రోత్సహించేవారు. అప్పట్లో ఆమె ఉమ్మడి ఆంధ్రాలో ఐద్వా కీలక పాత్ర పోషించేవారు. వెళితే వారం రోజుల వరకు ఇంటికి వచ్చేవారు కాదు. పోరాటాలకు ఓ స్ఫూర్తిప్రదాతగా నాకు కనిపించేవారు. అనేక మందిని తయారు చేసినటువంటి వ్యక్తి ఆమె. ఏమీ తెలియని అమాయక మహిళలను కూడా తిరగబడే విధంగా తీర్చిదిద్ది చైతన్యవంతం చేసిన నాయకురాలు అత్తమ్మ. ఆమె ఆశయ సాధనే మా లక్ష్యం.

- మల్లు లక్ష్మి, స్వరాజ్యం కోడలు.

దలాల్ స్ట్రీట్‌కు ట్రంప్ భయం

(మొదటిపేజీ తరువాయి)

పాయింట్లు లేదా 1.60 శాతం పతనమై 75,838కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 సూచీ 320 పాయింట్లు లేదా 1.37 శాతం కోల్పోయి 23,024 వద్ద ముగిసింది. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ ఒక్క సెషన్లోనే రూ.7.1 లక్షల కోట్లు ఆవిరై.. రూ. 424.11 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. సోమవారం ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పొరుగు దేశాలైన కెనడా, మెక్సికోపై 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. భారత్ సహా ఇతర దేశాలపైనా సుంకాలు విధిస్తామని గతంలో హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారోనన్న ఆందోళనలు భారత మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దేశీయంగా భారత ఆర్థిక వ్యవస్థలో మందగమనం చోటు చేసుకుంటుంది. అనేక అంతర్జాతీయ, జాతీయ ఏజెన్సీలు దేశ జీడీపీ అంచనాలకు వరుసగా కోత పెట్టడం ఇన్వెస్టర్లను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే 2024 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో జీడీపీ 5.4 శాతానికి పరిమితమై.. దాదాపు రెండేండ్ల కనిష్టానికి పడిపోయిన విషయం తెలిసిందే. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల వేళ ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. వినియోగం, జీడీపీ పడిపోతున్న వేళ కేంద్రం ఎలాంటి ప్రకటనలు చేస్తుందనే విషయంపై ఇన్వెస్టర్లు ఆందోళనలో ఉన్నారు. మరోవైపు విదేశీ ఇన్వెస్టర్లు అమెరికా మార్కెట్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాదిలో జనవరి 20 నాటికి రూ.58వేల కోట్ల ఈక్విటీలను విదేశీ సంస్థాగత మదుపర్లు వెనక్కి తీసుకున్నారు. ఇది భారత మార్కెట్లపై ఒత్తిడిని పెంచుతోంది. 2024-25 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కార్పొరేట్ కంపెనీల ఫలితాలు బలహీనంగా చోటు చేసుకుంటున్నాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

మూడు సూచీలు తప్పా..

సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మినహా అన్ని షేర్లు నష్టాల్లో ముగి శాయి. జొమాటో, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. డిసెంబర్‌లో జొమాటో నికర లాభాలు 57 శాతం పతనం కావడంతో.. ఆ కంపెనీ సూచీ 11 శాతం పతనమయ్యింది. బీఎస్ఈలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 2 శాతం చొప్పున పతనమయ్యాయి. అన్ని రంగాలు నష్టాలను చవి చూశా యి. నిఫ్టీలో రియల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీలు అత్యధికంగా 4 శాతం క్షీణించాయి. బ్యాంక్, ఆటో, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు 2 శాతం మేర కోల్పోయాయి.

నిలకడగా పద్మారావు ఆరోగ్యం



స్టంట్ వేసిన వైద్యులు
డెహ్రాడూన్ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న ఎమ్మెల్యే
ఫోన్లో కేటీఆర్ పరామర్శ

నవతెలంగాణ - ఓయూ

తాను సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని బీఆర్ఎస్ సీనియర్ నేత, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ప్రకటించారు. వ్యక్తిగత పనుల నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఆయన ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో ఆయనకు ఛాతీలో స్వల్పంగా నొప్పి రావటం, అది ఇబ్బందికరంగా మారటంతో హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ఆయనకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, స్టంట్ వేసి, డిశ్చార్జి చేశారు. అనంతరం పద్మారావు మంగళవారం తిరిగి హైదరాబాద్‌కు వచ్చేశారు. తాను పూర్తిగా కోలుకున్నాననీ, సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని పేర్కొన్నారు. తన కార్యకలాపాలన్నింటినీ తిరిగి యధాతథంగా కొనసాగిస్తాననీ, అత్యవసర సందర్భాల్లో సీతాఫల్‌మండిలోని తన క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ప్రజలకు సూచించారు. మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... పద్మారావును ఫోన్‌లో పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు. తగినంత విశ్రాంతి తీసుకుని, తిరిగి ప్రజాక్షేత్రం లోకి రావాలంటూ ఆకాంక్షించారు.

పెట్టుబడుల వేట

(మొదటిపేజీ తరువాయి)

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తమిళనాడు, కేరళకు చెందిన మంత్రులు టీఆర్‌బీ రాజా, పీ రాజీవ్‌తో సహా పలు ఇతర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు తరలి వెళ్లారు. కాగా ఈ సదస్సుపై గంపెడాశలు పెట్టుకున్న ఇద్దరు తెలుగు సీఎంలు తమ రాష్ట్రాలను పోటాపోటీగా మార్కెట్ చేసేందుకు సర్వశక్తులను ఒడ్డుతున్నారు.

గతేదాది.....

గతేదాది జనవరి 19 నుంచి 24 వరకు జరిగిన ఫోరం 54వ సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను తెచ్చినట్టు ప్రకటించింది. గతంలో ఎన్నడు లేని విధంగా రికార్డు స్థాయిలో రూ.40,232 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు కుదిరాయి. రూ.12,400 కోట్లు అదాని, రూ.8 వేల కోట్లు గోడీ, జేఎస్‌డబ్ల్యూ రూ. 9 వేల కోట్లు, వెబ్‌వర్క్ 5,200 కోట్లు, గోద్రెజ్ రూ.1.270 కోట్లు, టాటా రూ.1,500 కోట్లు, అరగిస్‌లైఫ్ 2 వేల కోట్లు, బిఎల్ ఆగ్రో రూ.630 కోట్లు, సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ సంస్థ రూ.235.5 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. అయితే అదాని పెట్టుబడిపై నీలినీడలు కమ్ముకున్నాయి. నల్లగొండ జిల్లా రామన్నపేటలో ఆ సంస్థ పెట్టనున్న సిమెంట్ ఫ్యాక్టరీతో పర్యావరణానికి పెద్ద ప్రమాదమని స్థానికుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు పెల్లుబికుతున్నాయి. ఘోడీ కంపెనీ ఇప్పటి వరకు అడుగు ముందుకేయలేదు. జేఎస్‌డబ్ల్యూ రూ. 9 వేల కోట్లు, వెబ్‌వర్క్ 5,200 కోట్ల పెట్టుబడులకు సంబంధించి 2023 దావోస్ సదస్సులోనే అప్పటి సర్కార్ ఒప్పందం కుదుర్చుకుందనే విమర్శలున్నాయి. టాటా, గోద్రెజ్‌లు తమ ప్లాంట్లను నెలకొల్పేందుకు యత్నాలు చేస్తుండగా, మిగతా కంపెనీలు పని ఎప్పుడు మొదలు పెడుతాయి? ఎప్పుడు పూర్తవుతాయి అనేది తెలియాల్సి ఉంది.

బీఆర్‌ఎస్ హయాంలో.....

పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో దావోస్ వరల్డ్ ఎకనామిక్స్ ఫోరంకు అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆరే ప్రాతినిధ్యం వహించారు. 2017 నుంచి 2023 వరకు ఆరు సార్లు ఈ సదస్సులో ఆయన రాష్ట్రం నుంచి పాల్గొన్నారు. 2021లో మాత్రం కొవిడ్ కారణంగా సదస్సును ఆన్‌లైన్‌లో నిర్వహించగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎవరు పాల్గొనలేదు. దావోస్‌లో అత్యధికంగా 2023లో రూ.21 వేల కోట్లు, 2020లో 5 వేల కోట్లు, 2022లో 4,200 కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నారు. మొత్తంగా ఆరేండ్లలో తెలంగాణకు దావోస్ ద్వారా దాదాపు రూ.50 వేల పెట్టుబడుల వచ్చాయని 2014-2023 పేరిట అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన ఇండస్ట్రియల్ గ్రోత్ రిపోర్ట్ వెల్లడించింది. ఇందులో ఎన్ని గ్రౌండ్ అయ్యాయి అనే దానిపై అనేక సందేహాలున్నాయి. అయితే 2023లో తమ హయాంలో జరిగిన రూ.20 వేల కోట్ల పెట్టుబడులను కూడా రేవంత్ సర్కార్ 2024లో తిరిగి ఏంవోయూలు కుదుర్చుకుని తమ ఖాతా వేసుకుందని బీఆర్‌ఎస్ అంటోంది.

పరపతి కోసమే ఎంవోయూలు?

మానవు. కంపెనీల వాస్తవ ఆర్థిక పరిస్థితిని అంచనా వేయకుండా తమ హయాంలో ఇన్ని పెట్టుబడులొచ్చాయని చెప్పుకునేందుకే ప్రభుత్వాలు వాటితో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయనే విమర్శలున్నాయి. షేర్ విలువ పెంచుకోవడం, కొత్త ప్రాజెక్టులు చేపట్టాం.. పెట్టుబడులు పెట్టండని భాగస్వాములను వెతుక్కోవడం, పబ్లిక్ ఇష్యూకు పోవడంతో పాటు బ్యాంకు రుణాలు పొందేందుకు కంపెనీలు పకడ్బందిగానే దావోస్ వేదికను ఉపయోగించుకుంటున్నాయి. గతేడాది తెలంగాణతో ఒప్పందం కుదుర్చుకున్న గోడీ కంపెనీ మొత్తం విలువ రూ.120 కోట్లు మాత్రమే. ఇంత చిన్న మొత్తం విలువ ఉన్న కంపెనీ రూ.8 వేల కోట్ల పెట్టుబడులు ఎలా పెడుతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. చిన్న కంపెనీలతో పాటు అక్కడక్కడా పెద్ద కంపెనీలు కూడా ఇలాంటి జిమ్మిక్కులకు పాల్పడుతున్నాయి. తాజాగా అదాని అమెరికా ఉదంతమే ఇందుకు సాక్ష్యం. ఏకంగా అమెరికా ఆ కంపెనీపై క్రిమినల్ కేసు నమోదు చేసింది. అయితే దావోస్‌లో జరిగే అన్ని ఒప్పందాలు ఇలాంటివి కాకపోయినా, చాలా వరకు షెల్ కంపెనీలు సైతం నిధుల బదలాయింపుల కోసం ఎంవోయూలు కదుర్చుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే పెట్టుబడులు అనేక సందేహాలకు తావిస్తున్నాయి.

13 నెలలైనా పట్టించుకోరా?

(మొదటిపేజీ తరువాయి)

ఆదివాసీల హక్కుల గురించి తెలియదా? అని ప్రశ్నించారు. ఆదివాసీలది కులం కాదని తెగ అని స్పష్టం చేశారు. ఆ తెగలు అన్ని రాష్ట్రాల్లో ఉన్నాయని తెలిపారు. గోదావరి దాటి వస్తే విదేశీయులు అవుతారా? అని ప్రశ్నించారు. ఎస్టీలుగా సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధించడం తగదని హితవు పలికారు. ఈ సమస్యపై ఇప్పటికే మంత్రి సీతక్క ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామనీ, గవర్నర్‌కు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందని చెప్పారు. గత ప్రభుత్వం గుడిసెలను తగులబెడితే తాము అధికారంలోకి వస్తే నెల రోజుల్లో సమస్యలు పరిష్కరి స్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నూతన జాతీయ విద్యావిధానం కారణంగా

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న 300 స్కూళ్లు మూతపడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. 20 మంది విద్యార్థులుంటే బడి ఉండాలంటే గూడాల్లో సాధ్యం కాదనీ, అన్ని స్కూళ్లను తెరవాల్సిందేనని డిమాండ్ చేశారు. జీవో 3ను పునరుద్ధరించాలని కోరారు. గత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్టీ సబ్‌ప్లాన్‌ను పునరుద్ధరించాలన్నారు. ఆదివాసీలు హిందువులు కారని స్పష్టం చేశారు. పీసా చట్టాన్ని అమలు చేయాలన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదివాసీల ఉపాధిని దెబ్బతీస్తున్నదని విమర్శించారు. పోడు రైతులకు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏడాది గడిచినా గిరిజన శాఖకు మంత్రి లేరని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్‌లో తునికాకు సేకరణను నిషేధించారనీ, 10 వేల కల్లాలు బంద్ పెట్టి ఉపాధిని దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల అమలును ఆదివాసీల నుంచే మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలంటే అమాయకులనుకోవద్దనీ, వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర ఆదివాసీలదని అన్నారు. పూసం సచిన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏండ్ల కాలంలో అనేక పార్టీలు ఆదివాసీల కోసం ఎంతో చేసినట్టుగా ప్రచారం చేసుకుంటున్నాయని ఎద్దేవా చేశారు.

ఇప్పటికీ వారికి తాగునీరు, రహదారులు, ఆస్పత్రులు తదితర కనీస సౌకర్యాలు కల్పించలేదని విమర్శించారు. బతకడానికి అడిగితే వారిపై నక్సలైట్లంటూ ముద్ర వేసి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్ హాజరై ఆదివాసీలు న్యాయమైన హక్కుల సాధన కోసం చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించారు. కార్మికులు, రైతులు ఆదివాసీలకు అండగా ఉంటారని తెలిపారు. ఆదివాసీలకు న్యాయం జరిగే వరకు ఆదివాసీలతో సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం కలిసి పోరాటాలు చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్మ పున్నం, రాష్ట్ర సహ కార్యదర్శి కారం పుల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు లంక రాఘవులు, రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి చిరంజీవి, రాష్ట్ర నాయకులు కోట శ్రీనివాస్, కోరెంగ మాలశ్రీ, ఆత్రం తనుష్, పోలం రాజేందర్, తొడసం శంభు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రాల సమర్పణ

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రతినిధి వర్గం, నాయకులు, జిల్లా నాయకులు రాష్ట్ర ప్రజాపాలన అధికారి దివ్య దేవరాజన్‌కు వినతిపత్రాలను అందజేశారు. ధర్నా అనంతరం హైదరాబాద్‌లోని మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్‌లో దివ్య దేవరాజన్‌ను కలిసిన నాయకులు ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఆ వినతిపత్రాలను స్వీకరించిన ఆమె శాఖలవారీగా, జిల్లాల వారీగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అక్కడికక్కడే కొన్ని జిల్లాల కలెక్టర్లు, రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించినట్టు నాయకులు తెలిపారు. మరి కొన్నింటిని సంబంధిత శాఖలకు పంపించినట్టు చెప్పారు.

14 మంది మావోయిస్టులు మృతి



(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. అదే విధంగా ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందిస్తూ నక్సలిజం కొన ఊపిరితో ఉన్నదని అన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో రెండు రాష్ట్రాల పోలీసులతో పాటు కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం (సీఆర్‌పీఎఫ్) కూడా పాల్గొంది. సరిహద్దు ప్రాంతంలోని దట్టమైన అడవిలో నక్సల్స్ కార్యకలాపాలు సాగిస్తున్నారంటూ ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు, సీఆర్‌పీఎఫ్ దళం ఈ నెల 19న గాలింపు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో సోమవారం అడవిని జల్లెడ పడుతున్న భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. వీరి మధ్య సుమారు 36 గంటల పాటు కాల్పులు జరగగా 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. కాగా, ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలకనేతలు మృతి చెందినట్టు ఎస్పీ తెలిపారు. అలాగే ఇద్దరు డీఆర్జీ జవాన్లకు తీవ్ర గాయాలు కావడంతో వారిని ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా రాయపూర్‌కి తరలించారు. ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరగవచ్చునని ఒడిశా నుయపాడ ఎస్పీ రాఘవేంద్ర, గుండాల, ఒడిశా డీఆర్‌జీ నక్సల్స్ ఆపరేషన్ ప్రత్యేక అధికారి అఖిలేశ్వర్ సింహం, కోబ్రా కమాండర్ డీఎస్ కథైత్‌తో పాటు మరికొంత మంది పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారు. కాగా మృతుల్లో కోటి రూపాయల రివార్డు గల కేంద్ర కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాకు చెందిన ఆంధ్ర-ఒడిశా బోర్డర్ కార్యదర్శి రామచంద్రారెడ్డి (60) అలియాస్ చలపతి, అలియాస్ జయరాంతో పాటు తెలంగాణలోని వరంగల్‌కు చెందిన ఒడిశా రాష్ట్ర మావోయిస్టు పార్టీ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు మనోజ్ అలియాస్ బాలకృష్ణ, అలియాస్ బాలన్న ఉన్నారు. ఏపీ సీఎం చంద్రబాబునాయుడుపై గతంలో అలిపిరిలో జరిగిన దాడిలో చలపతి కీలక సూత్రధారి. భారీ ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందిస్తూ 'నక్సలిజాన్ని అంతం చేసే విషయంలో చివరి దశకు చేరుకున్నాం. నక్సలిజానికి మరో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. మావోయిస్టుల విముక్త భారత్ సాధనలో మన భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయి' అని తెలిపారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పోలీసులను ఆయన అభినందిస్తూ 'మావోయిస్టుల విముక్త భారత్‌ను సాధించాలన్న మన సంకల్పం, మన భద్రతా దళాల సంయుక్త చర్యల కారణంగా నక్సలిజం ఇవాళ తుది శ్వాస విడుస్తోంది' అని వ్యాఖ్యానించారు. 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని తుడిచిపెడతామని గత ఏడాది జాతీయ మీడియాతో మాట్లాడుతూ అమిత్ షా చెప్పారు. ఒక్క 2024వ సంవత్సరంలోనే రాష్ట్రంలో 220 మంది మావోయిస్టులను మట్టుపెట్టామని ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ గత నెలలో తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ భద్రతా దళాల సంయుక్త చర్యల్లో 15 మంది మావోయిస్టులు చనిపోయారని పోలీసు వర్గాలు చెప్పాయి.

విద్యుత్ బస్సులకు వ్యతిరేకంగా
24, 25 తేదీల్లో డిమాండ్ బ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ బస్సుల వల్ల ఆర్టీసీ కార్మికులకు జరిగే నష్టాన్ని నివారించాలనే డిమాండ్‌తో ఈనెల 24, 25 తేదీల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని టీజీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్), స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌డబ్ల్యూయూ) పిలుపునిచ్చాయి. పై తేదీల్లో ఆర్టీసీ కార్మికులు డిమాండ్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవ్వాలని కోరాయి. ఈ మేరకు ఆ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు, సయ్యద్ మహమూద్, కే రాజిరెడ్డి మంగళవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రెండు సంఘాలు సంయుక్తంగా నిర్వహించే ఈ నిరసనల్లో రాష్ట్ర, జోనల్, రీజినల్, డిపో కమిటీలన్నీ పాల్గొనాలని కోరారు.

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో..
ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించకుంటే సమ్మె తప్పదు

- ఉద్యోగ భద్రతతో పాటు సమస్యలనూ పరిష్కరించాలి
- నిజామాబాద్, కామారెడ్డిలో ఆశాల పాదయాత్ర

సీఐటీయూ ఆధ్వర్యంలో గర్జించిన ఆశాలు



నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

'ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ.18,000 ఫిక్స్‌డ్ వేతనంగా నిర్ణయించాలి. ప్రమోషన్, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలి. ఎన్నికల సమయంలో ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే సమ్మెకు సిద్ధం' అని ఆశా వర్కర్లు స్పష్టం చేశారు. నిజామాబాద్ నగరంలో బోర్గాం బ్రిడ్జి నుంచి వినాయక్‌నగర్, పులాంగ్ మీదుగా ధర్నా చౌక్ వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాలు పాదయాత్ర చేపట్టారు. అదే విధంగా కామారెడ్డిలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు.

నిజామాబాద్‌లో పాదయాత్రను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడారు. రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18,000 ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వేలాది మంది ఆశాలు హైదరాబాద్ కోఠిలోని కమిషన్ ఆఫీస్ ఎదుట ధర్నా చేపడితే నాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు ఆశా యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చినట్టు గుర్తు చేశారు. డైరెక్టర్ హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించారని తెలిపారు. వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చిందన్నారు. 2024 ఫిబ్రవరి 9న, జులై 30న, డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ కమిషనర్ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చినట్టు గుర్తు చేశారు. ఇతర సమస్యలపైనా ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారని తెలిపారు. హామీల్లో ప్రింటెడ్ రిజిష్టర్స్ ఇచ్చారని, స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. ఇతర సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేదని తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి నేటి వరకు ప్రజాప్రతినిధులకు వినతులు ఇవ్వడంతో పాటు నిరంతరం ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తున్నామని అయినా ప్రభుత్వం స్పందించడం లేదని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీని అమలు చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాదయాత్రకు ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల గంగాధర్, ప్రజానాట్యమండలి సిర్పలింగం, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, మెడికల్ రిప్స్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రాజ్, లక్ష్మీకాంత్ సంపత్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్ మహాపాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు సుకన్య, రేణుక, బాలమణి, రేణుక రమ రాధా విజయ తనుజ వనిత, రేష్మ, లలిత, బాలమణి, భాగ్య, స్వప్న, లావణ్య కవిత, లక్ష్మి, సాహిర, రేవతి, చందన, మోహన్, ఆజాద్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో ఏవోకు వినతి

కామారెడ్డి జిల్లా కేంద్రం నుంచి ఆశా వర్కర్లు పాదయాత్రగా కలెక్టరేట్ వరకు చేరుకున్నారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు జె. రవీందర్, సంఘం జిల్లా అధ్యక్షులు ఇందిర మాట్లాడారు. ఆశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే చేయాలని, కనీస వేతనం రూ.18 ఫిక్స్‌డ్ వేతనంగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజశ్రీ, పల్లవి, మంజుల, విజయ, పుష్ప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ ఏం చేస్తాడో..!

- రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో అనేక చిక్కులు
- నిశితంగా గమనిస్తున్న భారత్



వాషింగ్టన్ : 2020 ఎన్నికలలో జో బైడెన్ చేతిలో పరాజయం పాలైన తర్వాత డొనాల్డ్ ట్రంప్ రాజకీయంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వచ్చింది. అభిశంసన విచారణలు, నేరారోపణలు, శిక్షలు, హత్యా యత్నాలు... ఈ అవమానాలన్నింటినీ భరిస్తూనే ఆయన తిరిగి దేశాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సోమవారం రాత్రి ఓవల్ కార్యాలయంలో రెండోసారి అధ్యక్ష పదవిని చేపట్టారు. అనంతరం రాజకీయ నేతలు, ఆహ్వానితులతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై సతీమణి, ప్రథమ మహిళ మెలనియా ట్రంప్‌తో కలిసి నృత్యం చేశారు. ట్రంప్ మరోసారి శ్వేతసౌధంలో అడుగు పెట్టిన సందర్భాన్ని భారత్ నిశితంగా పరిశీలిస్తోంది. ఎందుకంటే రెండు దేశాల మధ్య నెలకొన్న ద్వైపాక్షిక సంబంధాలలో అనేక చిక్కులు తలెత్తాయి. వాణిజ్యం విషయంలో ట్రంప్ తన కఠిన వైఖరిని కొనసాగించే అవకాశం ఉంది. సుంకాల విధింపు, అమెరికా ఉత్పత్తులను ప్రోత్సహించడం వంటి రక్షణాత్మక విధానాల కారణంగా వాణిజ్య ఒప్పందాలు...ముఖ్యంగా టెక్నాలజీ, ఔషధాల విషయంలో ఇబ్బందులు తలెత్తవచ్చు. అయితే భారత వ్యూహాత్మక ప్రాధాన్యతలకు ట్రంప్ మద్దతు ఇస్తుండడం ఊరట కలిగించే విషయమే. ముఖ్యంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న చైనా ప్రాబల్యాన్ని అడ్డుకోవాలని అమెరికా కోరుకుంటోంది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో భారత్ ప్రాధాన్యతకు అమెరికా బాసటగా నిలుస్తోంది. ట్రంప్ వైఖరి ద్వైపాక్షిక సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని భారత్ కలవరపడుతోంది. దిగుమతులపై సుంకాలు విధిస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. ఇది వివాదాస్పద అంశం కాబోతోంది. ప్రస్తుత అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థలకు ఇది విఘాతం కలిగించబోతోంది. భారత్ వంటి వర్ధమాన దేశాలు ఈ వాణిజ్య వ్యవస్థల పైనే ఎక్కువగా ఆధారపడుతున్నాయి.

ఈడెన్‌లో ధనాధన్

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ధనాధన్ క్రికెట్‌కు రంగం సిద్ధమైంది. టీ20 ఫార్మాట్‌లో అగ్ర జట్లు భారత్, ఇంగ్లాండ్‌లు సమరానికి సై అంటున్నాయి. ప్రపంచ చాంపియన్‌కు సవాల్ విసిరేందుకు ఇంగ్లాండ్ ఎదురు చూస్తుండగా.. రికార్డులు బద్దలు కొట్టేందుకు టీమ్ ఇండియా తహతహ లాడుతోంది. భారత్, ఇంగ్లాండ్ తొలి టీ20 పోరు నేడు.

- భారత్, ఇంగ్లాండ్ తొలి టీ20 నేడు
- రాత్రి 7 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..





నవతెలంగాణ-కోల్‌కత

భారత్, ఇంగ్లాండ్ ఐదు మ్యాచుల టీ20 సిరీస్ నేడు ఈడెన్ గార్డెన్స్‌లో షురూ కానుంది. ఇరు జట్లలోనూ భారీ హిట్టర్లకు కొదవ లేదు. కోల్‌కతలో రాత్రి వేళ మంచు ప్రభావం అధికంగా ఉంటుంది. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో బంతి అందుకునే జట్టుకు ఈడెన్‌లో కఠిన సవాల్ ఎదురు కానుంది. బౌలర్లకు బంతిపై పట్టు చిక్కకపోవటంతో.. బ్యాటర్లు భారీ స్కోర్లపై కన్నేసి బరిలోకి దిగుతున్నారు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ చేసేందుకు మొగ్గు చూపనుంది. ఈడెన్ గార్డెన్స్‌లో భారత్, ఇంగ్లాండ్ ధనాధన్ నేడు.

జోరు కొనసాగేనా

భారత బ్యాటర్లు భీకర జోరు మీదున్నారు. సంజు శాంసన్, తిలక్ వర్మలు శతక ఉత్సాహం కొనసాగించటంపై దృష్టి పెట్టగా.. అభిషేక్ శర్మ తనదైన ఊచకోత ఇన్నింగ్స్ ఆడాలని చూస్తున్నాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య సహా రింకు సింగ్ పరుగుల వేటలో ధనాధన్ ఇన్నింగ్స్ బాకీ పడ్డారు. బ్యాటర్లకు అనుకూలించే సిరీస్‌లో ఈ ముగ్గురు బ్యాటర్లు పరుగుల దాహం తీర్చుకోవాలని భావిస్తున్నారు. మంచు ప్రభావిత మ్యాచ్‌లో స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్‌లు కీలకం కానున్నారు. అర్షదీప్ సింగ్‌తో కలిసి మహ్మద్ షమి పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు.

బజ్‌బాల్ జోష్

ఇంగ్లాండ్ ఇటీవల టెస్టుల్లోనే టీ20 తరహా ఆట ఆడుతోంది. ఇక టీ20ల్లో ఆ జట్టు ఊచకోత ఏ రీతిలో ఉంటుందో ఊహించుకోవచ్చు. బ్యాటింగ్ లైనప్‌లో జోశ్ బట్లర్, జాక్ బెతెల్, లియాం లివింగ్‌స్టోన్, సహా ఫిల్ సాల్ట్, హ్యారీ బ్రూక్ ఉన్నారు. బౌలింగ్ విభాగంలో జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్‌వుడ్, షకిబ్ మహ్మద్ కీలకం. ధనాధన్ ఇన్నింగ్స్‌లకు మారుపేరుగా నిలిచే ఇంగ్లాండ్ బ్యాటర్లు ఈడెన్ గార్డెన్స్‌లో భారత బౌలర్లను ఏ విధంగా ఎదుర్కొంటారో చూడాలి.

తుది జట్లు (అంచనా) :

భారత్ : అభిషేక్ శర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, నితీశ్ కుమార్ రెడ్డి, రింకు సింగ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, మహ్మద్ షమి.

ఇంగ్లాండ్ : జోశ్ బట్లర్ (కెప్టెన్), బెన్ డకెట్, ఫిల్ సాల్ట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెతెల్, లియాం లివింగ్‌స్టోన్, మార్క్‌వుడ్, జోఫ్రా ఆర్చర్, షకిబ్ మహ్మద్, ఆదిల్ రషీద్, అటిక్సన్.

సాత్విక్, చిరాగ్ జోడీ ముందంజ

ఇండోనేషియా మాస్టర్స్ 2025



జకర్తా (ఇండోనేషియా) : భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ ఇండోనేసియా మాస్టర్స్ టోర్నమెంట్‌లో శుభారంభం చేశారు. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో చైనీస్ తైపీ షట్లర్లు చెన్ జి రాయ్, లిన్ యు చె జంటపై వరుస గేముల్లో విజయం సాధించారు. 21-16, 21-15తో అలవోకగా గెలుపొందారు. మహిళల సింగిల్స్‌లో తనీశ క్రాస్టో, అశ్విని పొన్నప్పలు 21-6, 21-4తో థాయ్‌లాండ్ షట్లర్లపై మెరుపు విజయం సాధించారు. మెన్స్ సింగిల్స్ అర్హత రౌండ్‌లో మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ నిరాశపరిచాడు. 7-21, 15-21తో సహచర భారత షట్లర్ ఆయుశ్ శెట్టి చేతిలో పరాజయం పాలయ్యాడు. మహిళల సింగిల్స్ అర్హత రౌండ్‌లో తాన్య హేమంత్ 16-21, 21-17, 21-15తో మూడు గేముల మ్యాచ్‌లో చైనీస్ తైపీ షట్లర్‌పై గెలుపొంది ప్రధాన రౌండ్‌కు అర్హత సాధించింది.

ఆర్చర్ చికితకు జగన్ చేయూత

అక్షర విద్యాసంస్థల నుంచి రూ.10 లక్షల స్కాలర్‌షిప్



హైదరాబాద్: ఆర్చరీ వరల్డ్‌కప్, ఆసియాకప్‌కు ఎంపికైన పెద్దపల్లి యువ ఆర్చర్ టి.చికితరావుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు, అక్షర విద్యాసంస్థల చైర్మన్ అర్శనపల్లి జగన్‌మోహన్ రావు ఆర్థికంగా చేయూత అందించారు. సాధారణ రైతు కుటుంబ నేపథ్యం నుంచి అంతర్జాతీయ స్థాయి ఆర్చర్‌గా ఎదిగిన చికిత.. మెరుగైన శిక్షణకు ప్రోత్సాహం దక్కక ఇబ్బంది పడుతుందని తెలుసుకున్న జగన్ అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అక్షర విద్యా సంస్థల నుంచి చికితకు రూ.10 లక్షల స్పోర్ట్స్ స్కాలర్‌షిప్ ప్రకటించారు. తొలి విడతగా రూ.50 వేల చెక్‌ను అందించగా, ఫిబ్రవరి నుంచి చికిత శిక్షణ నిమిత్తం ప్రతి నెల రూ.15 వేలు ఉపకార వేతనం ఐదేళ్ల పాటు అక్షర విద్యా సంస్థల నుంచి ఇస్తామని జగన్‌మోహన్ రావు వెల్లడించారు.

ప్రతి ఒక్క రూపాయి సమాజ సేవకే..



నారా భువనేశ్వరి, తమన్

'బ్లడ్ డొనేషన్ సొసైటీకి చాలా గొప్ప డొనేషన్. మీరు ఇచ్చే ప్రతిరక్తపు బిందువు చాలా జీవితాలని నిలబెడుతుంది. ఈ గొప్ప కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షోని నిర్వహిస్తున్నాం' అని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో ఫిబ్రవరి15న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షో జరగనుంది.

ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో సంగీత దర్శకుడు తమన్, ఎన్టీఆర్ ట్రస్ట్ సిఈవో రాజేంద్ర కుమార్, ఎన్టీఆర్ ట్రస్ట్ సివోవో గోపి పాల్గొన్నారు.

నారా భువనేశ్వరి మాట్లాడుతూ, 'ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏంటంటే, జెనిటిక్ డిజార్డర్ తలసేమియాతో చాలా మంది పిల్లలు, పెద్దలు బాధపడుతున్నారు. ఈ వ్యాధి ఉన్న వారికి బ్లడ్‌లో హిమోగ్లోబిన్ చాలా తక్కువగా ఉంటుంది. ఊపిరి పీల్చుకోవడానికి కూడా ఇబ్బంది పడుతుంటారు. ఇది తీవ్రంగా వచ్చినప్పుడు రక్త మార్పిడి వెంటనే జరగాలి. దీనికి చాలా రక్తం అవసరం. ఆ రక్తాన్ని అందించే బృహత్తర కార్యక్రమమే ఇది. సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ షోని నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ కుటుంబసమేతంగా వచ్చి ఈ షోలో పాల్గోవాలని కోరుకుంటున్నాను. టికెట్స్ బుక్ మై షోలో అందుబాటులో ఉంటాయి. ఆడియన్స్ ఖర్చు చేసిన ప్రతి ఒక్క రూపాయి తిరిగి సమాజ సేవకే వినియోగిస్తాం' అని తెలిపారు.

స్పాట్‌లోనే రూ.10 వేలు ఇస్తాం..



హీరో సాయిరాం శంకర్ నటించిన మరో విభిన్న కథా చిత్రం 'ఒక పథకం ప్రకారం'.

దర్శకుడు వినోద్ కుమార్ విజయన్ ఈ చిత్రాన్ని తన వినోద్ విహాన్ ఫిల్మ్ బ్యానర్‌తో పాటు గార్లపాటి రమేష్ విహారి సినిమా హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌తో కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఫిబ్రవరి 7న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను తెలిపేందుకు మంగళవారం చిత్ర యూనిట్ మీడియా సమావేశాన్ని నిర్వహించింది.

హీరో సాయిరామ్ శంకర్ మాట్లాడుతూ, 'ఇందులో నాది లాయర్ పాత్ర. పబ్లిక్ ప్రాసిక్యూటర్, క్రిమినల్ లాయర్‌ని. అయితే క్రిమినల్ లాయరా? లేక క్రిమినలా? జరిగిన క్రైమ్‌తో ఈ లాయర్‌కు సంబంధం ఉందా? లేదా? ఇలా ఈ సినిమా క్రైమ్ సస్పెన్స్‌తో ఇంటెన్సిటీ థ్రిల్లింగ్ ఇస్తుంది. దర్శకుడు వినోద్ విజయన్ ప్రొడ్యూస్ చేసిన ఒక సినిమా బెర్లిన్ అవార్డ్‌ను గెలుచుకుంది. 'ఒట్టాల్' అనే ఆ సినిమా నేషనల్ అవార్డును కూడా గెలుచుకుంది. ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. అలాగే 'పట్టుకుంటే పదివేలు.. ఈ సినిమాలో విలన్ ఎవరో కనిపెడితే మీరే హీరో' ఇదే కాంటెస్ట్. మీకు ఒక కూపన్ ఇస్తారు. ఇంటర్వెల్ తర్వాత ఆ కూపన్‌లో విలన్ ఎవరో చెప్పి.. సెకండాఫ్ చూసిన తర్వాత మీరు రాసింది కరెక్ట్ అయితే.. స్పాట్‌లో పదివేలు ఇస్తారు. ఇలా మొత్తం ఒక 50 సెంటర్స్‌లో మేము ఇవ్వబోతున్నాం. ఈ సినిమాపై ఇంత నమ్మకం ఎందుకంటే.. స్క్రీన్‌ప్లే అలా ఉంటుంది. క్లైమాక్స్ వరకు విలన్ ఎవరో కనిపెట్టలేరు. అంత గొప్పగా కథ, స్క్రీన్‌ప్లేతో దర్శకుడు ఈ సినిమాను రెడీ చేశారు' అని అన్నారు.

> ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నాం. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో 300 థియేటర్లకు తగ్గకుండా రిలీజ్ చేస్తున్నాం.
>
> - శ్రీ లక్ష్మీ పిక్చర్స్ బాపిరాజు

'ఒక మంచి మూవీతో ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. అందరూ ఈ సినిమాను చూసి హర్షిస్తారని ఆశిస్తున్నాం' అని నిర్మాత గార్లపాటి రమేష్ చెప్పారు. దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడుతూ, 'అందరూ ఈ సినిమా చూసి బాగా ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నాను. సాయిరామ్ శంకర్ చాలా కొత్తగా కనిపిస్తారు' అని తెలిపారు.



సాయి పల్లవి, నాగచైతన్య

ఆ అంచనాలకు మించి..

నాగ చైతన్య, సాయిపల్లవి జంటగా నటిస్తున్న లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది

దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్లు బ్లాక్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి. ఫస్ట్ సింగిల్ 'బుజ్జి తల్లి' సెన్సేషనల్ హిట్ అయింది. రీసెంట్‌గా రిలీజైన సెకండ్ సింగిల్ 'నమో నమః శివాయ' కూడా సెన్సేషన్ క్రియేట్ చేసింది.

మంగళవారం థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'తండేల్' థర్డ్ సింగిల్ బ్లాక్ బస్టర్ లవ్ సాంగ్ 'హైలెస్సో హైలెస్సా..' ఈనెల 23న రిలీజ్ కానుంది. సముద్ర తీరంలో రగ్డ్ లుక్‌లో లవ్లీ స్మైల్‌తో నిలుచున్న నాగచైతన్య, ఎదురుగా బ్యూటీఫుల్‌గా డ్యాన్స్ చేస్తూ సాయి పల్లవి కనిపించిన సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ అందర్నీ అలరిస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా ఫిబ్రవరి 7న విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

'లవ్‌స్టోరీ' తర్వాత నాగచైతన్య, సాయిపల్లవి కాంబోలో రాబోతున్న ఈ సినిమాపై ఇప్పటికే అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. అలాగే దర్శకుడు చందు మొండేటి 'కార్తికేయ 2' వంటి బ్లాక్‌బస్టర్ సినిమాని ఇచ్చారు. దీంతో ఈసినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. వీటికితోడు ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్లు, పాటలు.. హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. భిన్న ప్రేమకథా చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా కచ్చితంగా అందరి అంచనాలకు మించి ఉంటుందనే దీమాని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ సినిమాలో నాగచైతన్య, సాయిపల్లవి పోషించిన పాత్రల గురించి, వారి నటన గురించి, దర్శకుడు చందు టేకింగ్ గురించి ప్రేక్షకులు కచ్చితంగా మాట్లాడుకుంటారని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: చందూ మొండేటి, సమర్పణ: అల్లు అరవింద్, నిర్మాత: బన్నీ వాసు, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, డీవోపీ: షామ్‌దత్, ఎడిటర్: నవీన్ నూలి, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగాల.

నవచిత్రం

'ఇచ్చుకుందాం బేబీ..'

విశ్వక్‌సేన్ నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'లైలా'. రీసెంట్‌గా రిలీజైన టీజర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది.

ఈ చిత్రంలో విశ్వక్సేన్ అమ్మాయి, అబ్బాయిగా కనిపించనున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు.

'లైలా' ఫస్ట్ సింగిల్ సోనూ మోడల్ వీడియో సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మంగళవారం మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. సెకండ్ సింగిల్ 'ఇచ్చుకుందాం బేబీ' ఈనెల 23న రిలీజ్ కానుంది. లీడ్ పెయిర్ రొమాంటిక్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేసిన సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ చాలా ఎట్రాక్టీవ్‌గా ఉంది. ఆకాంక్ష శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.



ఆకాంక్ష శర్మ, విశ్వక్‌సేన్

మూడేండ్ల తర్వాత హైదరాబాద్‌లో..



సిద్ శ్రీరామ్

ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు సిద్ శ్రీరామ్ హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ నిర్వహించబోతోన్నారు. ఫిబ్రవరి 15న ఈ లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్‌ను మూవ్78 లైవ్ సంస్థ ప్లాన్ చేసింది.

ఈ సందర్భంగా సిద్ శ్రీరామ్ మాట్లాడుతూ, 'గత పదేళ్ళ నుంచి తెలుగు ప్రేక్షకులు ఎంతో ప్రేమను కురిపిస్తూనే ఉన్నారు. నాకు తెలుగులోనే ఎక్కువ మంది అభిమానులున్నారు. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ చేశాను. మళ్లీ ఇప్పుడు చేయబోతున్నాం. ఈ కాన్సర్ట్‌లో నా పాటలతో పాటుగా 80, 90వ దశకంలో వచ్చిన మెలోడీ పాటల్ని కూడా పాడతాను. నేను ప్రస్తుతం తెలుగు నేర్చుకుంటున్నాను. నాకు ఓ ఏడాది టైం ఇవ్వండి, తెలుగులో ఫ్లూయెంట్‌గా మాట్లాడేందుకు ప్రయత్నిస్తాను' అని అన్నారు.

సిద్ శ్రీరామ్‌తో మూడేళ్ల తరువాత మళ్లీ హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ నిర్వహిస్తున్నాం. ఈ కాన్సర్ట్ ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ కోసం, యూత్ కోసం ఏర్పాటు చేస్తున్నాం.నాకు పర్సనల్‌గా నాకు, ఈ జనరేషన్‌కు సిద్ అంటే చాలా ఇష్టం. ఈ ఈవెంట్, లైవ్ కాన్సర్ట్ అద్భుతంగా ఉండబోతోంది. గ్రూపుగా టికెట్లు బుక్ చేసుకుంటే డిస్కౌంట్ కూడా ఉంటుంది' అని నితిన్ కనకరాజ్ అన్నారు.

భిన్న పాయింట్‌తో 'త్రిబాణధారి బార్బరిక్'

డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. భిన్న పాయింట్‌తో ఈ మూవీని మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్ తదితరులు ముఖ్యపాత్రధారులు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేశాయి. అలాగే టీజర్‌లోని విజువల్స్, ఆర్ఆర్, మేకింగ్ స్టాండర్డ్స్ కూడా నెక్ట్స్ లెవెల్లో ఉన్నాయి.

ఇంఫ్యూజన్ బ్యాండ్ ఇచ్చిన మ్యూజిక్-ఆర్ఆర్, కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా వర్క్, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు మేకర్లు ప్లాన్ చేస్తున్నారు.



సత్యరాజ్, సత్యం రాజేష్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

కరూర్ వైశ్యా బ్యాంక్‌కు
రూ.496 కోట్ల లాభాలు



చెన్నయ్ : ప్రయివేటు రంగంలోని కరూర్ వైశ్యా బ్యాంక్ (కెవిబి) 2024-25 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 20.39 శాతం వృద్ధితో రూ.496 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.412 కోట్ల లాభాలు నమోదు చేసింది. తాము మరో త్రైమాసికంలోనూ మెరుగైన, బలమైన ప్రగతిని కనబర్చామని కెవిబి ఎండి, సిఇఒ రమేష్ బాబు బి తెలిపారు. వృద్ధి, లాభాలు, ఆస్తుల నాణ్యత పరంగం మరింత మెరుగు అయ్యామని పేర్కొన్నారు. 2024 డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది మాసాల కాలంలో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.8,482.33 కోట్లకు చేరింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.7,049.21 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి తమ మొత్తం వ్యాపారం రూ.1.81 లక్షల కోట్లను అధిగమించిందనపి రమేష్ బాబు పేర్కొన్నారు. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 75 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 0.83 శాతానికి పరిమితమయి నట్లు ఆ బ్యాంక్ తెలిపింది.

విప్రో 'మై విప్రోవర్స్'
ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు



- మరో ఎనిమిది తెరుస్తాం
- ఆ సంస్థ హెడ్ అనూజ్ ధీర్ వెల్లడి

నవ తెలంగాణ - హైదరాబాద్

ప్రముఖ లైటింగ్ ఉత్పత్తుల కంపెనీ విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ తన తొలి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. 2,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో వినూత్న లైటింగ్ ఉత్పత్తులు సహ సిట్టింగ్ సొల్యూషన్స్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ నూతన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను మంగళవారం ఆ కంపెనీ కమర్షియల్ అండ్ ఇన్స్‌ట్యూషనల్ బిజినెస్ హెడ్ అనూజ్ ధీర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఆర్థిక సంవత్సరంలో దేశంలోని ప్రధాన నగరాల్లో 6-8 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను తెరువనున్నామని చెప్పారు. ఈ రంగం మార్కెట్ విలువ రూ.9,000 కోట్లుగా ఉంటుందని.. ఇందులో తమ సంస్థ11 శాతం వాటాతో రూ.1,000 కోట్ల రెవెన్యూ కలిగి ఉందన్నారు. తమ వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల వాటా 12-15 శాతం వరకు ఉంటుందన్నారు. ఇక్కడి దాదాపు ప్రతీ ఫార్మా కంపెనీ తమ లైటింగ్ ఉత్పత్తులను ఉపయోగిస్తోందన్నారు. ఆరేళ్ల క్రితం అవుట్‌డోర్ లైటింగ్ సెగ్మెంట్‌లోకి వచ్చామని.. తమ అమ్మకాల్లో 15 శాతం వరకు ఈ విభాగం వాటా కలిగి ఉందని.. దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు.

బిఎండబ్ల్యు కొత్త
ఆర్1300 జిఎస్ అడ్వెంచర్



న్యూఢిల్లీ : లగ్జరీ బైకుల తయారీ కంపెనీ బిఎండబ్ల్యు మోటోరాడ్ కొత్తగా బిఎండబ్ల్యు ఆర్ 1300 జిఎస్ అడ్వెంచర్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. దీని ఎక్స్‌షోరూం ప్రారంభ ధరను రూ.20,95,000గా నిర్ణయించినట్లు పేర్కొంది. జూన్ 2025 నుంచి డెలివరీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది.

హైదరాబాద్‌లో హెచ్‌సిఎల్‌టెక్ విస్తరణ

- హైటెక్స్‌లో మరో సెంటర్ ఏర్పాటు

నవ తెలంగాణ - హైదరాబాద్



ప్రముఖ ఐటి సేవల కంపెనీ హెచ్‌సిఎల్‌టెక్ తన గ్లోబల్ డెలివరీ ఫుట్‌ప్రింట్‌లో భాగంగా హైదరాబాద్‌లో కొత్త సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. హైటెక్‌సిటీ ప్రాంతంలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా 5,000 మంది ఉద్యోగులతో క్లౌడ్, కృత్రిమ మేధా (ఎఐ), డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ సొల్యూషన్స్‌లో అంతర్జాతీయ క్లయింట్లకు సేవలు అందించనున్నట్లు ఆ కంపెనీ తెలిపింది. 13.8 బిలియన్ డాలర్ల రెవెన్యూ కలిగిన హెచ్‌సిఎల్‌టెక్ 2007 నుంచి హైదరాబాద్‌లో కార్యకలాపాలను కలిగి ఉంది. నూతన సెంటర్ జోడింపు ద్వారా నగరంలో ఐదు కేంద్రాలకు విస్తరించడంతో పాటుగా 8,500 మంది ఉద్యోగులకు పెంచుకున్నట్లయ్యిందని హెచ్‌సిఎల్‌టెక్ ఎండి, సిఇఒ సి విజయ్ కుమార్ తెలిపారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ నుంచి
కొత్త రూపే క్రెడిట్ కార్డు

ముంబయి : ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ తాజాగా గ్లోబల్ కార్డ్ నెట్‌వర్క్ రూపే భాగస్వామ్యంతో కొత్తగా "ఫస్ట్ ఎర్న్' పేరుతో యుపిఐ ఆధారిత రూపే క్రెడిట్ కార్డును ఆవిష్కరించినట్లు తెలిపింది. దీంతో చేసే యుపిఐ చెల్లింపులపై ఒక్క శాతం వరకు క్యాష్‌బ్యాక్‌ను అందించనున్నట్లు పేర్కొంది. ఈ ఫిక్సుడ్ డిపాజిట్ ఆధారిత కార్డును ఆన్‌లైన్‌లో పొందవచ్చని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఫాస్టాగ్, లాయల్టీ హెడ్ శిరీష్ భండారీ పేర్కొన్నారు. తక్షణమే వర్చ్యువల్‌గా దీన్ని జారీ చేయనున్నట్లు తెలిపారు.

బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌పై చైతన్యం
హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో క్యాంపెయిన్

న్యూఢిల్లీ : బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించేందుకు రహదారి భద్రతా చైతన్య ప్రచారాన్ని చేపట్టినట్లు హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో తెలిపింది. సురక్షితం కాని డ్రైవింగ్ పద్ధతులతో ఎదురయ్యే ప్రమాదాల గురించి అవగాహన పెంచడం, తప్పుడు మార్గాల్లో వెళ్లవద్దని చెబుతూ క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు పేర్కొంది. 2022లో దేశంలో 4.60 లక్షల రోడ్డు ప్రమాదాల్లో 4.40 లక్షల మంది ప్రమాదానికి గురైయ్యారని పేర్కొంది.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు
47,413 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపాధి కూలీలకు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం(ఏటా రూ.12 వేలు) కోసం ఇప్పటి వరకూ 47,413 మంది కూలీలు దరఖాస్తులు చేస్తున్నారు. రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలకు గానూ ఇప్పటి వరకూ 3,410 పంచాయతీల్లో గ్రామసభలు పూర్తయ్యాయి. మొత్తంగా 26.71 శాతం గ్రామసభలు అయిపోయాయి.

ట్రంప్..2.0...20 అబద్ధాలు

లై మీటర్‌లో మొదటి పదవీకాల రికార్డు బద్దలవనుందా..?



వైట్‌హౌస్ : డోనాల్డ్ ట్రంప్ మళ్లీ శ్వేతసౌధంలోకి అడుగుపెట్టడంతో అమెరికన్ మీడియా వాస్తవాలను శోధిస్తోంది. జనవరి 20, 2025న క్యాపిటల్ హిల్ రోటుండాలో ఆయన ప్రమాణ స్వీకారం చేశాక రెండు ప్రసంగాలు చేశారు. రోటుండాలో మొదటి ప్రసంగం చేయగా.. రెండో ప్రసంగాన్ని విముక్తి హాల్‌లో అమెరికా అధ్యక్షుడి హోదాలో తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ రెండింటి మధ్య ఏకంగా 20 అబద్ధాలను ప్రజల ముందుంచారు. దీంతో ట్రంప్ తన మొదటి పదవీకాలంలో కంటే రెండో పదవీకాలంలో లై మీటర్‌లో మెరుగ్గా రాణిస్తారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి ?

వాషింగ్టన్ పోస్ట్ నివేదిక ప్రకారం.. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా తన మొదటి పదవీకాలంలో 30,573 తప్పుడు లేదా తప్పుదారి పట్టించే వాదనలు చేశారు. అమెరికన్ మీడియా సంస్థలు, నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ట్రంప్ ప్రసంగంలో 20 తప్పుడు వాస్తవాలను ప్రస్తావించినట్లు సీఎన్ఎన్ గుర్తించింది.

సీఎన్ఎన్ నివేదిక ప్రకారం.. ఆర్థిక వ్యవస్థ, వలసలు, విదేశాంగ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్ వాహనాలు, 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ట్రంప్ చేసిన కొన్ని వాదనలు తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయి. 2016 నుంచి 2020 వరకు ఆయన మొదటి పదవీకాలానికి అనేక అమెరికన్ మీడియా సంస్థలు లై మీటర్ లేదా ట్రూత్-ఓ-మీటర్‌ను ప్రవేశపెట్టాయి. ట్రంప్ ప్రసంగం చేసినప్పుడల్లా, ఈ మీడియా సంస్థలు ఆయన ఎన్ని తప్పుడు వాస్తవాలను ప్రస్తావించారో లెక్కపెట్టేవి.

ట్రంప్ మొదటి పదవీకాలంలోని మొదటి వంద రోజుల్లో 492 అనుమానాస్పద వాదనలను నమోదు చేసినట్టు వాషింగ్టన్ పోస్ట్ జనవరి 2021లో ఒక నివేదికలో తెలిపింది. అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయన చేసిన రెండు ప్రసంగాల నుంచి బయటపడిన కొన్ని అబద్ధాలేంటో పరిశీలిద్దాం.

1. 'క్యాచ్ అండ్ రిలీజ్' పద్ధతిని అంతం చేస్తానని ట్రంప్ పేర్కొన్నారు.

'పట్టుకుని వదిలేసే' పద్ధతిని అంతం చేయడానికి ఒక కార్యనిర్వాహక ఉత్తర్వు జారీ చేస్తానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. అసోసియేటెడ్ ప్రెస్ నివేదిక ప్రకారం.. 'క్యాచ్ అండ్ రిలీజ్' అనే పదం అమెరికా ప్రభుత్వం రూపొందించిన ఏదైనా నిర్దిష్ట చట్టం లేదా విధానాన్ని సూచించదు. దీని గురించి స్పష్టమైన వివరణ అందుబాటులో లేదు.

2. బైడెన్ పదవీకాలంలో రికార్డు ద్రవ్యోల్బణం యొక్క వాదన

బైడెన్ పరిపాలనలో అమెరికా రికార్డు స్థాయిలో ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొందని, దీనికి ఇంధన ధరలు పెరగడం కారణమని ట్రంప్ పేర్కొన్నారు. ఏపీ నివేదిక ప్రకారం, 2022 వేసవిలో యూఎస్ ద్రవ్యోల్బణం రేటు నాలుగు దశాబ్దాల గరిష్ట స్థాయి 9.1 శాతం వద్ద ఉంది. డిసెంబర్ 2024లో ఇది 2.9 శాతానికి పడిపోయింది. ది గార్డియన్ నివేదిక ప్రకారం.. అమెరికాలో అత్యధిక ద్రవ్యోల్బణ రేటు 1920లో 23.7 శాతం.

4. ఎలక్ట్రిక్ వాహన ఆదేశాన్ని రద్దు చేయాలని పిలుపు

తన పరిపాలన ఎలక్ట్రిక్ వాహనాల ఆదేశాన్ని రద్దు చేస్తుందని ట్రంప్ అన్నారు. అయితే, అలాంటి ఆదేశం లేదు. 2023 ఏప్రిల్‌లో యూఎస్ పర్యావరణ పరిరక్షణ సంస్థ ప్రయాణీకుల వాహనాల నుంచి గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలపై పరిమితిని నిర్ణయించింది. 2032 నాటికి యూఎస్ లో అమ్ముడవుతున్న కొత్త వాహనాల్లో 67 శాతం విద్యుత్ వాహనాలైతే గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలపై ఈ పరిమితిని చేరుకోవచ్చని ఏజెన్సీ తెలిపింది. అయితే, ఈ నియమం వాహన తయారీదారులను ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలకు సహకరించమని బలవంతం చేయదు.

5. 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తన మొదటి ప్రసంగంలో.. 2020 ఎన్నికలు పూర్తిగా రిగ్గింగ్ జరిగాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ట్రంప్ సొంత అటార్నీ జనరల్ సహా ఇతర అధికారులు ఎన్నికల ప్రక్రియను సమీక్షించి.. అది న్యాయమైనదని తేల్చారు. బైడెన్ ఎలక్టోరల్ కాలేజీలో 306 ఓట్లతో గెలుపొందగా, ట్రంప్ 232 ఓట్లతో గెలిచారని, 7 మిలియన్లకు పైగా బ్యాలెట్ పత్రాలతో ఎన్నికల్లో విజయం సాధించారని అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. స్వింగ్ స్టేట్స్‌లో రీకౌంటింగ్ బైడెన్ విజయాన్ని నిర్ధారించింది.

6. చైనాపై సుంకాలను ప్రకటించిన ట్రంప్..

మొదటి పదవీకాలంలో విధించిన సుంకాల ద్వారా చైనా నుంచి వందల బిలియన్ డాలర్లు అమెరికా పొందిందని ట్రంప్ తప్పుగా పేర్కొన్నారు. సీఎన్ఎన్ అతని వాదనను వాస్తవ తనిఖీ చేసింది. సుంకాలను చైనా కాదు. యూఎస్ దిగుమతిదారులే చెల్లించారని పేర్కొంది. చైనాపై ట్రంప్ విధించిన సుంకాల ద్వారా వచ్చే ఆదాయంలో ఎక్కువ భాగాన్ని అమెరికన్ దిగుమతిదారులు చెల్లించారని అనేక అధ్యయనాలు చూపించాయని సీఎన్ఎన్ కూడా నివేదించింది.

7.ఈయూతో అమెరికా వాణిజ్యం దాదాపు చాలా తక్కువ.

ఈయూ కార్లు, వ్యవసాయ ఉత్పత్తులు లేదా అమెరికా నుంచి దాదాపు మరేదైనా దిగుమతి చేసుకోదని ట్రంప్ పేర్కొన్నారు. వాస్తవమేమిటంటే యూరోపియన్ యూనియన్‌లో వాణిజ్య ఆంక్షలు అమలులో ఉన్నాయి, దీనివల్ల అమెరికన్ కంపెనీలు తమ ఉత్పత్తులను యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేయడం కష్టమవుతుంది. ఈ విషయంలో ట్రంప్ ప్రకటన అతిశయోక్తి. దీనికి విరుద్ధంగా, యూఎస్ 2023లో ఈయూలోకి 639 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన వస్తువులు , సేవలను ఎగుమతి చేసింది.

8. ఇతర దేశాల నుంచి అమెరికాలో ఆశ్రయం పొందుతున్న ప్రమాదకరమైన నేరస్థులు

అమెరికాలో ప్రమాదకరమైన నేరస్థులు రక్షించబడుతున్నారని, వీరిలో చాలా మంది జైళ్ల , మానసిక సంస్థల నుంచి వచ్చి అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తారని ట్రంప్ పేర్కొన్నారు. ది గార్డియన్ నివేదించినట్టుగా అనేక యూఎస్ నగరాల్లో వలసదారులు అధికంగా వచ్చారు, కానీ చాలా మంది ప్రజలు చట్టబద్ధంగా, అగ్రరాజ్యంలో ఉండటానికి అనుమతితో వచ్చారు. ఎందుకంటే వారి కేసులు కోర్టులలో విచారణలో ఉన్నాయి.

9. టారిఫ్ కోసం ఎక్స్‌టర్నల్ రెవెన్యూ సర్వీస్‌ను తీసుకురావాలనే ప్రతిపాదన

తన ప్రారంభోపన్యాసంలో ట్రంప్ మాట్లాడుతూ, 'అన్ని సుంకాలు, ఆదాయాలను వసూలు చేయడానికి ఒక బాహ్య రెవెన్యూ సర్వీస్ సృష్టించబడుతుంది. దీని వలన అమెరికా ప్రభుత్వ ఖజానాకు విదేశీ వనరుల నుంచి భారీ మొత్తంలో ఆదాయం వస్తుంది. ఈ సుంకాలకు అమెరికన్ వినియోగదారులు పాక్షికంగా చెల్లిస్తారని ఆర్థికవేత్తలను ఉటంకిస్తూ ఏపీ తెలిపింది. కానీ విదేశీ ఉత్పత్తులు అమెరికన్ వినియోగదారులకు ఖరీదైనవిగా మారకపోతే ఉత్పత్తి పెరుగుదలపై సుంకాలు ఎటువంటి ప్రభావాన్ని చూపవు.

3. పనామా కాలువపై చైనా నియంత్రణ ఉందని ట్రంప్ పేర్కొన్నారు.

పనామా కాలువను అమెరికా తిరిగి స్వాధీనం చేసుకోవాలనే తన కోరికను కూడా అమెరికా అధ్యక్షుడు వ్యక్తం చేశారు. పనామా కాలువను చైనా నిర్వహిస్తోందని, అమెరికా నుంచి అధిక రుసుములు వసూలు చేస్తున్నారని ట్రంప్ చేసిన వాదనలను పనామా కాలువ నిర్వాహకుడు రికార్టే వాస్క్వెజ్ తోసిపుచ్చారు. కాలువ నిర్మాణంలో 38,000 మంది మరణించారని ట్రంప్ పేర్కొన్నారు. పనామా కాలువ నిర్మాణంలో అధికారిక మరణాల సంఖ్య దాదాపు 5,600. వీరిలో ఎక్కువ మంది ఆంటిగ్వా, బార్బడోస్ , జమైకా వంటి కరేబియన్ దీవులకు చెందిన కార్మికులు.పనామా కాలువను చైనా నిర్వహించడం లేదని రికార్టే వాస్క్వెజ్ అన్నారు. కాలువకు ఇరువైపులా ఉన్న ఓడరేవులలో పని చేస్తున్న చైనా కంపెనీలు 1997లో బిడ్డింగ్ ప్రక్రియను గెలుచుకున్న హాంకాంగ్ కన్సార్టియంలో భాగమని కూడా ఆయన అన్నారు. అమెరికన్, తైవాన్ కంపెనీలు కాలువ యొక్క ఇతర భాగాలను నిర్వహిస్తున్నాయని ఆయన అన్నారు. తటస్థ ఒప్పందం కారణంగా పనామా కాలువ అమెరికా జెండా ఉన్న నౌకలకు ఎలా అనుకూలంగా వ్యవహరించలేదో వాస్క్వెజ్ నొక్కి చెప్పారు. ఈ కారణంగా యూఎస్ నుంచి వచ్చే అభ్యర్థనలు నిత్యం తిరస్కరణకు గురవుతున్నాయి. అయితే, పనామా కాలువ అమెరికన్ యుద్ధనౌకలకు అనుకూలంగా వ్యవహరిస్తుంది.

సగటున రోజుకు ఆరు అబద్ధాలు

వాషింగ్టన్ పోస్ట్ నివేదిక ప్రకారం.. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా తన మొదటి పదవీకాలం మొదటి సంవత్సరంలో సగటున రోజుకు 6 తప్పుడు వాదనలు చేశారు. రెండవ సంవత్సరంలో రోజుకు సగటున 16 అబద్ధాలను వాస్తవాలుగా నమ్మించే ప్రయత్నం చేశారు. ఈ సంఖ్య మూడవ సంవత్సరంలో 22కి, నాల్గవ సంవత్సరంలో 39కి చేరుకుంది. ఈ విధంగా చూస్తే, తన రెండవ పదవీకాలం మొదటి రోజే 20 తప్పుడు వాదనలు చేయడం ద్వారా తన పాత రికార్డులను బద్దలు కొడతారన్న చర్చ అంతర్జాతీయ మీడియాల్లో నడుస్తోంది.

ఆర్టీసీ ప్రయివేటీకరణకు
వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో ఆర్టీసీ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించనున్నట్టు రవాణాశాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రయివేటీకరణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రహస్య ఎజెండాతో వెళుతోందని ఆయన ఆరోపించా రు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టే పేరుతో డిపోలను ప్రయివేటీకరిం చేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒలెక్ట్రా అనే సంస్థ ద్వారా 500 ఎలక్ట్రిక్ బస్సులను నడిపామనీ, 600 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ ద్వారా కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఆర్టీసి నష్టాల్లోకి వెళ్లకుండా నివారించామని గుర్తుచేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లును గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెడితే, కాంగ్రెస్ ప్రభుత్వం విలీన ప్రక్రియను పూర్తి చేయడం లేదని విమర్శించారు. డిపోలను ప్రయివేటీకరిస్తూ వరంగల్ డిపోనూ జేబీఎం సంస్థకు అప్పగించిందనీ, అదే విధంగా సూర్యపేట, నల్లగొండ, హైదరాబాద్‌లోని పలు డిపోలను కూడా ప్రయివేటీకరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించిందని ఆరోపించారు. గతంలో తాము ఆర్డర్ చేసిన బస్సులు ప్రవేశ పెట్టడం తప్ప కొత్త బస్సులను కాంగ్రెస్ సర్కారు కొనలేదని స్పష్టం చేశారు. ప్రయివేటు బస్సుల పేరుతో నియామ కాలను నిలిపేశారన్నారు. ఆర్టీసీని పరిరక్షించు కునేందుకు బీ ఆర్ ఎస్ ఎంతకైనా పోరాడుతుందని ప్రకటించారు. బస్సు డిపోలు ప్రయివేటు ఎలక్ట్రిక్ బస్సులతో నిండిపోతే డిపోలు ఆర్టీసీ నియంత్రణ కోల్పోతాయని ఆందోళ న వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో ఆర్టీసీ కి ఎలా లాభాలు వచ్చాయో ప్రభుత్వం చెప్పడం లేదని తప్పుపట్టారు. .ప్రభుత్వ పరంగా డీజిల్ బస్సులు కొనక ప్రయివేటు ఎలక్ట్రిక్ బస్సులు అనుమతించడం ప్రైవేటీకరణలో భాగమేన్నారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క ఆర్టీసీ బస్సుకు ఆరు మంది సిబ్బంది ఉంటారనీ, ప్రయివేటు బస్సులను ఆర్టీసీ ప్రవేశపెడుతుండటం తో ఉద్యోగుల భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీకి చెందిన విలువైన స్థలాలు అమ్మేసేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఆర్టీసీ ప్రయివేటీకరణ యత్నాలను బీఆర్ఎస్ గట్టిగా అడ్డుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ మాజీ చైర్మెన్ సి.రాకేష్ కుమార్ పాల్గొన్నారు.

మహిళా 'పవర్' టార్గెట్ మార్చి 8

- ప్రతిజిల్లాకు రెండు మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు
- నేడో..రేపో మహిళా సంఘాలకు వర్క్ ఆర్డర్లు
- బ్యాంకర్లతో చర్చించిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతిజిల్లాకు రెండు మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి ఒకటెండ్రు రోజుల్లో మహిళా సంఘాలకు వర్క్ ఆర్డర్లు అందే అవకాశముంది. మార్చి 8 నాటికి మహిళా సంఘాలతో సోలార్ పవర్‌ను ఉత్పత్తి చేయించడమే టార్గెట్‌గా రాష్ట్ర సర్కారు అడుగులు వేస్తున్నది. సచివాలయంలో దానికి సంబంధించి పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, ఆర్థిక శాఖ అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిసింది. బుధవారం బ్యాంకర్లతో దానికి సంబంధించి చర్చలు జరిగే అవకాశముంది. లోన్ల ప్రక్రియకు మరింత సమయం పట్టే సూచనలున్నాయి. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన పైలెట్ ప్రాజెక్టు చేపట్టాలనీ, ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

దీంతో పైలెట్ ప్రాజెక్టుగా ప్రతి జిల్లాలో రెండు మెగా వాట్ల చొప్పున 64 మెగావాట్ల ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే సెర్ప్ అధికారులు, డీఆర్‌డీఏలు వీలేజ్ ఆర్గనైజేషన్లను గుర్తించారు. ఒక్కో మెగా వాట్ ఉత్పత్తికి మూడు కోట్ల ఖర్చు కానున్న విషయం విదితమే. దీనిపై బ్యాంకర్లతో ఒప్పందాలు, విధి విధానాలు పూర్తి కావాల్సి ఉంది. మహిళా సంఘాల ద్వారా సోలార్ ఉత్పత్తిలో ఆలస్యం లేకుండా పీఆర్‌ఆర్‌డీ శాఖ చర్యలు చేపట్టింది. 64 మెగావాట్లకు అవసరమైన లోన్లను స్త్రీనిధి సమకూర్చనున్నది. ప్రాజెక్టు వ్యయం మొత్తం రూ.192 కోట్లు కాగా..మహిళా సంఘాల కాంట్రిబ్యూషన్ అందులో 10 శాతం (రూ.30 కోట్లు) ఉండనున్నది. స్త్రీనిధి ద్వారా మిగిలిన రూ.162 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చనున్నది. ఒకటి రెండు రోజుల్లో వర్క్ ఆర్డర్లు ఇచ్చేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాటికి మహిళా పవర్ అందించే టార్గెట్‌తో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నది.

ఇంధన భద్రతే లక్ష్యం

- దానికోసమే క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ :
- వర్క్‌షాప్‌లో ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రానికి ఇంధన భద్రత కల్పించడమే క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ లక్ష్యమని ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా తెలిపారు. భవిష్యత్ విద్యుత్ అవసరాలను తీర్చడం కోసం పక్కా ప్రణాళికతో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటున్నదని వివరించారు. మంగళవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షతన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, భూభారతి చట్టం-2025పై అవగాహన కోసం వర్క్‌షాప్ నిర్వహించారు. దానిలో ఎనర్జీ పాలసీపై సందీప్‌కుమార్ సుల్తానియా, భూభారతి చట్టంపై రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్ మాట్లాడారు. ఆర్‌ఓఎఫ్‌ఆర్ భూముల్లో వ్యవసాయం కోసం గిరిజనులకు తొలి విడతలో 50వేల సోలార్ పంప్‌సెట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో మొత్తం రెండున్నర లక్షల సోలార్ పంపుసెట్ల అవసరం ఉంటుందని అంచనా వేశామన్నారు. పీఎమ్ కుసుమ్ పథకం ద్వారా మహిళా స్వయం సహాయక బృందాలకు సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని టీజీరెడ్కో వైస్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వీ అనీల వివరించారు. గిరిజన సంక్షేమం, అటవీశాఖ, టీజీ రెడ్కో సంయుక్తంగా పనిచేస్తాయని ఆమె తెలిపారు. దీనికి సంబంధించి బడ్జెట్ అనుమతులు ఇవ్వాలని కోరారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రవిగుప్తా, వికాస్‌రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు దానకిషోర్, రిజ్వీ, క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శులు లోకేష్ కుమార్, యోగితా రాణా, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లకు షెల్టర్ హోం

నిర్వహణ కోసం స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ట్రాన్స్ జెండర్ వ్యక్తుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టేట్ షెల్టర్ హోమ్ సంయుక్త నిర్వహణ కోసం స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తులు చేసుకోవాలని వికలాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ వ్యక్తుల సాధికారత శాఖ సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారాలు, ఇతర వివరాలు షషష.షంఎష్.వశ్రీఖఅస్త్రుఖఱ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో పొందుపర్చామన్నారు. సంబంధిత ధృవపత్రాలను జతపరిచి ఈనెల 27వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు ఫోన్ నెం.040-24559048 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

జైబాపు-జైభీమ్-జై సంవిధాన్ సదస్సులో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజ్యాంగం అందరికీ పవిత్రమైనదనీ, దాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నొక్కిచెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షులుగా గాంధీజీ బాధ్యతలు స్వీకరించి వందేండ్లు అయిన తరుణంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన మంగళవారం కర్నాటక రాష్ట్రం బెలగావిలో జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..కాంగ్రెస్ చరిత్రే దేశ చరిత్ర అనీ, సమాజంలోని అన్ని వర్గాల వారికి ప్రాతినిధ్యం లభిస్తుందని గాంధీ చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. గాంధీ బాధ్యతలు తీసుకున్న తర్వాతనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందనీ, ఆ తర్వాతనే రాజ్యాంగం వచ్చిందని చెప్పారు. దేశం ముందుకు పోవడంలో మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్‌ల కృషిని మరువొద్దన్నారు.

సీనియర్ జీహెచ్‌ఎంలను
డిప్యూటీ ఈవోలుగా నియమించాలి

- విద్యాశాఖ కార్యదర్శికి టీఎస్‌జీహెచ్‌ఎంఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో తెలంగాణ ఎడ్యుకేషన్ సర్వీసు రూల్స్, సబార్డినేట్ సర్వీస్ రూల్స్ రాష్ట్రపతి ఉత్తర్వులు-2018 ప్రకారం విద్యాశాఖలో ఖాళీగా ఉన్న ఉప విద్యాధికారి (డిప్యూటీఈవో)లుగా సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు (జీహెచ్‌ఎం)లుగా నియమించాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం (టీఎస్‌జీహెచ్‌ఎంఏ) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాను మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రాజగంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ గిరిధర్‌గౌడ్, కోశాధికారి బీ తుకారాం కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పర్యవేక్షక పోస్టులైన డిప్యూటీఈవో, మండల విద్యాధికారి (ఎంఈవో), డైట్ కాలేజీల్లో బోధనా సిబ్బంది పోస్టులు, ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతులను ఉమ్మడి సీనియార్టీ ప్రాతిపదికన నిర్వహించాలని కోరారు. నూతనంగా ఏర్పాటైన జిల్లాలకు డీఈవో పోస్టులను మంజూరు చేయాలని సూచించారు. సర్వీసు రూల్స్ ఆలస్యమైతే తాత్కాలికంగా ఆయా జిల్లా, డివిజన్‌లలోని డీఈవో, డిప్యూటీఈవోలుగా సీనియర్ జీహెచ్‌ఎంలకు ఇన్‌చార్జీ బాధ్యతలను అప్పగించాలని కోరారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఎస్‌డబ్ల్యూయూ వినతి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యల్ని తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని టీజీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌డబ్ల్యూయూ) ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జీ చిన్నారెడ్డికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి, రవాణాశాఖల మంత్రులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దీనికి చిన్నారెడ్డి సానుకూలంగా స్పందించారు. ఎస్‌డబ్ల్యూయూ ఇచ్చిన వినతిపత్రంలో టీజీఎస్‌ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, అపాయింటెడ్ డే ప్రకటన, కార్మిక సంఘాలపై నిషేధం ఎత్తివేత, వెల్ఫేర్ కమిటీల రద్దు, 2021 వేతన సవరణ, ఉద్యోగ భద్రత, గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణ సహా మొత్తం 12 అంశాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్టీసీ కార్మికులు అనేక ఆశలు పెట్టుకున్నారనీ, దానికి అనుగుణంగా నిర్మాణాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు.

దేశానికే బీజేపీ ప్రమాదకరం

- ఆ పార్టీ మ్యానిఫెస్టో కూడా
- ఉచిత విద్య, వైద్యం, విద్యుత్ ఆపేస్తారు : ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీజేపీ దేశానికే ప్రమాదకరమైన పార్టీ అని, ఆ పార్టీ మ్యానిఫెస్టో కూడా మరింత ప్రమాదకరమైందని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. మంగళవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ రెండు విడతలుగా విడుదల చేసిన సంకల్ప్ పత్ర్ (మ్యానిఫెస్టో) ఇటు ఢిల్లీకి, అటు దేశానికి ప్రమాదకరమని విమర్శించారు. తాము ఉచిత విద్యను అందిస్తుంటే వాళ్లు అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని నిలిపివేస్తారని అన్నారు. నాలుగు రోజుల క్రితం విడుదల చేసిన తొలి సంకల్ప్ పత్ర్‌లో మొహల్లా క్లినిక్‌లు ఆపేస్తామని ప్రకటించారని, బీజేపీకి అధికారం ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను సైతం నిలిపివేస్తారని ధ్వజమెత్తారు. "ఇవాళ విడుదల చేసిన సంకల్ప్ పత్ర్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను ఆపేస్తామని చెప్పారు. అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య ఇస్తామంటున్నారు. బీజేపీ చాలా ప్రమాదకరమైన పార్టీ. ఆ పార్టీకి ఓటు వేస్తే మీ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇక ఢిల్లీలో మీరు జీవనం సాగించలేరు" అని ఢిల్లీ ప్రజలకు కేజ్రీవాల్ హెచ్చరిక చేశారు. తాము 18 లక్షల మంది పేద విద్యార్థులకు ఢిల్లీలో ఉచిత విద్య అందిస్తున్నామని అన్నారు.

కాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం 'సంకల్ప్ పత్ర్-2'ను మంగళవారం బీజేపీ లోక్‌సభ ఎంపీ అనురాగ్ ఠాకూర్ విడుదల చేశారు. ఇందులో ప్రభుత్వ సంస్థల్లో విద్యార్థులకు ఉచిత విద్య, ఆటోరిక్షా డ్రైవర్లు, డొమెస్టిక్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, బీమా పథకం, ఆప్ హయాంలో జరిగిన అవినీతిపై సిట్ ఏర్పాటు చేస్తామంటూ తెలిపారు. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 699 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఓటింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఢిల్లీలో 15 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఆప్ 2015 అసెంబ్లీ ఎన్నికల్లో 67 సీట్లు, 2020 ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 8 సీట్లకే పరిమితమైంది.

జిల్లా ఆస్పత్రిలో రోగి ఆత్మహత్య

- బాత్ రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరేసుకుని..

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ మహిళ బాత్‌రూమ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దామరగిద్ద మండలం కందన్‌పల్లి గ్రామానికి చెందిన నారమ్మ(32) తీవ్ర జ్వరంతో బాధపడుతోంది. సోమవారం సాయంత్రం తన మేనల్లుడు నరేష్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి వచ్చింది. పరీక్షించిన వైద్యులు ఆమెను అడ్మిట్ చేశారు. మంగళవారం ఉదయం బాత్‌రూమ్‌కని వెళ్లిన నారమ్మ చాలాసేపటి వరకు బయటకు రాకపోవడంతో మేనల్లుడు నరేష్ డోర్ కొట్టాడు. అయినా స్పందన లేకపోవడంతో ఆస్పత్రి సిబ్బందికి చెప్పగా వారు డోర్ తీశారు. బాత్‌రూమ్‌లో నారమ్మ ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని కనిపించింది. వెంటనే బయటకు తీసుకొచ్చి పరీక్షించి ఆమె మృతిచెందినట్టు డాక్టర్లు నిర్ధారించారు.అయితే, రాత్రి డ్యూటీలో ఉన్న నర్సులు వైద్య సేవలు అందించే క్రమంలో నారమ్మను దుర్భాషలు ఆడారని, ఆ అవమానం భరించలేక ఆమె ఆత్మహత్య చేసుకున్నట్టు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు పూర్తిస్థాయి విచారణ చేపడతామని టూ టౌన్ పోలీసులు తెలిపారు.

హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ డి అడిక్షన్

- ట్రీట్‌మెంట్ కమ్ రిహాబిలిటేషన్ సెంటర్ పై డీసీఏ దాడులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హన్మకొండ జిల్లా ఏపీహెచ్‌బీ కాలనీ, శ్రీధర్ కాంప్లెక్స్‌లో ఉన్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ డి అడిక్షన్ ట్రీట్ మెంట్ కమ్ రిహాబిలిటేషన్ సెంటర్ పై డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు చేశారు. అవసరమైన డ్రగ్ లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచిన రూ.4.01 లక్షల విలువైన మందులను స్వాధీనం చేసుకున్నట్టు డీసీఏ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్స్ తదితర 40 రకాల మందులున్నట్టు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సిగ్నల్ రావాలంటే గుట్టలు, చెట్లు, ఇండ్లు ఎక్కాల్సిందే

ఏజెన్సీలో బీఎస్ఎన్ఎల్ సేవలు అందేనా..?

- మా గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ వేయండి..
- నేలవంచ గిరిజనుల వేడుకోలు



నవతెలంగాణ-గూడూరు

నెట్‌వర్క్ ఏదైనా 4జీ సేవలు పొందేందుకు వీలుగా కొత్తగా ఇంటర్ సర్కిల్ రోమింగ్ ఫీచర్‌ను ప్రారంభించినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సేవలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉంటాయా అన్న దానిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి ఏజెన్సీ ప్రజలకు 4జీ సేవలు అందించడం కోసం సెల్ టవర్ల నిర్మాణం చేపడుతున్నా బీఎస్ఎన్ఎల్ టవర్లు పూర్తి స్థాయిలో పనిచేయడం లేదు. అడవి ప్రాంతాల్లో జీవనం కొనసాగించే గిరిజనులకు సెల్ సిగ్నల్ కష్టాలు తప్పడం లేదు. గూడూరు మండలంలోని ఊట్ల, మట్టెవాడ గ్రామపంచాయతీ పరిధిలోని కనీసం రహదారిలేని దొరవారి తిమ్మాపురంలో బీఎస్ఎన్ఎల్ టవర్లు నిర్మించినా నేలవంచ గిరిజనులకు నేటికీ సిగ్నల్ కష్టాలు తప్పడం లేదు. గిరిజన ప్రాంతాల్లో సిగ్నల్స్ అందకపోవడంతో ప్రభుత్వపరంగా పలు రకాలైన సేవలు స్తబ్దతగా మారాయి. కొద్ది రోజుల క్రితం దొరవారి తిమ్మాపురం బీఎస్ఎన్ఎల్ టవర్‌కు సిగ్నల్ అందడంతో సంబరపడ్డ గిరిజనులకు కొద్ది రోజుల్లోనే నిరాశ మిగిలింది. సిగ్నల్ పూర్తిగా నిలిచిపోయింది. ఊట్ల గ్రామంలో నిర్మించిన బీఎస్ఎన్ఎల్ టవర్‌కి సిగ్నల్ పాయింట్ అందడం లేదు. దాంతో బీఎస్ఎన్ఎల్ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లారు. అయినా ఎలాంటి పురోగతి లేదు. ముఖ్యంగా కొంగరగిద్ద, నేలవంచ, ఊట్ల, దొరవారి తిమ్మాపురం గ్రామాల్లో సిగ్నల్స్ సమస్య నేటికీ కొనసాగుతుంది. సిగ్నల్ రావాలంటే తప్పనిసరిగా చెట్లు, ఇండ్ల పైకి, సమీపంలోని గుట్టల పైకి రావలసిన పరిస్థితి నెలకొంది. డిజిటల్ భారత్‌గా తీర్చిదిద్దుతామంటున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఏజెన్సీ ప్రాంతాల్లో సెల్ టవర్లను నిర్మించి సేవలందించాలని కోరుతున్నారు.

మాగ్రామంలో బీఎస్ఎన్ఎల్ టవర్ వేయండి : పూనెం సూరయ్య, నేలవంచ గ్రామం

మా నేలవంచ ఏజెన్సీ గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మించండి. మా గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం కూడా ఉంది. ప్రస్తుతం డిజిటల్ భారత్‌గా చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం మా గ్రామానికి తక్షణమే బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మించి ఏజెన్సీ ప్రజలకు సేవలందించాలి.

సిగ్నల్ రావాలంటే గుట్ట లెక్కవలసిందే..! : బానోతు లక్ష్మణ్, నేలవంచ గ్రామం

గుట్టల నడుమ ఉండే మా గ్రామానికి సిగ్నల్ రావాలంటే గుట్ట లెక్కవలసిందే. గ్రామం నుంచి సుమారు కిలోమీటర్ దూరం పైకి వస్తే తప్ప సిగ్నల్ రాదు.

బీఎస్ఎన్ఎల్ సేవలందించేందుకు ప్రయత్నిస్తున్నాం : బి.రవికుమార్, సబ్ డివిజనల్ ఇంజనీర్, బీఎస్ఎన్ఎల్, నర్సంపేట

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో బీఎస్ఎన్ఎల్ టవర్లను నిర్మించాం. కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాల్లో 11 టవర్లు నిర్మించగా 8 టవర్లకు సిగ్నల్స్ అందిస్తున్నాం. గంగారం మండలంలోని కోడిశెల మిట్ట, మడగూడ, గూడూరు మండలంలోని ఊట్ల, దొరవారి తిమ్మాపురం గ్రామాల్లో సిగ్నల్ సమస్య తలెత్తుతుంది. ఈ విషయాన్ని పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్ళాం.

గిరిజన ప్రాంతాలకు బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ అందిస్తా



ఏజెన్సీ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఏజెన్సీలోని గిరిజన ప్రాంతాలన్నింటికీ బీఎస్ఎన్ఎల్ సేవలు విస్తరించేందుకు కృషి చేస్తా. మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాల్లోని నిర్మించినటువంటి బీఎస్ఎన్ఎల్ టవర్లకు సిగ్నల్ అందించేందుకు అధికారులకుతో మాట్లాడి సిగ్నల్ సమస్యను పరిష్కరిస్తా. గూడూరు మండలంలోని దొరవారి తిమ్మాపురం, జూట్ల గ్రామాల్లో నిర్మించిన బీఎస్ఎన్ఎల్ టవర్లకు సిగ్నల్ అందించి, నేలవంచ ఏజెన్సీ గ్రామానికి బీఎస్ఎన్ఎల్ అధికారులతో మాట్లాడి టవర్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తా.

-మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్

కృష్ణా, గోదావరి బోర్డులు పెట్టి అన్యాయం చేసింది కాంగ్రెస్సే

- ముమ్మాటికీ ఇది ప్రజావ్యతిరేక పాలన : మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 లో సెక్షన్ 89 పెట్టి, రాష్ట్రాల బదులు ప్రాజెక్టుల ఆధారంగా నీటి పంపిణీ జరిగేలా చేసిందీ, కృష్ణా, గోదావరి బోర్డును ఏర్పాటు చేసి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందీ కాంగ్రెస్ పార్టీనే అని మాజీ మంత్రి టి.హరీశ్‌రావు విమర్శించారు. ఇది ప్రజాపాలన కాదనీ, ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని పేర్కొన్నారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామసభల ద్వారా సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థమైందా? అని ప్రశ్నించారు. విదేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, పక్కరాష్ట్రాల్లో మంత్రులు బిజీగా ఉంటే రాష్ట్ర ప్రజలను ఎవరు పట్టించుకోవాలి? అని నిలదీశారు. పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల ముందు హామీలిస్తం, అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అర్హులైన అందరికీ ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దగాను ప్రజలు గ్రహించారని పేర్కొన్నారు. ప్రశ్నించేవారిపైనా, ప్రతిపక్ష నేతలపైనా అక్రమ కేసులు బనాయించడం దారుణమని తెలిపారు. అర్హులందరికీ అన్ని పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల వాటాపై సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెబుతున్నది పచ్చి అబద్ధమని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శినే తేల్చేశారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకున్న 34-66 శాతం ఒకే సంవత్సరానికి అనీ, క్యాచ్మెంట్ ఏరియా ప్రకారం తెలంగాణ కు 71శాతం నీటి కేటాయింపులు జరగాలని కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా ట్రిబ్యునల్ ను కోరిందని స్పష్టం చేయడం విమర్శలు చేస్తున్న వారి నోళ్ళు మూయించే సమాధానమని పేర్కొన్నారు. నీటి వాటాలు తేల్చేంత వరకు 50-50 కేటాయించాలని 2015న తెలంగాణ ప్రభుత్వం కోరినట్టు కృష్ణా బోర్డు ముందు తేల్చడం వంటి అంశాలు దాచేస్తే దాగని సత్యాలని తెలిపారు.

నేటినుంచి జేఈఈ మెయిన్

- 30 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహణ
- తెలుగు రాష్ట్రాల నుంచి 1.50 లక్షల మంది దరఖాస్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీల్లో ప్రవేశం, ఐఐటీల్లో బీటెక్ ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక కోసం నిర్వహించే జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. దేశవ్యాప్తంగా ఈ పరీక్షలు ఆన్‌లైన్‌లో ఈనెల 30 వరకు జరుగుతాయి. బుధవారంతోపాటు ఈనెల 23, 24, 28, 29 తేదీల్లో ఎన్ఐటీల్లో బీటెక్ సీట్ల భర్తీ కోసం పేపర్-1 నిర్వహిస్తారు. చివరి రోజు ఈనెల 30న బీఆర్క్, బీ ప్లానింగ్ సీట్ల భర్తీ కోసం పేపర్-2 జరుగుతుంది. దేశవ్యాప్తంగా జేఈఈ మెయిన్ రెండు పేపర్లకు కలిపి 12 లక్షల మందికిపైగా దరఖాస్తు చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు లక్షన్నర మంది దరఖాస్తు చేసినట్టు సమాచారం. ప్రతిరోజూ ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి విడత, మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు రెండో విడత పరీక్షలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహిస్తుంది.

ఆన్‌లైన్ పరీక్షలు కావడంతో రెండు రాష్ట్రాల్లోని అన్ని నగరాలతోపాటు పలు పట్టణాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఏప్రిల్‌లో రెండో విడత జేఈఈ మెయిన్ పరీక్షలు జరుగుతాయి. రెండింటిలో వచ్చిన ఉత్తమ స్కోర్ ఆధారంగా అభ్యర్థులకు ర్యాంకులను కేటాయిస్తారు. జేఈఈ మెయిన్‌లో కనీస మార్కులు సాధించిన 2.50 లక్షల మంది మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అవకాశం కల్పిస్తారు. జేఈఈ మెయిన్ ర్యాంకులతో ఎన్ఐటీలు, అడ్వాన్స్‌డ్ ర్యాంకులతో ఐఐటీల్లో సీట్లు పొందుతారు.

వామనరావు దంపతుల హత్య కేసు
విచారణ వాయిదా

నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో సంచలనం స ృష్టించిన న్యాయవాద దంపతులు గట్టు వామనరావు, నాగమణి హత్య కేసును బీఆర్ఎస్ నేత మధుకర్ రావు ప్రభావితంగా వ్యవహరించారని వామన రావు తండ్రి తరపు న్యాయవాది సర్వోన్నత న్యాయస్థానం ద ృష్టికి తీసుకెళ్లారు. అప్పుడు అధికార పార్టీ బీఆర్ఎస్ కు సంబంధించిన వ్యక్తి అయినందున ఆయనను పోలీసులు విచారించలేదన్నారు. చార్జిషీట్, ఎఫ్ ఐఆర్ లో మధుకర్ పేరు పొందుపరలేదని ఆరోపించారు. అందువల్ల ఆనాటి ప్రభుత్వంలో పోలీసులపై దర్యాప్తు పై నమ్మకం లేక సీబీఐ విచారణ కోరినట్లు బెంచ్ కు నివేదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకోన్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కేసును సీబీఐ కి అప్పగించాలన్న అంశంపై తమ అభిప్రాయం తెలపాలని రాష్ట్ర ప్రభుత్వానికి స ఆదేశించింది. 2021 ఫిబ్రవరి 17న పెద్దపల్లి జిల్లారామగిరి మండలం కలవచర్లలో కారులో వెళ్తున్న లాయర్ వామనరావు, ఆయన సతీమణి నాగమణి నడిరోడ్డుపై కిరాతంగా దుండగులు హత్య చేశారు.

వామనరావు దంపతుల హత్యపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలంటూ వామన రావు తండ్రి గట్టు కిషన్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ సుందరేశ్, జస్టిస్ రాజేశ్ బిందల్ తో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపిస్తూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియాపై న్యాయవాది వామనరావు, నాగమణిలు పోరాడారన్నారు. ఈ నేపథ్యంలో కోర్టు వెళ్లే దారిలో రోడ్డు పై కొడవళ్లతో ఆ దంపతులను హత మార్చారని కోర్టు ద ృష్టికి తీసుకెళ్లారు. వామనరావు తన మరణ వాంగ్మూలంలో కూడా పలువురి పేర్లను చెప్పారన్నారు. అయితే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసులు దాఖలు చేసిన చార్జిషీట్, ఎఫ్ ఐఆర్ లో ప్రాథమికంగా ఈ హత్యలో పాల్గొన్న నిందితుల పేర్లను పొందుపరచలేదన్నారు. దర్యాప్తు కూడా సరిగా జరలేదని ఆరోపించారు. ఈ పరిణామాల కారణంగా రాష్ట్ర పోలీసులు, ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లి ఈ కేసు దర్యాప్తును సీబీఐ బదిలీ చేయాలని కోరుతు సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు వెల్లడించారు. గత విచారణ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీబీఐ దర్యాప్తునకు సానుకూలంగా నిర్ణయాన్ని ప్రకటించాయని చెప్పారు. ఈ అంశాన్ని చివరి ఆర్డర్ లోనూ పొందుపరిచారని ధర్మాసనం ద ష్టికి తీసుకెళ్లారు. విధుల్లో ఈ హత్య జరిగిందని, నిందితుడి పేరుతో పాటు ఇతర అంశాలను సీడీలో సమర్పించినట్లు చెప్పారు. పిటిషన్ వాదనలపై ధర్మాసనం జోక్యం చేసుకొని, పోలీసుల తీరుపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నందున, తదుపరి దర్యాప్తుకు సానుకూలంగా ఉన్నారా? అని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. మధ్యలో నిందితుల తరపు సీనియర్ న్యాయవాది బసంత్, నాగముత్తులు వాదనలు కొనసాగించారు.

రిపబ్లిక్ డే పరేడ్‌లో 31 శకటాలు

- ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంతో
- గణతంత్ర వేడుకలకు 10 వేల మంది

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జనవరి 26న దేశ 76వ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంతో హాజరువుతున్నారు. ఇండియా కీలక విధానమైన 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'లో కీలక భాగస్వామిగా ఇండోనేషియా ఉంది. 2024 అక్టోబర్‌లో దేశాధ్యక్షుడుగా ప్రభోవో బాధ్యతలు చేపట్టిన తరువాత భారత్‌లో పర్యటించనుండటం ఇదే ప్రథమం. ఇండోనేషియాకు చెందిన 190 మంది సభ్యుల బ్యాండ్ కంటింజెంట్ కూడా భారత త్రివిధ దళాలతో కలిసి కర్తవ్య పథ్‌లో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొననుంది. రిపబ్లిక్ డే వేడుకల్లో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు/డిపార్ట్‌మెంట్లకు చెందిన 31 శకటాలు పాల్గొంటాయి. జాతీయగీతాలాపన తరువాత దేశ రాజ్యాంగ 75వ వార్షిక అధికారిక లోగోతో పాటు బెలూన్లను విడుదల చేస్తారు. తొలుత ప్రధాని మోడీ యుద్ధ వీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తారు. సెరిమోనియల్ బగ్గీలో కర్తవ్యపథ్‌కు రాష్ట్రపతి చేరుకోని గౌరవ వందనం స్వీకరిస్తారు. సాయుధ బలగాలు, పారా మిలటరీ బలగాలు, ఆగ్జిలరీ సివిల్ ఫోర్సెస్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్లతో మార్చ్‌ఫాస్ట్ జరుపుతాయి. ముఖ్య అతిథులుగా వివిధ రంగాలకు చెందిన సుమారు 10,000 మంది ఈ వేడుకల్లో పాల్గొంటారు. సర్పంచ్‌లు, ప్రకృతి వైపరీత్య నిరోధక వర్కర్లు, హ్యాండ్‌లూమ్ కళాకారులు, పారాలింపిక్ కంటింజెంట్, గిరిజన లబ్దిదారులు తదితరులను ఈ వేడుకకు ఆహ్వానించారు. స్వర్ణ భారత్ నిర్మాతలుగా సమాజానికి విశేష సేవలందిస్తున్న వారిని అతిథులుగా ఎంపిక చేశారు. 'స్వర్ణ భారత్: విరసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. 75 ఏండ్ల రాజ్యాంగానికి సంబంధించిన రెండు ప్రత్యేక శకటాలు కూడా ప్రదర్శనలో పాల్గొంటాయి. జనవరి 26న ఉదయం 10.30 గంటలకు రిపబ్లిక్ డే పరేడ్ మొదలవుతుంది.సాంస్క ృతిక కార్యక్రమాల్లో భాగంగా వివిధ 45 నృత్యరీతులను 5,000 మందికి పైగా కళాకారులు ప్రదర్శిస్తారు. జనవరి 26 నుచి 31 వరకూ భారత్ పర్వ్ ఫెస్టివల్ నిర్వహణ ఉంటుంది. జనవరి 29న విజయ్ చౌక్‌లో బీటింగ్ రిట్రీట్‌తో రిపబ్లిక్ డే వేడుకలు ముగుస్తాయి.

త్వరలో కనీస వేతనాల పెంపు ప్రకటన

- రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మెన్ జనక్ ప్రసాద్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

త్వరలో కనీస వేతనాల పెంపును ప్రకటిస్తామని రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మెన్ జనక్ ప్రసాద్ ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లోని కార్మిక శాఖ కమిషనరేట్‌లో కనీస వేతనాల సలహా మండలి రెండో బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ..మెరుగైన జీవన ప్రమాణాలతో కూడిన జీవితాన్ని గడిపేలా త్వరలో కార్మికులకు ఆమోదయోగ్యమైన వేతన పెంపును నిర్ణయిస్తామని ఆయన చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో చర్చించి వారి ఆమోదంతో తుది నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. కోటి 25 లక్షల మంది కార్మికుల సంక్షేమం కోసం బోర్డు పనిచేస్తున్నదన్నారు. కార్మికుల జీతాలు పెంచడం కోసం అనేక రకాల అధ్యయనాలు జరుగుతున్నాయని చెప్పారు. బోర్డు కార్యదర్శి జాజు శ్యాంసుందర్‌తో పాటు సభ్యులు నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, యూసుఫ్, రాజు ముదిరాజ్, మీలా జయదేవ్, బాసాని చంద్రప్రకాశ్, ప్రత్యేక ఆహ్వానితులు ప్రొఫెసర్ సి.రవి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఫ్రాంచైజీల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ సిటీ పోస్టల్ డివిజన్‌లో ఫ్రాంచైజీ అవుట్‌లెట్ల కోసం తపాలాశాఖ దరఖాస్తుల్ని ఆహ్వానిస్తుంది. ఈ మేరకు హైదరాబాద్ సిటీ డివిజన్ సీనియర్ సూపరిటెండెంట్ చిట్టూరి రామకృష్ణ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇన్‌ల్యాండ్, స్పీడ్‌పోస్ట్, నాన్-క్యాష్ ఆన్ డెలివరీ, డాక్యుమెంట్, పార్సిల్ బుకింగ్, రిజిస్టర్ లెటర్స్, రెవెన్యూ, సెంట్రల్ రిక్రూట్‌మెంట్ ఫీజుస్టాంప్స్ తదితర కార్యకలాపాలను ఫ్రాంచైజీలు చేపట్టవచ్చని ఆయన తెలిపారు.

ఈ ప్రాంతాల్లో ఫ్రాంచైజీలు...

బంజారాహిల్స్, గోల్కొండ, ఇబ్రహీంబాగ్, లింగంపల్లి, శ్రీనగర్‌కాలనీ, బజార్‌ఘాట్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, మణికొండ, సోమాజిగూడ, చిత్రపురికాలనీ, హుమయూన్‌నగర్, ఖైరతాబాద్, మోతీనగర్, విజయనగర్ కాలనీ, మెహిదీపట్నం, సైబరాబాద్, హిమాయత్‌నగర్, కార్వాన్, సనత్‌నగర్, యూసుఫ్‌గూడ, ఫిల్మ్‌నగర్, కొత్తగూడ, సంజీవరెడ్డి నగర్, ప్రశాసన్‌నగర్.

ఇవి కూడా...

పోస్టల్ శాఖ హైదరాబాద్ సిటీ డివిజన్ పరిధిలోకి వచ్చే అధిక జనసాంద్రత కలిగిన నల్లగండ్ల, గోపనపల్లె, ఇజ్జత్‌నగర్ (కొండాపూర్), ఖాజాగూడ, షేక్‌పేట్, ల్యాంకోహిల్స్, రామకృష్ణమఠం, కావూరిహిల్స్, గాయత్రి హిల్స్ (మాదాపూర్), తేజస్వినగర్ (కుల్సుంపుర), మూసాపేట్ ఏరియాల్లో ఫ్రాంచైజీలు ఇస్తారు.

వాటితో పాటు...

నాంపల్లి క్రిమినల్ కోర్ట్, ఆబిడ్స్ లేబర్ కోర్ట్, బార్ అసోసియేషన్స్, స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్ట్, నాంపల్లి, ఆబిడ్స్ అడిషనల్ సీబీఐ కోర్ట్, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్-హాకాభవన్, నాంపలి సీబీఐ కోర్ట్, సీజీఎస్‌టీ కమ్ లేబర్ కోర్ట్, హైదరాబాద్ జిల్లా వినియోగదారుల ఫోరం, పంజాగుట్ట స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్ట్ ప్రాంతాల్లో కూడా ఫ్రాంచైజీలు ఇస్తామని అధికారులు తెలిపారు. వివరాలకు ఆబిడ్స్‌లోని సీనియర్ సూపరిటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ కార్యాలయంలో సంప్రదించాలనీ, దరఖాస్తుల్ని ఎంజూశీంప్రశీస-city@gmail.com మెయిల్‌కు పంపాలని కోరారు.

అమెరికా జన్మత: పౌరసత్వం రద్దు



భారతీయులపై ప్రభావమెంత?

శ్వేతసౌధం: వలసదారులకు అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం అందించే చట్టాన్ని నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు. దాదాపు వందేండ్లుగా అమల్లో ఉన్న విధానానికి ఒక్క ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో ఫుల్‌స్టాప్ పెట్టారు. "అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మత పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు" అని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రవాస భారతీయులపై ఎలాంటి ప్రభావం చూపిస్తుంది?

అమెరికా చట్టాల ప్రకారం.. ఆ దేశ పౌరులకు పుట్టిన వారికి మాత్రమే కాకుండా.. అమెరికాలో జన్మించిన ప్రతి ఒక్కరికీ అక్కడి పౌరసత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై పుట్టినవారంతా ఈ దేశ పౌరులే అనే ఉద్దేశంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మత పౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటి వరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగింది. అయితే, తాజాగా ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దీనికి బ్రేక్ పడింది. ట్రంప్ ఉత్తర్వుల ప్రకారం.. బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా, ఒక వేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ.. శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు. అలాగే, తండ్రి శాశ్వత నివాసి అయినప్పటికీ.. తల్లి తాత్కాలిక వీసా మీద అమెరికాలో నివాసం ఉంటున్నా అదే నియమం వర్తిస్తుంది.

ప్రవాస భారతీయులపై ప్రభావం ఉంటుందా?

అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయుల సంఖ్య చాలా వేగంగా పెరుగుతోంది. 2024 చివరి నాటికి 5.4 మిలియన్ల మంది ఎన్నారైలు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47 శాతం భారతీయులే. వీరిలో 34 శాతం మంది అమెరికాలో పుట్టినవారు. మిగతావారంతా వలసదారులు. ఈ నేపథ్యంలో ట్రంప్ తీసుకున్న నిర్ణయం భారతీయులపై ప్రభావం చూపిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాత్కాలిక వీసాపై అమెరికా వెళ్లి.. గ్రీన్ కార్డుకోసం వేచిచూస్తున్న వారికి పుట్టిన పిల్లలెవరికీ అమెరికా పౌరసత్వం లభించదు.

ప్రభావం ఎలా?

అమెరికాలో భారతీయ తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలకు ఇప్పటిలా అక్కడి జన్మత పౌరసత్వం లభించదు.

ఇప్పటికే గ్రీన్ కార్డు రాక ఇబ్బంది పడుతున్న చాలా మంది భారతీయ వలసదారులు, వారి పిల్లలకు కూడా అక్కడి పౌరసత్వం రాకపోతే.. గ్రీన్ కార్డు జారీ ప్రక్రియ మరింత ఆలస్యమవుతుంది.

అమెరికాలో జన్మించిన వారికి జన్మత పౌరసత్వం లభించకపోతే.. వారికి 21 ఏండ్లు నిండిన తర్వాత తమ తల్లిదండ్రులను అమెరికాకు తీసుకొస్తామని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేరు. దీనివల్ల తల్లిదండ్రులు భారత్‌లో, పిల్లలు అమెరికాలో ఉండాల్సి వస్తుంది. చట్టపరమైన సమస్యలు ఎదురుకావొచ్చు. 'బర్త్ టూరిజం' మాయమైపోతుంది. పిల్లలకు అమెరికా పౌరసత్వం లభించాలన్న ఉద్దేశంతో.. ఉన్నత స్థితిలో ఉన్న చాలా మంది భారతీయ మహిళలు.. డెలివరీ సమయానికి అమెరికా వెళ్లిపోతుంటారు. దీనినే 'బర్త్ టూరిజం' గా చెబుతుంటారు. ఇకపై దీనికి బ్రేక్ పడనుంది.

నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాపై అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థులకు జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం లభించడం దాదాపు అసాధ్యం. అమెరికాలో ఉంటున్న విదేశీ విద్యార్థుల్లో ఎక్కువ మంది భారతీయులే. ప్రత్యేకంగా ఇంజినీరింగ్, టెక్నాలజీ విభాగాల్లో ఎక్కువగా ఉంటారు. వీరిలో కొందరు ఇతర దేశాలకు చెందిన వారిని అక్కడే వివాహం చేసుకుంటారు. ఇలాంటి వారు ఇకపై పిల్లల విషయంలో చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.2011లో అమెరికా ఇమ్మిగ్రేషన్ కౌన్సిల్ విడుదల చేసిన వాస్తవ పత్రం ప్రకారం.. ఒక వేళ జన్మత పౌరసత్వాన్ని నిలిపివేస్తే దాని ప్రభావం దాదాపు అందరిపైనా పడుతుంది. అమెరికా ప్రజలు కూడా తమ పిల్లలు ఈ దేశానికి చెందిన వారే అని నిరూపించుకోవాల్సి వస్తుంది.

అంత సులువు కాదు

అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసినప్పటికీ, ఈ విధానాన్ని రద్దు చేసేందుకు న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశముంది. అమెరికా రాజ్యాంగంలోని నిబంధనలను మార్చడం చాలా సుదీర్ఘ ప్రక్రియ అంతేకాకుండా సవాళ్లతో కూడుకున్నది. అమెరికా రాజ్యాంగాన్ని సవరించడానికి హౌస్, సెనేట్‌లో మూడింట రెండొంతుల మెజారిటీ ఓట్లు అవసరం. ఆ తర్వాత రాష్ట్ర శాసనసభల్లో నాలుగింట మూడొంతుల మంది దానిని ఆమోదించాలి. కొత్త సెనేట్‌లో డెమొక్రాట్‌లకు 47 స్థానాలు ఉండగా.. రిపబ్లికన్లకు 53 స్థానాలున్నాయి. మరోవైపు హౌస్‌లో డెమొక్రాట్లకు 215 స్థానాలు, రిపబ్లికన్లకు 220 స్థానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ రాజ్యాంగ సవరణ అంత సులభం కాకపోవచ్చు.